ఈనాడు eeYuva.com Learn. Share. Grow.
FASHION TRAVEL
MOVIES FOOD
GADGETS HEALTH
SPORTS

ఈనాడు

THE LARGEST CIRCULATED TELUGU DAILY

కరీంనగర్ 26-6-2019 బుధవారం సిటీ సంపుటి 45 సంచిక 317

రూ. 6-50. పేజీలు 16+16 www.eenadu.net

Karimnagar, Visakhapatnam, Hyderabad, Vijayawada, Tirupati, Ananthapuramu, Rajamahendravaram, Suryapet, Guntur, Nellore, Srikakulam, Kurnool, Tadepalligudem, Warangal, Kadapa, Nizamabad, Khammam, Ongole, Mahaboobnagar, Chennai, Bengaluru, Mumbai, Delhi

SHRIRAM City
MONEY WHEN YOU NEED IT MOST
SHRIRAM CITY UNION FINANCE
₹50,00,000 వరకు
మీ ప్రస్తుత వ్యాపార అభివృద్ధి కొరకు రుణాలు
www.shriramcity.in

కొత్త కొలువులు...

15,000 మరో విడత పోలీసు ఉద్యోగాలు!

- వారంలో ముగియనున్న ప్రస్తుత నియామక ప్రక్రియ
- ఆ వెంటనే కొత్త పోస్టులకు కసరత్తు 3లో
- కొత్త జిల్లాల ప్రాతిపదికన భర్తీ

17,000 త్వరలో పారిశుద్ధ్య కార్మికుల నియామకం!

- పంచాయతీల్లో భర్తీకి చర్యలు
- వేతనం రూ.8,500 3లో
- సర్కారు పరిశీలనలో దస్త్రం

భారత ఆత్మను ఛిద్రం చేశారు

- ఆ కుటుంబాన్ని తప్ప వేరెవరినీ గుర్తించలేదు
- వీవీ మంచి పనుల గురించి వారు ఏనాడూ మాట్లాడలేదు
- ప్రణబ్‌దాను గుర్తించి భారతరత్న ఇచ్చింది మేమే 2లో
- లోక్‌సభలో కాంగ్రెస్‌ను దుయ్యబట్టిన ప్రధాని నరేంద్రమోదీ

కచోరీ కరోడ్‌పతి!

- రోడ్డు పక్క దుకాణం.. రూ. 60 లక్షల వార్షికాదాయం!
- యూపీలో వాణిజ్య పన్నుల అధికారులనే అశ్చర్యపరిచిన దుకాణదారు 2లో

సాగుకు ఎదురీత

నాగర్‌కర్నూలులో రుణాల కోసం బ్యాంకుకు వచ్చిన రైతులు

నైరుతి ఆలస్యం... వర్షాలు అంతంతమాత్రం

- ఊపందుకోని ఖరీఫ్ పంటల సాగు
- చెరువులు, బోర్లలో పెరగని నీటి మట్టాలు
- భారీ వర్షాల కోసం అన్నదాతల ఎదురుచూపు
- అరుద్రలోనూ చినుకు రాలకుంటే దిగుబడులు దిగడుడుపే
- బ్యాంకుల్లో పూర్తి బకాయి చెల్లిస్తేనే కొత్త పంటరుణం
- మాఫీ ఆశతో బకాయి కట్టేందుకు ముందుకురాని రైతులు

ఈనెల 1 నుంచి 25 వరకు వర్షపాతం లోటు తీవ్రంగా ఉన్న కొన్ని జిల్లాలు (వర్షపాతం లోటు)



తొలకరి ఆలస్యం సన్నగిల్లుతున్నాయి. నైరుతి రుతుపవనాలు ఇప్పటికే చాలా ఆలస్యం అయ్యాయి. ఎక్కడా జలవనరులోకి నీరు చేరలేదు. నాలుగు బోట్లుగా పడిన జల్లులతో నేలతల్లి దాహమే తీరలేదు. రోహిణి, మృగశిర కార్తెల్లో చినుకు జాడ లేక నారాశే మిగిలింది. 'ఆరు కార్తెలు పోతే.. ఆరుద్ర కార్తే దిక్కు' అనుకుని రైతులు భారీ వర్షాల కోసం ఆశగా ఎదురుచూస్తున్నారు. ఈ కార్తెలో విత్తనాలు, నారు పోయకుంటే ఇక ఈ సీజన్‌లో పంట దిగుబడి పడిపోతుందని అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు. అదపాదడపా వర్షాలు కురుస్తున్నా అవి కొన్ని ప్రాంతాలకే పరిమితమయ్యాయి. జూన్ తర్వాత వర్షాలు పడి విత్తులు వేసినా పంటలకు తెగుళ్ల బెడద ఉంటుందని వ్యవసాయ నిపుణులు చెబుతుండడం వారికి మరింత ఆందోళన కలిగిస్తోంది. ఈ పరిస్థితిపై 'ఈనాడు' క్షేత్రస్థాయి పరిశీలనతో అందిస్తున్న కథనం 2లో

ఎన్నికల ప్రక్రియ మొదలెట్టండి

119 రోజుల్లో ఓటర్ల జాబితా, రిజర్వేషన్‌ల ఖరారు పూర్తి చేయాలి

పురపోరుపై ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశం

అనంతరం 30 రోజుల్లో ఎన్నికలు నిర్వహించాలి

ఎన్నికల సంఘాన్ని ఆదేశించిన హైకోర్టు

ఈనాడు, హైదరాబాద్: రాష్ట్రంలోని మున్సిపాలిటీలు, కార్పొరేషన్‌లలో ఎన్నికల నిర్వహణకు ముందస్తు ప్రక్రియను తక్షణం చేపట్టాలని మంగళవారం హైకోర్టు రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. వార్డుల పునర్విభజన, పునర్విభజన నోటిఫికేషన్, వార్డుల వారీగా ఓటర్ల జాబితా, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మహిళా ఓటర్ల గుర్తింపు, వార్డుల వారీగా రిజర్వేషన్‌లు, చైర్మన్, మేయర్ పోస్టుల రిజర్వేషన్‌లను 119 రోజుల్లో పూర్తి చేయాలని పేర్కొంది. ఈ వివరాలను రాష్ట్ర ఎన్నికల సంఘానికి అందజేయాలంది. ...మిగతా 2లో

ఎకరా రూ.745 కోట్లు

- ముంబయిలో భూమికి లిఖార్డు స్థాయి ధర 11లో

మరలిరాని మహామనిషికి అశ్రునివాళులు

శ్రీ మీలా సత్యనారాయణ గారు
ఫౌండర్ చైర్మన్: సుధాకర్ గ్రూప్ ఆఫ్ కంపెనీస్
చైర్మన్: సుధా బ్యాంక్
జననం: 31-01-1931 : మరణం: 25-06-2019
అంత్యక్రియలు: 26-06-2019 మధ్యాహ్నం 2:00 గంటలకు గాంధీనగర్, సూర్యాపేట.

స్వాతంత్ర్య సమరయోధులు, రాష్ట్రపతి సన్మాన గ్రహీత, అవిశ్రాంత పారిశ్రామికుడు, నిరంతర శ్రమ జీవులు, దార్శనికుడు, సంఘ సేవా పరాయణుడు, రాజకీయవేత్త, సూర్యాపేట మాజీ మున్సిపల్ చైర్మన్, మా అందరి జీవితాలలో వెలుగు నింపిన స్ఫూర్తి ప్రదాత, నిరాడంబరత కలిగిన మా మార్గదర్శి, సుధా బ్యాంక్ మరియు సుధాకర్ గ్రూప్ ఆఫ్ కంపెనీస్ చైర్మన్ శ్రీ మీలా సత్యనారాయణ గారు పరమపదించారు అని తెలుపుటకు చింతిస్తున్నాము.

అశ్రునివాళులతో...
మీలా మరియు అనంతుల కుటుంబసభ్యులు

SUDHAKAR SINCE 1974
IS / ISO 9001:2015 Company

సుధాకర్
పైపులు మరియు ఫిట్టింగులు / వైర్స్ & కేబుల్స్ / uPVC విండోస్ మరియు డోర్స్

సుధాకర్ గ్రూప్ ఆఫ్ కంపెనీస్
డైరెక్టర్లు & స్టాఫ్

Prithvi Sai Ads.: Ph: 98499 72389

airtel 4G

HDFC Life
Sar'utha kejiyo!

ఇప్పుడు మొబైల్ రీఛార్జ్‌తో పాటు లభిస్తుంది ₹4 లక్షల జీవిత బీమా

మొట్టమొదటిసారి, ₹249 రీఛార్జ్‌తో మీకు లభిస్తుంది HDFC లైఫ్ యొక్క ₹4 లక్షల జీవిత బీమా. కాబట్టి, ఎయిర్‌టెల్‌తో పాటు ప్రతి నెల కేవలం మొబైల్ రీఛార్జ్ చేయకండి, మీ కుటుంబ భవిష్యత్తుకు కూడా రక్షణ కల్పించండి.

నేడే ₹249తో రీఛార్జ్ చేయండి

అన్‌లిమిటెడ్ కాల్స్ | 2GB/రోజుకు | 28 రోజులు

భారతీ ఎయిర్‌టెల్ - HDFC లైఫ్ గ్రూప్ టర్మ్ ఇన్సూరెన్స్ (UIN 101N053V03) యొక్క మార్కెట్ పార్టనర్. భారతీ ఎయిర్‌టెల్ యొక్క ఇంటర్నెట్ సేవల పరిధిలోగానున్నవారు మరియు అందరూ ప్రకారం HDFC లైఫ్ గ్రూప్ టర్మ్ ఇన్సూరెన్స్ స్కీమ్‌తో కవర్ చేయడం జరుగుతుంది. మరింత సమాచారం కొరకు www.airtel.com సందర్శించండి. పేర్కొనబడిన ధరలు పన్నులు అయితే మీరు ఇన్సూరెన్స్ పరిధిలో ఉండవు.

నిమిషాల్లోనే యాక్టివేషన్ | ఎలాంటి డాక్యుమెంటేషన్ అవసరం లేదు | మెడికల్ పరీక్షలు లేవు | ఇంట్లో కూర్చొని పొందండి ఇన్సూరెన్స్ కాపీ

Dabur

MESWAK
Toothpaste

కోట్లాదిమంది అమ్మల యొక్క నం. 1 ఎంపిక

నం. 1
కంజ్యూమర్ వాయిస్ చే ర్యాంక్ పొందింది
భారత ప్రభుత్వం గుర్తించిన పరీక్షా సంస్థ

యాంటీ బ్యాక్టీరియల్ క్రిములు చెర్చడంలో పోరాడుతుంది | యాంటీ ఇన్‌ఫ్లమేటరీ చిగుళ్ల వాపును తగ్గిస్తుంది | ఆస్ట్రింజెంట్ చిగుళ్ల గ్రంథి శ్లేష్మతను చేస్తుంది

*2019 నూర్చి సంబ్యలో నాన్-ఫ్లోరిడెటెడ్ తరగతిలో కంజ్యూమర్ వాయిస్ ద్వారా నంబర్ 1 ర్యాంకింగ్ పొందింది.

To know more, log on to www.daburdentalcare.com, Dabur Cares: Call or Write - 8/3, Asaf Ali Road, New Delhi-110002.
E-mail: daburcares@feedback.dabur, Website:dabur.com, Toll Free: 1800-103-1644

సాగుకు ఎదురీత

వర్షాలు లేవని వాపోతున్న సిద్దిపేట జిల్లా లకుడారం గ్రామ రైతులు

జనగాం, సిద్దిపేట జిల్లాల నుంచి 'ఈనాడు' ప్రత్యేక ప్రతినిధి

చినుకు పడేదెన్నడు.. నేల తడిసేదెన్నడని రైతులు ఎదురుచూస్తున్నారు. వానజల్లు లేక పల్లెల్లో వ్యవసాయ పనులు ఊపందుకోలేదు. గతేడాది 16 జిల్లాల్లో తీవ్ర వర్షాభావ పరిస్థితులేర్పడ్డాయి. ఈ వానాకాలం (జూన్) సీజన్‌లోనూ ప్రస్తుతం 27 జిల్లాల్లో తీవ్ర వర్షాభావ పరిస్థితులున్నాయి. తనలెం ఇప్పటివరకూ ఆరు జిల్లాల్లో మాత్రమే సాధారణ స్థాయిలో వర్షాలు కురిశాయి. రాష్ట్ర సగటు వర్షపాతం 106.1 మిల్లీమీటర్ల (మి.మీ.)కు గాను 68.1 మి.మీ.లే కురిసింది. ఇది సాధారణంకన్నా 36 శాతం తక్కువ. కొన్ని జిల్లాల్లో అయితే సాధారణం కన్నా 60 నుంచి 70 శాతం వరకూ తక్కువ వర్షపాతం నమోదైంది. కాంక్రీట్ జంగిల్‌గా పేరొందిన హైదరాబాద్ జిల్లాలో సాధారణంకన్నా 7 శాతం అధిక వర్షపాతముంటే ఆదిలాబాద్ జిల్లా ములుగులో సాధారణంకన్నా 70శాతం తక్కువ కురిసింది. వర్షాలు లేనందున విత్తనాలు, ఎరువులు కొనేందుకు రైతులు కూడా పెద్దగా ముందుకు రావడం లేదని జనగాం జిల్లా బచ్చన్నపేటకు చెందిన ఎరువుల వ్యాపారులు తెలిపారు. రైతుబంధు పథకం కింద ఇప్పటికే 33.70 లక్షలమంది రైతుల ఖాతాల్లో వ్యవసాయాశా రూ.3,430 కోట్లను జమచేసింది. సాగు ఖర్చులకు సొమ్ము చేతికందినా వర్షాలు లేక ఎదురుచూస్తున్నారు. ఈఏడాది కోటీ 28లక్షల టన్నుల ఆహార ధాన్యాల దిగుబడి సాధించాలని వ్యవసాయ శాఖ లక్ష్యంగా పెట్టుకుంది. కానీ వర్షాల ఆలస్యం వల్ల లక్ష్య సాధన కొంత కష్టంగానే కనిపిస్తోంది.

ఉపాధి పనులూ లేవు..

వర్షాలు లేక వ్యవసాయ పనులు ఊపందుకోలేదు. పల్లెల్లో పనులు లేక ఉపాధి ఉండటం లేదని సిద్దిపేట జిల్లా లకుడారం గ్రామస్థులు 'ఈనాడు'కు చెప్పారు. తమ గ్రామంలో గతేడాది, ఈ ఏడాది సరిగా వర్షాలు లేవని చెప్పారు.

కొత్త రుణాలకు వెళ్లని రైతులు

- ఖరీఫ్ సీజన్ ఆరంభమై నెల కావస్తున్నా ఇంతవరకూ బ్యాంకుల్లో పంటరుణాల పంపిణీ జాడేలేదు. చాలా బ్యాంకుల్లో ఇంతవరకూ కొత్త రుణాలను రైతులు అడగటం లేదని అక్కడి సిబ్బంది చెబుతున్నారు
- ఉదాహరణకు సిద్దిపేట జిల్లా ముస్త్యాలలోని ఎస్‌బీఐలో గతేడాది 600 మంది వరకూ రైతులు పంటరుణాలు తీసుకున్నారు. వీరిలో బప్పటివరకూ 45 మంది మాత్రమే పాత బాకీ కట్టి కొత్త పంటరుణం తీసుకున్నారని (రెన్యూవల్) బ్యాంకు అధికారి ఒకరు చెప్పారు. పాత బాకీ పూర్తిగా కట్టేందుకు రైతులు ముందుకు రావడం లేదని, రుణమాఫీ కింద ప్రభుత్వం నిధులు ఇస్తుందేమోనని ఎక్కువమంది ఎదురుచూస్తున్నారని ఆయన వివరించారు.

వడ్డీ కడితే పునరుద్ధరణ

గతేడాది ఖరీఫ్‌లో అంటే 2018 జూన్ 20న ఓ రైతు బ్యాంకు నుంచి రూ.లక్ష పంటరుణం తీసుకుంటే అతను తిరిగి 2019 జూన్ 19లోగా తిరిగి చెల్లిస్తే వడ్డీ కట్టనవసరం లేదని 'వడ్డీ లేని పంట రుణం' (వీఎల్ఆర్) పథకాన్ని వ్యవసాయాశాఖ అమలుచేస్తోంది. కానీ దాదాపు అన్ని బ్యాంకులు వడ్డీ వసూలు చేస్తున్నాయి. ఏడాది క్రితం రూ.లక్ష పంటరుణం తీసుకున్న రైతు నుంచి 7 శాతం వడ్డీ కింద రూ.7,000 కట్టించుకుంటున్నట్లు జనగాం జిల్లా బచ్చన్నపేటలోని ఓ బ్యాంకు అధికారి తెలిపారు. ఈ వడ్డీ కట్టిన రైతు పాత బాకీ మొత్తం కట్టినట్లుగా రాసుకుని కొత్త పంటరుణం ఇస్తున్నట్లు తెలిపారు. పాత బాకీ కింద మొత్తం రూ.లక్షా ఏడు వేలు కట్టమని అడిగితే రైతులు ముందుకు రావడం లేదని, అందువల్ల వడ్డీ సొమ్ము రూ.7 వేలు కట్టించుకుని పాత బాకీ పూర్తిగా కట్టినట్లు రాసి, తిరిగి కొత్త రుణం ఇచ్చినట్లు మంజూరుచేసి పాతబాకీని వసూలుచేశామని చూపుతున్నట్లు చెప్పారు. కానీ రుణమాఫీ రాదేమోనన్న భయంతో దాదాపుండి రైతులు ఇలా వడ్డీ కట్టి రెన్యూవల్ చేసుకోడానికి కూడా ముందుకు రావడం లేదని సదరు అధికారి వివరించారు. దీనివల్లనే పంటరుణాల పంపిణీ చేయలేకపోతున్నట్లు వివరించారు. కొన్ని బ్యాంకుల్లో మాత్రమే పూర్తిగా బకాయి కట్టిన రైతులకే కొత్త రుణం ఇస్తున్నట్లు బ్యాంకు మేనేజర్లు తెలిపారు.

ఆదిలాబాద్, మంచిర్యాల, కుమురం భీం తదితర జిల్లాలలో పంటరుణాల బాకీలను బ్యాంకులకు కట్టేందుకు వచ్చే పేద రైతుల తోనూ కొందరు దళారులు వడ్డీ వ్యాపారం చేస్తున్నారు. ఒక రైతుకు బ్యాంకులో పాత బాకీ రూ.లక్ష ఉంటే అతనికి రూ. 2,000 వడ్డీకి వారంలోగా తిరిగి చెల్లించే ఒప్పందంతో దళారులు అప్పు ఇస్తున్నారు. ఆ సొమ్ము బ్యాంకులో కట్టేసి కొత్త రుణం వారంలోగా తీసుకుని సదరు దళారీకి రైతు చెల్లించాలనేది ఈ ఒప్పందాల సారాంశం.

20 ఏళ్లలో మొదటిసారి బోరు పూర్తిగా ఎండిపోయింది

నాకు 15 ఎకరాల భూమి ఉన్నా ఇప్పటివరకూ వర్షాలు లేక కనీసం దుక్కి కూడా దున్నలేదు. గత 20 ఏళ్లలో మా పొలంలో బోరు మొదటిసారిగా పూర్తిగా ఎండిపోయింది. చెరువులోనూ చుక్క నీరు లేదు. వర్షాలు లేక అగమ్యగోచరంగా ఉంది. బోరులో నీరు రాకుంటే పంటలు సాగు చేయలేం. గతంలో ఎప్పుడూ ఈ సమయానికి వరి నాట్లు పోసి, ఇతర పంటల విత్తనాలు వేసేవాళ్లం. ఇప్పట్లోనైనా వర్షాలు లేకపోతే ఈసారికి సాగు మానేయాల్సిందే.

– పి.రాజిరెడ్డి, రైతు, బచ్చన్నపేట, జనగాం జిల్లా

రూ.3 వడ్డీకి అప్పులు తెచ్చాను

నాకు 3 ఎకరాల భూమి ఉంది. రెండు బోర్లు వేయిస్తే నీరు రాక ఎండిపోయాయి. మా ప్రాంతంలో వర్షాలు లేవు. గతేడాది కంటి, వరి సాగుకు రూ.వందకు నెలకు రూ.3 చొప్పున వడ్డీ కట్టే ఒప్పందంతో రూ.60 వేల అప్పు చేశాను. పంట సరిగా రాక అది తీర్చలేకపోయాను. ఇప్పుడు వానలు పడికేనే పంటలు సాగుచేస్తాను.

– ఎల్లోల నర్సయ్య, రైతు, తవుసుపల్లి, సిద్దిపేట జిల్లా

3 నెలలుగా పంటరుణం కోసం తిరుగుతున్నా

నాకు ఎకరం భూమి ఉంది. వానాకాలం సాగు కోసం పెట్టుబడి దొరక్క బ్యాంకు రుణం కోసం 3 నెలలుగా తిరుగుతున్నాను. ధరణి పోర్టల్‌లో వివరాలు కనిపించేదాకా కొత్త పంటరుణం ఇవ్వం అని బ్యాంకు సిబ్బంది చెబుతున్నారు. చేనేది లేక బయట వ్యాపారుల వద్ద అప్పు తీసుకునేందుకు తిరుగుతున్నా. – రామచంద్ర బాప్పా, రైతు, నర్సాయపల్లి, నాగర్‌కర్నూలు జిల్లా

వర్షం కురవక ఎండిపోతున్నాయి

సొంత భూమి ఆరు ఎకరాలు ఉండగా.. 15 ఎకరాలు కౌలుకు తీసుకున్నా.. ప్రారంభంలో కురిసిన వర్షాలకు మూడు ఎకరాల్లో పత్తి, మిగిలిన భూమిలో సోయా విత్తుకున్నాను.. మొలకలు వచ్చినప్పటి నుంచి వర్షం కురవక ఎండిపోతున్నాయి. మరో మూడు రోజుల్లో వర్షం కురియకపోతే తిరిగి విత్తుకోవల్సిందే. – లస్కర్ యూదవ్, కౌలు రైతు, జైనథ్, ఆదిలాబాద్ జిల్లా

దీర్ఘకాలిక వంగడాల జోలికి పోవద్దు

తెలంగాణలో వ్యవసాయ పనులకు జూన్‌లో కురిసే తొలకరి వర్షాలు చాలా కీలకం. ఈనెల 29 వరకూ రాష్ట్రమంతా భారీ వర్షాలు పడే సూచనలేమీ లేవని వాతావరణ శాఖ తెలిపింది. ఈనెల మొత్తంమీద వర్షపాతం లోటు 30 శాతానికి పైగా ఉంటే పంటల దిగుబడి 10 శాతం వరకూ తగ్గే అవకాశాలున్నాయి. వరి రైతులు దీర్ఘకాలిక వంగడాల సాగుకు పోవద్దు. 120 రోజులల్లోపు చేతికొచ్చే వరి వంగడాలనే వేయాలి. మొక్కజొన్నలో 90 రోజులకే పంట చేతికొచ్చే సంకరజాతి విత్తనాలే సాగుచేయాలి. జులై 15 తరవాత సోయా చిక్కుడు సాగుచేయకూడదు. వర్షాలు ఆలస్యం కావడం వల్ల జులైలో వేసే పంటలకు తెగుళ్ల వ్యాప్తి కూడా అధికంగా ఉండే ప్రమాదం ఉంది. ప్రధానంగా రసం పీల్చే పురుగుల బెడద ఎక్కువగా ఉంటుంది. రైతులు అప్రమత్తంగా ఉండాలి.

– డాక్టర్ జగదీశ్వర్, పరిశోధన సంచాలకుడు, జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం

వడ్డీ కట్టాల్సిన అవసరం లేదు.

గతేడాది తీసుకున్న పంటరుణం బకాయిని తిరిగి కట్టేటప్పుడు రైతులు వడ్డీ కట్టాల్సిన అవసరం లేదు. వడ్డీ లేని రుణాల పథకం కింద త్వరలో నిధులు విడుదల చేస్తాం. రుణమాఫీ పథకం అమలుకు త్వరలో ప్రభుత్వం ఉత్తర్వులిస్తుంది. పాత బాకీ చెల్లించిన రైతులకు కొత్త పంటరుణం ఇవ్వాలని బ్యాంకులకు చెప్పాం. రైతులెవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదు.

– సి.పార్థసారథి, వ్యవసాయాశాఖ ముఖ్య కార్యదర్శి

నిజాం సొమ్ము వారసులకా? పాకిస్థాన్‌కా?

- దేశ విభజన సమయంలో లండన్ బ్యాంకులో దాచిన నాటి నవాబు
- పాక్, వారసుల మధ్య బ్రిటన్ కోర్టులో కేసు
- కొద్ది వారాల్లో తీర్పు

లండన్: దేశ విభజన సమయంలో లండన్‌లోని ఓ బ్యాంకులో హైదరాబాద్ ఏడో నిజాం మీర్ ఉస్మాన్ అలీఖాన్ దాచిన 3.5 కోట్ల పౌండ్ల (దాదాపు రూ.300 కోట్లు) విషయంలో భారత్, పాకిస్థాన్ మధ్య దశాబ్దాలుగా నెలకొన్న న్యాయ వివాదం బ్రిటన్ హైకోర్టులో కీలక దశకు చేరుకుంది. కొన్ని వారాల్లో తీర్పు రాబోతోంది. లండన్‌లోని నాట్‌వెస్ట్ బ్యాంక్ పీఎల్‌సీలో ఈ నిధులు ఉన్నాయి. 1948లో హైదరాబాద్ నిజాం నుంచి పాకిస్థాన్‌లోని బ్రిటన్ హై కమిషనర్‌కు 1,007,940 పౌండ్ల 9 షిల్లింగ్‌లు బదిలీ అయ్యాయి. నాడు పాక్‌లో చేరాలా లేక భారత్‌లో కొనసాగాలా అన్న సంశయంలో నిజాం ఉన్నారు. ఆ తర్వాత తన నిధులను తిరిగివ్వాలని ఆయన కోరినట్లు వార్తలు వచ్చాయి. ఆ సొమ్ము పెరుగుతూ 3.5 కోట్ల పౌండ్లకు చేరింది. ఈ డబ్బు తమదే చెందుతుందని నిజాం వారసులు (ప్రిన్స్) ముకరంజా, ఆయన సోదరుడు ముఫఖంజాలు వాదిస్తున్నారు. దీనికి భారత్ మద్దతు పలుకుతోంది. పాక్ మాత్రం అది తమ సొమ్మేనంటోంది. ఆ డబ్బు.. నాడు భారత 'దాడి' నుంచి రక్షించుకోవడానికి హైదరాబాద్‌కు ఆయుధాల సరఫరా చేసినందుకు ఉద్దేశించిందని పాక్ ప్రభుత్వం వాదిస్తోంది. న్యాయమూర్తి జస్టిస్ మార్కస్ స్మిత్ ఈ కేసుపై రెండువారాల పాటు విచారణ సాగించారు. ఇరు పక్షాలు తమ వాదనలు వినిపించాయి. దాదాపు ఆరు వారాల్లో తీర్పు రావొచ్చని భావిస్తున్నారు. నిజాం ఉస్మాన్ అలీ ఖాన్‌కు చెందిన నిధులకు 'లబ్ధిదారైన' యజమాని ఎవరన్నది కోర్టు తేల్చాల్సి ఉంది. నిజాం వారసులిద్దరి వయసు 80 దాటింది. 'తాత కానుకను అందుకోవడానికి ముకరంజా, ఆయన సోదరుడు దశాబ్దాలుగా ఎదురుచూస్తున్నారు. ఇటీవల జరిగిన విచారణ తుది పరిష్కారానికి దారితీస్తుందని ఆశిస్తున్నాం' అని నిజాం వారసుల తరఫు వాదనలు వినిపిస్తున్న న్యాయ సంస్థ పేర్కొంది.

భారత ఆత్మను ఛిద్రం చేశారు

- కాంగ్రెస్‌ను దుయ్యబట్టిన ప్రధాని నరేంద్రమోదీ
- రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై చర్చకు సమాధానం

మంగళవారం లోక్‌సభలో మాట్లాడుతున్న ప్రధాని నరేంద్ర మోదీ

ఈనాడు, దిల్లీ: లోక్‌సభ వేదికగా కాంగ్రెస్ పార్టీపైన.. 'నెహ్రూ-గాంధీ' కుటుంబంపైన ప్రధాని నరేంద్రమోదీ నిప్పులు చెరిగారు. పదునైన పదజాలం, హూటు విమర్శలతో విరుచుకుపడ్డారు. వరుసగా రెండోసారి ప్రజల్లోకి ఏర్పాటు చేసిన తర్వాత తొలిసారి లోక్‌సభలో మాట్లాడిన ఆయన.. దాదాపు గంటపాటు నిశిత విమర్శలు గుప్పించారు. అత్యంయిక పరిస్థితి విధించి భారత దేశపై ఆత్మను కాంగ్రెస్ పార్టీ ఛిద్రం చేసేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆ చీకటి రోజులను ఏనాటికీ మర్చిపోలేమన్నారు. గాంధీ-నెహ్రూ కుటుంబసభ్యులు తప్ప వేరెవ్వరి కృషికీ కాంగ్రెస్ పార్టీ గుర్తించలేదని మండిపడ్డారు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చకు లోక్‌సభలో ఆయన మంగళవారం సమాధానమిచ్చారు. ఆయన సమాధానం అనంతరం ఈ తీర్మానాన్ని సభ మూజువాణి ఓటుతో ఆమోదించింది. మోదీ మాట్లాడుతూ కొంతమంది ఇంకా ప్రచారపిశాచంగేవర్ నుంచి బయటపడలేదని విమర్శించారు. బాగా ఎదిగిపోవడం వల్ల క్షేత్రస్థాయిలో వారి సంబంధాలు తెగిపోయాయని, కానీ తమ కాళ్ల మాత్రం ఎప్పుడూ భూమ్మీదే ఉండటం వల్ల క్షేత్రస్థాయి వాస్తవాలను చిన్నరించబోమని అన్నారు. భారతదేశం అయిదు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా రూపొందేందుకు ఎంపీలంతా పార్టీలకు అతీతంగా సమష్టిగా కృషిచేయాలని సూచించారు. పర్యాటకం, మౌలిక సదుపాయాల అభివృద్ధి వాటా ముఖ్యమని.. దాంతో ఆర్థికవ్యవస్థ బలోపేతం అవుతుందని చెప్పారు.

వారిని ఏనాడైనా గుర్తించారా?

మాజీ ప్రధానమంత్రులు అటల్ బిహారీ వాజ్‌పేయీ, పీవీ నరసింహారావులాంటివాళ్లు చేసిన మంచి పనుల గురించి కాంగ్రెస్ ఎప్పుడూ మాట్లాడలేదని ప్రధాని అన్నారు. భాజపా ప్రభుత్వమే ప్రణబ్‌ముఖర్జీకి భారతరత్న ప్రదానం చేసిందని గుర్తుచేశారు. పీవీ, మన్మోహన్‌లకు ఈ గౌరవం ఇవ్వాలని కాంగ్రెస్ భావించలేదన్నారు. "జాతి పురోగతికి కొంతమందే సేవలందించారని కొందరు అనుకుంటారు. వాళ్ల కొన్నిపేర్లే దినాల నుకుంటూ ఇతరులను పదిలేస్తారు. మేం దేశ పురోగతి కోసం కృషిచేసిన ప్రతి ఒక్కరినీ పట్టించుకుంటాం. వాళ్ల ఎవ్వుడైనా పీవీ నరసింహారావు చేసిన మంచిపనుల గురించి మాట్లాడారా? ఈ లోక్‌సభ చర్చలో.. కనీసం మన్మోహన్ సింగ్ గురించి కూడా మాట్లాడలేదు" అని ఆయన చెప్పారు.

షా బానో కేసు విచారణ సమయంలో రాజీవ్ గాంధీ నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వంలో పని చేసిన కేంద్ర మాజీమంత్రి ఒకరు ఇటీవల ఒక ఇంటర్వ్యూ ఇచ్చారని, అందులో.. 'ముస్లింలను ఉద్ధరించడం మా పార్టీ పని కాదు. వాళ్ల బురదలో పడి ఉంటామంటే అక్కడే ఉండనివ్వండి' అన్నారని మోదీ గుర్తుచేశారు. ఈ వ్యాఖ్యలకు కాంగ్రెస్ నుంచి తీవ్ర నిరసన వ్యక్తం కాగా, కావాలంటే వారికి ఇంటర్వ్యూ యూట్యూబ్ లింకు పంపుతానన్నారు. ముస్లిం మహిళల సాధికారతకు ఉన్న మరో అవకాశాన్ని వదులుకోవద్దని, ముమ్మార్లు తలాక్ బిల్లుకు మద్దతివ్వాలని కాంగ్రెస్‌కు సూచించారు.

కాంగ్రెస్ పార్టీ స్థాయి చాలా పెద్దదన్న అధీర్ రంజన్ చౌధురి వ్యాఖ్యలను ప్రధాని మోదీ దున్నుమాడారు. వాళ్లు ఎంత ఎత్తు ఎదిగితే తాను అంత సంతోషిస్తానని, అలా ఎదగడం ద్వారా వాళ్లు దేశ మూలాలతో సంబంధాలు కోల్పోయిన్నారని ఎద్దేవా చేశారు. వాళ్లు పైకి ఎదగడంలో బిజీ అయిపోయి నేలమీద కాళ్లు ఆనడం లేదన్నారు. తమకు అంత ఎత్తు ఎదగాలన్న కోరిక లేదని, నేలమీదే.. దేశవాసులతో కలిసి చాలా సంతోషంగా ఉన్నామని చెప్పారు. ఆయనింకా ఏమన్నారంటే..

- ఫలానా వ్యక్తులు జైల్లో ఎందుకు లేరని కొందరు అడుగుతున్నారు. అవినీతిపై మా పోరాటం కొనసాగుతుంది గానీ, ప్రతీకార తీర్చుకునేలా ఉండదు. వాళ్లను జైల్లో పెట్టాలా.. బెయిల్ ఇవ్వాలా అన్న విషయాన్ని కోర్టులే చూసుకుంటాయి. ఇది ఎమర్జెన్సీ కాదు. అప్పట్లో ప్రజుత్వాలే తమ ఇష్టం వచ్చినట్లు జైల్లో పెట్టాయి. అత్యయిక పరిస్థితి భారత ప్రజాస్వామ్యం మీద మచ్చ లాంటిది. . అదెన్నటికీ చెరిగిపోదు. అప్పట్లో ఇదే రోజు (జూన్ 25) అత్యయిక పరిస్థితిని విధించడం ద్వారా భారతదేశపు ఆత్మను ఛిద్రం చేసేశారు.
- తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ చాలా గొప్పవారు. ప్రజాప్రతినిధులు కలిసి పని చేస్తూ సమాజంలో కూడా అవగాహన కల్పించాలి. అంబేద్కర్ ఎప్పుడూ దేశాభివృద్ధిలో రక్షిత తాగునీటి ఆవశ్యకత గురించి చెప్పేవారు. రామనోహర్ లోహియా కూడా దేశమహిళలకు రక్షిత తాగునీరు, మరుగుదొడ్ల అవసరం ప్రస్తావించేవారు. మా ప్రభుత్వం ఇన్నాళ్లూ మరుగుదొడ్ల నిర్మాణంపై దృష్టిసారించింది. ఇపుడు జల్‌శక్తి మంత్రిత్వశాఖ తాగునీటిపై దృష్టిపెడుతుంది.

అది మా విజయమే: కాంగ్రెస్

గతంలో ఒక్క కాంగ్రెస్ నేత పేరును కూడా తన ప్రసంగాల్లో పలికేందుకు మోదీ నిరాసక్తంగా ఉండేవారని, ఆలాంటిది ఈసారి నెహ్రూతో పేరు ప్రస్తావించారంటే అది తమ విజయమేనని కాంగ్రెస్ పక్షనేత అధీర్ రంజన్ చౌధురి అన్నారు. వ్యవసాయ సమస్యలు, నిరుద్యోగం నుంచి కశ్మీర్‌లోని ఏతఎస్ సమస్య లాంటి ముఖ్యమైన అంశాలను ఆయన ప్రస్తావించలేదని విమర్శించారు.

ఓబీసీ వర్గీకరణ కమిషన్‌కు జులై 31 వరకు గడువు

ఈనాడు, దిల్లీ: ఓబీసీ రిజర్వేషన్ల వర్గీకరణ కోసం నియమించిన కమిషన్ గడువు జులై 31న తేదీ వరకు పొడిగించినట్లు కేంద్ర సామాజిక న్యాయం, సాధికారతశాఖ మంత్రి థావర్‌చంద్ గహ్లోత్ తెలిపారు. మంగళవారం లోక్‌సభలో మహారాష్ట్ర సభ్యులు రక్షాఖడ్సే అడిగిన ప్రశ్నకు ఆయన లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. ఈ కమిషన్ ఇంకా నివేదిక ఇవ్వాల్సి ఉందని చెప్పారు.

ఈనాడు 1960 - 2019 మీతోనే 150 అడుగుల నేనుంటా

అహింసా సారం!

యుద్ధ శాస్త్రం ఎంత విస్తరించి, వ్యాప్తి చెందితే మనిషి అంత ఎక్కువగా నియంతృత్వం వైపు మళ్లుతాడు. కేవలం ఒక్క అహింస సిద్ధాంత శాస్త్రమే మనిషిని నిజమైన, స్వచ్ఛమైన ప్రజాస్వామ్యం వైపు నడిపిస్తుంది.

– మహాత్మా గాంధీ

State Economy Fame
NAGARJUNA Sir శ్రీధర్ సార్
APPSC TSPSC Gr-2 NEW BATCH
Demo @ 11 a.m. 27-6-2019
Special Batch ECONOMY
NAGARJUNA'S STUDY CIRCLE
ASHOK NAGAR, HYDERABAD.
040-27604111 / 9989104111

గ్రూప్-2 ఇంటర్వ్యూ గైడెన్స్
TSPSC MOCK INTERVIEWS
మాక్ ఇంటర్వ్యూ బోర్డు సభ్యులు: ఐఏఎస్, ఐపీఎస్, గ్రూప్-1 వరప్రసాదులు, ప్రొఫెసర్లు, పాత్రికేయులతో ఇంటర్వ్యూలు నిర్వహించి ఫలితాలు వెల్లడించడమే "MOCK INTERVIEW" ఉద్దేశం
ఇప్పుడే బుక్ చేసుకోండి
Winners
9642000111

GATE
Govt. Jobs Coaching
Talent Test : 30th June
Attend Test & Get Upto 100% Free Concession
SPACE Engg. Academy
GATE ESE PSUs
Koti, Hyd : 9848485698

కచోరీ కరోడ్‌పతి

అలీగఢ్: సాధారణంగా రోడ్డు పక్కన కచోరీలు, సమోసాలు అమ్ముకునే వ్యక్తి వార్షికాదాయం తక్కువే ఉంటుందని అంతా అనుకుంటారు. ఉత్తర్‌ప్రదేశ్‌లో మాత్రం అలాంటి ఓ దుకాణదారు ఏటా రూ.60 లక్షలకు పైగా సంపాదిస్తున్నట్లు కనుగొన్న వాణిజ్య పన్నుల శాఖ అధికారులు నివ్వెరపోయారు. దీంతో అతనికి నోటీసు ఇచ్చారు. అలీగఢ్‌లో 'ముకేశ్ కచోరీ' దుకాణం కచోరీలు, సమోసాలకు ప్రసిద్ధి చెందింది. నిత్యం ఇబ్బడి జనాలు బారులు తీరుతుండటంతో దుకాణదారు ముకేశ్‌పై స్థానికేతరులు వాణిజ్య పన్నుల విభాగానికి ఫిర్యాదు చేశారు. దీంతో సంబంధిత ఇన్‌స్పెక్టర్ బృందం కొద్ది రోజుల పాటు ముకేశ్ దుకాణానికి సమీపంలోనే మాటువేసి అమ్మకాలను పరిశీలించింది. వారి లెక్కల్లో అతను ఏటా రూ. 60 లక్షల నుంచి రూ. కోటి వరకు.. ఒక్కోసారి అంతకంటే ఎక్కువ కూడా సంపాదిస్తున్నట్లు తేలింది. దీంతో అతను దుకాణాన్ని జీఎస్టీ కింద నమోదు చేయకపోవడమే కాకుండా, ఎలాంటి పన్నులు చెల్లించడం లేదంటూ నోటీసు ఇచ్చారు. తాను 12 ఏళ్లుగా సమోసాలు, కచోరీలు అమ్ముకుంటూ బతుకుతున్నానని, తనకు ఇలాంటి వేమీ తెలియవని ముకేశ్ చెబుతున్నారు. జీఎస్టీ కింద నమోదు చేసుకుని, ఏడాది కాలానికి పన్ను చెల్లించాలని ముకేశ్‌కు అధికారులు సూచించారు.

ఎన్నికల ప్రక్రియ మొదలెట్టండి

(ముందటి పేజీ తరువాయి)

అనంతరం 30 రోజుల్లో మున్సిపాలిటీలు, కార్పొరేషన్‌లకు ఎన్నికలు నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల సంఘానికి ఆదేశాలు జారీ చేసింది. మున్సిపాలిటీల పాలకవర్గాల గడువు జులై 2తో ముగుస్తున్నందున ప్రభుత్వం ఎన్నికల నిర్వహణకు ఏర్పాటు చేయకపోవడాన్ని సవాలు చేస్తూ రాష్ట్ర ఎన్నికల సంఘం, టీసీ సంక్షేమ సంఘం పైకోర్టులో పిటిషన్లు దాఖలు చేశాయి. వీటిపై మంగళవారం జస్టిస్ నవీన్‌రావు విచారణ చేపట్టారు. పిటిషనర్ తరఫు సీనియర్ న్యాయవాది కె.జి.కృష్ణమూర్తి తదితరులు వాదనలు వినిపిస్తూ రాజ్యాంగంలోని అధికరణ 244(యు) ప్రకారం పాలకవర్గాల గడువు ముగిసేలోగా ఎన్నికలు నిర్వహించాల్సి ఉందన్నారు. ప్రస్తుత మున్సిపాలిటీ పాలకవర్గాల గడువు జులై 2తో ముగుస్తున్నా ప్రభుత్వం ఎన్నికల నిర్వహణకు చర్యలు తీసుకోవడంలేదని చెప్పారు. రాష్ట్ర ఎన్నికల సంఘం లేఖలు రాసినా పట్టించుకోలేదన్నారు. ఇప్పుడు పాలకవర్గాల గడువు ముగుస్తుందగా ప్రభుత్వం మళ్లీ గడువు కోరుతోందన్నారు.

ప్రభుత్వం తరఫున అదనపు అడ్వొకేట్ జనరల్ (ఏఏజీ) జె.రామచంద్రరావు వాదనలు వినిపిస్తూ అసెంబ్లీ రద్దు తర్వాత వాటి ఎన్నికలు, అనంతరం పార్లమెంట్, ఎంపీపీ, జడ్పీ వంటి స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో ప్రభుత్వం హడావిడిగా ఉందన్నారు. మున్సిపల్ చట్టానికి ప్రభుత్వం సవరణలు తీసుకువచ్చిందని, కొత్తగా 68 మున్సిపాలిటీలను ఏర్పాటు చేశామని, 173 గ్రామ పంచాయతీలను మున్సిపాలిటీలుగా మార్చడంతో పాటు మరో 131 పంచాయతీలను పక్కనే ఉన్న 42 మున్సిపాలిటీలు, కార్పొరేషన్‌లలో విలీనం చేసినట్లు చెప్పారు. ఈ నేపథ్యంలో ఎన్నికల నిర్వహణలో జాప్యం అనివార్యమన్నారు. ఎన్నికలకు ముందు వార్డుల విభజన తదితర ప్రక్రియలు పూర్తి చేయాలంటే 141 రోజులు పడుతుందన్నారు. అయితే ఓటర్ల జాబితాను 28 రోజుల్లో పూర్తి చేస్తామని పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ డైరెక్టర్ చెప్పారన్నారు. న్యాయమూర్తి జోక్యం చేసుకుంటూ వాటిని మినహాయిస్తే 109 రోజులు ఉంటుందని, అదనంగా 10 రోజులు మొత్తం 119 రోజుల్లో ఎన్నికలకు ముందస్తు ప్రక్రియను పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించారు. తక్షణం ఎన్నికల ముందస్తు ప్రక్రియను చేపట్టాలని సృష్టం చేశారు. అనంతరం 30 రోజుల్లో ఎన్నికల నిర్వహణకు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఎన్నికల సంఘానికి ఆదేశాలు జారీ చేశారు. ఈ దశలో పిటిషనర్ల తరఫు సీనియర్ న్యాయవాది కె.జి.కృష్ణమూర్తి జోక్యం చేసుకుంటూ రిజర్వేషన్‌ల ఖరారులో టీసీలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించేలా చూడాలన్నారు. ఏఏజీ జె.రామచంద్రరావు సమాధానమిస్తూ సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం మున్సిపాలిటీలు, కార్పొరేషన్‌లలో రిజర్వేషన్‌లు 50 శాతానికి మించరాదని తెలిపారు. ఆ మేరకు ఆర్డినెన్స్ ద్వారా చట్టసవరణ తీసుకువచ్చేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్లు చెప్పారు. టీసీలకు 21.5 శాతం రిజర్వేషన్‌లకు అవకాశం ఉందన్నారు. అయితే పిటిషనర్ తరఫు న్యాయవాది దీనికి అడ్డంతరం చెబుతూ టీసీ జనాభాను లెక్కించి దాని ప్రాతిపదికన నిర్ణయం తీసుకోవాలని సుప్రీంకోర్టు చెప్పిందన్నారు. దీనిపై విచారణను తరువాత చేపడతామంటూ న్యాయమూర్తి విచారణను 6 వారాలకు వాయిదా వేశారు.

30న అల్పపీడనం!

ఈనాడు, హైదరాబాద్ : బంగాళాఖాతం ఉత్తర ప్రాంతంలో ఈ నెల 30న అల్పపీడనం ఏర్పడే అవకాశాలున్నాయని, దీని ప్రభావంతో రుతుపవనాలు మరుగాలు కదలవచ్చని వాతావరణ అధికారి రాజారావు తెలిపారు. వాటి కదలికలు ప్రస్తుతం సాధారణంగా ఉండటం వల్లనే ఒక మాదిరి వర్షాలు కురుస్తున్నాయి. తెలంగాణలో ఒక ట్రెండు చోట్ల బుధవారం భారీ వర్షాలు పడవచ్చని కూడా ఆయన చెప్పారు.

మెడిసిన్ సీటు తెచ్చే ర్యాంకు రాలేదా ?
మంచి ర్యాంకు కోసం మరో ప్రయత్నం.
డాక్టర్స్‌గా మార్చుతోంది న్యూవిజన్..లాంగ్ టర్మ్ ప్రోగ్రామ్‌తో..
NEET-2020
LONG TERM COACHING
Classes From 28-06-2019
Limited Seats
మరోసారి నీట్ రాస్తున్నవారికి ఘనవిజయాన్నిస్తున్న అద్భుత ప్రోగ్రామ్
NEW VISION MEDICAL ACADEMY
KHAM

కంతనపల్లి, చనాక-కొరాటలకు

పర్యావరణ అనుమతి!

- అటవీ మంత్రిత్వశాఖకు పర్యావరణ సలహా కమిటీ సిఫార్సు
- ఐదు జిల్లాలకు తాగు, సాగు నీరు

ఈనాడు, హైదరాబాద్: రాష్ట్ర ప్రభుత్వం నిర్మిస్తున్న కంతనపల్లి (తుపాకులగూడెం) ప్రాజెక్టు, చనాక-కొరాట బ్యారేజీల నిర్మాణానికి సంబంధించి పర్యావరణ అనుమతుల జారీకి మార్గం సుగమమైంది. ఈ అనుమతుల జారీకి పర్యావరణ సలహా కమిటీ (ఈఏసీ) కేంద్ర పర్యావరణ, అటవీ మంత్రిత్వశాఖకు సిఫార్సు చేసింది. గత నెల 27న దిల్లీలో జరిగిన ఈఏసీ సమావేశంలో ఈ రెండు ప్రాజెక్టుల ఇంజినీర్లు పూర్తిస్థాయి సమాచారాన్ని నివేదించారు. ఈఏసీ సానుకూలత వ్యక్తంచేయడంతో ఇక పర్యావరణ తుది అనుమతుల జారీ లాంఛనమే.

30 టీఎంసీల కేటాయింపు..

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో గోదావరిపై పీవీ నర్సింహారావు కంతనపల్లి సుజల స్రవంతి ప్రాజెక్టును రాష్ట్ర ప్రభుత్వం నిర్మిస్తోంది. దేవాదుల ఎత్తిపోతలకు అనుబంధంగా చేపట్టిన ఈ ప్రాజెక్టు ద్వారా దేవాదుల ఎత్తిపోతల కింద ఉన్న 2,51,310 హెక్టారు, శ్రీరాంసాగర్ ప్రాజెక్టు 1, 2 దశల కింద ఉన్న 3.04 లక్షల హెక్టార్లకు సాగునీరు అందనుంది. ఇప్పటికే స్థిరీకరించిన ఆయకట్టుకు యాసంగి పంటల కోసం ఈ ప్రాజెక్టు ద్వారా నీటిని కేటాయించనున్నారు. దీంతోపాటు మార్గమధ్యలోని గ్రామాల తాగునీటికి కలిపి మొత్తం 30 టీఎంసీలను కేటాయించారు. ప్రాజెక్టుకు సంబంధించిన పర్యావరణ అనుమతులను మంత్రిత్వ శాఖ త్వరలోనే జారీ చేస్తుందని ఇంజినీర్ ఇన్ చీఫ్ నాగేందర్‌రావు తెలిపారు.

ఈఏసీ సానుకూల స్పందన

అదిలాబాద్ జిల్లాలో పెన్‌గంగపై నిర్మిస్తున్న చనాక-కొరాట బ్యారేజీ తెలంగాణ, మహారాష్ట్రల సాగు, తాగునీటికి ఉపయుక్తంగా మారనుంది. బ్యారేజీకి పర్యావరణ అనుమతులపై ఏర్పాటు చేసిన సమావేశంలో ఈఏసీ సానుకూలంగా స్పందించిందని, ఆ కమిటీ సదస్యోలన్నింటినీ నివృత్తి చేశామని ప్రాజెక్టు చీఫ్ ఇంజినీర్ జి.శ్రీనివాస్‌రెడ్డి వివరించారు. మంత్రిత్వ శాఖకు కూడా పూర్తి స్థాయి సమాచారం సమర్పించి పర్యావరణ అనుమతులు పొందుతామని తెలిపారు.

కంతనపల్లి సుజల స్రవంతి ప్రాజెక్టు స్వరూపం

నిర్మాణం విలువ	రూ.2,121 కోట్లు
ఎక్కడ	గోదావరి నదిపై
నీటి నిల్వ	30 టీఎంసీలు
భూ సేకరణ	674.18 హెక్టార్లు
స్థిరీకరించే ఆయకట్టు	5,55,310 హెక్టార్లు (దేవాదుల, ఎస్సారెస్పీ 1, 2 దశల కింద ఉన్న ఆయకట్టు కలిపి)
లబ్ధి పొందే జిల్లాలు	జయశంకర్ భూపాలపల్లి, నల్గొండ, ఖమ్మం
ప్రజాభిప్రాయ సేకరణ	27.09.2018 (ఏటూరు నాగారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించారు)

చనాక-కొరాట బ్యారేజీ స్వరూపం

నిర్మాణం విలువ	రూ. 399.16 కోట్లు
ఎక్కడ	పెన్‌గంగపై
నీటి నిల్వ	1.5 టీఎంసీ (తెలంగాణ, మహారాష్ట్రలకు 80:20 నిష్పత్తి)
ఆయకట్టు	6,677 హెక్టార్లు (తెలంగాణలో 5,463, మహారాష్ట్రలో 1214)
లబ్ధిపొందే ప్రాంతాలు	తెలంగాణలోని అదిలాబాద్, మహారాష్ట్రలోని కొన్ని గ్రామాలు
ప్రజాభిప్రాయ సేకరణ	24.05.2018 (అదిలాబాద్ జిల్లా తాంసి మండలం పిప్పలకోటి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించారు)

భైరతాబాద్ వినాయకుడి విగ్రహ నమూనా

61 అడుగుల భైరతాబాద్ గణనాథుడు

- 'శ్రీద్వాదశాదిత్య మహాగణపతి'గా నామకరణం
- నమూనా విడుదల

భైరతాబాద్, న్యూస్‌టుడే: ఏటా నవరాత్రి ఉత్సవాల్లో ప్రత్యేక చాటే భైరతాబాద్ వినాయకుడు ఈ ఏడాది సరికొత్త రూపంలో భక్తులకు దర్శనమివ్వనున్నారు. 12 తలలతో 'శ్రీద్వాదశాదిత్య మహాగణపతి' నామంతో కొలువు దీరనున్నారు. విగ్రహ నమూనాను మంగళవారం భైరతాబాద్‌లోని వినాయక మండపం వద్ద ఉత్సవ కమిటీ ఛైర్మన్ సింగరి సుదర్శన్, శిల్పి రాజేంద్రన్ తదితరులు విడుదల చేశారు. ఏటా దివ్యజ్ఞాన సిద్ధాంతి (విఠల శర్మ) సూచనలతో విగ్రహ నమూనాతోపాటు నామకరణం చేస్తారు. ఈ ఏడాది సైతం ఆయన సూచనలతో గణనాథుడికి నామకరణం చేశామని కమిటీ సభ్యులు తెలిపారు. ఇప్పటివరకు విగ్రహం ఎత్తు 60 అడుగులే గరిష్ఠం కాగా.. ఈ సారి 61 అడుగులు ఉండనుంది.

- 'శ్రీద్వాదశాదిత్య మహాగణపతి' విగ్రహం వెడల్పు 28 అడుగులు.
- వినాయకుడిని తొలిసారిగా 12 తలలతో తయారుచేస్తున్నారు. కుడి, ఎడమల్లో ఐదేసి తలల్పి రూపుదిద్దడంతోపాటు ప్రధాన తల పైభాగంలోనూ మరో తలను ఏర్పాటు చేయనున్నారు. మొత్తం 14 చేతులు ఉంటాయి.
- విగ్రహం పైభాగంలో 12 సర్పాలు, విగ్రహం కింది భాగం నుంచి మధ్య 20 అడుగుల ఎత్తులో ఏడు గుర్రాలు ఉంటాయి. అదే మండపంలో వినాయకుడి పక్కనే కుడివైపున మహాలక్ష్మివుతోపాటు ఏకాదశీదేవి విగ్రహం, ఎడమ వైపున మహాకాళితో పాటు త్రిమూర్తుల విగ్రహాలు ఉంటాయి.
- ఏటా మహాగణపతి మండపానికి రెండువైపులా మరో రెండు మండపాలను ఏర్పాటు చేసి ఇతర విగ్రహాలను ప్రతిష్ఠించడం ఆనవాయితీగా వస్తోంది. అందులో భాగంగా ఈ ఏడాది వినాయకుడికి కుడివైపున సిద్ధబుద్ధి దేవి, ఎడమవైపున దత్తాత్రేయుల విగ్రహాలు కొలువుదీరనున్నాయి.

పేదలపై తెలంగాణ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు: ఎంపీ అర్వింద్

ఈనాడు, దిల్లీ: పేదలపై తెలంగాణ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్ విమర్శించారు. కేంద్రం ప్రవేశపెట్టిన ఆయుష్మాన్ భారత్ పథకంలో చేరకపోవడమే దీనికి నిదర్శనమన్నారు. మంగళవారం లోక్‌సభలో రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానం సందర్భంగా ఆయన మాట్లాడారు. తప్పుడు ప్రచారంతో ప్రధాని మోదీని ఇరుకున పెట్టాలని చూసిన ప్రతిపక్షాల కళ్లను ఓటు అనే ఆయుధంతో ప్రజలు తెరిపించారన్నారు. ప్రధానమంత్రి ఆవాస్‌యోజన, స్వచ్ఛభారత్ వంటి కార్యక్రమాలతో మహిళల గౌరవం పెంచేలా మోదీ ప్రభుత్వం పనిచేసిందన్నారు. స్వచ్ఛభారత్ నిధులను రాష్ట్ర ప్రభుత్వం మళ్లించినట్లు కాగ్ నివేదికలో తేలడమే దానికి నిదర్శనమన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పరస్పరం సహకరించుకుంటేనే 2022 నాటికి అందరికీ ఇళ్లు నిర్మించడం సాధ్యమవుతుందని, రాష్ట్ర ప్రభుత్వ చర్యల వల్ల తెలంగాణ ప్రజలు సొంతింటి కల నెరవేరేలా కనిపించడం లేదన్నారు. నిజామాబాద్ పార్లమెంటు స్థానానికి జరిగిన ఎన్నికల్లో 178 మంది పసుపు రైతులు పోటీ చేసిన అంశాన్ని సభ ముందుంచిన ఎంపీ, వారి ఆకాంక్షలు నెరవేరేలా పసుపు బోర్డు ఏర్పాటు చేయాలని ప్రధాని మోదీకి విజ్ఞప్తి చేశారు.

డి-బ్లాక్ వెనుక భాగంలో సీఎం కార్యాలయం?

- అక్కడే కొత్త సచివాలయ శంకుస్థాపనకు ఏర్పాట్లు
- రేపు ఉదయం 11 గంటలకు ముహూర్తం

ఈనాడు, హైదరాబాద్: నూతన సచివాలయ భవనం సరికొత్త రూపురేఖలను సంతరించుకోనుంది. ప్రస్తుతం సీఎం కార్యాలయం సమతా బ్లాక్‌లో ఉండగా... కొత్త సచివాలయంలో దాన్ని డి-బ్లాక్ వెనుక నిర్మించే అవకాశాలు కనిపిస్తున్నాయి. సచివాలయం కొత్త భవన నిర్మాణంలకు డీ బ్లాక్ వెనుక భాగంలో పార్కింగ్ ఎదురుగా ఉన్న గార్డెన్‌లో శంకుస్థాపన చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. సాధారణంగా శంకుస్థాపన స్థలాన్ని విశిష్టమైనదిగా భావిస్తారు. నిర్మాణంలో అది కీలక స్థానంలో ఉంటుంది. వాస్తు నిపుణులు సచివాలయం మొత్తాన్ని పరిశీలించి చివరికి డి-బ్లాక్ వెనుక గల తోట స్థలాన్ని ఎంపిక చేశారు. గురువారం ఉదయం 11 గంటలకు ముఖ్యమంత్రి కేసీఆర్ చేతుల మీదుగా భూమి పూజ జరుగుతుంది. సీఎంతోపాటు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, సీఎస్ ఎస్‌కే జోషి, డీజీపీ మహేందర్‌రెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొంటారు.

కొత్త సచివాలయ శంకుస్థాపనకు డి-బ్లాక్ వెనుకభాగంలో గుంత తీస్తున్న సిబ్బంది

సచివాలయ నిర్మాణంలో భాగంగా శంకుస్థాపన కోసం వలు స్థలాలను అన్వేషించారు. చివరికి వాస్తు నిపుణుడి సలహాతో డి-బ్లాక్ వెనుక గల స్థలాన్ని ఎంపిక చేశారు. అక్కడ శంకుస్థాపనకు రోడ్లు భవనాల శాఖ అధికారులు మంగళవారం గుంత తీయించారు. పోలీసు ఉన్నతాధికారులు చౌహాన్ తదితరులు ఈ ఏర్పాట్లను పరిశీలించారు. సుమారు నాలుగు లక్షల చదరపు అడుగులలో భవనాలు నిర్మించాలని ప్రభుత్వం భావిస్తోంది. శంకుస్థాపన చేయనున్న స్థలం డి-బ్లాక్ గోడను ఆనుకొని ఉంది. దానికి వెనుక భాగంలోని విద్యుత్ కార్యాలయాలు, మింట్ కాంపౌండ్, ఉద్యోగ కార్యాలయాలు ఉన్నాయి. ఆయా భవనాలను కూడా స్వాధీనం చేసుకొని, సచివాలయ పరిధిని విస్తరించి, చతురస్రాకారంలో తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం సన్నద్ధమవుతోంది.

మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటుపై ఉత్తర్వులు

కొత్త సచివాలయం, శాసనసభ నిర్మాణం కోసం రోడ్లు, భవనాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి అధ్యక్షతన మంత్రులు కొప్పుల ఈశ్వర్, శ్రీనివాస్‌గౌడ్‌లు సభ్యులుగా మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటుపై తాజాగా ఉత్తర్వులు జారీ అయ్యాయి. దీనికి రోడ్లు, భవనాల శాఖ ముఖ్య కార్యదర్శి ఎస్‌నీశర్మ సభ్యకార్యదర్శిగా వ్యవహరిస్తారు. సాధ్యమైనంత త్వరగా నివేదిక ఇవ్వాలని ఉపసంఘాన్ని ప్రభుత్వం ఆదేశించింది.

వీఆర్‌ఏను నరికి చంపిన దాయాది

- తల, మొండెం వేరై అక్కడికక్కడే మృతి
- జోగులాంబ గద్వాల జిల్లాలో ఘటన

ధరూర్, న్యూస్‌టుడే: ఉద్యోగం విషయంలో తలెత్తిన వివాదంతో దాయాది.. ఓ గ్రామ రెవెన్యూ సహాయకుడి (వీఆర్‌ఏ)ని నరికి చంపిన సంఘటన మంగళవారం జోగులాంబ గద్వాల జిల్లా ధరూరు మండలంలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ర్యాలంపాడుకు చెందిన చాకలి పెద్ద తాయన్న గ్రామ సేవకుడిగా పనిచేసేవాడు. వారసత్వంగా వస్తున్న ఈ వృత్తిని అప్పట్లో విడతల వారీగా దాయాదులు నిర్వహించేవారు. రెండేళ్ల కిందట పెద్ద తాయన్న చనిపోవటంతో ఆయన కుమారుడు రాజు (35)కు వీఆర్‌ఏగా ఉద్యోగం వచ్చింది. ఇన్నాళ్లు విడతల వారీగా విధులు నిర్వహించిన వారికి అవకాశం లేకుండా పోయింది. దీంతో ఉద్యోగం చేస్తున్న వారిని ఎంతో కొంత మొత్తం నెలనెలా తమకు ఇవ్వాలని దాయాదులు డిమాండ్ చేస్తున్నారు. ఇందుకు ఒత్తిడి తేగా రాజు అంగీకరించలేదు. ఈ విషయంలో వివాదం తలెత్తడంతో రాజు భార్యాపిల్లలతో గ్రామాన్ని వీడి ధరూరులో నివసిస్తున్నాడు. రాజుపై కక్షగట్టిన దాయాదులే ఒకరైన వెంకన్న అవకాశం కోసం వేచిచూశారు. మంగళవారం ర్యాలంపాడుకు వచ్చిన రాజు గ్రామ నడిబొడ్డున ఉన్న ఆంజనేయస్వామి ఆలయం దగ్గర ద్విచక్రవాహనంపై ఉండగా వెనుక నుంచి వేట కొడవలితో దాడిచేశాడు. కుప్పకూలిన రాజు గొంతుపై మరోసారి వెంకన్న నరకడంతో తల, మొండెం వేరై అక్కడికక్కడే మృతిచెందాడు.

ఇద్దరి సమాధి ఒకే చోట పెట్టండి

- లేఖ రాసి ప్రేమజంట ఆత్మహత్యాయత్నం
- యువకుడి మృతి, యువతి పరిస్థితి విషమం

బైతన్నపురం, న్యూస్‌టుడే: ప్రేమించుకున్నారు.. పెళ్లి చేసుకుందామనుకున్నారు.. కానీ పెద్దలు అంగీకరిస్తారో లేదోననే ఆందోళనతో ఆత్మహత్య యత్నించడంతో యువకుడు మృతిచెందగా యువతి మృత్యువుతో పోరాడుతోంది. ప్రేమజంటకు సంబంధించిన రెండు కుటుంబాల్లో తీవ్ర విషాదం మిగిల్చిన సంఘటన వైరన్నపురి రాణా పరిధిలో జరిగింది. నల్గొండ జిల్లా పిడోపల్లి మండలం రంగారెడ్డిగూడకు చెందిన సందీప్ రెడ్డి(27) ఎంఫార్మస్ పూర్తి చేశాడు. తనకు ముంబయిలో ఉద్యోగం వచ్చిందని మూడు మాసాలుగా అక్కడే ఉంటున్నట్లు కుటుంబసభ్యులకు చెప్పి హైదరాబాద్ బైతన్నపురిలో గది అద్దెకు తీసుకుని ఉంటున్నాడు. అదే జిల్లా దామరచర్లకు చెందిన యువతి(22) నగరంలోని హస్టిల్ నాపురంలో ఉంటూ దిల్‌సుఖ్‌నగర్‌లోని ఓ ప్రైవేటు కళాశాలలో డిగ్రీ రెండో సంవత్సరం చదువుతోంది. ఇద్దరు కూడా బంధువులే కావడంతో వారి మధ్య ఉన్న పరిచయం ప్రేమగా మారింది. ప్రేమ విషయం కుటుంబసభ్యులకు చెప్పకపోగా చెబితే అంగీకరిస్తారో లేదోననేభయంతో వారు ఆత్మహత్య చేసుకోవడానికి నిర్ణయం తీసుకున్నారు. సందీప్‌రెడ్డి గుళికల మందు తీసుకురాగా దాన్ని శీతల పానీయంలో కలిపి సోమవారం రాత్రి ఇద్దరు తాగారు. యువకుడు మృతిచెందగా యువతి ఆసుపత్రిలో చావుబతుకుల మధ్య కొట్టుమిట్టాడుతోంది. మలక్‌పేట యశోద ఆసుపత్రి అత్యవసర విభాగంలో చేర్పించి చికిత్స అందిస్తున్నారు. సంఘటన స్థలంలో 'మా చివరి కోరిక ఇద్దరి సమాధి ఒకే దగ్గర పెట్టాలి' అని రాసిన లేఖ లభించింది. ఇద్దరూ ప్రేమించుకున్న విషయం తమ రెండు కుటుంబాలకు తెలియదని, తమ మధ్య ఎలాంటి గొడవలు లేవని సందీప్ రెడ్డి తండ్రి తిప్పరి రాంరెడ్డి చెప్పారు.

సందీప్‌రెడ్డి

మరో 15 వేల పోలీసు ఉద్యోగాల భర్తీ!

- ఖాళీల వివరాలు సేకరించే పనిలో నిమగ్నమైన అధికారులు

ఈనాడు, హైదరాబాద్: గతేడు ఆరంభమైన పోలీసు నియామక ప్రక్రియ తుది దశకు చేరుకోవడంతో అధికారులు మరో దఫా 15 వేల ఉద్యోగాల భర్తీకి సమాయత్తమవుతున్నారు. ఇందుకు ఇది వరకే ప్రభుత్వం సూత్రప్రాయంగా అంగీకారం తెలిపిన నేపథ్యంలో కొత్త జిల్లాల ప్రాతిపదికన మంజూరైన పోస్టులు, ఖాళీల వివరాలు సేకరించే పనిలో అధికారులు నిమగ్నమయ్యారు.

తెలంగాణ ఏర్పడిన తర్వాత ప్రభుత్వం పోలీసు ఉద్యోగాల భర్తీకి పెద్దపీట వేసింది. 2015లో పది వేల ఉద్యోగాలు భర్తీ చేయగా..2018 మే నెలలో 18 వేల ఉద్యోగాల భర్తీకి ప్రకటన విడుదల చేసింది. దానికి సంబంధించి కానిస్టేబుల్, ఎస్సై ఉద్యోగాలకు తుది పరీక్ష పూర్తయింది. అర్హులైన అభ్యర్థుల ధ్రువపత్రాల పరిశీలన కూడా ముగిసింది. కటాఫ్ మార్కుల్ని ప్రకటించడం ఒక్కటే మిగిలి ఉండగా..వారం రోజుల్లో అది కూడా పూర్తవుతుందని భావిస్తున్నారు. ఎంపికైన అభ్యర్థులకు జులై నుంచి శిక్షణ ఇవ్వాలని ఇప్పటికే నిర్ణయించారు. దాంతో సంబంధిత ఉద్యోగ ప్రకటనకు సంబంధించి రాష్ట్రస్థాయి పోలీసు నియామక మండలివేపట్టిన భర్తీప్రక్రియ పూర్తయినట్లవుతుంది.

ప్రభుత్వ అనుమతే తరువాయి

మరో దఫా 15 వేల పోలీసు ఉద్యోగాలు మంజూరు చేస్తామని ప్రభుత్వం గతంలోనే ప్రకటించింది. దానికి సంబంధించి అధికారిక ప్రకటన విడుదలైన వెంటనే నియామక ప్రక్రియను ఆరంభించేందుకు పోలీసు నియామక మండలి అధికారులు సిద్ధమవుతున్నారు. తదుపరి నియామకాలు కొత్త జిల్లాల ప్రాతిపదికన జరుగుతాయని ప్రభుత్వం ఇదివరకే పేర్కొన్న నేపథ్యంలో ఈ మేరకు ఖాళీల జాబితా సిద్ధం చేసే కసరత్తును ముమ్మరం చేశారు. "కొత్తగా ఏర్పాటైన జిల్లాలకు మంజూరైన పోస్టులు, ఖాళీల వివరాలు సేకరించి దానికి అనుగుణంగా ఉద్యోగ ప్రకటన జారీ చేస్తాం. ప్రభుత్వం నుంచి ఆదేశాలు అందిన వెంటనే భర్తీ ప్రక్రియను ఆరంభిస్తాం" అని పోలీసు నియామక మండలి అధికారులు పేర్కొన్నారు.

త్వరలో 17 వేల మంది పారిశుద్ధ్య కార్మికుల నియామకం!

రాష్ట్రంలోని పంచాయతీల్లో త్వరలో దాదాపు 17 వేల మంది పారిశుద్ధ్య కార్మికులు నియమితులయ్యే అవకాశం ఉంది. ప్రస్తుతం విధుల్లో ఉన్నవారికి, కొత్తగా చేరేవారికి నెలకు రూ.8,500 చొప్పున వేతనం అందనుంది. కొత్తవారి ఎంపిక విధివిధానాలపై పంచాయతీరాజ్ శాఖ నుంచి వెళ్లిన దస్త్రం ప్రస్తుతం ప్రభుత్వ పరిశీలనలో ఉన్నట్లు సమాచారం. రాష్ట్రంలో ఇప్పటికే ప్రతి పంచాయతీకి ఒక్కో కార్యదర్శిని ప్రభుత్వం నియమించింది. ఇప్పుడు వాటి అవసరాలకు అనుగుణంగా పారిశుద్ధ్య కార్మికులనూ నియమించే యోచనలో ఉంది. కొత్త నియామకాలపై ప్రభుత్వం గత ఏడాదే ప్రకటించినప్పటికీ.. వరస ఎన్నికల కారణంగా దీనిపై తుది నిర్ణయం తీసుకోవడంలో జాప్యం ఏర్పడింది. ఇప్పుడు ఎన్నికలన్నీ పూర్తైనటంతో.. పంచాయతీరాజ్ శాఖ నుంచి వెళ్లిన దస్త్రం ముందుకు కదులుతున్నట్లు తెలిసింది. పంచాయతీరాజ్ శాఖ అంచనా ప్రకారం.. ప్రస్తుతం పని చేస్తున్న వారు కాకుండా ప్రతి 500 జనాభాకు ఒకరు చొప్పున లెక్కిస్తే దాదాపు 17 వేల మంది పారిశుద్ధ్య కార్మికులు అవసరం. ప్రస్తుత కార్మికులకు వేతనాలు నామమాత్రంగా ఉన్నాయి. వేతనాలను పెంచాలని ప్రభుత్వం ఇప్పటికే నిర్ణయించటంతో.. దీనికి అనుగుణంగా నెలకు రూ.8,500 చొప్పున ఇచ్చేలా పంచాయతీరాజ్ శాఖ ప్రతిపాదించింది. వేతనం పెంచుతున్నందున వీరి పేరును 'ఐపుశాఖ ప్రయోజన పనివారిగా' మార్చు చేసి.. గ్రామాల్లో పన్నుల వసూళ్లు తదితర పనులకూ ఉపయోగించుకోవాలనే ప్రతిపాదనలూ ఉన్నాయి.

తెలంగాణ అప్పులు రూ.1,80,239 కోట్లు

- ఐదేళ్లలో 159% పెరిగిన రుణభారం
- రాజ్యసభలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ వెల్లడి

ఈనాడు, దిల్లీ: తెలంగాణ రాష్ట్ర అప్పులు గత ఆయిదేళ్లలో 159% పెరిగినట్లు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ వెల్లడించారు. 2014 జూన్ 2తో పోలిస్తే తెలంగాణ ప్రభుత్వం ఆయిదేళ్ల కాలంలో రెట్టింపు అప్పులు చేసిన మాట వాస్తవమేనా? అని మంగళవారం రాజ్యసభలో కాంగ్రెస్ సభ్యుడు ఎం.ఎ.ఖాన్ అడిగిన లిఖిత పూర్వక ప్రశ్నకు మంత్రి సమాధానమిచ్చారు. "2014 జూన్ 2 నాటికి తెలంగాణ అప్పులు రూ.69,517 కోట్లు. 2018-19 బడ్జెట్ నాటికి అవి రూ.1,80,239 కోట్లకు చేరాయి. 2019 మార్చి నాటికున్న లెక్కల ప్రకారం ఐదేళ్లలో రుణాలు 159% పెరిగాయి. డిస్కంలు రుణ భారాన్ని స్వీకరించడానికి వీలుగా కేంద్ర ప్రభుత్వం ఎస్ఆర్‌టీఎం పరిధికి మించి ఒకసారి అదనపు రుణాలు తీసుకోవడానికి అనుమతి ఇచ్చింది. ఉదయ్ పథకం కింద 2016-17లో మరోసారి రూ.8,923 కోట్ల అదనపు రుణం తీసుకోవడానికి తెలంగాణ ప్రభుత్వానికి అనుమతి ఇచ్చాం" అని తెలిపారు.

కేంద్రమంత్రి చెప్పిన ప్రకారం అప్పులు, చెల్లించే వడ్డీ వివరాలిలా ఉన్నాయి (రూ.కోట్లలో)

ఆర్థిక సంవత్సరం	2014–15	2015–16	2016–17	2017–18	2018–19
మొత్తం రుణభారం	79,880	97,992	1,34,738	1,51,133	1,80,239
వడ్డీలు, రుణాల చెల్లింపు	5,593	7,942	8,609	11,139	11,691

రైలు బోగీ నుంచి వెలువడుతున్న మంటలు

సిబ్బంది వాహనాన్ని ఢీకొన్న రైలు: ముగ్గురి మృతి

- ఒడిశాలో ప్రమాదం

రాయగడ పట్టణం, న్యూస్‌టుడే: రైల్వే అధికారుల నిర్లక్ష్యానికి మూడు నిండు ప్రాణాలు బలైపోయాయి. తూర్పు కోస్తా రైల్వేలోని కొరాపుట్-రాయగడ మార్గంలో విద్యుదీకరణ పనుల్లో ఓవర్ హెడ్ ఎక్విప్‌మెంట్ (ఓ.హెచ్.ఈ) రైలులో (టవర్ కార్లలో) సిబ్బంది పరీక్షిస్తున్న సమయంలో ఆదేమార్గంలో వచ్చిన హావ్‌డా- జగదల్‌పూర్ సమలేశ్వర్ ఎక్స్‌ప్రెస్ ఢీకొట్టింది. ఈ ఘటనలో ముగ్గురు ఓహెచ్‌ఈ సిబ్బంది దుర్మరణం పాలయ్యారు. రాయగడ 15 కిలోమీటర్ల దూరంలో కెబెడిగూడ స్టేషన్ సమీపంలో అంగారి గూడ వద్ద ఈ ఘటన జరిగింది. ప్రమాదాన్ని ముందే గమనించిన కొంతమంది సిబ్బంది రైలు నుంచి దూకడంతో స్వల్పగాయాలతో బయటపడ్డారు. టవర్ కార్‌పై పనిచేస్తున్న సురేష్ అనే సాంకేతిక నిపుణుడు ఘటనా స్థలంలో మృతి చెందినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. ఈ ఘటనలో అదే బోగీకి నిప్పంటుకుని మంటలు వ్యాపించడంతో సాగర్ (సీనియర్ సెక్షన్ ఇంజినీర్), గౌరినాయుడు (సాంకేతిక నిపుణుడు) అనే మరో ఇద్దరు సిబ్బంది దుర్మరణం పాలైనట్లు అధికారులు తెలిపారు. ఓహెచ్‌ఈ రైలు సిబ్బంది విధుల్లో ఉండగా అదే ట్రాక్‌పై సమలేశ్వరి ఎక్స్‌ప్రెస్‌ను ఎలా పంపించారనేది ప్రశ్నార్థకంగా మారింది.

వేడి కూరలో పడి బాలుడి మృతి

హర్షల్

ముంబయి, న్యూస్‌టుడే: వేడి కూరలో పడి బౌరంగాబాద్‌లో ఓ బాలుడు మృతి చెందాడు. బౌరంగాబాద్ చిక ల్‌ఠాణా ప్రాంతంలోని ఫష్టుక్ గార్డన్ సమీపంలో సంతోష్ గాదు కుటుంబం నివాసముంటుంది. సోమవారం రాత్రి బోజనం చేసిన దుకు సిద్ధం చేస్తుండగా సంతోష్ కుమారుడు హర్షల్ (3) ఆడుకుంటూ వచ్చి అక్కడే పెట్టిన కూర పాత్రలో పడిపోయాడు. వేడిగా ఉండటంతో ముఖమంతా కాలిపోయింది. తల్లిదండ్రులు సమీపంలోని ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ మంగళవారం ఉదయం మృతిచెందాడు.

ప్రభుత్వ పాఠశాలలో ప్రవేశాలు ఫుల్

చందుర్లు, న్యూస్‌టుడే: విద్యార్థులు లేక ఉన్న పాఠశాలలు మూతపడుతున్నాయి. ఇటువంటి తరుణంలో ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకోవడానికి బడిబాట కార్యక్రమం ద్వారా చైతన్యపరుచ చేస్తున్నారు. అయినా కొన్ని పాఠశాలలను విద్యార్థుల కొరత వేధిస్తోంది. రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండల కేంద్రంలో పరిస్థితి ఇందుకు భిన్నం. మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో గత విద్యా సంవత్సరం 23 మంది ఉండేవారు. ఈ పాఠశాల కూడా మూతపడే వాటి సరసన చేరుకుంటుందని భావించిన ఉపాధ్యాయులు ఆంగ్లమాధ్యమంలో బోధిస్తామని చెప్పారు. దీంతో ప్రైవేటు పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు ప్రభుత్వ పాఠశాల దారిపట్టారు. దీంతో విద్యార్థుల సంఖ్య 300కు చేరింది. సరిపడా తరగతి గదులు లేకపోవడంతో ప్రవేశాలు పూర్తయినట్లు మంగళవారం పాఠశాల గేటు పక్కన ఉన్న గోడకు నోటీసు బోర్డు పెట్టారు.

పాఠశాల గేటుకు ఏర్పాటు చేసిన బోర్డు

VIT AP AMARAVATI
VIT-AP SCHOOL OF LAW (VSL)
For Bright Career in Legal Profession / Legal Administration
Join 5-year Integrated
B.A., LL.B. (Hons) | B.B.A., LL.B. (Hons) in VIT-AP
[Approved by Bar Council of India]
Key Features:
- Fully Flexible Credit System (FFCS)
- Moot Court Sessions
- Qualified Faculty
- Internships
- Foreign language option
- Softskill improvement programme
- Legal Aid Clinic Sessions
- Legal problem solving / Project Based Learning
- Fully equipped law Library with online Law databases
- Computer Lab
- Separate Hostels for Boys & Girls
- University Buses for Day Scholars
Eligibility Criteria:
- Intermediate / +2 in any group with 60% aggregate
- 2019 CLAT / LSAT Score
Apply for Admissions
Last Date to Apply online :- Monday, 15th July 2019
Date of Admission Counselling :- Monday, 22nd July 2019
Application Fee :- Rs.850/-
VIT-AP University, Near AP Secretariat
Amaravati, Andhra Pradesh - 522237
ADMISSION HELPLINE 7901091283 | 0863-2370444
Website : www.vitap.ac.in E-mail : admission@vitap.ac.in
/vitap.university @vitap.university @VITAPuniversity vit-ap VITAP

VENKEY

ఈనాడు సన్నద్ధత కొరవడిన సంస్కరణ

పర్యావరణ హితకరమైన రవాణా వ్యవస్థ ఆవిష్కరణలో భాగంగా నిర్ణీత కాలావధిలో విద్యుత్ వాహనాల వినియోగం పెంచే విధివిధానాల ఆవశ్యకతను కొన్నాళ్లుగా నీతి ఆయోగ్ తరచూ ప్రస్తావిస్తోంది. 2023 సంవత్సరం నాటికి శిలాజ ఇంధనాలతో నడిచే ఆటోలు, తరవాతి రెండేళ్లలో స్కూటర్లు మోటార్ సైకిళ్ల స్థానే విద్యుత్ వాహనాల తయారీ పట్టాలకు ఎక్కాలన్న తాజా ప్రతిపాదన తీవ్ర కలకలం రేపుతోంది. దేశంలో 2030నాటికి రోడ్డెక్కే నూరు శాతం విద్యుత్ వాహనాలే ఉండాలన్న సర్కారీ ప్రకటన ఆచరణ సాధ్యం కానిదని భారత వాహన తయారీదారుల సంఘం (సియామ్) రెండేళ్లనాడే తోసిపుచ్చింది. ఆరేళ్లలోపు ద్విచక్ర, త్రిచక్ర వాహనాలన్నీ విద్యుత్తుతో నడిచేలా చూడటం అసాధ్యమని ఇప్పుడు దిగ్గజ వాహన తయారీ సంస్థలూ అంతే దృఢంగా సృష్టికరిస్తున్నాయి! విద్యుత్ వాహనాలకు అత్యంత కీలక అదనపు బ్యాటరీ. ప్రస్తుతం ఆ రకం బ్యాటరీలన్నింటి తయారీకి లిథియమే ప్రాణధారం. దాంతోపాటు కోబాల్ట్, నికెల్ వంటివీ అవసరమవుతాయి. ద్విచక్ర వాహనాల ధరలో 70 శాతం దాకా, కార్ల తయారీ ఖర్చులో 50 శాతం మేర బ్యాటరీకే వెచ్చించాల్సి ఉంటుంది. బ్యాటరీ ముడి పదార్థాల దిగుమతుల నిమిత్తం కొన్ని దేశాలపైనే తక్కినవన్నీ ఆధారపడాల్సిరావడం, అవసరాలకు తగినంత సరఫరాలు లేకపోవడం మూలాన- పెట్రోలు రకంతో పోలిస్తే విద్యుత్ వాహనం ఖరీదు రెండింతల దాకా ఉంటోంది. దేశంలో బొగ్గు ఆధారిత విద్యుత్ కర్మాగారాలపై పడనున్న అదనపు భారం రూపేణా కాలుష్యమూ జోరెత్తే ముప్పుంది. ఎప్పుడైనా గ్రిడ్ వైఫల్యం సంభవిస్తే కోట్లాది వాహనాల గతేమిటి? ఇటువంటి మౌలిక అంశాల్ని లోతుగా తర్కించకుండా, అనివార్య సమస్యలకు సమర్థ పరిష్కారాలు అన్వేషించకుండా తొందరపడితే వ్యూహకర్తలు అభాసుపాలు కాక తప్పదు!

పట్టపగ్గాల్లేకుండా వాయు, వాహన కాలుష్యం దేశదేశాల్ని హడలెత్తిస్తోంది. ప్రజారోగ్య సంరక్షణకు సంబంధించి విశ్వవ్యాప్తంగా నేడు ఆత్యయిక స్థితి నెలకొన్నట్లు ప్రపంచ ఆరోగ్య సంస్థే నిగ్గుతేలిన మాటా నిజం. రెండేళ్ల క్రితం కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి 42 అంచెల కార్యాచరణను ప్రకటిస్తూ డీజిల్ వాహనాల రద్దును ప్రస్తావించింది. ఇండియాలో సుమారు 22 కోట్ల మోటారు వాహనాల వల్ల రోజూ 630 టన్నుల సల్ఫర్ డయాక్సైడ్, 270 టన్నుల నైట్రోజన్ ఆక్సైడ్, రెండు వేల టన్నులకు పైగా కర్బన ఉద్గారాలు గాలిలో మిళితమవుతున్నాయన్న గణాంకాలు అప్పట్లోనే వెలుగు చూశాయి. కాలుష్య విరుగుడు వ్యూహాల్లో భాగంగా బ్రిటన్, ఫ్రాన్స్ 2040 సంవత్సరానికల్లా పాత మోటారు వాహనాల్ని నిషేధించాలని తీర్మానించాయి. అంతకు పడేళ్ల ముందే 2030 నాటికి దేశంలో విద్యుత్ వాహనాలే ఉండాలని నాడు గిరిగీసిన మోదీ సర్కారు- పారిశ్రామిక వర్గాల నుంచి, ప్రజానీకం నుంచి గట్టి వ్యతిరేకత వ్యక్తమయ్యేసరికి వెనక్కి తగ్గింది. ఆ ప్రతిపాదనను తిరగదోడిన నీతి ఆయోగ్- గడువుకన్నా ముందే ద్విచక్ర, త్రిచక్ర వాహన వినియోగంలో మార్పులు లక్ష్యించడం సహజంగానే వివాదాస్పదమవుతోంది. విడిభాగాల విషయంలోనూ అభ్యంతరాలున్నాయి. ప్రస్తుతం కార్ల తయారీలో 10-15 శాతం వరకు విదేశాల నుంచి రప్పించిన విడిభాగాలను ఉపయోగిస్తున్నారు. విద్యుత్ వాహనాలత్రైతే 70 శాతం అంతకుమించి విడిభాగాల దిగుమతులే ముఖ్యాధారం కానున్నాయి. బ్యాటరీలో కోబాల్ట్ స్థానే గంధకం, సోడియం, మెగ్నీసియాల వాడకంపై కొన్ని దేశాలు పరిశోధనల్లో మునిగితేలుతుంటే- కార్యాచరణలో ఇబ్బందులు, అత్యావశ్యక ప్రత్యామ్నాయాల యోచన లేని నీతి ఆయోగ్ గుడ్డిగా ముందుకు దూసుకుపోడమనడం కోరి కష్టాలు తెచ్చుకోవడమే.

ఏడైనా సమస్య తాలూకు లోతుపాతుల్ని ఆకళించుకోవడం ఒకెత్తు. సహేతుక దృక్పథంతో సజావుగా పరిష్కరించడం మరొకెత్తు. రమారమి 80 శాతం కాలుష్యానికి పడేళ్లకు పైబడిన వాహనాలే ప్రధాన కారకాలుగా నాలుగు సంవత్సరాల క్రితం 'పిఠిగ్' (భారత వాణిజ్య పారిశ్రామిక సంస్థల సమాఖ్య) నివేదిక వెల్లడించిన తరుణంలో- సుమారు 2.8 కోట్ల వాహనాల్ని రోడ్డెక్కకుండా నియంత్రించే యత్నంపై గగ్గోలు పుట్టింది. కొన్నేళ్లు వాడిన దరిమిలా వాహనాల్ని మూలన పారేసి కొత్తవి కొనుక్కోవడం విదేశాల్లో పరిపాటి కావచ్చు. దేశీయంగా ఆ ఊసే అసంఖ్యాకులకు పిడుగుపాటు. నాడు అలా గడువు మీరినవంటూ వాహనాలకు టోకున మరణ శాసనం విధించబోయిన తొందరపాటుతనమే, కేంద్ర మంత్రివర్గం తాజాగా ఆమోదించిన మోటారు వాహనాల (సవరణ) బిల్లులోనూ ప్రస్పుటమవుతోంది. ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనలకు జరిమానాలు రెట్టింపు చేయాలంటున్న బిల్లు ప్రకారం- అంబులెన్స్, ఇతర అత్యవసర వాహనాలకు దారివ్వనట్లయితే రూ.10 వేల మొత్తం ముక్కుపిండి దండుకుంటారట! ఇంతలంతలుపట్టిన జనాభా పరిమాణానికి దీటుగా రహదారుల నిర్వహణ సంగతి గాలికొదిలేసిన ప్రభుత్వ యంత్రాంగమూ, ట్రాఫిక్ పద్మవ్యూహంలో అడుగు కదపలేక ఇక్కట్లుపాలవుతున్న సామాన్య పౌరులూ... ఎవరు చెల్లించాలి ఆ జరిమానా? కాలుష్య కట్టడిలో, పర్యావరణ పరిరక్షణలో పౌరసమాజ క్రియాశీల భాగస్వామ్యం అత్యంత కీలకమైందని ఎన్నో దేశాల్లో రుజువైంది. ఇక్కడా అదే ఒరవడి కావాలి. జనజీవితంలో అంతర్భాగమైన వాహనాల్ని గడువు తీరగానే తుక్కుగా జమకట్టాలనే బదులు కాలుష్య నియంత్రణ వ్యూహాలతో వాటి ఆయుర్దాయం పెంపొందించడం ఉభయతారకమవుతుంది. తగినన్ని సన్నాహక చర్యలతో విద్యుత్ వాహన విధానం అమలుకు బాటలు పరిస్తే దీర్ఘకాలంలో చమురు దిగుమతుల భారం తగ్గి దేశాభివృద్ధికానికి ఉపకారమనం దక్కుతుంది. ఏ ప్రక్షాళన అయినా కోట్లాది ప్రజల జీవికకు ఇబ్బందికలగని రీతిలో సాగితేనే, విశేష మన్నలకు పాత్రమవుతుంది!

ఆర్థిక రంగం మందగమనం భవిష్యత్ ఆశాజనకం

తుమ్మల కిశోర్

స్థూల దేశీయోత్పత్తి వృద్ధిరేటు క్రమంగా మందగిస్తోంది. గడచిన ఆర్థిక సంవత్సరం (2018-19) నాలుగో త్రైమాసిక నూల దేశీయోత్పత్తి (జీడీపీ) వృద్ధిరేటు గత ఆయిదేళ్ల కనిష్ఠ స్థాయికి (5.8 శాతం) దిగజారడం ఒకింత ఆందోళన కలిగిస్తోంది. గత ఆర్థిక సంవత్సర తొలి త్రైమాసికంలో ఎనిమిది శాతం వృద్ధిరేటు నమోదైంది. రెండో త్రైమాసికంలో ఏడు శాతానికి, మూడో త్రైమాసికంలో 6.6 శాతానికి, నాలుగో త్రైమాసికంలో 5.8 శాతానికి క్షీణించింది. మొత్తంమీద గత ఆర్థిక సంవత్సరంలో జీడీపీ వృద్ధిరేటు 6.8 శాతానికి తగ్గింది. భారత జీడీపీ వృద్ధిరేటుపై గతంలో పలు అంతర్జాతీయ సంస్థలు రూపొందించిన అంచనాలకు ఇది విరుద్ధంగా ఉంది. గతంలో అంతర్జాతీయ ద్రవ్య నిధి (ఐఎమ్ఎఫ్), ఆసియా అభివృద్ధి బ్యాంక్ (ఏడీబీ), ప్రపంచ బ్యాంకు 2018-19 ఆర్థిక సంవత్సరానికి జీడీపీ వృద్ధిరేటు 7.3 శాతంగా ఉంటుందని అంచనా వేశాయి. వృద్ధిరేటు 6.8 శాతానికి పడిపోవడంతో 2019-20 ఆర్థిక సంవత్సరాంతానికి భారత్ ప్రపంచంలో అయిదో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతుందన్న బ్యాంక్ ఆఫ్ మెరిల్ లించ్ అంచనా తారుమారయ్యే సూచనలు కనిపిస్తున్నాయి. నీతి ఆయోగ్ నివేదిక ప్రకారం భారత్‌ను 2022 నాటికి నాలుగు లక్షల కోట్ల డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దాలనే లక్ష్యం నెరవేరడం ప్రశ్నార్థకమే. వ్యవసాయ, తయారీ రంగాలతోపాటు పలు కీలక రంగాల్లో వృద్ధిరేటు క్షీణించింది. మరోవైపు నిరుద్యోగం 45 ఏళ్ల గరిష్ఠానికి చేరడం, ప్రైవేటు పెట్టుబడులు తగ్గడం వంటివాటితోపాటు బ్యాంకింగేతర ఆర్థిక సంస్థ(ఎన్‌బీఎఫ్‌సీ)ల వరస వైఫల్యాలు, ప్రభుత్వ రంగ బ్యాంకు(పీఎస్‌బీ)ల మొండి బకాయిల సమస్యలు- రెండోసారి పగ్గాలు చేపట్టిన మోదీ స్వాగతం పలుకుతున్నాయి. దేశ ఆర్థిక వ్యవస్థ 2022 నాటికి నాలుగు లక్షల కోట్ల డాలర్ల స్థాయికి చేరాలంటే జీడీపీ వృద్ధిరేటు కనీసం ఎనిమిది శాతమైనా ఉండాలి. ప్రస్తుత పరిస్థితులు అందుకు అనుకూలంగా లేవు. దాదాపు అన్ని కీలక రంగాలూ కుదేలై వృద్ధికి ఆమడదూరంలో ఉన్న కారణంగా ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో జీడీపీ వృద్ధిరేటు ఏడు శాతానికి మించి ఉండే అవకాశం లేదు. జీడీపీ గణాంకాలను 2011-12 నుంచి 2016-17 మధ్యకాలంలో రెండు నుంచి అయిదు శాతం ఎక్కువ చేసి చూపారని మాజీ ముఖ్య ఆర్థిక సంహాదారు అరవింద్ సుబ్రమణియన్ చేసిన వ్యాఖ్యలు మరోసారి దుమారాన్ని రేపాయి. క్షీణిస్తున్న జీడీపీ వృద్ధిరేటును గాడినపెట్టి, ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో కనీసం ఏడు శాతం వృద్ధిరేటు సాధించడమే మోదీ ప్రభుత్వం ముందున్న అతిపెద్ద సవాలు. వృద్ధికి ఊతమిచ్చే దిశగా రిజర్వుబ్యాంకు ఈ ఏడాది ఇప్పటిదాకా మూడు దఫాలుగా వరసకి విధాన సమీక్షల్లో రెపోరేటును 5.75 శాతానికి తగ్గించడంతోపాటు, భవిష్యత్తులోనూ మరిన్ని కీలకరేట్లు తగ్గింపు ఉంటుందన్న సంకేతాల్నిచ్చింది. తక్కువ వడ్డీరేట్లు, ఆర్‌బీఐ అంచనా వేసిన నాలుగు శాతంకన్నా తక్కువ స్థాయి (3.05 శాతం)లో ఉన్న ద్రవ్యోల్బణం, అదుపులో (జీడీపీలో 3.39 శాతం) ఉన్న ద్రవ్యలోటు ఇవన్నీ జీడీపీ వృద్ధికి దోహదం చేసేవే. ప్రైవేటు పెట్టుబడుల తగ్గుదల, ఎఫ్‌డీఐ(విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల)ల కుంగుదల జీడీపీ వృద్ధిని విమాశం కలిగిస్తున్నాయి.

- క్రమేపీ తగ్గుతున్న జీడీపీ వృద్ధిరేటు
- సేద్యం సహా కీలక రంగాల్లో క్షీణత
- మరింత వేగంగా సంస్కరణలు
- మోదీ సర్కారు ముందు బృహత్తర సవాలు

గత అయిదేళ్లలో జీడీపీ తీరుతెన్నులు	
ఆర్థిక సంవత్సరం	జీడీపీ వృద్ధిరేటు(శాతం)
2014-15	7.4
2015-16	8.2
2016-17	7.1
2017-18	7.2
2018-19	6.8

తాజా అంచనాలు (2019-20)	
సంస్థ	వృద్ధిరేటు (శాతం)
ఐఎమ్ఎఫ్	7.3
ఏడీబీ	7.2
ప్రపంచ బ్యాంకు	7.5
ఆర్‌బీఐ	7.0
ఫిచ్ రేటింగ్	6.6
క్రిసిల్	7.30
ఐక్యరాజ్య సమితి	7.40

బయటపడని బ్యాంకింగ్ రంగం

దేశానికి జీవనాడి అయిన వ్యవసాయ రంగం తీవ్ర సంక్షోభంలో ఉంది. జీడీపీలో దాదాపు 17 శాతం వాటా కలిగిన వ్యవసాయ రంగం కోలుకోవడానికి మోదీ ప్రభుత్వం పలు చర్యలు చేపట్టినప్పటికీ, మందగమనం కొనసాగుతునే ఉంది. కీలకమైన తయారీ, విద్యుత్ రంగాలీ అదే పరిస్థితి. దేశ బ్యాంకింగ్ రంగం నిరర్థక ఆస్తుల భారంతో తల్లడిల్లుతోంది. ముఖ్యంగా ప్రభుత్వరంగ బ్యాంకు (పీఎస్‌బీ)ల ఆర్థిక పరిస్థితి దయనీయంగా ఉంది. ఈ బ్యాంకుల మొండి బాకీలు గత ఆర్థిక సంవత్సరంలో స్వల్పంగా తగ్గినప్పటికీ, చాలా బ్యాంకులు నేటికీ సంక్షోభంలోనే ఉన్నాయి. ఇటీవల ఆరు బ్యాంకులు సత్వర దిద్దుబాటు చర్య (పీసీఏ) పరిధి నుంచి బయటపడటం కొంత ఊరట కలిగించినప్పటికీ, ఇంకా అయిదు బ్యాంకులు పీసీఏ పరిధిలోనే కొనసాగడం ఆందోళనకరమే. పీఏసీబీలను బాసెల్-3 నిబంధనలకు అనుగుణంగా తీర్చిదిద్ది, వాటి రుణవితరణ సామర్థ్యాన్ని పెంచే క్రమంలో ప్రభుత్వం ఈ బ్యాంకులకు ఎప్పటికప్పుడు అవసరమైన మూలధనాన్ని సమకూరుస్తోంది. గడచిన ఆర్థిక సంవత్సరంలో ప్రభుత్వం పీఏసీబీలకు రూ.1,06,000 కోట్ల మేర మూలధనాన్ని అందించింది. అయినా, కొన్ని బ్యాంకులు వాటి రుణవితరణ సామర్థ్యాన్ని పెంచుకోలేక, మొండి బకాయిల భారాన్ని తగ్గించుకోలేక సమ్మెలపాలవుతున్నాయి. మరోవైపు బ్యాంకింగేతర ఆర్థిక సంస్థ(ఎన్‌బీఎఫ్‌సీ)లు ఒక్కొక్కటిగా సంక్షోభంలో చిక్కుకొని మదుపరుల విశ్వాసాన్ని దెబ్బతీస్తున్నాయి. కార్పొరేట్ రంగంలో కలకలం సృష్టిస్తున్నాయి. ప్రభుత్వానికి, రిజర్వు బ్యాంకుకు కొత్త సవాళ్లను విసరుతున్నాయి. గత ఏడాది ఐఎల్ అండ్ ఎఫ్ఎస్ సంస్థ వైఫల్యంతో మొదలైన సంక్షోభం తీవ్రరూపం దాల్చింది. అదే బాటలో ఇటీవల దీవాన్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (డీహెచ్ఎఫ్ఎల్) సంస్థా చెల్లింపులు చేయలేక సంక్షోభంలో చిక్కుకొంది. దేశంలో ఎన్‌బీఎఫ్‌సీల సంక్షోభం మరింత విస్తరించి, మార్కెట్లలో మరో ఆర్థిక ఉత్పాతం సంభవించే ప్రమాదం పొంచి ఉంది. ఈ పరిణామాల్నిన్నీ దేశ ఆర్థికవ్యవస్థపై, వృద్ధిరేటుపై తీవ్ర ప్రభావం చూపనున్నాయి. కొన్ని అంతర్జాతీయ పరిణామాలు సైతం ప్రభావం కనబరచనున్నాయి. అమెరికా, చైనాల వాణిజ్య యుద్ధం- ప్రపంచంలో పలు దేశాల ఆర్థిక వ్యవస్థలకు చేటుచేసే స్థాయికి చేరింది. ఈ పరిణామాలను తక్కువగా అంచనా వేయడం సరికాదు. అమెరికా-భారత్ మధ్య కొంతకాలంగా కొనసాగుతున్న సుంకాల యుద్ధం భవిష్యత్తులో ఏ రూపం దాలుస్తుందోనన్న ఆందోళన సర్వత్రా వ్యక్తమవుతోంది. చైనా-అమెరికా వాణిజ్య యుద్ధం ద్వారా అందివచ్చిన అవకాశాన్ని భారత్ సద్వినియోగం చేసుకోవాలి. ఇరాన్‌పై కయ్యానికి కాలుదువ్వుతూ గల్ఫ్‌లో యుద్ధవాతావరణాన్ని సృష్టించిన ఆగ్రరాజ్యం మరింత దూకుడుగా వెళ్లే ప్రమాదం ఉంది. అదే జరిగితే ముడిచమురు ధరలు మళ్లీ భగ్గుమంటాయి. ప్రస్తుతం ఉన్న 62 డాలర్ల నుంచి అది ఏ మాత్రం పెరిగినా, ఆ ప్రభావం దేశ ఆర్థిక వ్యవస్థపై పడుతుంది. వృద్ధిరేటు అంచనాలు వాస్తవరూపం దాల్చాలంటే వరుణుడు కూడా కరుణించాలి. లేకుంటే వ్యవసాయ రంగం మరింత సంక్షోభంలోకి జారిపోతుంది.

రావాల్సిన మార్పులెన్నో...

అద్భుత విజయాలతో వరసగా రెండోసారి అధికారం చేపట్టిన మోదీ ప్రభుత్వం దేశీయంగా, అంతర్జాతీయంగా వస్తున్న సవాళ్లను సమర్థంగా ఎదుర్కొంటూ వృద్ధిరేటును పెంచాలంటే, పెద్దయెత్తున ఆర్థిక సంస్కరణలను కొనసాగించాల్సిన అవసరం ఉంది. గత అయిదేళ్లలో పలురంగాల్లో చేపట్టిన సంస్కరణలు కొంతమేర సత్ఫలితాలు ఇచ్చినప్పటికీ, కొన్ని రంగాల్లో మరింత వేగవంతంగా వాటిని అమలు చేయాలి. ముఖ్యంగా కీలక సంస్కరణలు చేపట్టి, వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చాలి. 2022 నాటికి అన్నదాత ఆదాయం రెట్టింపు కావాలన్న ప్రభుత్వ లక్ష్యం నెరవేరాలంటే వ్యవసాయ రంగంలో సమూల మార్పులు తీసుకురావలసిన అవసరం ఉంది. మౌలికరంగంలో పెట్టుబడులు పెరిగే దిశగా తక్షణ చర్యలు చేపట్టాలి. విదేశీ ప్రత్యక్ష పెట్టుబడు(ఎఫ్‌డీఐ)లను ఆకర్షించే రీతిలో ప్రభుత్వం మరిన్ని విధానపరమైన సంస్కరణలు చేపట్టాలి. ఎఫ్‌డీఐలను ఆకర్షించడంలో సుస్థిర ప్రభుత్వం, సరళీకృత వన్నుల విధానం, మౌలిక వసతులు, అనుకూలమైన కార్మిక చట్టాలు కీలక పాత్రపోషిస్తాయి. వన్నుల విధానాన్ని మరింత సరళీకృతం చేసే దిశగా అడుగులు పడాలి. వృద్ధిరేటు పెరగాలంటే ప్రైవేటు పెట్టుబడులు ఎంతో కీలకం. కొంతకాలంగా దేశంలో ప్రైవేటు పెట్టుబడులు ఆశించినంతగా రాకపోవడం కలవరపెడుతోంది. సెంటర్ ఫర్ మానిటరింగ్ ఇండియన్ ఎకానమీ (సీఎమ్ఐఈ) గణాంకాల ప్రకారం గడచిన త్రైమాసికం (2019 జనవరి-మార్చి)లో ప్రైవేటు రంగంలో కొత్త ప్రాజెక్టుల స్థాపనలో 25 శాతం తగ్గుదల నమోదైంది. ఈ రంగంలో పలు కారణాలవల్ల అసంపూర్ణంగా మిగిలిపోయిన భారీ ప్రాజెక్టుల 25 శాతానికైతే పెరిగాయి. 2014లో నరేంద్ర మోదీ తలపెట్టిన 'భారత్‌లో తయారీ' కార్యక్రమంలో భాగంగా విదేశీ పెట్టుబడులను ఆకర్షించే దిశగా చర్యలు చేపట్టాలి. ఆర్థికరంగంలోనూ సంస్కరణలను వేగవంతం చేయాల్సిన అవసరం ఉంది. పీఏసీబీల మొండిబకాయిలను తగ్గించేందుకు, ఆ బ్యాంకుల్లో 'కార్పొరేట్ గవర్నెన్స్' మెరుగుపడేందుకు చర్యలు తీసుకోవాలి. పీఏసీబీల మధ్య రెండో విడత విలీన ప్రక్రియను వేగవంతం చేయడంతోపాటు, ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో అవసరమైన దాదాపు రూ.40 వేలకోట్ల మూలధనాన్ని సమకూర్చాలి. ఎన్‌బీఎఫ్‌సీల సంక్షోభాన్ని నిలువరించేందుకు అవసరమైన చర్యలను అటు ప్రభుత్వం, ఇటు ఆర్‌బీఐ సమన్వయతో చేపట్టాలి. దేశ ఆర్థికవ్యవస్థను తిరిగి వృద్ధిబాట పట్టించేందుకు సంస్కరణలను వేగవంతం చేయడమే- అఖండ విజయంతో రెండోసారి అధికారంలోకి వచ్చిన మోదీ ప్రభుత్వం ముందున్న అతిపెద్ద సవాలు!

(రచయిత- బ్యాంకింగ్ రంగ నిపుణులు)

సమస్యల దిగ్బంధంలో 'న్యాయం'

సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ రంజన్ గొగోయ్ దేశంలో పెరుగుతున్న అపరిష్కృత వ్యాజ్యాలపై ఇటీవల ఆందోళన వ్యక్తకరించారు. గొగోయ్‌కు ముందు ప్రధాన న్యాయమూర్తిగా ఉన్న జస్టిస్ దీపక్ మిశ్రా సైతం అప్పట్లో ఈ విషయమై ఆందోళన వెలిబుచ్చారు. 'నేషనల్ జ్యుడిషియల్ డేటా గ్రిడ్' అధ్యయనం ప్రకారం జూన్ 16నాటికి దేశంలో 3.12 కోట్లకు పైగా వ్యాజ్యాలు అపరిష్కృతంగా ఉన్నాయి. వాటిలో సివిల్ కేసులు 88.40 లక్షలు, క్రిమినల్ కేసులు 2.23 కోట్ల వరకు పెండింగులో ఉన్నాయి, వీటిలో 43.46 లక్షల కేసులు దేశంలోని వివిధ హైకోర్టుల్లో; సుప్రీంకోర్టులో 58,669 కేసులు పెండింగులో ఉన్నాయి. ఇక దేశంలోని వివిధ జిల్లా, సబార్డినేట్ కోర్టుల్లో 2.68 కోట్ల కేసులు పేరుకుపోయాయి. దేశంలో ఇన్ని కేసులు పెండింగులో ఉండటానికి రకాలు అనేకం. కేసుల నిర్ణయాల్లో కాల పరిమితి లేకపోవటం అందుకు ప్రధాన కారణం.

న్యాయమూర్తులు, ఉద్యోగుల కొరత; అధిక సంఖ్యలో వార్షిక సెలవులు, సాంకేతిక పరిజ్ఞానాన్ని సరిగ్గా వినియోగించుకోలేకపోవడం మరికొన్ని కారణాలు. ఇక మౌలిక సదుపాయాల కొరత, అసంఖ్యాకమైన భూ వ్యాజ్యాలు, ఆర్థిక స్వయంప్రతిపత్తి కొరవడటం వంటివీ కేసులు పేరుకుపోవడానికి కారణమవుతున్నాయి. మొత్తం వ్యాజ్యాల్లో 22.79 శాతం అయిదేళ్లుగా తీర్పులకు నోచుకోకుండా పడిఉన్నాయి. చట్టాలకు తగు సవరణలు చేసి వ్యాజ్యాల పరిష్కారానికి కాలపరిమితి నిబంధన తేవాల్సిన ఆవశ్యకత ఎంతో ఉంది.

లా కమిషన్ 1987నాటి నివేదిక ప్రకారం దేశంలో సగటున పది లక్షల జనాభాకు 10.5 న్యాయమూర్తులు ఉన్నారు. ఆ సంఖ్య ఆస్ట్రేలియాలో 41.6, ఇంగ్లాండులో 50.9, కెనడాలో 75.2, అమెరికాలో 107గా ఉండటం గమనార్హం. 2018 నాటికి దేశంలో న్యాయమూర్తుల సంఖ్య 10.5 నుంచి 19కి పెరిగినప్పటికీ అంతర్జాతీయ ప్రమాణాలతో పోల్చి చూస్తే మన వెనకబాటు ప్రస్పుటంగా కనబడుతోంది. దిగువ కోర్టుల్లో 5,748 న్యాయాధికారుల పదవులు, హైకోర్టుల్లో 406 పదవులు ఇంకా భర్తీ చేయాల్సి ఉంది. సుప్రీంకోర్టులోనే ఆరుగురు న్యాయమూర్తుల పదవులను ఇంకా భర్తీ చేయాల్సి ఉంది. ప్రభుత్వం 1990లో చేపట్టిన కోర్టుల కంప్యూటరీకరణ నత్తనడకన సాగుతోంది. 18 హైకోర్టులు, 10 బెంచీలు మాత్రమే పూర్తిస్థాయి కంప్యూటరీకరణకు నోచుకున్నాయి. దిగువ స్థాయి కోర్టులు బాగా వెనకబడి ఉన్నాయి. కోర్టులకు ఏడాదికి సగటున 120 నుంచి 130 వరకు సెలవు దినాలు ఉంటాయి. అంటే ఏడాదికి ఎనిమిది నెలలు మాత్రమే అవి పనిచేస్తాయన్న మాట. న్యాయస్థానాలకు సెలవుల సంఖ్యను పరిమితం చేయాలన్న వాదనలు ఏపుట్టినుంచో వినిపిస్తున్నాయి. బీల్లకే సిబ్బందికి వంతులవారీ వారాంతపు సెలవులు ప్రకటించి న్యాయస్థానాలు వారం పొడవునా పనిచేసే విధానం అమలుచేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది. మౌలిక సౌకర్యాల లోపాలూ సమస్యాత్మకమవుతున్నాయి. దిగువ కోర్టులకు ప్రస్తుతం 16,513 గదులే ఉన్నాయి. దిగువ కోర్టుల్లో భాగీ అయిన న్యాయమూర్తుల పదవులన్నీ ఒకవేళ భర్తీ అయితే 20,502 మంది న్యాయమూర్తులు పూర్తిస్థాయి విధుల్లో ఉంటారు. అప్పుడు ఎదురయ్యే 3,989 కోర్టు గదుల కొరతకు పరిష్కారమే మిటన్నదానికి జవాబు లేదు. దిగువ కోర్టుల్లో పూర్తిస్థాయిలో పదవులు భర్తీ చేయకపోవటానికి ఇదీ ఒక కారణం కావచ్చు!

దేశంలోని వ్యాజ్యాల్లో 66 శాతం కేవలం స్థిరాస్తి వివాదాలకు సంబంధించినవి ఉన్నాయి. పది శాతం కుటుంబ కలహాలు, ఎనిమిది శాతం నగదు రుణాల వివాదాలు, 3.4 శాతం నిషేధ ఉత్తర్వుల అభ్యర్థనలకు సంబంధించినవి అధ్యయనాలు సృష్టికరిస్తున్నాయి. స్థిరాస్తి సంబంధిత వ్యాజ్యాలు కొలిక్కివస్తే కోర్టులపై భారం గణనీయంగా తగ్గుతుంది. దీనికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారం ఎంతో అవసరం. స్థిరాస్తికి చెందిన వివాదాల జాబితాలో క్షణికరుగా ప్రభుత్వాలే అగ్రస్థానంలో ఉన్నాయి. స్థిరాస్తి లావాదేవీల నమోదులో, పట్టాదారు హక్కుల పరిశీలన ప్రక్రియలో లోపాలు ఉండటమే ఇందుకు కారణం. కేవలం నమోదు రుసుము వసూలు పైనే దృష్టి పెట్టడం, లోతైన వివరాల జోలికి వెళ్లకపోవడం వల్ల స్థిరాస్తి వివాదాల జాబితా కొండంటిదై చాంతాడులా పెరుగుతోంది. స్థిరాస్తుల రిజిస్ట్రేషన్ సమయంలో పట్టాదారు హక్కుల పరిశీలన, నిర్ధారణ బాధ్యతను పూర్తిగా ప్రభుత్వమే స్వీకరించడం దీనికి శాశ్వత పరిష్కార మార్గం. అందుకోసం చట్టాలకు సవరణలు తీసుకురావాల్సిన అవసరం ఉదుముతోంది.

ఆర్థిక సంహం సిపార్సుల మేరకు న్యాయవ్యవస్థకు వార్షిక బడ్జెట్‌లో ప్రభుత్వం నిధులు కేటాయిస్తుంది. నిధుల కేటాయింపు తక్కువగా ఉండటం, వాటిని సకాలంలో వినియోగించకపోవటం అతిపెద్ద లోపం. న్యాయవ్యవస్థ స్వతంత్ర ప్రతిపత్తి కలిగి ఉన్నప్పటికీ ఆర్థిక స్వయంప్రతిపత్తి లేకపోవడం సమస్యాత్మకమవుతోంది. 2010-15 సంవత్సరాలకు న్యాయవ్యవస్థ అభివృద్ధి కోసం రూ.5,000 కోట్లు కేటాయించాలని 13వ ఆర్థిక సంహం సిపార్సు చేయగా- కేంద్రం అందులో సగమే వ్యయపరచింది. 14వ ఆర్థిక సంహం 2016-20 కాలానికి రూ.9,749 కోట్లు ఇవ్వాలని సిపార్సు చేసింది. ఈ సిపార్సుల మాట ఎలాఉన్నా, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మాత్రం తమ బడ్జెట్లలో కేటాయింపులు 0.40 శాతం మించనీయడం లేదు. అధిక నిధులు, ఆర్థికంగా స్వతంత్ర ప్రతిపత్తి కల్పించడం ద్వారా న్యాయవ్యవస్థను బలోపేతం చేయవచ్చు. ఇందుకు అవసరమైన చట్టపరమైన సవరణలను ప్రభుత్వం సత్వరం తీసుకురావాలి. ఈ సంస్కరణలు కార్యరూపం దాలిస్తే న్యాయపాలిక క్రియాశీలం అవుతుంది. అప్పుడు అపరిష్కృత వ్యాజ్యాల సమస్య చాలావరకు ఒక కొలిక్కివస్తుంది.

– బీఎన్‌వీ పార్థసారథి

ఈనాడు లేఖలు

ప్రజాధనం వృథా చేయొద్దు

ప్రజాధనాన్ని సక్రమంగా వినియోగించడం ఎంత ముఖ్యమో, అది వృథా కాకుండా కాపాడటమూ అంతే కీలకం. ప్రభుత్వ సొమ్ము వృథా అయినా దుర్వినియోగం కిందనే వస్తుంది. రాష్ట్ర ప్రభుత్వ పరిధిలోని వివిధ శాఖల మధ్య సమన్వయం లేకపోవడంవల్ల కూడా పెద్దయెత్తున ప్రజాధనం వృథా అవుతోంది. తెలంగాణలోని పలు జిల్లాల్లో రోడ్డు భవనాల శాఖ, పురపాలక శాఖలు రహదారులు నిర్మించిన వెంటనే, నీటి పారుదల శాఖ, విద్యుత్, టెలికాం సంస్థలు ఆ రహదారులను తవ్వడం దురదృష్టకరం. దీనివల్ల ప్రభుత్వ ఖజానాకు తీరని నష్టం వాటిల్లుతుంది. వివిధ శాఖల మధ్య సమన్వయం సాధించకలిగే ప్రభుత్వం దొరవ చూపినప్పుడే ఈ తరహా వృథాని అరికట్టగలదు.

- కోట్ల విష్ణు, హైదరాబాద్

ఎంపీటీసీలకు అధికారాలేవీ?

అధికార వికేంద్రీకరణ ద్వారా నాణ్యమైన పరిపాలన అందించవచ్చని ఏనాడో రాజ్యాంగంలో దీన్ని పొందుపరచుకున్నాం. స్థానిక సంస్థలకు అధికారాలు ఉన్నప్పటికీ అట్టడుగు వర్గాలకూ, మారుమూల గ్రామాలకూ పాలనా సంస్కరణలు విస్తరిస్తాయనేది వాస్తవం. క్షేత్రస్థాయిలో జరుగుతున్నది మాత్రం ఇందుకు భిన్నంగా ఉంది. ఇటీవల తెలంగాణ రాష్ట్రంలో మండల ప్రాదేశిక సమ్మేళనాల ఎన్నికైనవారు, తీరా గెలిచాక తమ చేతుల్లో అధికారాలు, నిధులు లేక దిక్కుతోచక్కుండా మిగిలిపోవాల్

రింగురోడ్డులో కొత్త మెలిక

- ప్రాంతీయ రింగురోడ్డు నిర్మాణ వ్యయంపై మళ్లీ అధ్యయనం చేయాలని కేంద్రం సూచన
- పెట్టుబడిపై వడ్డీ కూడా రాదేమోనని అనుమానం
- 30 ఏళ్లు టోల్ వసూలు చేసినా సరిపోదని అంచనా



ఈనాడు - హైదరాబాద్

ప్రాంతీయ రింగురోడ్డు వ్యవహారం మళ్లీ మొదటికొచ్చింది. దీనికయ్యే నిర్మాణ వ్యయంపై మళ్లీ అధ్యయనం చేయాలని కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి స్పష్టం చేసింది. ఈ ప్రాజెక్టు ఎంత వరకు ఆర్థిక సానుకూలత (ఫైనాన్షియల్ వయబిలిటీ) ఉంటుందో అధ్యయనం చేసి ప్రతిపాదనలు పంపించాల్సిందిగా సూచించింది. 30 సంవత్సరాల పాటు టోల్ వసూలు చేసినా ఆ సొమ్ము ఈ మార్గాన్ని నిర్మించేందుకు పెట్టే పెట్టుబడిపై వడ్డీకి కూడా సరిపోదని కేంద్రం అంచనా వేస్తోంది. హైదరాబాద్ ఔటర్ రింగు రోడ్డు వెలుపల నుంచి 340 కిలోమీటర్ల మేర ప్రాంతీయ రింగు రోడ్డు నిర్మించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన విషయం తెలిసిందే. ఈ ప్రాజెక్టుకు గతంలో కేంద్రం సూత్రప్రాయ ఆమోదాన్ని తెలిపింది. ఇందులో కొంత బాగానికి జాతీయ రహదారుల సంఖ్య కేటాయించేందుకు కూడా సుముఖత వ్యక్తం చేసింది. అయితే తాజాగా కేంద్ర ప్రభుత్వం పునరాలోచనలో పడింది. కేంద్ర ఉపరితల రవాణా మంత్రిత్వ శాఖ కార్యదర్శి యుడ్‌వీర్ సింగ్ మాలిక్ ఇటీవల రాష్ట్ర ప్రభుత్వ అధికారులతో సమావేశమయ్యారు. ఈ ప్రాజెక్టు ఆర్థికంగా ఎంత వరకు సానుకూలమన్న అంశంపై చర్చించిన అనంతరం మరోసారి ప్రతిపాదనలు పంపాలని రాష్ట్రానికి స్పష్టం చేశారు.

రూ. 12,000 కోట్ల వ్యయం

ఈ రోడ్డు నిర్మాణానికి సుమారు రూ. 12,000 కోట్ల మేర ఖర్చవుతుందని ప్రాథమిక అంచనా. భూ సేకరణకు అయ్యే రూ.3,000 కోట్లలో సగం భరించడానికి రాష్ట్ర ప్రభుత్వ సిద్ధపడింది. దాన్ని 120 మీటర్ల వెడల్పున నిర్మించాలన్నది ప్రతిపాదన. సుమారు రూ. 12,355 ఎకరాల భూమిని సేకరించాల్సి ఉంది. తొలుత 4 వరుసల మార్గాన్ని నిర్మించి, భవిష్యత్తులో అవసరమైతే మరో 4 వరుసలు విస్తరించాలన్నది రాష్ట్ర ప్రభుత్వ ప్రతిపాదనగా ఉంది.

వడ్డీ కూడా వసూలు కాదు

ఈ ప్రాజెక్టు పూర్తి చేసేందుకు కేంద్ర ప్రభుత్వం రూ. 10,500 కోట్లు పెట్టుబడి పెట్టాల్సి ఉంది. బ్యాంకుల నుంచి రుణం తీసుకోవాల్సి ఉంటుంది. ట్రాఫిక్ అంచనా ప్రకారం టోల్‌గేట్లు ఏర్పాటు చేసినా ఆ రుణానికి చెల్లించాల్సిన వడ్డీ మొత్తం కూడా వసూలయ్యే అవకాశాలు కనిపించటం లేదని కేంద్ర ప్రభుత్వం అంచనా వేసింది. ఆ మార్గం నిర్వహణ, పెట్టుబడి అసలు తీర్చటం ఎలా అన్న అంశంపై కూడా తర్జనభర్జనలు సాగాయి. పెట్టుబడి రాబట్టుకునేందుకు ఆర్థిక ప్రణాళికను రూపొందించాలని రాష్ట్ర అధికారులను కేంద్రం కోరింది. విలువ సంగ్రహణ విధానం (వాల్యూ క్యాప్చర్ మెకానిజం) ద్వారా పరిసరాల్లో సదుపాయాలను వృద్ధి చేయటం ద్వారా పెట్టుబడి వ్యయంలో కనీసం సగం మొత్తాన్ని రాబట్టేందుకు ఉన్న సాధ్యాసాధ్యాలను అధ్యయనం చేయాలని కేంద్రం సూచించింది. వడ్డీ మొత్తాన్ని టోల్‌గేట్ల రూపంలో రాబట్టుకునే అవకాశం ఉండాలి.

మీరైనా కట్టుకోవచ్చు

ఈ ప్రాజెక్టును రాష్ట్ర ప్రభుత్వమే నిర్మించుకోవచ్చని లేదా విలువ సంగ్రహ విధానం ద్వారా పెట్టుబడి వ్యయంలో 50 శాతాన్ని రాష్ట్ర ప్రభుత్వ వాటాగా భరించవచ్చని కేంద్రం పేర్కొంది. 500 మీటర్ల వెడల్పు మేరకు భూ సేకరణ చేసి మిగిలిన మొత్తాన్ని అభివృద్ధి చేయటం ద్వారా ప్రాజెక్టుకు నిధులను సమకూర్చుకోవచ్చని సూచించింది. ఎంతకాలంలో పెట్టుబడిని వెనక్కు తీసుకునే అవకాశం ఉంటుందో పరిశీలించాలని కోరింది. ప్రాజెక్టు ఆర్థిక వెసులుబాటుపై రాష్ట్ర ప్రభుత్వం పూర్తి స్థాయిలో అధ్యయనం చేసి ఇస్తే అప్పుడు ప్రతిపాదనలను పరిశీలిస్తామని కేంద్రం స్పష్టం చేసింది. దీంతో బంతి రాష్ట్ర ప్రభుత్వం కోర్టులోకి చేరింది. సర్కారు ఏ విధంగా ముందడుగు వేస్తుందన్నది వేచిచూడాలి. ప్రాంతీయ రింగురోడ్డులోని ఉత్తర భాగంలో పలు ప్రాంతాల్లో హైటెన్షన్ వైర్లు వెళ్తున్నాయి. దృష్ట్యా వాటి కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేయాల్సి ఉంటుంది. అందుకయ్యే వ్యయాన్ని రాష్ట్ర ప్రభుత్వమే భరించాలి. భూ సేకరణ నోటిఫికేషన్ జారీ చేసే సమయానికి పర్యావరణ, అటవీ అనుమతులను పొంది ఉండాలి. వినిమయ వస్తువుల తరలింపు, నిర్మాణానికి ముందు చేపట్టాల్సిన పనులకయ్యే ఖర్చును రాష్ట్ర ప్రభుత్వం భరించాల్సి ఉంటుంది.

జిల్లా కార్యాలయాల నిర్మాణానికి తెరాస ప్రజాప్రతినిధుల విరాళం

కేటీఆర్‌కు చెక్కును అందజేస్తున్న బాల్క సుమన్

ఈనాడు, హైదరాబాద్: తెలంగాణ రాష్ట్ర సమితి చేపట్టిన జిల్లా కార్యాలయాల నిర్మాణానికి ఆ పార్టీ ప్రజాప్రతినిధులు విరాళాలు అందజేశారు. చెన్నూరు ఎమ్మెల్యే బాల్క సుమన్, మాజీ మంత్రి, ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డి, ఆదిలాబాద్, కరీంనగర్ జిల్లాల ఎమ్మెల్సీలు పురాణం సతీష్, భానుప్రసాద్‌రావులు మంగళవారం ప్రగతిభవన్‌లో తెరాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్‌ను కలిసి తమ నెల వేతనం రూ.2.5 లక్షల చొప్పున చెక్కులను అందజేశారు. మిగతా ప్రజాప్రతినిధులూ వీరిని స్ఫూర్తిగా తీసుకోవాలంటూ కేటీఆర్ అభినందించారు.

రిజిస్ట్రేషన్ల శాఖలో సమస్యలు పరిష్కరించాలి

కేటీఆర్‌కు టీజీవోల వినతి

రిజిస్ట్రేషన్ల శాఖలో సమస్యలను పరిష్కరించాలని టీజీవో కోశాధికారి విష్ణువర్ధన్‌రావు, మరో నేత రమీందర్‌రావు తెరాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్‌ను కోరారు. ఆదాయార్జన శాఖలో కీలకమైన ఈ శాఖపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. మంగళవారం కేటీఆర్‌ను ఆయన నివాసంలో కలిసి ఈ మేరకు వినతిపత్రం సమర్పించారు. వీటిని సీఎం దృష్టికి తీసుకెళ్తామని కేటీఆర్ తెలిపారు. ఈ నేలాఖరున పదవీ విరమణ చేస్తున్న విష్ణువర్ధన్‌రావుకు ఆయన అభినందనలు తెలిపారు.

పశువులకూ ఉచిత బీమా

ప్రభుత్వం యోచిస్తుందని మంత్రి తలసాని వెల్లడి

మెదక్ కలెక్టరేట్, న్యూస్‌టుడే: అర్హులందరికీ రైతుబీమా పథకాన్ని వర్తింపజేసినట్టే.. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రతి పశువుకూ బీమా చేయాలనే యోచనలో ప్రభుత్వం ఉందని రాష్ట్ర పశు సంవర్ధకశాఖ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. రాష్ట్ర పశు గణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం మెదక్‌లో ఏర్పాటు చేసిన గోపాలమిత్రుల రాష్ట్ర స్థాయి శిక్షణ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. వ్యవసాయంతో పాటు పాడిపరిశ్రమను అభివృద్ధి చేసేందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ పాటుపడుతున్నారన్నారు. ఎండలు తీవ్రంగా ఉండటంతో రెండో విడత గొర్రెల పంపిణీ చేయలేదను... సీఎంతో మాట్లాడి 20 రోజుల్లో పంపిణీ ప్రక్రియను శ్రీకారం చుడతామన్నారు. అనంతరం మంత్రి పశు సంవర్ధక శాఖ ఈ-మొబైల్ డిస్పెన్సరీ వాహనాన్ని అవిష్కరించారు. స్థానిక ఎమ్మెల్యే పద్మా దేవేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

పార్టీ మారడం ఖాయం

- కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి

ఈనాడు, దిల్లీ: నూటికి నూరు శాతం పార్టీ మారడం ఖాయమని.. ఎప్పుడు.. ఏవిధంగా అనేది చూడాల్సి ఉందని కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి స్పష్టం చేశారు. దిల్లీలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. పార్టీ మారితే వచ్చే న్యాయ, సాంకేతికపరమైన అంశాలను పరిశీలిస్తున్నట్లు తెలిపారు. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మణ్ తనను భాజపాలోకి ఆహ్వానించారని... భాజపా జాతీయ ప్రధాన కార్యదర్శి రామ్‌మాధవ్‌తోనూ తాను సమావేశమైనట్లు తెలిపారు. అవసరమైతే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసేందుకు సిద్ధమన్నారు. దేశవ్యాప్తంగా కాంగ్రెస్ మునిగిపోయే నావ అని.. ఆ పార్టీకి భవిష్యత్తు లేదని వ్యాఖ్యానించారు. రాహుల్ గాంధీనే పార్టీ అధ్యక్ష పదవి వద్దంటున్నారని తెలిపారు. 2024 ఎన్నికల్లో భాజపా 450 ఎంపీ సీట్లు గెలుస్తుందని జోస్యం చెప్పారు. తెలంగాణలో కేసీఆర్ నియంతృత్వ, అవినీతి పాలనకు వ్యతిరేకంగా పోరాడే శక్తి భాజపాకు ఉందన్నారు. ఆర్థిక ఇబ్బందులతో పార్టీ మారడానికి కారణమనే విమర్శలను రాజ్‌గోపాల్‌రెడ్డి తోసిపుచ్చారు. భాజపాలో తానే సీఎం అంటూ కార్యకర్తతో ఫోన్‌లో మాట్లాడిన విషయం సామాజిక మాధ్యమాల్లో వైరల్ కావడంపై ఆయన మాట్లాడుతూ అది కార్యకర్తను సముదాయించడానికేనన్నారు.

ఎమ్మెల్యేలకే పూర్తి బాధ్యతలు

- సభ్యత్వ నమోదుపై తెరాస నిర్ణయం

ఈనాడు, హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రసమితి ఈనెల 27 నుంచి ప్రారంభించనున్న సభ్యత్వ నమోదులో నియోజకవర్గాల వారీగా శాసనసభ్యులకే పూర్తిస్థాయి బాధ్యతలు అప్పగించాలని అధిష్ఠానం నిర్ణయించింది. ఎంపీలు, ఎమ్మెల్సీలతో సమన్వయం చేసుకొని కార్యక్రమాన్ని జరిపించాలని భావిస్తోంది. ఇందుకు ఎమ్మెల్యేలను కీలకంగా పార్టీ భావిస్తోంది. సభ్యత్వ నమోదును భారీఎత్తున నిర్వహించాలని, కోటి మందిని చేర్చాలనుకొని తెరాస ప్రణాళిక రూపొందించింది. దీనికి నెలరోజులు గడువు ఇచ్చింది. గత సభ్యత్వ నమోదు సమయంలో కొందరు ఎమ్మెల్యేలు పట్టించుకోలేదనే ఫిర్యాదులు వచ్చాయి. మళ్లీ వారే ఎన్నికైనందోట ఎమ్మెల్యేలతో పాటు తమకు బాధ్యతలు అప్పగించాలని ఎంపీలు, ఎమ్మెల్సీలు కోరుతున్నారు. అయినప్పటికీ ఎమ్మెల్యేలకు ప్రాధాన్యం తగ్గించరాదనుకుంటోంది.

మధ్యాహ్నం నుంచి సమావేశం

ఈనెల 27న కార్యక్రమాల రద్దీ ఉంది. ఉదయం కొత్త సచివాలయం, శాసనసభ శంకుస్థాపనలు ఉన్నాయి. తర్వాత మధ్యాహ్నం 2.30 గంటలకు తెలంగాణభవన్‌లో ముఖ్యమంత్రి కేసీఆర్ అధ్యక్షతన సమావేశం జరుగుతుంది. పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంతో పాటు పార్టీ సంస్థాగత అంశాలపై ఈ సమావేశంలో చర్చిస్తారు.

శ్రీహిత కేసు విచారణకు ఫాస్ట్‌ట్రాక్ కోర్టు ఏర్పాటు చేయాలి

హైకోర్టు సీజేకి ఎమ్మెల్సీ పోచంపల్లి లేఖ

ఈనాడు, హైదరాబాద్: ఇటీవల వరంగల్‌లో దారుణంగా హత్యాచారానికి గురైన దిన్నారి శ్రీహిత కేసుపై వెంటనే న్యాయ విచారణ జరిపి, నిందితుడిని కఠినంగా శిక్షించేందుకు ఫాస్ట్‌ట్రాక్ కోర్టు ఏర్పాటుచేయాలని వరంగల్ తెరాస ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి మంగళవారం హైకోర్టు ప్రధాన న్యాయమూర్తికి లేఖ రాశారు. బాధిత కుటుంబానికి సత్వర న్యాయం జరగాలని ఆయన ఆకాంక్షించారు.

భాజపా నేతలవి విచిత్ర విన్యాసాలు: ఎమ్మెల్సీ కర్నె

భాజపా రాష్ట్ర నేతలు బాధ్యతారాహిత్యంగా మాట్లాడుతూ, విచిత్ర విన్యాసాలు చేస్తున్నారని తెరాస ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్ విమర్శించారు. తెలంగాణలో జరిగే ప్రతి చిన్న విషయానికి వారు మతం రంగు పులిమేయక యత్నిస్తున్నారని దుయబెట్టారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఆదిలాబాద్ లాంటి ప్రశాంతమైన జిల్లాలోనూ ఎంపీ సోయం బాపూరావు.. వర్గాల మధ్య కొట్లాట పెడుతున్నారని దీనిపై ఆయన క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

నేత కార్మికులను ప్రభుత్వాలు ఆదుకోవాలి

సీపీఐ ప్రధాన కార్యదర్శి సురవరం సుధాకర్‌రెడ్డి

ఈనాడు, దిల్లీ: నేత రంగంలోని కార్మికులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలని సీపీఐ ప్రధాన కార్యదర్శి సురవరం సుధాకర్‌రెడ్డి డిమాండ్ చేశారు. నేత రంగం సమస్యల పరిష్కారం కోరుతూ నేతన్నల బస్సు కార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో దిల్లీలోని జంతర్‌మంతర్‌లో మంగళవారం నిర్వహించిన ధర్నాలో ఆయన మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల్లోని పాఠశాలలు, ఆసుపత్రులు, ఇతర సంస్థల్లో చేనేత వస్త్రాలు ధరించేలా చొరవ తీసుకోవాలని సూచించారు. ఎన్నికలకు ముందు తెలంగాణలో రాష్ట్ర ప్రభుత్వం నేత కార్మికులకు ఇచ్చిన హామీలను ఇప్పుడు అమలు చేయాలని కోరారు. సీపీఎం రాజ్యసభ సభ్యుడు వి.వి.రాగేశ్ మాట్లాడుతూ.. 19508 ముందు దేశంలో 1.50 కోట్ల నేత కార్మికులుండే ప్రస్తుతం ఆ సంఖ్య 40 లక్షలకు పడిపోయిందన్నారు. మాజీ ఎంపీ వివేక్ మాట్లాడుతూ.. తెలంగాణ వస్త్రాల నేత కార్మికుల భవితవ్యం బాగోంటుందని భావించిన ప్రభుత్వం ప్రకటనలకే పరిమితమైందని విమర్శించారు.

రాజగోపాల్‌రెడ్డి రాజీనామా చేసి భాజపాలో చేరాలి: మల్లు రవి

హైదరాబాద్, న్యూస్‌టుడే: మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి తన పదవికి రాజీనామా చేసి భాజపాలో చేరాలని టీపీసీసీ ఉపాధ్యక్షుడు మల్లు రవి డిమాండ్ చేశారు. కాంగ్రెస్ మునిగిపోయే నావ అని రాజగోపాల్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు చెప్పారు. మంగళవారం ఆయన గాంధీభవన్‌లో మాట్లాడారు. పార్టీలో అనేక పదవులు అనుభవించిన రాజగోపాల్‌రెడ్డికి.. మాట్లాడే హక్కు లేదన్నారు.

బీసీలకే పీసీసీ బాధ్యతలు ఇవ్వాలి: వీహెచ్

మొదటి నుంచి పార్టీకి విధేయులుగా ఉన్నవారికి, అందులోనూ బీసీలకే తప్పక పీసీసీ సారథ్య బాధ్యతలు అప్గగించాలని ఏఐసీసీ కార్యదర్శి వి.హనుమంతరావు పార్టీ అధిష్ఠానాన్ని కోరారు. ఇప్పుడు పార్టీ రాష్ట్ర నాయకత్వంలో ముగ్గురు రెడ్డి సామాజిక వర్గానికి చెందిన నాయకులుండ ఏం చేశారని ప్రశ్నించారు. మంగళవారమిక్కడ ఆయన విలేకరులతో మాట్లాడారు. పీసీసీ అధ్యక్షుడిని మార్చేదిలేదని పార్టీ రాష్ట్ర వ్యవహారాల బాధ్యుడు కుంతియా చెబుతుంటే.. జగ్గారెడ్డి తనకు పీసీసీ పదవి ఇవ్వాలని ఎలా అడుగుతారన్నారు. కాంగ్రెస్‌కు జగ్గారెడ్డి విధేయుడే కాదో తనకు తెలియదన్నారు. పార్టీలో తనకంటే విధేయులు ఎవరున్నారని ప్రశ్నించారు. మొదటి నుంచి పార్టీకి విధేయులుగా ఉన్న వారికే పీసీసీ అధ్యక్ష పదవి ఇవ్వాలన్నారు.

హన్మకొండ ఘటన దేనికి సంకేతం?

- కేసీఆర్‌కు భాజపా రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మణ్ సూటి ప్రశ్న

కంచన్‌బాగ్, న్యూస్‌టుడే: తొమ్మిది నెలల చిన్నారిపై పాశవికంగా అత్యాచారం చేసి హత్యకు పాల్పడిన ఉదంతంపై బాజపా కార్యకర్తలు శాంతియుతంగా చేస్తున్న ఆందోళనను పోలీసులతో అణిచివేసేందుకు ప్రభుత్వం ప్రయత్నించిందని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మణ్ ఆరోపించారు. తాజాగా జరిగిన ఈ ఘటన దేనికి సంకేతమని ఆయన ప్రశ్నించారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు క్షీణిస్తున్నాయనేందుకు ఇదో ఉదాహరణ అని, ముఖ్యమంత్రి కేసీఆర్‌కు కనువిప్పు కావాలని పేర్కొన్నారు. హన్మకొండ అంబేద్కర్ విగ్రహం వద్ద వరంగల్ అర్బన్ కమిటీ భాజపా అధ్యక్షురాలు రావుల పద్మ ఆధ్వర్యంలో ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం కార్యక్రమం సందర్భంగా ఎగిసిన మంటలతో ఓఓసీ మార్చా రాష్ట్ర కార్యదర్శి బింగి శ్రీనివాస్ సుమారు 40 శాతం కాలిన గాయాలతో కంచన్‌బాగ్‌లోని డీఆర్‌డీఓ అపోలో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. వరంగల్ మాజీ ఎమ్మెల్యే ధర్మారావుతో కలిసి లక్ష్మణ్ బాధితుని పరామర్శించారు. వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణలో సమ్మె, నిరసనలు చేస్తే నిర్భంధాలు, అరెస్టులు పరిపాటిగా మారాయన్నారు. ప్రభుత్వం మెప్పు పొందేందుకు పోలీసులు ఆత్మస్థైర్యాన్ని ప్రదర్శించారని, దీంతో దిష్టిబొమ్మ దహన ఘటనలో పలువురికి గాయాలయ్యాయని ఆందోళన చెందారు.

బాధితుడు శ్రీనివాస్‌ను పరామర్శిస్తున్న లక్ష్మణ్

గుంతల్లేని రోడ్డు చూపితే రూ.లక్ష ఇస్తాం

ఇబ్రహీంపట్నం గ్రామీణం, న్యూస్‌టుడే: హైదరాబాద్‌లోని రోడ్లపై గుంతలు చూపిస్తే బహుమానం ఇస్తామని గతంలో కొందరు తెరాస నేతలు ప్రకటించారని, గుంతలులేని రోడ్డు చూపిస్తే తామే రూ. లక్ష ఇస్తామని భాజపా రాష్ట్రాధ్యక్షుడు లక్ష్మణ్ ప్రకటించారు. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నంలో మంగళవారం పార్టీ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. నగరంలోని వీధులు చిన్నపాటి వర్షానికే చెరువులను తలపిస్తున్నాయని, ఇళ్లలోకి వరద నీరు చేరి ప్రజలు అవస్థలు పడుతుంటే.. వంద రోజుల ప్రణాళిక అంటూ గతంలో ముఖ్యమంత్రి, మంత్రులు చేసిన హడావిడి ఏమైందని ప్రశ్నించారు.

ముగిసిన చంద్రబాబు విదేశీ పర్యటన

ఈనాడు, హైదరాబాద్: వ్యక్తిగత పర్యటనపై విదేశాలకు వెళ్లిన తెలుగుదేశం అధినేత చంద్రబాబు మంగళవారం తిరిగి హైదరాబాద్‌కు వచ్చారు. ఉదయం 9 గంటలకు శంషాబాద్ విమానాశ్రయానికి చేరుకున్న ఆయనకు తెదేపా నేతలు బళ్కని నర్సింలు, ఎన్.దుర్గాప్రసాద్ తదితరులు స్వాగతం పలికారు. అనంతరం చంద్రబాబు తన నివాసానికి వెళ్లారు. పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుడు రావుల చంద్రశేఖరరెడ్డి మాట్లాడుతూ అమరావతిలో చంద్రబాబు నివాసానికి పక్కనే ఉన్న ప్రజావేదిక కనమాన్ని ఏపీ ప్రభుత్వం బుధవారం కూల్చివేస్తున్నందున అక్కడికి వెళ్లడం ఎందుకు ఇక్కడే ఉండాలని బాబును కోరారు. దీనికి ఆయన సమాధానమిస్తూ తెదేపా శ్రేణులు, నేతలు వచ్చి తనను కలుస్తారని, అమరావతిలోని తననివాసంలోతాను ఉండటానికి ఇబ్బంది ఏమీ ఉండదని చెప్పారు. మంగళవారం రాత్రే బయల్దేరి అమరావతి వెళ్లారు.

శంషాబాద్ విమానాశ్రయంలో చంద్రబాబుకు స్వాగతం పలుకుతున్న తెదేపా నేతలు

మా పార్టీకీ స్థలాలివ్వండి: తెదేపా

జిల్లా కేంద్రాల్లో పార్టీ కార్యాలయాల నిర్మాణానికి తెలంగాణ ప్రభుత్వం స్థలాలు కేటాయించాలని తెదేపా అధికార ప్రతినిధి నల్లూరి దుర్గాప్రసాద్ కోరారు.

తెదేపా తెలంగాణ అధ్యక్షుడు రమణ నేతృత్వంలో పార్టీ ముఖ్యనేతల సమావేశం ఎన్టీఆర్‌భవన్‌లో మంగళవారం జరిగింది. ఆ వివరాలను దుర్గాప్రసాద్ మీడియాకు వెల్లడించారు. జిల్లా కేంద్రాల్లో తెదేపాకు స్థలాలివ్వాలని గతంలోనే ప్రభుత్వానికి దరఖాస్తులిచ్చామని, సీఎస్ ఎస్కే జోషిని కలిసి మరోసారి విన్నవించాలని నిర్ణయించామని తెలిపారు.

పార్లమెంట్‌లో బీసీ బిల్లు ప్రవేశపెట్టాలి

బీసీ, కుల సంఘాల నేతల డిమాండ్

హైదరాబాద్, న్యూస్‌టుడే: పార్లమెంట్‌లో బీసీ బిల్లును ప్రవేశపెట్టాలని పలు బీసీ, కుల సంఘాల నేతలు డిమాండ్ చేశారు. దేశంలోని రాజకీయ పార్టీలు బీసీ బిల్లుకు మద్దతివ్వాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణ బీసీ యువజన సంక్షేమ సంఘం అధ్యక్షుడు సీల వెంకటేష్ అధ్యక్షతన మంగళవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో 80 కులసంఘాలు, 30 బీసీసంఘాల నాయకులతో రౌండ్‌టేబుల్ సమావేశం జరిగింది. బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ..బీసీ బిల్లుపై ఇప్పటికే అన్ని పార్టీలతో మాట్లాడి ఒప్పించామని, ప్రస్తుతం బంతి భాజపా కోర్టులో ఉందన్నారు. పార్లమెంట్‌లో బిల్లు పెట్టినప్పుడు ఆమోదం పొందేలా అన్ని పార్టీలు చూడాలని కోరారు. కాంగ్రెస్ ప్రవేశపెట్టే బిల్లుకు తామెందుకు ఆమోదం తెలపాలని భాజపా భావిస్తే.. బిల్లును వారే ప్రవేశపెట్టాలన్నారు. దీనిపై త్వరలో బీసీ కులసంఘాల నాయకులతో దిల్లీకి వెళ్లి ప్రధాని మోదీని కలుస్తామన్నారు. దేశ జనాభాలో 56శాతం ఉన్న బీసీలకు రాజకీయాల్లో 14శాతం ప్రాతినిధ్యం లేదని, 16 రాష్ట్రాల్లో ఒక్క ఎంపీ లేరని గుర్తు చేశారు. లోక్‌సభలో వంద సీట్లను బీసీలకు కేటాయించి, ఇప్పటివరకు పార్లమెంట్ గడపతొక్కని కులాలవారికి నామినేషన్ విధానంలో ఎంపీలుగా అవకాశం కల్పించాలన్నారు. సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు గుజ్జ కృష్ణ, రాష్ట్ర గంగపుత్ర సంఘం అధ్యక్షుడు ఏపీ మల్లయ్య, వడ్డెర సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వేముల వెంకటేష్, విశ్వబ్రాహ్మణ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లాలుకోట వెంకటారావు, అఖిల భారత యాదవ సంఘం ప్రధాన కార్యదర్శి ఆర్.లక్ష్మణ్‌యాదవ్, పద్మశాలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విరోజ, సగర సంఘం రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాసరావు, బీసీ మహిళా సంఘం నేత రమాదేవి మాట్లాడారు.

కాళేశ్వరం ప్రాజెక్టు ఖర్చులను పరిశీలిస్తాం: చాడ

మహదేవపూర్, కాళేశ్వరం, న్యూస్‌టుడే: కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణ, నిర్వహణ వ్యయంపై ఇంజినీర్లతో మాట్లాడి పరిశీలిస్తామని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి చాడ వెంకట్‌రెడ్డి పేర్కొన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలోని మేడిగడ్డ, అన్నారం బ్యారేజీ, కన్నెపల్లి పంపుహౌస్ నిర్మాణాలను మంగళవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ.. గోదావరి నీళ్ల సద్వినియోగం కోసం నలభై ఏళ్లుగా ఉద్యమించింది సీపీఐ పార్టీయేనని పేర్కొన్నారు. కాళేశ్వరం కలల ప్రాజెక్టుతోపాటు ఖర్చులో కూడుకున్నదన్నారు.

ఏఐయూలో కాళోజీ వర్సిటీకి సభ్యత్వం

ఈనాడు, హైదరాబాద్: భారతీయ విశ్వవిద్యాలయాల సంఘం(ఏఐయూ)లో కాళోజీ ఆరోగ్య వర్సిటికి సభ్యత్వం లభించింది. ఫలితంగా, అఖిల భారత స్థాయిలో విశ్వవిద్యాలయ ఉపకులపతుల సదస్సులో పాల్గొనే అవకాశం దీనికి లభిస్తుంది.

వీఆర్‌ఏపై మహిళ చెప్పుతో దాడి

- కుమురం భీం జిల్లాలో ఘటన

రెబ్బెన, న్యూస్‌టుడే: తమ భూమిని ఇతరులకు అక్రమంగా పట్టాచేయడంలో సహకరించారనే అనుమానంతో ఓ వీఆర్‌ఏపై తహసీల్దార్ కార్యాలయంలోనే ఓ మహిళ చెప్పుతో దాడి చేసింది. ఈ సంఘటన మంగళవారం కుమురం భీం జిల్లా రెబ్బెనలో జోటు చేసుకుంది. కిష్టాపూర్‌కి చెందిన అన్నదమ్ములు దుర్గం రాజయ్య, సాంబయ్యలకు వారసత్వంగా వచ్చిన భూమిని దుర్గం ప్రభాకర్, మల్లయ్య పట్టా చేయించుకున్నారని సాంబయ్య కుమారుడు శ్రీనివాస్ రెండేళ్లుగా తహసీల్దార్ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నాడు. ఇదే విషయంపై గత నెల 29న ఆయన తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. ఆర్డీవో సీతా దత్తు మంగళవారం ఇరువర్గాలు వస్తే సమస్య పరిష్కరిస్తానని చెప్పారు. సాంబయ్య కుటుంబ సభ్యులు దుర్గం శ్రీనివాస్, మల్లయ్య, పోషయ్య, దుర్గం లక్ష్మి, జమున, అమృత తహసీల్దార్ కార్యాలయానికి వచ్చారు. అధికారులు ఎంతకీ రాకపోవడంతో సాయంత్రం అక్కడే ఉన్న వీఆర్వో ఉమాలలోతో వాగ్వాదానికి దిగారు. పక్కనే ఉన్న కిష్టాపూర్ వీఆర్ఏ జానయ్యపై దుర్గం లక్ష్మి చెప్పుతో దాడి చేసింది. మధ్యలో జరిగిలా చూస్తామని పోలీసులు చెప్పడంతో బాధితులు వెళ్లిపోయారు. ఈ విషయంలో తనకు సంబంధం లేకపోయినా దాడి చేశారని, వారిపై చర్యలు తీసుకోవాలని వీఆర్ఏ జానయ్య తహసీల్దార్‌ను కోరారు.

వీఆర్ఏపై చెప్పుతో దాడి చేస్తున్న దుర్గం లక్ష్మి

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
(భారత ప్రభుత్వ రంగ సంస్థ)
236, బిఫోర్ భవన్ మార్గ్, నరిమన్ పాయింట్, ముంబయి-400 021.

బహిరంగ ప్రకటన

మా అరవలేయ ఖాతాదారులకు ముఖ్య గమనిక
కైవైసీ (KYC) అమలుకొరకు

నో యువర్ క

ఆసుపత్రి ప్రసవాల్లో

తెలంగాణ భేష్

- దేశం మొత్తమ్మీద తొలి స్థానం
- మొత్తంగా ఆరోగ్య సాధనలో కేరళది తొలిస్థానం
- పదో స్థానం సాధించిన రాష్ట్రం
- నీతి ఆయోగ్ నివేదికలో వెల్లడి

వైద్య ఆరోగ్య సేవల్లో భాగంగా ఆసుపత్రి ప్రసవాల్లో దేశంలో తెలంగాణ అగ్రభాగాన నిలిచింది. అస్పిరేషన్ వైద్యసేవల్లో దేశంలో పదో స్థానాన్ని సాధించింది. 2015-16లో దవాఖానాల్లో ప్రసవాలు 85.4 శాతం ఉండగా.. 2017-18లో 91.7 శాతం సాధించింది. దేశంలోని రాష్ట్రాల్లోకెల్లా అన్ని విభాగాల్లోనూ అత్యుత్తమ ప్రతిభ కనబర్చి కేరళ రాష్ట్రం తొలిస్థానాన్ని కైవసం చేసుకుంది. నీతిఆయోగ్, ప్రపంచ బ్యాంకు, కేంద్ర ఆరోగ్య కుటుంబ మంత్రిత్వశాఖ సంయుక్తంగా 'పురోగమన భారత్‌తో ఆరోగ్య రాష్ట్రాలు' శీర్షికన దేశంలోని అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల పనితీరుపై రూపొందించిన నివేదికను బాజాగా నీతి ఆయోగ్ విడుదల చేసింది. 2015-16 నుంచి 2017-18 మధ్య వైద్య ఆరోగ్య సేవల్లో పనితీరును పరిగణనలోకి తీసుకుంది.

పనితీరుకు ప్రాతిపదికగా తీసుకున్న అంశాలు

నవజాత శిశుమరణాలు, బడిఈడు చిన్నారుల మరణాలు, కుటుంబ నియంత్రణ, తక్కువ బరువుతో శిశువుల జననం, స్త్రీ-పురుష నిష్పత్తి, క్షయ చికిత్సలో విజయాలు, ప్రభుత్వాసుపత్రుల్లో నాణ్యత ప్రమాణాల గుర్తింపు, జాతీయ ఆరోగ్య మిషన్ పథకాల నిధుల వినియోగం, రోగ నిరోధక టీకాలు, శిశు జననాల నమోదు, సర్కార్లు దవాఖానాల్లో ప్రసవాలు తదితర 23 అంశాలు.

నివేదికలోని కీలక అంశాలు

- 2017-18లో అన్ని ఆరోగ్య అంశాల పనితీరులో మొత్తం అన్ని రాష్ట్రాల్లోకెల్లా కేరళ 74.01 మార్కులతో అత్యుత్తమ ప్రతిభతో అగ్రభాగాన నిలిచింది. అయితే 2015-16తో పోల్చితే మార్కుల సాధనలో తిరోగమనంలో ఉంది.
- అన్ని అంశాల పనితీరులో ఉత్తరప్రదేశ్ 28.61 మార్కులతో చివరి స్థానాన్ని పొందింది.
- చిన్న రాష్ట్రాల్లో మిజోరం 74.97 మార్కులతో తొలి స్థానంలో నిలవగా, నాగాలాండ్ 38.51 మార్కులతో తుది స్థానంలో నిలిచింది.
- నవజాత శిశుమరణాల రేటును తగ్గించడంలో నిర్దేశించుకున్న స్థిర అభివృద్ధి లక్ష్యసాధనలో కేరళ, తమిళనాడు రాష్ట్రాలు ఇప్పటికే లక్ష్యాలను అధిగమించాయి.
- 2015-16తో పోల్చితే 2017-18లో తెలంగాణ 11 నుంచి 10వ స్థానానికి చేరింది.
- ప్రతి వెయ్యి జననాలకు నవజాత శిశు మరణాలు 12 ఉండాల్సి ఉండగా.. ఆ లక్ష్యాన్ని కేరళ, తమిళనాడు రాష్ట్రాలు ఇప్పటికే సాధించాయి. ఈ లక్ష్య సాధనలో మహారాష్ట్ర, పంజాబ్ రాష్ట్రాలు సమీపంలో ఉన్నాయి.
- 2015-16లో తెలంగాణకు 62.57 మార్కులు రాగా, 2017-18లో 64.80 మార్కులొచ్చాయి.
- బడిఈడులోపు చిన్నారుల మరణాల రేటును తగ్గించే అంశంలోనూ కేరళ, తమిళనాడు, మహారాష్ట్ర, పంజాబ్ రాష్ట్రాలు లక్ష్యాన్ని అధిగమించాయి.
- మొత్తం అన్ని అంశాల పనితీరు ప్రాతిపదికన కేరళ మొదటి స్థానంలో ఉండగా, ఆంధ్రప్రదేశ్ రెండోస్థానంలో మహారాష్ట్ర, గుజరాత్, పంజాబ్, హిమాచల్‌ప్రదేశ్, జమ్ము-కశ్మీర్, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాలు తొలి 9 స్థానాల్లో నిలవగా.. తెలంగాణ పదో స్థానంలో ఉంది.
- 2016లో నవజాత శిశు మరణాల నియంత్రణలో ప్రతి వెయ్యి జననాలకు తెలంగాణలో 21 నమోదయ్యాయి.
- బడిఈడులోపు చిన్నారుల మరణాల్లో 2016లో ప్రతి వెయ్యి జననాలకు తెలంగాణలో 34 నమోదయ్యాయి.

– ఈనాడు, హైదరాబాద్

గ్రూప్-2 అభ్యర్థులకు వెబ్ ఆప్షన్ తప్పనిసరి: టీఎస్‌పీఎస్సీ

ఈనాడు, హైదరాబాద్: గ్రూప్-2 ఇంటర్వ్యూలకు ఎంపికైన అభ్యర్థులు వెబ్ ఆప్షన్లు ఇవ్వడం తప్పనిసరని తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్(టీఎస్‌పీఎస్సీ) స్పష్టం చేసింది. తమ అర్హతలను బట్టి పోస్టులు, జోన్లవారీగా ప్రాధాన్యత క్రమంలో ఆప్షన్ ఇవ్వాలని పేర్కొంది. బుధవారం (26వతేదీ) నుంచి మొదలుకుని అభ్యర్థి ఇంటర్వ్యూ తేదీ నాటి వరకు టీఎస్‌పీఎస్సీ వెబ్‌సైట్‌లో ఆప్షన్ ఇవ్వవచ్చని సూచించింది. అభ్యర్థులు ఇచ్చిన ఆప్షన్ ప్రకారమే ఎంపిక ప్రక్రియ జరుగుతుందని వెల్లడించింది. ఒకసారి వెబ్ ఆప్షన్ ఇచ్చిన తర్వాత మార్పులకు అవకాశం ఉండదని టీఎస్‌పీఎస్సీ డిప్యూటీ సెక్రటరీ మంగళవారం ఓ ప్రకటనలో స్పష్టం చేశారు. ఇంటర్వ్యూ నాటికి ఆప్షన్ ఇవ్వని వారికి ఎంపిక ప్రక్రియలో అవకాశం ఉండదన్నారు.

'ట్రైటా'కు కొత్త అధ్యక్షుడు

తెలంగాణ గురుకుల విద్యాలయాల ఉపాధ్యాయ సంఘం(ట్రైటా) నూతన అధ్యక్షుడిగా కె.విష్ణువర్ధన్ రెడ్డిని ఎన్నుకున్నట్లు ఆ సంఘం ప్రధాన కార్యదర్శి కె.సుబ్బారావు తెలిపారు. ఇప్పటివరకు అధ్యక్షురాలిగా ఉన్న కె.రమాదేవి పదవీ విరమణ పొందటంతో నూతన నేతను ఎంచుకున్నట్లు మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

ఎంసెట్ కౌన్సెలింగ్‌పై అయోమయం!

- రేపట్నుంచి ప్రారంభం కానున్న ఐచ్ఛికాల ప్రక్రియ
- కొలిక్కిరాని ఇంజినీరింగ్ రుసుముల వ్యవహారం
- గందరగోళంలో విద్యార్థులు
- ఐచ్ఛికాల ప్రక్రియ వాయిదా పడే అవకాశం

ఈనాడు – హైదరాబాద్

ఇంజినీరింగ్ కళాశాలల రుసుములపై స్పష్టత లేకపోవడంతో ఎంసెట్ కౌన్సెలింగ్ ప్రక్రియ గందరగోళంగా మారే అవకాశాలు కన్పిస్తున్నాయి. కళాశాలలు, కోర్సుల ఎంపికకు ఒక రోజే వ్యవధి ఉండటం...ఇప్పటివరకు వచ్చే మూడే క్షణ రుసుములు ఎంతనేది తెలియకపోవడం...కళాశాలలు ప్రతిపాదించిన రుసుములను వసూలు చేసుకోవచ్చని హైకోర్టు పచ్చజెండా ఊపడం...తదితర పరిణామాల నేపథ్యంలో ఐచ్ఛికాల (ఆప్షన్ల) వ్యవహారం విద్యార్థులు, వారి తల్లిదండ్రుల్లో అయోమయానికి కారణమైంది. ఈ క్రమంలో ఐచ్ఛికాల ప్రక్రియను రెండు మూడు రోజుల పాటు వాయిదా పడుతుందని సమాచారం.

ఎంసెట్ కౌన్సెలింగ్ ఈ నెల 24వ తేదీ నుంచి మొదలైంది. ధ్రువపత్రాల పరిశీలనకు హాజరైన వారు కళాశాల, బ్రాంచీని ఎంచుకునేందుకు ఈ నెల 27వ తేదీ నుంచి ఐచ్ఛికాలు(ఆప్షన్లు) ఇచ్చుకోవచ్చని ఎంసెట్ ప్రవేశాల కమిటీ కొద్ది రోజుల క్రితమే ప్రకటించింది. అంతవరకు బాగానే ఉన్నా ఐచ్ఛికాలు ఇచ్చుకోవాలంటే ఆ కళాశాలలో వార్షిక రుసుము ఎంతన్నది తెలియడం తప్పనిసరి. ఏడాది నుంచి తెలంగాణ ప్రవేశాల, రుసుముల నియంత్రణ కమిటీ(టీఏఎఫ్‌ఆర్సీ) ఖైరతీ పోస్టు ఖాళీగా ఉండటంతో వచ్చే మూడు సంవత్సరాలకు రుసుములు ఎంతన్నది ఇప్పటివరకు ఖరారు చేయలేదు. దాంతో ఐచ్ఛికాల సమయంలో రుసుములను ఎంతగా చూపించాలన్న విషయమై అధికారులు మల్లగుల్లాలు పడుతున్నారు. ఇప్పటికే ఆరు ఇంజినీరింగ్ కళాశాలలు హైకోర్టును ఆశ్రయించగా..కళాశాలలు ప్రతిపాదించుకున్న రుసుములను వసూలు చేసుకోవచ్చని న్యాయస్థానం తీర్పు వెలువరించింది. మరో 75 కళాశాలలు కూడా హైకోర్టును ఆశ్రయించాయి. ఈ క్రమంలో కౌన్సెలింగ్ ప్రక్రియ ఎలాంటి మలుపు తిరుగుతుందోనని అటు అభ్యర్థులు, ఇటు అధికారులు ఆందోళన చెందుతున్నారు.

షరతు చెప్పే ముందుకా?

హైకోర్టు తీర్పు ఎలా ఉన్నా..సంబంధిత కళాశాలలకు ప్రభుత్వం గతంలో నిర్ణయించిన రుసుములనే వెబ్‌సైట్లో చూపుతామని, ఏఏఎఫ్‌ఆర్సీ నిర్ణయం ప్రకారమే తుది రుసుము ఉంటుందనే నిబంధనతో కౌన్సెలింగ్ నిర్వహిస్తామని అధికారులు కొందరు చెబుతున్నారు. హైకోర్టు తమను వసూలు చేసే అవ్యవసరలేదని, యాజమాన్యాలు వసూలు చేసుకోవచ్చని మాత్రమే చెప్పండని గుర్తుచేస్తున్నారు. అంటే కళాశాలలో చేరిన తర్వాత విద్యార్థులు అక్కడ చెల్లించాల్సి ఉంటుందని ఒక అధికారి చెప్పారు.

అప్పీలుకు వెళ్లే సమయం ఉంటుందా?

ఆరు కళాశాలల రుసుములపై హైకోర్టు తీర్పు వెలువరించి వారం అయినా ఇప్పటివరకు విద్యాశాఖకు తీర్పు ప్రతి అందలేదు. అది బుధవారానికి అందినా..ఆదే రోజు హైకోర్టులో అప్పీల్ చేసే అవకాశం ఉండదని నిపుణులు చెబుతున్నారు. అప్పీల్ చేయకుండా కౌన్సెలింగ్ ప్రక్రియ చేపడితే ఆరోపణలు వెల్లువెత్తుతాయని ఉన్నత విద్యామండలి వర్గాలు భావిస్తున్నాయి. ఈ పరిణామాలతో ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ తుమ్మల పాపిరెడ్డి మంగళవారం విద్యాశాఖ మంత్రి జగదీష్‌రెడ్డిని కలిసి పరిస్థితిని వివరించినట్లు సమాచారం. సాయంత్రం మళ్లీ ఆయన విద్యాశాఖ కార్యదర్శి జనార్దన్‌రెడ్డిని కలిసి ఇదే విషయమై చర్చించినట్లు తెలిసింది. ఏదేమైనా అప్పీలుకు వెళ్లిన తర్వాతనే హైకోర్టు ఆదేశాలకు అనుగుణంగా ఐచ్ఛికాల ప్రక్రియను ప్రారంభించాలని ఉన్నత విద్యా మండలి భావిస్తోంది. అందుకు అనుగుణంగా కౌన్సెలింగ్ ప్రక్రియను రెండు మూడు రోజులు వాయిదా వేసినా నష్టం లేదని అభిప్రాయపడుతోంది. మరో వైపు మంగళవారం రాత్రి వరకు కళాశాలలు, కోర్సులు, సీట్లు శాతవాహన వర్సిటీ మినహా మిగిలినవి సమాచారాన్ని ప్రవేశాల కమిటీకి అందజేయలేదు. దీన్నిబట్టి చూస్తే ఐచ్ఛికాల ప్రక్రియ కొన్ని రోజులు వాయిదా పడే అవకాశాలు మెండుగా ఉన్నాయి.

తెలుగు రాష్ట్రాల ఎంపీలకు కిషన్‌రెడ్డి విందు

కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి కిషన్‌రెడ్డి ఇచ్చిన విందులో వైకాపా పార్లమెంటరీ పార్టీ నేత విజయసాయిరెడ్డి

ఈనాడు, దిల్లీ: తెలుగు రాష్ట్రాల నుంచి లోక్‌సభకు ఎన్నికైన సభ్యులకు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి కిషన్‌రెడ్డి మంగళవారం రాత్రి విందు ఇచ్చారు. భాజపా నుంచి బండి సంజయ్, ధర్మపురి అర్వింద్, వైకాపా పార్లమెంటరీ పార్టీ నేత విజయసాయిరెడ్డి, లోక్‌సభ పక్ష నేత మిథున్‌రెడ్డి, తెదేపా పార్లమెంటరీ పార్టీ నేత గల్లా జయదేవ్, లోక్‌సభ పక్ష నేత రామ్మోహన్‌నాయుడు, కాంగ్రెస్ నుంచి రేవంత్‌రెడ్డి, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, తెరాస పార్లమెంటరీ పార్టీ నేత కేశవరావు, లోక్‌సభ పక్ష నేత నామా నాగేశ్వరరావుతో ఆయా పార్టీల ఎంపీలంతా పాల్గొన్నారు. స్వల్ప అస్వస్థత కారణంగా అదిలాబాద్ ఎంపీ సోయం బాపూరావు, వ్యక్తిగత పనుల వలన భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ ఈ కార్యక్రమానికి హాజరుకాలేదు. కేంద్ర మంత్రులు తమ రాష్ట్రాలకు చెందిన ఎంపీలతో సమావేశాలు ఏర్పాటు చేసుకుని వారితో సత్సంబంధాలు కొనసాగించాలని భాజపా అధ్యక్షుడు అమిత్ షా ఇచ్చిన ఆదేశం మేరకు ఈ సమావేశం ఏర్పాటు చేసినట్లు తెలిసింది. ఈ సమావేశంలో భాజపా జాతీయ ప్రధాన కార్యదర్శి రాంమాధవ్ కూడా పాల్గొన్నారు.

పోలీసు నియామకాల్లో క్రీడా కోటా గందరగోళం

ఈనాడు, హైదరాబాద్: అధికారుల మధ్య సమన్వయ లోపం పోలీసు అభ్యర్థులకు శాపంలా మారింది. చేతి వరకూ వచ్చిన ఉద్యోగం నోటి వరకు రాకుండా పోతుందేమోనన్న ఆందోళన అభ్యర్థుల్లో మొదలైంది. గతేడు మే నెలలో ఆరంభమైన పోలీసు ఉద్యోగాల ఎంపిక ప్రక్రియలో భాగంగా క్రీడల్లో ప్రతిభ కనబరచిన వారికి ఉద్యోగాల్లో 2 శాతం రిజర్వేషన్ ఉంటుంది. ఈ కోటా కింద దరఖాస్తు చేసుకున్న వారు సాధించిన పతకాల ఆదారంగా అత్యుత్తమ ప్రతిభ సాధించిన వారికి ప్రాధాన్య క్రమంలో ఉద్యోగాలకు అర్హత కల్పిస్తారు.

కొందరికి మోదం.. కొందరికి ఖేదం

ధ్రువపత్రాల పరిశీలనలో భాగంగా అధికారులు ఆయా అభ్యర్థులు సాధించిన పతకాలను పరిగణనలోకి తీసుకోవాల్సి ఉంటుంది. కొన్ని కేంద్రాల్లో అధికారులు అందుకు భిన్నంగా వ్యవహరించారని, తాము సాధించిన పతకాలను పరిగణనలోకి తీసుకోలేదని పలువురు అభ్యర్థులు ఆరోపిస్తున్నారు. అధికారుల అనూహ్యన రాహిత్యం వల్లనే ఇలా జరిగిందని చెబుతున్న అభ్యర్థులు ఈ మేరకు మంగళవారం ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. తమకు న్యాయం చేయాలని కోరుతున్నారు.

ఆర్జీయూకేటీలో కౌన్సెలింగ్ ప్రారంభం

బాసర, న్యూస్‌టుడే: నిర్మల్ జిల్లా బాసర ఆర్జీయూకేటీలో మొదటి విడత కౌన్సెలింగ్ మంగళవారం ఆరంభమైంది. తొలిరోజు 1 నుంచి 800 క్రమ సంఖ్య కలిగిన విద్యార్థులకు హాజరయ్యారు. విద్యార్థుల ధ్రువపత్రాలను పరిశీలించిన అధికారులు ప్రవేశపత్రాలను అందించారు. మొదటి రోజు 55 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. బుధవారం క్రమసంఖ్య 801 నుంచి 1404 వరకు విద్యార్థులకు కౌన్సెలింగ్ ఉంటుంది. కార్యక్రమంలో విద్యాలయ డీన్ మూర్తి, ఏవో శ్రీహరి, అకాడమిక్ డీన్ రణదీర్ పాల్గొన్నారు.

ప్రసంగిస్తున్న హరగోపాల్. చిత్రంలో చుక్కా రామయ్య తదితరులు

విద్యావ్యవస్థను అస్థిరపరిచే కుట్ర ఇది

'విద్యావిధాన ముసాయిదా'పై సభలో వక్తలు

ఈనాడు, హైదరాబాద్: ప్రస్తుత విద్యావ్యవస్థను అస్థిరపరచడమే జాతీయ నూతన విద్యావిధానం ముసాయిదా అంతర్గత లక్ష్యంగా కనిపిస్తోందని వక్తలు విమర్శించారు. యూటీఎఫ్ అధ్యర్యంలో మంగళవారం ఏర్పాటైన సదస్సులో వారు మాట్లాడుతూ, ముసాయిదాను సమూలంగా సవరించాలని డిమాండ్ చేశారు. ప్రముఖ విద్యావేత్త చుక్కా రామయ్య ప్రసంగిస్తూ, ముసాయిదా నివేదిక శాస్త్రీయ ఆలోచనలకు పడునుపెట్టేలా లేదన్నారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నర్సిరెడ్డి మాట్లాడుతూ, గత విద్యాకమిషన్ అమలు లోటుపాట్లను చర్చించకుండానే కొత్తది ప్రతిపాదించడం వల్ల ప్రయోజనం ఏమిటని ప్రశ్నించారు. విద్యా రంగంలో అన్న భావజాలాన్ని చొప్పించేందుకే కేంద్రం ఈ ముసాయిదాను ప్రతిపాదించిందని ఆచార్య హరగోపాల్ నిరసించారు. కార్యక్రమంలో అంధ సత్యం, శ్రీనివాసరెడ్డి, నారాయణ, మురళి, రవి, దుర్గాభవాని పాల్గొన్నారు.

యాజమాన్యాల వారీగానే పదోన్నతులు!

- ఎస్‌జీటీల నుంచి స్కూల్ అసిస్టెంట్ల వరకే
- కొత్త జిల్లాల ప్రకారం చేయాల్సిందే
- రాష్ట్రప్రభుత్వం ప్రాథమిక నిర్ణయం

ఈనాడు, హైదరాబాద్: ప్రభుత్వ, పంచాయతీరాజ్ పాఠశాలల వారీగా ఉపాధ్యాయులకు పదోన్నతులు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రాథమికంగా నిర్ణయించింది. సెకండరీ గ్రేడ్ టీచర్ల(ఎస్‌జీటీ) నుంచి స్కూల్ అసిస్టెంట్ల వరకే ఈ పదోన్నతులు ఉండనున్నాయి. ఈ ప్రక్రియపై విద్యాశాఖ, న్యాయ, సాధారణ పరిపాలనశాఖ అధికారులు మంగళవారం సమావేశమయ్యారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎస్కే జోషి సమక్షంలో జరిగిన సమావేశంలో పాఠశాల విద్యాశాఖ కమిషనర్ విజయకుమార్, సమగ్ర శిక్షా అభియాన్ సహాయ రాష్ట్ర ప్రాజెక్టు అధికారి(ఎస్‌పీడీ) శ్రీహరి తదితర అధికారులు చర్చించారు. ఏకీకృత సర్వీసు నిబంధనలపై అవగాహన ఉన్న, లోతు పాటులు తెలిసిన పాఠశాల విద్యాశాఖలో అదనపు సంచాలకుడిగా పనిచేసి పదవీ విరమణ పొందిన వీర భద్రారెడ్డిని కూడా ఆహ్వానించారు.

ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేసే వారికి ఆ సీనియారిటీ ప్రకారం పదోన్నతులు కల్పించాలని, ఆదేవిధంగా పంచాయతీరాజ్ పాఠశాలలకు ఇవ్వాలని ప్రాథమికంగా నిర్ణయానికి వచ్చారు. అందుకు ఉపాధ్యాయ సంఘాల అభ్యంతరం చెప్పడం లేదని, సమస్యలు ఉండవని చర్చించారు. ఎస్‌జీటీ నుంచి స్కూల్ అసిస్టెంట్లు(ఎస్‌ఏ) వరకు పదోన్నతులు ఇవ్వాలని నిర్ణయించారు. అది జిల్లా కేడర్ కాబట్టి పదోన్నతులు ఇవ్వడానికి సమస్య ఉండదన్న అభిప్రాయానికి వచ్చారు. స్కూల్ అసిస్టెంట్ల నుంచి ప్రధానోపాధ్యాయులుగా పదోన్నతులు ఇవ్వాలంటే అది జోనల్ పోస్టు అవుతుందని, అప్పుడు కొత్తగా ఏర్పాటైన ములుగు, నారాయణపేట జిల్లాలు ఏ జోన్‌లోకి వస్తాయన్న దానిపై ఉత్తర్వులు లేనందున న్యాయపరమైన సమస్య తలెత్తుతుందన్నారు. దానిపై రాష్ట్రపతి ఉత్తర్వులకు సవరణ ఉత్తర్వులు తెచ్చుకోవాల్సి ఉంటుందని చర్చ సాగింది. స్కూల్ అసిస్టెంట్ల వరకే పదోన్నతులు ఇస్తే చాలా తక్కువ మందికి ప్రయోజనం కలుగుతుందని, అసలైన పర్యవేక్షణాధికారుల సమస్య తీరదని కొందరు అభిప్రాయపడుతున్నారు.

గత ఉపాధ్యాయ బదిలీల సందర్భంగా మేఫుల్ జిల్లాకు చెందిన కొందరు హైకోర్టును ఆశ్రయించినప్పుడు బదిలీలు పాత జిల్లాల వారీగా, పదోన్నతులను మాత్రం కొత్త జిల్లాల వారీగా చేయాలని హైకోర్టు తీర్పు వెలువరించింది. ఆ ప్రకారమే పదోన్నతులు ఇవ్వాలని నిర్ణయానికి వచ్చారు. అయితే ఈ ప్రక్రియకు చాలా సమయం పట్టే అవకాశముందని అంచనా వేస్తున్నారు. ముందట ఎనిమిది జిల్లాకు చెందినవారే గుర్తించాలి. కొన్ని కోలమానాల ప్రకారం చేయాలి. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జోషి సైతం కొత్త జిల్లాల వారీగా కేడర్ వివరాలు రూపొందించడానికి కసరత్తు చేయాలని విద్యాశాఖ అధికారులకు సూచించినట్లు సమాచారం.

ఎంపీడీవోల సమస్యలను పరిష్కరించాలి

- మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌కు ఎంపీడీవోల రాష్ట్ర సంఘం వినతి

ఈనాడు, హైదరాబాద్: తమ సమస్యలను పరిష్కరించాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారుల(ఎంపీడీఓ)ల రాష్ట్ర నూతన కార్యవర్గం మంత్రి వి.శ్రీనివాస్‌గౌడ్‌ను కోరింది. నూతనంగా ఎన్నికైన ఎంపీడీఓల సంఘం రాష్ట్ర అధ్యక్షులు సత్యయ్య ఆధ్వర్యంలో నూతన కార్యవర్గం సచివాలయంలో మంగళవారం మంత్రిని కలిసింది. ఈ సందర్భంగా మంత్రిని కొత్త కార్యవర్గం సన్మానించింది. టీజీపీవో ఆనుబంధ సంఘంగా ఎంపీడీవోల సంఘం అభివృద్ధికి శ్రీనివాస్‌గౌడ్ అందించిన సహకారాన్ని మరవలేమని కార్యవర్గ సభ్యులు అన్నారు. మంత్రిగా ఆయన తమకు అండగా నిలవాలన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఎంపీడీవోలు గ్రామాల అభివృద్ధిలో కీలక పాత్ర పోషించాలని, కొత్త పంచాయతీరాజ్ చట్టాన్ని సమర్థంగా అమలు చేయాలని సూచించారు.

మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌ను మంగళవారం సన్మానిస్తున్న ఎంపీడీవోల సంఘం నూతన కార్యవర్గం

అంబేడ్కర్ వర్సిటీ అర్హత పరీక్ష ఫలితాలు విడుదల

జూబ్లీహిల్స్, న్యూస్‌టుడే: డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం ఇటీవల నిర్వహించిన అర్హత పరీక్ష ఫలితాలను విశ్వవిద్యాలయ వర్గాలు మంగళవారం విడుదల చేశాయి. జూన్ 16న తెలంగా రాష్ట్రాల్లో ఈ పరీక్షను నిర్వహించగా.. 17,512 మంది అభ్యర్థులు హాజరయ్యారు. వారిలో 13,985 మంది అభ్యర్థులు ఉత్తీర్ణత సాధించారు. పరీక్ష రాసిన ఆయా జిల్లాలోని ఖైదీలలో 193 మంది ఉత్తీర్ణులయ్యారు. వారిలో 174 మంది పురుష ఖైదీలు, 19 మంది మహిళా ఖైదీలు ఉన్నారు. అర్హత పరీక్షా ఫలితాలను విశ్వవిద్యాలయ వెబ్‌సైట్ www.braou.ac.in, విశ్వవిద్యాలయ పోర్టల్ www.braouonline.in లలో అందుబాటులో ఉంచినట్లు విశ్వవిద్యాలయ అధికార వర్గాలు తెలిపాయి.

తెలంగాణకు భారీగా 'కంపా' నిధులు

- సుమారు రూ.3,500 కోట్ల రాష్ట్ర నిధులు కేంద్రం ఖాతాలో
- 90 శాతం బదిలీ చేసేందుకు కేంద్రం నిర్ణయం
- కేంద్ర పర్యావరణశాఖ మంత్రి పరిశీలనలో దస్త్రం
- జులైలో సొమ్ములు విడుదలయ్యే అవకాశం

ఈనాడు, హైదరాబాద్: ప్రత్యామ్నాయ అడవులను పెంచేందుకు గానూ కేంద్రం రాష్ట్రాలకు 'కంపా' పథకం కింద ఇన్నేళ్లుగా అరకొరగా నిధులు ఇస్తుండగా.. తాజాగా భారీ మొత్తంలో నిధులయ్యే అవకాశం ఉంది. కేంద్రం వద్ద జమ చేసిన నిధులే రాష్ట్ర ప్రభుత్వాలకు ఇప్పటివరకు ఏటా 10 శాతం చొప్పున మాత్రమే విడుదలయ్యేవి. కొత్త విధానంలో భాగంగా జమైన మొత్తంలో 90 శాతం నిధుల్ని రాష్ట్రాలకు బదిలీ చేయాలని కేంద్రం ఇప్పటికే నిర్ణయం తీసుకుంది. ఆ మేరకు నిధులను రాష్ట్రాలకు బదిలీ చేసే దస్త్రం కేంద్ర పర్యావరణ శాఖ మంత్రి పరిశీలనలో ఉంది. కేంద్ర మంత్రి నిర్ణయం తీసుకోగానే దాదాపు రూ.3 వేల కోట్లకు పైచిలుకు నిధులు రాష్ట్ర ఖాతాకు బదిలీ అవుతాయని అటవీవర్గాల సమాచారం.

లక్ష ఎకరాల అటవీ భూములు

రాష్ట్రాల అవసరాల కోసం కేంద్రం అటవీ ప్రాంతాన్ని బదలాయిస్తుంది. అలా బదలాయించిన భూముల విలువతోపాటు, ప్రత్యామ్నాయంగా రాష్ట్రం ఇచ్చే భూముల్లో మొక్కల పెంపకం, కంచె నిర్మించడం, వన్య ప్రాణుల సంరక్షణ ఏర్పాట్లు..ఇలా వివిధ రకాలుగా లెక్క కట్టి రాష్ట్ర ప్రభుత్వం పరిహారాన్ని చెల్లిస్తుంది. ఈ మొత్తాన్ని కేంద్ర ప్రభుత్వం అటవీ పర్యావరణ శాఖ పరిధిలోని కాంపా'సేటరీ ఎథారెస్టేషన్ మేనేజ్‌మెంట్ ప్లానింగ్ అథారిటీ (కంపా)లో జమచేస్తోంది.

ఇలా సాగు, తాగునీరు, రహదారులు, విద్యుత్తు సహా రకరకాల ప్రాజెక్టుల నిర్మాణాల కోసం తెలంగాణ పరిధిలో దాదాపు లక్ష ఎకరాల అటవీ భూములు బదలాయించారు. అందుకు ప్రత్యామ్నాయంగా రాష్ట్ర ప్రభుత్వం ఇతర ప్రదేశాల్లో భూములిస్తే, కేటాయించాలి. పరిహారం కింద 2018 జూన్ నాటికి రూ.2,518.83 కోట్లు కంపాలో జమ చేసింది. గడిచిన ఏడాదిలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన భారీ ప్రాజెక్టులకు గానూ పరిహారంగా రూ.వందల కోట్లు జమచేసినట్లు సమాచారం.

రాష్ట్రాల అభ్యంతరాలతో కొత్త విధానం

'కంపా'లో రాష్ట్రాలు చెల్లించిన పరిహారం రూ.వేల కోట్లలో ఉన్నప్పటికీ నిబంధనల కారణంగా వాటి విడుదలకు అడ్డంకులు ఎదురయ్యేవి. రాష్ట్రాల డబ్బులపై కేంద్రం పెత్తనం ఏమిటంటూ కొన్ని రాష్ట్రాలు ఈ మధ్యకాలంలో అభ్యంతరాల వ్యక్తంచేశాయి. ఈ పరిణామాలతో 'కంపా' లో రాష్ట్ర ప్రభుత్వాలు జమచేసే నిధులో 90 శాతాన్ని రాష్ట్రాలకు బదిలీ చేయాలని కేంద్ర అటవీశాఖ నిర్ణయం తీసుకుంది. అందుకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ఖాతా తెరిచింది. కేంద్ర పర్యావరణ మంత్రి అమాంబాల తెలుపగానే రూ.3,100 కోట్లు రాష్ట్ర ఖాతాకు బదిలీ కానున్నట్లు రాష్ట్ర అటవీశాఖ వర్గాలు తెలిపాయి.

ఈ ఏడాది రూ.500 కోట్లు ఖర్చు

కంపా కింద 2019-20 వార్షిక ప్రణాళికలో భాగంగా రూ.500 కోట్లు ఖర్చు చేయాలని తెలంగాణ అటవీశాఖ ప్రతిపాదనలు రూపొందించింది. కేంద్ర పర్యావరణశాఖ కొద్దిగంటల క్రితం దానికి ఆమోదం తెలిపింది. ఇందులో రూ.119 కోట్లు ప్రత్యామ్నాయ అడవుల పెంపకంతోపాటు, మొక్కల పెంపకం, అడవుల సంరక్షణకు జీపీఎస్ క్యాంపులు, ఆటవీరక్షణార్థాల్లో వన్యప్రాణుల సంరక్షణకు గానూ గడ్డి, నీళ్ల వంటి వసతులు పెంపకం వంటి వాటికి ఖర్చు చేసేందుకు అటవీశాఖ ప్రణాళికలు సిద్ధం చేసింది.

ఎవరికీ వీసా గ్యారెంటీ ఉండదు!

ఈనాడు, హైదరాబాద్: అమెరికా వీసాలకు సంబంధించి వివిధ అంశాలపై 'అమెరికా యానం' పేరిట పాఠకుల నుంచి 'ఈనాడు' ఆహ్వానించిన ప్రశ్నలకు.. హైదరాబాద్‌లోని అమెరికన్ కాన్సులేట్ జనరల్ అధికారులు సమాధానాలిచ్చారు. అవి ఇలా ఉన్నాయి:

ఇప్పటికీ అగ్రరాష్ట్ర అమెరికాలో పర్యటించాను. నా వీసాకు ఈ ఏడాది సెప్టెంబరుతో కాలం తీరనుంది. వీసాను ఇప్పుడు పునరుద్ధరించుకోవచ్చా? డిసెంబరులో అమెరికా వెళదామనుకుంటున్నాను. గ్రీన్ కార్డ్ సదుపాయాన్ని వినియోగించుకోవచ్చా?

- మోహన్‌రావు ఎస్

వీసాను ఎప్పుడైనా పునరుద్ధరించుకోవచ్చు. గడువు తీరటానికి ముందు కూడా చేసుకోవచ్చు. గడువు తీరిన ఆరు నెలల్లో పునరుద్ధరించుకోవాలన్నది మా సూచన. ముందుగా దరఖాస్తు చేసుకోవటం ద్వారా వీసా ఇంటర్వ్యూ నుంచి మినహాయింపు పొందవచ్చు. మరింత సమాచారం కోసం www.ustraveldocs.com/in ను చూడండి.

రెండేళ్లలో నా పర్యాటక వీసా దరఖాస్తును రెండు దఫాలు తిరస్కరించారు. తిలెసిరా నాట్స్ అహ్వానంపై దరఖాస్తు చేశాను. అనంతరం తానా అహ్వానంతో దరఖాస్తు చేశాను. నా దరఖాస్తులను ఎందుకు తిరస్కరించారన్నది తెలియదు. వీసా పొందటం ఎలా?

- ప్రదీప్ మానే

అదెట్లా!

13 నిమిషాల్లో బ్యాటరీ ఫుల్



కెమెరాలు, ఇతర డిజైన్‌లతోనే కాదు. చార్జింగ్ టెక్నాలజీతోనూ స్మార్ట్‌ఫోన్ టెక్నాలజీ ప్రియుల్ని అవాక్కయ్యేలా చేస్తోంది. ఎంతలా అంటే.. వివో కంపెనీ అందుబాటులోకి తేనున్న సరికొత్త టెక్నాలజీ '120 వాట్స్ సూపర్ ఫ్లాష్ చార్జ్'తో 4,000 ఎంఏహెచ్ బ్యాటరీ సామర్థ్యం ఉన్న ఫోన్‌ని 13 నిమిషాల్లో చార్జ్ చేయవచ్చుట. 50 శాతానికైతే కేవలం ఐదు నిమిషాలే. వివో కంటే ముందు షామీ కంపెనీ '100 వాట్స్ సూపర్ చార్జ్ టర్బో' టెక్నాలజీని పరిచయం చేసింది. దీంతో 4,000 ఎంఏహెచ్ బ్యాటరీ ఫోన్‌ని 17 నిమిషాల్లో చార్జ్ చేయవచ్చు.

మొబైల్ మాయ

బడ్జెట్‌లోనే స్మార్ట్‌గా..

తక్కువ ధరలోనే హై ఎండ్ కాన్ఫిగరేషన్ ఫోన్‌లను అందించే క్రమంలో షామీ కంపెనీ 'రెడ్‌మీ 7ఏ'ని దేశీయ మార్కెట్‌లోకి త్వరలోనే ప్రవేశపెట్టనుంది. హెచ్‌డీ డిస్‌ప్లే, 4,000 ఎంఏహెచ్ బ్యాటరీ, 13 మెగాపిక్సల్ కెమెరా

దీంట్లోని ప్రధాన ఆకర్షణ. తెర పరిమాణం 5.45 అంగుళాలు. రిజల్యూషన్ 720X1440 పిక్సల్స్. రామ్ 3జీబీ. ఇంబిల్ట్ మెమొరీ 32జీబీ. స్టోరేజ్‌ని 256జీబీ వరకూ పెంచుకోవచ్చు. ఎల్‌ఈడీ ఫ్లాష్‌తో వెనక కెమెరా సామర్థ్యం 13 మెగాపిక్సల్. సెల్ఫీ కెమెరా 5 మెగాపిక్సల్. 'ఫేస్ అన్‌లాక్' సపోర్టు ఉంది. అంచనా ధర రూ.6,000.

అప్‌డేట్

ఆ తప్పు జరగకుండా..

ఒకరికి పంపాల్సిన ఇమేజ్‌లను మరొకరికి పొరపాటున పంపేస్తుంటాం. అందుకు కారణం లేకపోలేదు. షేర్ చేయాలనుకునే ఫొటోని సెలెక్ట్ చేశాక షేర్ స్క్రీన్‌లో ఎడిటింగ్ ఆప్షన్లు, క్యాప్షన్లు అన్నీ కనిపిస్తాయి. ఎవరికి పంపుతున్నాం అనేది మాత్రం తెర పై భాగంలో ఎడమ వైపు మూలగా ఉంటుంది. అదీ 'పేరు కాకుండా 'డీపీ' మాత్రమే డిస్‌ప్లే అవుతుంది. దీంతో ఎవరికి పంపుతున్నామో స్పష్టంగా చూసేందుకు వీలు కాదు. ఇది వాట్సాప్‌లో చాలా మందికి ఎదురయ్యే సమస్యే. దీన్ని అధిగమించేలా కొత్త వాట్సాప్ అప్‌డేట్ అందుబాటులోకి రానుంది. దాంట్లో షేర్ స్క్రీన్‌పై ఎడిటింగ్ ఆప్షన్లతో పాటు కింద స్పష్టంగా ఎవరికి పంపుతున్నామో వారి పేరు కనిపిస్తుంది. గ్రూపు లేదా కాంటాక్ట్ వివరాల్ని చూసేందుకు వీలుంటుంది. వాట్సాప్ బీటా వెర్షన్ 2.19.173లో ఈ ఆప్షన్ పరిచయం కానుంది. అయితే, ఎప్పట్నుంచి దీన్ని అందుబాటులోకి తేనుందనేది మాత్రం తెలియబరచలేదు.



ఆరుబయట ఆకాశాన్ని చూస్తూ... చుక్కల్ని లెక్కపెట్టడం అంటే మీకు సరదానా? అయితే మిద్దెమీద కూర్చొని మీరు లెక్క పెట్టేవన్నీ... నిజమైన చుక్కలే అని గ్యారెంటీ లేదు. ఆకాశంలో చుక్కలు కొడుతున్న ఆ చుక్కలు కృత్రిమ ఉపగ్రహాల తాలూకు వెలుగు జాడలు కావొచ్చు.. లేకపోతే మనుషులు వినోదం కోసం ఏర్పాటు చేసిన అంతరిక్ష వింతలు కూడా కావొచ్చు. మరి ఒకప్పుడు గుంపులుగుంపులుగా ఆకాశం నిండా వరుసుకున్న నక్షత్రాలన్నీ ఏమయినట్టు? నగరీకరణ పుణ్యమాని రేయాపగలూ అని తేడా లేకుండా పోయింది. కాంతి కాలుష్యం విపరీతంగా పెరిగి పోయింది. వెతుకుదామన్నా చిమ్మచీకటి దొరకడం లేదు. ఆ చిక్కని చీకటి ఉన్నప్పుడే మిణుకుమిణుకు తారలు, ఖగోళ మనకు తారసపడతాయి.

వాటి స్థానంలో మనకు కనిపిస్తున్న ఈ కృత్రిమ తారల సంగతేంటో తెలుసుకుందాం. గతంతో పోలిస్తే అంతరిక్ష ప్రయోగాల్లో వెనుకబాటు పెరగడంతో కృత్రిమ ఉపగ్రహాలని నింగిలోకి పంపడం పిల్లలాటగా మారిపోయింది. దాంతో 'స్పేస్ ఎక్స్', 'బ్లూ ఆరిజన్' వంటి సంస్థలు దీన్నే వ్యాపారంగా మలుచుకుంటున్నాయి. ఇప్పటికే ఆకాశంలో 8,100 కృత్రిమ ఉపగ్రహాలు తిరుగుతుండగా... గత నెలలో 'స్పేస్ ఎక్స్' సంస్థ మరో 60 కృత్రిమ ఉపగ్రహాలని పైకి పంపింది. ఇంకా కొన్ని వేల ఉపగ్రహాలు నింగిలోకి వెళ్లడానికి సిద్ధంగా ఉన్నాయి. మనకు చుక్కల్లా కనబడుతున్న వాటిల్లో ఇవే ఎక్కువగా ఉంటాయి. అంతెందుకు మనకు ఆకాశంలో కనిపించే మూడో కాంతిమంతమైన చుక్క ఏంటో తెలుసా? అంతర్జాతీయ స్పేస్‌స్టేషన్. ఇంకా అనుమానంగా ఉందా? అంతర్జాతీయ స్పేస్ స్టేషన్ మనకు ఏ దిక్కున ఉందో తెలుసుకునేందుకు ఎస్ఎమ్ఎస్ సదుపాయం ఉంది. ప్రయత్నించవచ్చు.

గగనవీధులే.. సినిమా తెరగా మారతాయా?

ఇప్పటి వరకూ మనం నింగిలోకి పంపుతున్న ఉపగ్రహాల ప్రధాన లక్ష్యం.. కమ్యూనికేషన్, నావిగేషన్ వంటివే. ఇకపై పంపే ఉపగ్రహాల లక్ష్యాలు, ప్రయోజనాలు వీటికి భిన్నంగా ఉంటాయంటున్నారు పరిశోధకులు. వ్యాపార సంస్థలు.. వినోదం, వ్యాపార ప్రకటనలకు సైతం అంతరిక్షాన్ని, గగనతలాన్ని వాడుకుంటాయి. అందుకు రష్యా, జపాన్, చైనా వంటి దేశాలు చేస్తున్న ప్రయోగాలే ఉదాహరణలు.

స్పేస్ బిల్‌బోర్డులు: భూమికి సమీపంగా ఉండే కక్ష్యలు ఈ ప్రకటనలు చేయడానికి అనుకూలంగా ఉంటాయి. రాకెట్లు ఈ దిగువ కక్ష్యల్లో చిన్నచిన్న క్యూబ్‌శాట్స్‌ని విడుదల చేస్తాయి. అలా విడుదలయిన చిన్నచిన్న శాటిలైట్లన్నీ మనకు కావాల్సిన ఆకృతుల్లో వరుసగా నిలబడతాయి. నెమ్మదిగా వాటిల్లోంచి తెరవాపల్లాంటి కాంతిమంతమైన తెరలు విచ్చుకుని మనకు కావాల్సిన తీరుగా ప్రకటనలని అందిస్తాయి.

ఆకాశం.. చుక్కలు వారసత్వ సంపదగా మిగులుతాయా?

ఈ మార్పులు వినడానికి, చూడ్డానికి బాగుంటాయేమో కానీ ఖగోళ పరిశోధనలు చేయడానికి ఇవి ఆటంకంగా మారతాయని ఖగోళ శాస్త్రవేత్తలు అంటుంటే... 'ఆకాశం అందం కోసం కాదు. ఒకప్పుడు నక్షత్ర మండలాల ఆధారంగానే మనకు దిక్కులూ, దారులూ తెలిసేవి. వాటి ఆధారంగానే క్యాలెండర్లని తయారుచేసుకున్నాం. వ్యవసాయ పనులన్నీ ఆ క్యాలెండర్లని అనుసరించేవి. పెరిగిన సాంకేతిక పరిజ్ఞానం వల్ల ఇప్పుడు వాటి అవసరం మనకి లేకపోవచ్చు. మనిషికి ప్రకృతితో స్నేహం చాలా అవసరం. కానీ మనుషుల తీరుచూస్తుంటే నింగినీ, చుక్కలని వారసత్వ సంపదగా ప్రకటించే రోజు వస్తుందేమో అని అంటున్నారు ఇంటర్నేషనల్ డార్క్‌స్కై అసోసియేషన్ డైరక్టర్ జాన్ బెరంట్జెన్.

చీకటి లేకపోతే ఏమవుతుంది?

నిశాచర జీవులకే కాదు, వన్యప్రాణులకు సైతం చీకటి చాలా అవసరం. చీకటి లేకపోతే.. వాటి సంతానోత్పత్తి తగ్గి ఆయా జీవుల మనుగడకు ముప్పు ఏర్పడుతుంది. మనుషుల్లో కృత్రిమ వెలుతురు జీవగడియారం పనితీరుని దెబ్బతీసి మానసిక సమస్యలు పెరగడానికి కారణం అవుతుంది.

మానవతా నక్షత్రం గురించి తెలుసా?

హ్యుమానిటీ స్టార్: న్యూజిలాండ్‌కి చెందిన 'ర్యాకెట్‌ల్యాబ్' సంస్థ గత సంవత్సరం 'హ్యూమానిటీ స్టార్' అనే కృత్రిమ ఉపగ్రహాన్ని అంతరిక్షంలోకి తీసుకెళ్లింది. చూడ్డానికి నక్షత్ర ఆకారంలో ఉండే ఈ ఉపగ్రహానికి ప్రత్యేకమైన లక్ష్యాలేమీ లేవు. ఆకాశంలో అద్భుతంగా కనిపించే ఈ నక్షత్రం.. పేద, ధనిక అని లేకుండా ప్రపంచంలోని ప్రజలందరూ చూసి ఆనందించాన్నే లక్ష్యంతోనే దీనిని అంతరిక్షంలోకి పంపించింది ర్యాకెట్‌ల్యాబ్.

వ్యాపార ప్రకటనల కోసం: రష్యా స్టార్టప్ సంస్థ 'స్టార్ రాకెట్' ఆకాశ వీధులని వ్యాపార ప్రకటనల కోసం అమ్మకానికి పెడుతోంది. వాళ్ల ప్రయోగాలు విజయవంతం అయితే కేఎఫ్‌సీ, మెక్‌డోనాల్డ్స్, పెప్సికో వంటి బహుళజాతి సంస్థలు ఆకాశంలో ప్రకటనలు కుమ్మరించడానికి ఆ సంస్థతో కలిసి ఒప్పందాలు చేసుకున్నాయి. దీన్నే ఆర్బిటల్ ఎడ్వర్టైజ్‌మెంట్‌గా వ్యవహరిస్తున్నారు.

కోరుకుంటే నక్షత్ర జలపాతం: జపాన్ సంస్థ నింగి నుంచి కోరుకున్న సమయానికి కోరుకున్న చోట కృత్రిమ నక్షత్ర జల్లులు కురిపించడానికి కావాల్సిన విధంగా ఉపగ్రహాలని తయారుచేస్తోంది. 2020 నాటికి హిరోషిమాలో తొలిసారి ఈ నక్షత్ర జలపాతాన్ని ప్రదర్శించనుంది.

రెండో చంద్రుడు: వీధి దీపాలకయ్యే విద్యుత్ ఖర్చు.. నిర్వహణ భారాన్ని తగ్గించుకోవడానికి వైనా కృత్రిమంగా ఓ చందమామని నింగిలో ఏర్పాటు చేసుకోవాలని అందుకు తగిన ఏర్పాట్లు చేస్తోంది.

అంతరిక్ష యాత్రలు: ఈమధ్యకాలంలో స్పేస్ టూరిజంని అభివృద్ధి చేయాలని వివిధ దేశాలు ఆలోచిస్తున్నాయి. అదే జరిగితే అంతరిక్ష దారులు కూడా బీజీబీజీగా మారిపోతాయేమో!

చదువులకు చక్కనివి..

పై చదువులంటే పక్కాగా ల్యాప్‌టాప్ ఉండాల్సిందే! మరైతే, ఏది ఎంపిక చేసుకుంటున్నారు? ఇవిగోండి కొన్ని, మీ బడ్జెట్ మేరకు ఎంపిక చేసుకోండి.

తక్కువ ధరలో..

ఆసుస్ కోర్ (X507UB-EJ187T)

తెర పరిమాణం 15.6 అంగుళాలు. హెచ్‌డీ ఎల్‌ఈడీ యాంటీ-గ్లేర్ డిస్‌ప్లే. సిక్స్త్ జనరేషన్ ఇంటెల్ ఐ3 ప్రాసెసర్‌ని వాడారు. రామ్ 4జీబీ. స్టోరేజ్ సామర్థ్యం 1టీబీ. విండోస్ 10 హోమ్ ఓఎస్‌తో పని చేస్తుంది. రెండు యూఎస్‌బీ 2.0 పోర్టులు, యూఎస్‌బీ 3.0 పోర్ట్ ఒకటి. హెచ్‌డీఎంఐ పోర్ట్, మల్టీ కార్డ్ స్లాట్‌లు ఉన్నాయి. వీజీఏ వెబ్ కెమెరా. ● ధర రూ.34,500

డెల్ ఇన్‌స్పిరాన్ 15 3000

తెర పరిమాణం 15.6 అంగుళాలు. ఫుల్ హెచ్‌డీ డిస్‌ప్లే. సెవెన్త్ జనరేషన్ ఇంటెల్ కోర్ ఐ3 బిడ్‌సెట్‌ని వాడారు. రామ్ 4జీబీ. స్టోరేజ్ సామర్థ్యం 1టీబీ. విండోస్ 10 ఓఎస్‌తో పని చేస్తుంది. ఎమ్మెస్ ఆఫీస్ హోమ్ బిల్ట్‌ఇన్‌గా ఉంది. వెబ్ కెమెరా, అన్ని రకాల పోర్ట్‌లతో పాటు వై-ఫై, బ్లూటూత్ సపోర్టు ఉంది. ● ధర రూ.34,800

మైక్రోసాఫ్ట్ సర్ఫేస్ గో

ఒక్క ల్యాప్‌టాప్‌లానే కాకుండా ట్యాబ్లెట్ మాదిరిగా పని చేస్తుంది. తాకే తెర పరిమాణం 10 అంగుళాలు. రిజల్యూషన్ 1800X1200 పిక్సల్స్. Intel Pentium Gold Processor 4415Y ప్రాసెసర్‌ని వాడారు. రామ్ 4 జీబీ. స్టోరేజ్ సామర్థ్యం 64జీబీ. విండోస్ 10 హోమ్ ఓఎస్‌తో పని చేస్తుంది. యూఎస్‌బీ టైప్ సీ పోర్టు ఉంది. మైక్రో ఎస్‌డీ కార్డు రీడర్‌తో ఎక్స్‌టర్నల్ మెమరీ కార్డులను యాక్సెస్ చేయొచ్చు. 5 మెగాపిక్సల్ వెబ్ కెమెరాతో పాటు వెనక 8 మెగాపిక్సల్ కెమెరా ఉంది. 'సర్ఫేస్ గో' డిగ్నేచర్ కవర్‌తో ట్యాబ్ కాస్తా ల్యాపీలా మారిపోతుంది. ఒక్కసారి ఛార్జ్ చేసి 9 గంటల వరకూ వాడుకోవచ్చు. ● ధర రూ.38,000

ఫ్యాషనైలింగ్‌లు.. క్యాంపస్‌లో జాయినింగ్‌లు.. అవసరానికి తగిన ఫ్యాషనింగ్‌లు.. వాటిల్లో కచ్చితంగా ఆధునిక ల్యాప్‌టాప్ కొనాలనే ఆలోచన ఒకటి ఉంటుంది. ఎసైన్మెంట్‌లకూ.. నోట్స్ రాసుకోవడానికి.. బ్రౌజింగ్‌కే.. అప్పుడప్పుడూ గేమింగ్‌కే.. ఇలా అన్ని అవసరాలకీ తగిన ల్యాప్‌టాప్‌ని ఛాయిస్ చేసుకోవడంలో సతమతమవుతున్నారా? ఈ నాలుగింటిపై ఓ కన్నేయండి. మీ అవసరాలకు సరిపడొచ్చు.

ఇన్నిమైన అవసరాలకు..

లెనోవో యోగా 520

సాధారణ ల్యాపీ మాదిరే కనిపిస్తుంది. కానీ, అవసరానికి తగినట్టుగా మడుచుకుని పలు రకాలుగా వాడుకోవచ్చు. 360 డిగ్రీల కోణంలో ఎటైనా తిప్పుకుని (ట్యాబ్లెట్, టెంట్ మోడ్స్) పని చేసుకోవచ్చు. తాకే తెర పరిమాణం 14.2 అంగుళాలు. హెచ్‌డీ టచ్‌స్క్రీన్. కళ్లకు ఒత్తిడి కలగకుండా యాంటీ-గ్లేర్ ఉంది. 8th-Gen Intel Core i3-8130U ప్రాసెసర్‌ని వాడారు. రామ్ 4జీబీ. స్టోరేజ్ సామర్థ్యం 1టీబీ. బ్యాటరీ సామర్థ్యం 10 గంటలు. ● ధర రూ.41,000



గ్యాడ్జెట్ గురూ

దిక్సూచి

గూగుల్ మ్యాపుల్లో స్పీడోమీటర్

ఎటు వెళ్లాలన్నా గూగుల్ మ్యాప్ సాయం తీసుకుంటున్నాం. ట్రాఫిక్ ఇబ్బందుల నుంచి తప్పించుకుంటున్నాం. ఇప్పుడు మరో సరికొత్త సౌకర్యంతో గూగుల్ మ్యాప్ ప్రయాణాన్ని సురక్షితం చేస్తోంది. అదేంటంటే.. స్పీడోమీటర్. డ్యాష్‌బోర్డుపై మొబైల్ హోల్డర్‌కి అమర్చుకుని గూగుల్ మ్యాప్ సాయంతో ప్రయాణిస్తున్నట్లయితే నేవిగేషన్ స్క్రీన్‌పై స్పీడో మీటర్ కనిపిస్తుంది. వెళ్తున్న రూటుపై నిత్యం మీ వేగాన్ని స్పీడోమీటర్ అంచనా వేస్తుంది. వేగం మితి మీరుతుందో వెంటనే అలర్ట్ చేస్తుంది. సురక్షిత ప్రయాణానికి ఇదో రక్షణ వ్యవస్థ అనుకోవచ్చు. ఇప్పటికే కొన్ని దేశాల్లో కొత్త ఫీచర్ అందుబాటులో ఉంది.

ఇంకా ఏమున్నాయ్?

- మెట్రో నగరాల్లో బస్సు ప్రయాణాన్ని సౌకర్యంగా ప్లాన్ చేసుకునేలా 'బస్సు ప్రయాణ వేళల్ని' లైవ్‌లో చూపిస్తుంది. అప్పటికి ఉన్న ట్రాఫిక్ ఆధారంగా అందుబాటులో ఉన్న బస్సులు మీరు ఉన్న స్పాట్‌కి ఎంత సమయానికి చేరుకుంటాయో తెలుసుకోవచ్చు.
- 'లైవ్ ట్రైన్ టైమింగ్స్' ఆప్షన్‌తో రైళ్ల రాకపోకల వివరాల్ని లైవ్‌లో చూడొచ్చు. ఉదాహరణకు మీరు ఎక్కాల్సిన రైలు ఎక్కడ ఉందో లైవ్‌లో చెక్ చేసుకోవచ్చు. స్టేషన్‌కి ఎంత సేపట్లో వస్తుందో తెలుసుకోవచ్చు.

ఈనాడు సినిమా

ముందు నుంచీ విభిన్నమైన పాత్రలతోనే ప్రయాణం సాగిస్తోంది నివేదా థామస్. 'నిన్ను కోరి', 'జెంటిల్‌మన్', 'జై లవకుశ', '118' చిత్రాలతో ఆమెకు మంచి విజయాలూ దక్కాయి. ఇప్పుడు 'బ్రోచేవారెవరురా'లో కథానాయికగా మెరిసింది. వివేక్ ఆత్రేయ దర్శకత్వం వహించిన ఈ చిత్రం 28న విడుదల అవుతోంది. ఈ సందర్భంగా మంగళవారం హైదరాబాద్‌లో నివేదా విలేకర్లతో మాట్లాడింది. ఆ విశేషాలివీ.

నివేదా థామస్

రజనీకాంత్ సినిమా గురించి ఇప్పుడే చెప్పలేను

'బ్రోచేవారెవరురా' ఓ విభిన్నమైన కథ. సమాజానికి అద్దం పడుతుంది. మన చుట్టూ రకరకాల మనస్తత్వాలున్న వ్యక్తులు ఉంటారు. వాళ్లంతా ఎప్పుడెలా స్పందిస్తుంటారు? అనే అంశాలకి ప్రాధాన్యతనిస్తూ దర్శకుడు వివేక్ ఆత్రేయ ఈ చిత్రాన్ని తెరకెక్కించారు. ఇందులో నా పాత్ర పేరు మిత్ర. దృఢమైన ఆలోచనలూ, వ్యక్తిత్వం ఉన్న అమ్మాయి. నాకు, నా తండ్రి పాత్రకూ మధ్య సాగే సన్నివేశాలు కదిలిస్తాయి. ప్రతి పాత్ర కొత్తగా ఉంటుంది. ఎవరు ఎవరికి ఎలా పరిచయం అయ్యారు? ఎవరిని ఎవరు కాపాడారు? అనేది ఆసక్తికరం.

- తమిళం, మలయాళంలో పలు సినిమాల్లో నటించాను. 'జెంటిల్‌మన్'తో తెలుగులోనూ బిజీ అయ్యాను. ఓ వైపు చదువు కొనసాగిస్తూనే రెండు భాషల్లోనూ నటిస్తున్నాను. ప్రస్తుతం తెలుగు నేర్చుకునే ప్రయత్నాల్లో ఉన్నా. 'జెంటిల్‌మన్'లోనే డబ్బింగ్ చెప్పాలనుకున్నాను. అప్పుడు నాకు పరీక్షలున్నందున వీలుపడలేదు. '118'కి డబ్బింగ్ చెప్పాను. 'బ్రోచేవారెవరురా'లో నా మాటలు నేనే పలికాను.
- "ఇంద్రగంటి మోహనకృష్ణ దర్శకత్వం వహిస్తున్న 'వి'లో చేస్తున్నాను. 'శ్వాస' అనే చిత్రంలోనూ నటిస్తున్నా. తమిళంలో కమల్ హాసన్‌తో చేసిన 'పాపనాశం' తర్వాత మరో సినిమా ఒప్పుకోలేదు. రజనీకాంత్ సినిమా 'దర్బార్'లో చేస్తున్నట్లుగా వార్తలు వచ్చాయి. ఆ సినిమా గురించి నేనుగా ఏదీ చెప్పలేను. ఆ సంస్థే ప్రకటించాలి".

రామోజీ ఫిలింసిటీలో బాలీవుడ్ చిత్రం

సంజయ్ దత్

బాలీవుడ్‌లో మరో ఆసక్తికరమైన మల్టీస్టారర్ చిత్రం పట్టాలెక్కింది. ప్రముఖ కథానాయకులు సంజయ్‌దత్, అజయ్‌దేవగణ్‌లతో పాటు తెలుగు కథానాయకుడు రానా నటిస్తున్న ఆ చిత్రమే 'భుజ్: ది ప్రైడ్ ఆఫ్ ఇండియా'. సోనాక్షి సిన్హా, పరిణీతి చోప్రా కీలక పాత్రల్లో నటిస్తున్నారు. 1971లో భారత్ - పాకిస్థాన్ యుద్ధం నేపథ్యంలో వాస్తవిక సంఘటనల ఆధారంగా ఈ చిత్రం తెరకెక్కుతోంది. ఆ యుద్ధంలో భారత్ విజయంలో కీలక పాత్ర పోషించిన విజయ్ కర్ణిక్ అనే ఎయిర్ ఫోర్స్ స్క్వాడ్రన్ లీడర్‌గా అజయ్ దేవగణ్ నటిస్తున్నారు. ఆర్మీ అధికారిగా రానా, భారత సైనిక దళానికి సహకరించే పోరుడిగా సంజయ్ దత్ కనిపించనున్నారు. అభిషేక్ దుధైయ్యా దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమా చిత్రీకరణ మంగళవారం రామోజీ ఫిలింసిటీలో మొదలైంది. సంజయ్ దత్‌పై యుద్ధానికి సంబంధించిన సన్నివేశాలను తెరకెక్కిస్తున్నట్లు తెలుస్తోంది. వచ్చే ఏడాది స్వాతంత్ర్య దినోత్సవ కానుకగా ఆగస్టు 14న ఈ చిత్రాన్ని విడుదల చేయనున్నారు.


రామ్

చిత్రీకరణలో భాగంగానే సిగరెట్ కాల్చా

పాట చిత్రీకరణలో భాగంగానే సిగరెట్ కాల్చాను... అయినప్పటికీ చట్టాన్ని గౌరవించే ఓ పౌరుడిగా జరిమానా కట్టానని కథా నాయకుడు రామ్ తెలిపారు. బహిరంగ ప్రదేశాల్లో ధూమపానం చేసినందుకుగానూ ఆయనకి సోమవారం చార్మినార్ పోలీసులు జరిమానా విధించిన సంగతి తెలిసిందే. ఆ విషయంపై రామ్ మంగళవారం స్పందించారు. "పాటలో భాగంగా కాల్చాను తప్ప, విరామం సమయంలో కాదు. సినిమాలోని పాటలో కూడా ఆ సన్నివేశాల్ని చూస్తారు. నా సమయం, జనం సమయం వృథా చేయడం ఇష్టం లేకే సోమవారం స్పందించలేదు" అని ట్వీటారాయన. పూరి జగన్నాథ్ దర్శకత్వంలో రామ్ కథానాయకుడిగా నటిస్తున్న చిత్రం 'ఇస్మార్ట్ శంకర్'. ఆ సినిమాలోని టైటిల్ గీతాన్నే చార్మినార్ పరిసరాల్లో చిత్రీకరించారు.


ఆర్.నారాయణమూర్తి

ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించండి

"ఎన్నికల కోసం రాజకీయ నాయకులు రూ.వందల కోట్లు ఖర్చు పెట్టడంతో ప్రజా స్వామ్యం ధనస్వామ్యమైంది. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలంటే వారసత్వ రాజకీయాలు, ఓటు బ్యాంకు రాజకీయాలు, పార్టీ ఫిరాయింపులు ఉండకూడదు అని చెప్పేదే 'మాక్కొట్టో ప్రజా స్వామ్యం' అన్నారు ఆర్.నారాయణమూర్తి. ఆయన నటిస్తూ, దర్శకత్వం వహించిన చిత్రమిది. జులై 12న విడుదల చేస్తున్నారు. ఈసందర్భంగా మంగళవారం హైదరాబాద్‌లో ఈ చిత్రాన్ని ప్రముఖుల కోసం ప్రదర్శించారు. రాజకీయ నేతలు వి.హనుమంతరావు, మధుసూదనాచారి, లక్ష్మణ్, ఆర్.కృష్ణయ్య, గాజుల శ్రీనివాస గౌడ్, జస్టిస్ ఈశ్వరయ్య, విమలక్కతోపాటు గోరటి వెంకన్న, సుద్దాల అశోక్‌తేజ ఈ చిత్రాన్ని వీక్షించారు. "నారాయణమూర్తి ప్రయత్నం బాగుంది. ఇలాంటి సినిమాని ప్రోత్సహించాలి"న్నారు వక్తలు.

నితిన్ ప్రేమకథ 'రంగ్ దే'

నితిన్

నితిన్ జోరు పెంచాడు. వరుసగా సినిమాల్ని పట్టాలెక్కిస్తున్నాడు. ఇటీవలే 'భీష్మ' మొదలెట్టాడు. చంద్రశేఖర్ యేలేటితో చేస్తున్న మరో సినిమా ఈమధ్యే పట్టాలెక్కింది. ఇప్పుడు ఇంకో సినిమా ప్రకటించాడు. నితిన్ హీరోగా వెంకీ అట్లూరి దర్శకత్వంలో ఓ చిత్రం మొదలు కానుంది. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ నిర్మిస్తోంది. ఈ చిత్రానికి 'రంగ్ దే' అనే టైటిల్ ప్రకటించారు. 'గమ్ మీ సమ్ లవ్' అనేది ఉపశీర్షిక. కీర్తి సురేష్‌ని కథానాయికగా ఎంచుకున్నారు. పి.సి.శ్రీరామ్ కెమెరామెన్‌గా వ్యవహరిస్తారు. 2020 వేసవిలో విడుదల చేయనున్నారు.

నవీన్, విజయ్ దేవరకొండ

నెల్లూరు యాస నచ్చింది

"నవీన్ నాకు మంచి మిత్రుడు. నా విజయాల్ని తన విజయాలుగా భావించి సంతోషపడ్డాడు. ఇప్పుడు 'ఏజెంట్ సాయి శ్రీనివాస ఆత్రేయ'తో తనకే ఓ హిట్టు దక్కడం నాకు ఆనందాన్ని కలిగిస్తోంద"న్నారు విజయ్ దేవరకొండ. నవీన్ పొలిశెట్టి హీరోగా నటించిన 'ఏజెంట్ సాయి శ్రీనివాస ఆత్రేయ' ఇటీవలే విడుదలైంది. ఈ సందర్భంగా హైదరాబాద్‌లో సినీ ప్రముఖుల కోసం ఈ చిత్రాన్ని ప్రత్యేకంగా ప్రదర్శించారు. విజయ్ దేవరకొండ మాట్లాడుతూ "నవీన్‌తో 'లైఫ్ తక్కే బ్యూటిఫుల్'లో కలసి పనిచేశా. 'ఏజెంట్..'తో హీరోగా తొలి అడుగులోనే విజయం సాధించాడు. ఈ సినిమా నాకు బాగా నచ్చిం'దన్నారు. "నవీన్ నటన ప్రత్యేక ఆకర్షణగా నిలిచిం'దన్నారు అదివి శేష్. "నెల్లూరు యాసలో నవీన్ పలికిన సంభాషణలు బాగున్నాయ'న్నారు తరుణ్ భాస్కర్. "రెండేళ్లుగా ఈ సినిమా కోసం కష్టపడ్డాం. ఈ స్పందనతో మా కష్టాలన్నీ మర్చిపోయామ'న్నారు నవీన్. ఈ కార్యక్రమంలో రాహుల్, ఆనంద్ దేవరకొండ, సుహాస్, మాక్స్ రాబిన్, అమిత్ త్రిపాఠీ తదితరులు పాల్గొన్నారు.

ఉదయ్ హర్ష వడ్లెల, ఆర్య, ప్రశాంత్‌గౌడ

కష్టానికి తగ్గ ఫలితం దక్కింది

'అడవుల్లో చాలా కష్టాలు పడి ఈ సినిమా చిత్రీకరణ చేశాం. విడుదల తర్వాత అందుకు తగ్గ ఫలితమే దక్కింది. తెలుగు, తమిళ ప్రేక్షకులు విజయాన్ని అందించార'న్నారు ఆర్య ఆయన కథానాయకుడిగా నటించిన చిత్రం 'గజేంద్రుడు'. కేథరిన్ కథానాయిక. రామన దర్శకుడు. ఉదయ్ హర్ష వడ్లెల తెలుగులో విడుదల చేశారు. మంగళవారం హైదరాబాద్‌లో విజయోత్సవాన్ని నిర్వహించారు. సినిమాని నైజాంలో విడుదల చేసిన ప్రశాంత్ గౌడ్ మాట్లాడుతూ "నిర్మాత నమ్మకమే ఈ చిత్ర విజయానికి కారణం. 300 థియేటర్లలో ప్రదర్శితమవుతోంది" అన్నారు. "ఆర్య మమ్మల్ని నమ్మి ఈ సినిమా చేసే అవకాశం ఇచ్చారు. అందుకు తగ్గట్టే విజయవంతంగా చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకెళ్లామ"న్నారు నిర్మాత. ఆర్య మాట్లాడుతూ "రెండేళ్ల క్రితం పాటల చిత్రీకరణ కోసం హైదరాబాద్‌కి వచ్చాం. ఇప్పుడు విజయాన్ని పురస్కరించుకుని ఇక్కడికి రావడం ఆనందంగా ఉంది" అన్నారు.

అంగనారాయ్

మూడు భాషల్లో

భారతీయ కుటుంబ వ్యవస్థని శాసిస్తున్న పాశ్చాత్య ధోరణి ప్రభావం నేపథ్యంలో మా చిత్రం తెరకెక్కుతోందన్నారు సాయిదీప్ చాట్ల. ఆయన జి.జాన్, సందీప్‌తో కలిసి నిర్మిస్తున్న చిత్రం "సెక్షన్ 497 ఇండియన్ పీనల్ కోడ్". సందీప్ జక్కుం దర్శకుడిగా పరిచయమవుతున్నారు. ప్రాధాన్యంతో కూడిన ఈ చిత్రం తెలుగుతోపాటు తమిళం, హిందీ భాషల్లో రూపొందుతోంది. గుంటూరులో చిత్రం ప్రారంభమైంది. "మన వివాహ వ్యవస్థ గొప్పతనంతోపాటు మన సంప్రదాయాలు మరుగున పడిపోకూడదనే అంశాన్ని ఆధారంగా చేసుకొని రూపొందిస్తున్న చిత్రమిది. జులై మొదటివారంలో చిత్రీకరణ ప్రారంభిస్తాం. ఆగస్టులో విడుదల చేస్తాం" అన్నారు నిర్మాతలు. జానీరావు, సాయితేజస్, జియా దార్జ, ఆదిత్యశేఖర్ తదితరులు నటించ నున్నారు. సంగీతం: ఎస్. కె.బాజి.

'స్పైడర్ మ్యాన్: ఫార్ ఫ్రమ్ హోమ్'

ఇండియాకు ముందుగానే స్పైడర్ మ్యాన్

స్పైడర్ మ్యాన్ చిత్రాల అభిమానుల్ని అలరించడానికి మరో కొత్త చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకురానుంది మార్వెల్ స్టూడియోస్. 2017లో వచ్చిన 'స్పైడర్ మ్యాన్: హోమ్ కమింగ్'కు సీక్వెల్‌గా 'స్పైడర్ మ్యాన్: ఫార్ ఫ్రమ్ హోమ్' తెరకెక్కింది. టామ్ హాలాండ్ 'స్పైడర్ మ్యాన్'గా నటిస్తున్న ఈ చిత్రం మన దేశంలో ఒకరోజు ముందే విడుదల కానుంది. ముందుగా వచ్చే నెల 5న ఈ చిత్రాన్ని విడుదల చేయలనుకున్నారు. కానీ ఈ సినిమా ట్రైలర్ విడుదలయ్యాక అభిమానుల నుంచి వస్తోన్న స్పందనతో 4నే ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నారు. "మనదేశంలో ఎంతో అభిమానించే సూపర్ హీరో 'స్పైడర్ మ్యాన్'. 'స్పైడర్ మ్యాన్: ఫార్ ఫ్రమ్ హోమ్' ట్రైలర్ విడుదల అయ్యాక సినిమాపై క్రేజ్ పెరిగిపోయింది. అందుకే అభిమానుల కోసం వచ్చే నెల 4న్ ఇంగ్లిష్, హిందీ, తమిళ, తెలుగు భాషల్లో విడుదల చేస్తున్నాం. ఈ నెల 30 నుంచే అడ్వాన్స్ బుకింగ్‌లు మొదలుకానున్నాయి" అని సోనీ పిక్చర్స్ ఎంటర్‌టైన్‌మెంట్ ఇండియా ప్రతినిధి తెలిపారు. జాన్ వాట్స్ తెరకెక్కించిన ఈ చిత్రంలో శామ్యూల్ ఎల్ జాక్సన్, జెన్‌డయా, కేబీస్మర్ఫీ తదితరులు కీలక పాత్రల్లో నటించారు.

పరిశోధించి రాసిన కథ

హరినాథ్ పోలిచెర్ల

"డాక్టర్‌గా ప్రజల ఆరోగ్యాన్ని కాపాడుతున్నాను. సరిహద్దుల్లో శత్రువులతో పోరాడే వీర సైనికుడి కథ ప్రజలకి ప్రేరణగా నిలవాలని 'కెప్టెన్ రాణా ప్రతాప్' చిత్రాన్ని స్వీయదర్శకత్వంలో నిర్మించా" అన్నారు హరినాథ్ పోలిచెర్ల. సుమన్ మేజర్‌గా కీలక పాత్ర పోషించిన ఈ చిత్రం 28న విడుదలవుతోంది. ఈ సందర్భంగా హరినాథ్ మంగళవారం హైదరాబాద్‌లో విలేకర్లతో మాట్లాడుతూ "రెండేళ్లుగా సరిహద్దుల్లో జరుగుతోన్న విషయాలపై పరిశోధన చేసి రాసుకున్న కథ ఇది. కుటుంబ భద్రత కన్నా దేశభద్రతే గొప్పది అని భావించే ఓ సైనికుడి కథని వాణిజ్య హంగులతో తెరకెక్కించాను. "షేక్‌పేట బాందిని' పాటకి మంచి స్పందన లభిస్తోంది. వైద్యవృత్తితో అమెరికాలో స్థిరపడిన నాకు సినిమాల ద్వారా ప్రజలకి ఏదో చెప్పాలనే అభిలాష ఉంది. చిన్నప్పట్నుంచే నాటకాల్లో నటించా. నిర్మాతగా 11 సినిమాలు తీశా. కథానాయకుడిగా నేనే నటించా. నాలుగింటికి దర్శకత్వం చేశా. కొంత సమయం తీసుకుని నా 12వ చిత్రాన్ని తీస్తా. రజాకార్ల ఉద్యమ నేపథ్యంలో సాగే ఆ చిత్రానికి నేను నిర్మాతగా మాత్రమే ఉంటాన"న్నారు.

కాకతీయుడి పోరాటం

తారకరత్న, శిల్పా

తారకరత్న కథానాయకుడిగా నటించిన చిత్రం 'కాకతీయుడు'. వి.సముద్ర దర్శకుడు. శిల్పా నాయుక. లగడపాటి శ్రీనివాసరావు నిర్మాత. సెన్సార్ కార్యక్రమాలు పూర్తయ్యాయి. వచ్చే నెలలో చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నారు. "యువతరాన్ని మెప్పించే కథతో రూపొందిన చిత్రమిది. తారకరత్న శైలికి తగ్గ కథ, కథనాలు ఇందులో ఉన్నాయి. పలు విజయవంతమైన చిత్రాల్ని తెరకెక్కించిన దర్శకుడు సముద్ర, మాస్ అంశాలతో 'కాకతీయుడు'ని తీర్చి దిద్దారు. కాకతీయుడు ఎవరు? ఆయన పోరాటం ఎవరికోసం అన్నది తెరపైనే చూడాలి. త్వరలో విడుదల తేదీని ప్రకటిస్తామ'న్నాయి చిత్రవర్గాలు.

దేశంలో అతి పెద్ద జబ్బు పేదరికం.
చిత్రం: యాత్ర
– పంపినవారు:
జి.సురేష్ కుమార్ రాజు, ధనియాని చెర్యు

జగపతిబాబు

రవిశంకర్

'లయన్ కింగ్' కోసం

మొదట 2డీ యానిమేటెడ్ సినిమాగా ప్రేక్షకుల్ని అలరించింది 'లయన్ కింగ్'. త్వరలోనే త్రీడీ యానిమేటెడ్ సినిమాగా రాబోతోంది. డిస్నీ సంస్థ ఈ చిత్రాన్ని జులై 19న ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తోంది. జంతువుల నేపథ్యంలో సాగే ఈ సినిమాలో సింబ, పుంబా, టిమాన్, స్కార్, ముఫాసా పాత్రలు కీలకం. ఈ జంతువులు మనుషుల్లా మాట్లాడుతుంటాయి. ఈ పాత్రలకి ప్రముఖ నటులు డబ్బింగ్ చెప్పారు. తెలుగులో పుంబా పాత్రకి బ్రహ్మానందం, టిమాన్ పాత్రకి అలీ డబ్బింగ్ చెప్పగా... స్కార్ పాత్రకి జగపతిబాబు, ముఫాసా పాత్రకి పి.రవిశంకర్ గొంతిచ్చారు.

వసుంధర

నిన్న మొన్నటి వరకూ వడగాలులతో ఉక్కిరిబిక్కిరి అయ్యాం. ఇప్పుడు చినుకులు చిందేస్తున్నాయి. ఈ కాలానికి తగ్గట్లు మన ఆహార్యంలోనూ మార్పులు చేసుకోవాలిగా... అప్పుడే సౌకర్యం, సొగసు.

■ ఈ కాలంలో ఎప్పుడో ఒకసారైనా తడవాల్సి వస్తుంది. త్వరగా ఆరిపోయే క్రేప్, షిఫాన్, సిల్క్, పాలిస్టర్, నైలాన్, జాదీ వంటి వస్త్ర రకాలకు ప్రాధాన్యం ఇవ్వడం మంచిది. వాటిని మరీ ఒంటికి అతుక్కుపోయేలా కుట్టించకోకూడదు. కాస్త వదులుగా ఉండేలా చూసుకోవడమే మంచిది.

■ కాప్‌లెంగ్త్ గౌన్లు, మినీ స్కర్టులు, మడమ కంటే పైకి ఉండే ప్యాంట్లు... సిగరెట్, టుయిప్ వంటి డిజైన్లలో ఎంచుకోండి. ట్రెండీగా ఉంటాయి. మడమ కంటే పైకి ఉండే జీన్స్ వేసుకోవాలి. స్లీవ్‌లెస్, స్పాగెట్టీ టాప్స్, రౌండ్, బోట్‌నెక్‌లు సౌకర్యం.

■ ఈ కాలంలో వాతావరణం కాస్త మందకొడిగా ఉంటుంది. మనసు దాని ప్రభావానికి లోనవ్వకుండా ఉండాలంటే... కంటిని ఆకట్టుకునే రంగురంగుల దుస్తుల్ని ఎంచుకోవడం మంచిది. పిస్తా గ్రీన్, నీలం, ఊదా, పసుపు, పీచ్, ముదురు ఎరుపు, ఆకుపచ్చ వంటి రంగులు... వాటిమీద పూలు, జామెట్రికల్ డిజైన్‌లు బాగుంటాయి. కంప్యూటర్, బ్రీడీ, టూడీ ప్రింట్లూ మెప్పిస్తాయి. పోల్కాడాట్‌లు, హార్ట్‌షేపులు, జంతువులు, పక్షుల చిత్రాలు వన్నె తెస్తాయి.

■ ట్రెండ్‌లను అందిపుచ్చుకునేటప్పుడు సౌకర్యాన్ని దృష్టిలో పెట్టుకోవాలి. బరువైన డ్రెస్‌ల జోలికి పోవద్దు. చుడీ, పటియాలా ప్యాంట్లు... లేయర్డ్ డిజైన్లు, పట్లు, బై అండ్ డై రకాలు, హ్యాండ్ పెయింటింగ్, బాందనీ, డిజైనర్, బ్రొకేడ్ దుస్తులకు దూరంగా ఉండటం మేలు. తడిస్తే అవి పాడవుతాయి. అసౌకర్యాన్ని కలిగిస్తాయి.

■ టీషర్ట్, ట్యూనిక్ టాప్‌లు... క్యాజువల్స్‌లో కనికట్టు చేస్తాయి. జాదీ గౌన్‌లు అనువుగా ఉంటాయి. కావాలనుకుంటే ఏ రకం దుస్తుల మీదకైనా జాకెట్, ట్రెంచ్‌కోట్స్ జత చేసుకోవచ్చు. ఈ కాలంలో నగలు ఎంత తక్కువగా ఉంటే అంత సౌకర్యం. క్రీయేటివ్ డిజైన్లు, ప్యాస్టల్ బీడ్స్ జ్యూయలరీ బాగుంటుంది. చెప్పుల్లో ఫ్లాట్‌స్, రెయిన్‌డ్రూప్ హ్యాండ్‌బాగ్స్, షోల్డర్ రెయిన్ జాకెట్, చక్కటి గొడుగుతో మీ లుక్ అదిరిపోతుంది.

వాన చినుకుల్లో... చమక్కు

అమ్మచేత కమ్మగా

ఎగ్ సలాడ్ శాండ్‌విచ్

కావల్సినవి: బ్రెడ్ స్లైసులు - రెండు, గుడ్డు - ఒకటి, క్రీమ్‌చీజ్ - రెండు చెంచాల(బజార్లో దొరుకుతుంది), ఎండుమిర్చి గింజలు - పావు చెంచా, ఉప్పు - సరిపడా, ఆరిగానో - చిటికెడు, నెయ్యి - చెంచా, గుండ్రంగా తరిగిన టొమాటో, ఉల్లిపాయ ముక్కలు - కొన్ని, పాలకూర ఆకులు - నాలుగైదు.

తయారీ: ఉడికించిన గుడ్డును చాలా చిన్నచిన్న ముక్కల్లా కోసుకోవాలి. ఇందులో క్రీమ్ చీజ్, ఎండుమిర్చి గింజలు, ఆరిగానో, ఉప్పు వేసి బాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని ఒక బ్రెడ్ స్లైసుపై మొత్తం పరుచుకునేలా రాయాలి. గుండ్రంగా కోసుకున్న టొమాటో, ఉల్లి ముక్కలను ఈ మిశ్రమంపై పెట్టి... పాలకూర ఆకులూ వేయాలి. మరో స్లైసును దీనిపై ఉంచి... సన్నటి మంటపై రెండువైపులా నెయ్యి వేసి కాల్చాలి. దీన్ని టొమాటో సాస్‌తో తీసుకుంటే రుచిగా ఉంటుంది.

విడాకులు తీసుకున్నాం... మళ్లీ కలుద్దాం అంటున్నాడు!

? నేను ఒక ప్రభుత్వ ఉద్యోగిని. పదేళ్ల క్రితం నా భర్త మానసికంగా హింసిస్తున్నాడని దూరంగా వెళ్లిపోయా. ఆ సమయంలో అతడు విడాకులు కోరడంతో నేనంటే ఇష్టం లేని వ్యక్తితో కలిసి ఉండటం ఎందుకని దానికి ఒప్పుకున్నా. మేం ఇద్దరం పేర్కొనగా మళ్లీ పెళ్లిళ్లు చేసుకున్నాం. అతడితోనూ నాకు విడాకులు అయ్యాయి. ఇప్పుడు నా మొదటి భర్త మళ్లీ కలిసి ఉందాం... తప్పులు క్షమించమని అంటున్నాడు. అతడు తన భార్యకు విడాకులు ఇవ్వలేదు. ఇస్తాడని నమ్మకంలేదు. మేజర్లైన నా పిల్లలు మాత్రం మేమిద్దరం కలవాలని కోరుకుంటున్నారు. అతని గత ప్రవర్తనతోనే భయపడుతున్నా. నా మనసు ఒప్పుకోవడంలేదు. పిల్లల్ని వాళ్లమీద పెట్టలేను. ఒకవేళ మళ్లీ మేం ఒక్కటైతే... అతడు రెండోసారి నన్ను వదిలేయకుండా ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలో చెప్పగలరు?

- ఓ సోదరి

✔ మీ భర్త ఎంత అవకాశవాదో స్పష్టంగా తెలుస్తోంది. అతనికి ఇంకా పరిణతి లేదను అర్థం అవుతోంది. మొదట మీకు విడాకులు ఇచ్చి రెండో పెళ్లి చేసుకున్నాడు. ఇప్పుడు ఆ రెండో భార్యకు విడాకులు ఇవ్వకుండా మీతో ఉండటానికి సిద్ధమవుతున్నాడు. అది సరైన పద్ధతి కాదు కదా... ఇద్దరు మహిళలకు అన్యాయం చేసినట్టే. రెండో భార్యతో ఉండలేకపోవడానికి తగిన కారణాలు ఉండాలి. పెళ్లంటే బొమ్మలాట కాదు. ఇష్టం వచ్చినప్పుడు కలిసి ఉండటానికి, ఇష్టం లేనప్పుడు విడిపోవడానికి. మీరు ఇప్పుడికే రెండో భర్తతో విడిపోయానంటున్నారు. అతనూ ఇప్పుడున్న భార్యకు విడాకులు ఇస్తేనే మళ్లీ మీరు కలిసి ఉండటానికి అవకాశం ఉంటుంది. అంటే... మీరిద్దరూ మళ్లీ చట్టబద్ధంగా పెళ్లి చేసుకోవాలి. ఒకసారి విడాకులు తీసుకున్న తరువాత ఇద్దరూ కలిసి ఒకే ఇంట్లో ఉండటం, శారీరక సంబంధం పెట్టుకోవడం చట్ట సమ్మతం కాదు. అతడు మీ పిల్లలకు తండ్రిగా ఉండడానికి ఎటువంటి అభ్యంతరం లేదు. ఒకవేళ అతను మళ్లీ మిమ్మల్ని సంప్రదించడానికి కారణం పిల్లలే అయితే... వాళ్లు ఇప్పుడు మేజర్లు అయ్యారు. పిల్లలకు నచ్చినట్టుగా అమ్మ/నాన్న... ఎవరిదగ్గరైనా ఉండొచ్చు. ఆవేశే లేకుండా ఇప్పుడు పిల్లలకు దగ్గరై వారి ద్వారా మీతో కలిసి ఉండటానికి మీ భర్త ప్రయత్నం చేస్తున్నట్టు ఉన్నాడు. పిల్లలూ అమ్మానాన్న కలిస్తే అమ్మ సుఖపడుతుందని ఆలోచించి ఉండొచ్చు. మీరు మాత్రం ఆవేశే పరిగణించకుండా అతడిని ఎంతవరకు నమ్మగలరో ఆలోచించండి. ఒకవేళ మళ్లీ మీరు కలిస్తే...మీనుంచి ఎలాంటి ఆర్థికసాయం ఆశించొద్దని చెప్పండి. మానసికంగా ఎటువంటి ఒత్రిడి కలిగినా మళ్లీ విడాకులకు మీరు సిద్ధపడతానని ముందే హెచ్చరించండి. రెండో భార్యకు విడాకులు ఇవ్వకుండా కలిసే ప్రసక్తి లేదని తెలియజేయండి. వీలయితే ఒకసారి మీరు అతడి రెండో భార్యతో మాట్లాడటానికి ప్రయత్నించండి. ఆమెకు తన భర్తతో ఎటువంటి సమస్యలున్నాయో తెలుసుకోండి. వారికి పిల్లలు ఉంటే... వాళ్ల భవిష్యత్తుకు అతడేమైనా భరోసా కల్పించాడో లేదో కనుక్కోండి. మిమ్మల్ని వదిలేయకుండా అతడికి సంబంధించిన ఆస్తులన్నీ పిల్లల పేరుమీద వెట్టే ఏర్పాటు చేయండి. ఒకటికి రెండుసార్లు ఆలోచించాకే ముందడుగు వేయండి.

డియర్ వసుంధర

జి. వరలక్ష్మి
న్యాయవాది

మీ ప్రశ్నలు ఇరవై వరకు vasulegal@eenadu.net కు పంపించగలరు.

నజరానా

రెండు చెంచాల ఓట్‌మీల్, కొద్దిగా సున్నిపిండి, చెంచా నిమ్మరసం, కొద్దిగా గ్లిజరిన్ కలిపిన మిశ్రమాన్ని... ముఖానికి పట్టేంది పొడుగుంటయ్యాక కడిగేయండి. ముఖం తాజాగా మారుతుంది.

Eenadu epaper

ఎంసెట్ - కౌన్సెలింగ్ గైడెన్స్

కోర్ లేదా సాఫ్ట్‌వేర్.. ఇంజినీరింగ్‌లో ఇంతకు మించి డిమాండ్ ఉన్న కోర్సులు లేవా? విలక్షణంగా.. విభిన్నంగా డిగ్రీ చేయడానికి ఇంకా ఏం దారులు ఉన్నాయని వెతికేవాళ్లకు కొన్ని కోర్సులను సూచిస్తున్నారు నిపుణులు. సీట్లు తక్కువ, పోటీ తక్కువ, అవకాశాలూ పరిమితమే అయినా... పట్టా చేతికందగానే ఉద్యోగం దొరుకుతుందని చెబుతున్నారు. వైవిధ్యంగా కెరియర్‌ను ప్లాన్ చేసుకోవాలనుకునే అభ్యర్థులు వీటిని పరిశీలించవచ్చు.

విద్యార్థులు కంప్యూటర్ సైన్స్, ఇతర ప్రాచుర్యం పొందిన బ్రాంచిల్లో చేరటానికి ప్రాధాన్యం ఇస్తున్న నేపథ్యంలో అరుదైన కోర్సులు ఎంచుకుంటున్న వారి సంఖ్య తక్కువగానే ఉంటోంది. అయినా ఆంధ్రవిశ్వవిద్యాలయంలాంటి సంస్థల్లో ప్రతి సంవత్సరం ఇలాంటి కోర్సుల సీట్లు త్వరగానే భర్తీ అవుతుంటాయి. వీటిని పూర్తిచేసిన వారికి పోటీ తక్కువ. మంచి భవిష్యత్తు ఉంటుంది.

సంప్రదాయానికి భిన్నంగా కొత్తరంగాల్లో అవకాశాలు వెతుక్కోవాలన్న ఆసక్తి ఉన్నవారికీ, పరిశోధనలు చేసి ఆయా రంగాల ప్రగతిని మరింత ముందుకు తీసుకెళ్లాలన్న తపన ఉన్నవారికీ, సమస్యలను సవాలుగా తీసుకుని పరిష్కరించాలన్న పట్టుదల ఉన్నవారికీ అరుదైన కోర్సులు చక్కటి భవిష్యత్తును అందిస్తాయి. సొంతంగా పారిశ్రామికవేత్తలుగా మారాలనుకునే ఆలోచనలున్నవారు ఈ కోర్సులు చదువుకుంటే ఆయా అంశాల ఆధారంగా వివిధ రంగాలకు ఎలాంటి వినూత్న ఉత్పత్తులను, సేవలను అందించవచ్చో తెలుస్తుంది.

విలక్షణ మార్గంలో.. విలువైన కోర్సులు

కెమికల్ ఇంజినీరింగ్

రసాయనాలు, ఇంధనాలు, మందులు, ఆహార పదార్థాల ఉత్పత్తిలో ఎదురయ్యే సమస్యలను కెమిస్ట్రీ, బయాలజీ, ఫిజిక్స్, మ్యాథ్స్ సూత్రాలను ఉపయోగించి పరిష్కరించడాన్ని స్థూలంగా కెమికల్ ఇంజినీరింగ్ అని చెప్పవచ్చు. ఈ నిపుణులు పెద్ద ఎత్తున ఉత్పత్తులకు డిజైన్లు, పరికరాలు తయారుచేస్తారు. ఉత్పత్తి పద్ధతులను పరిశీలిస్తారు, ప్లాన్ చేస్తారు. పర్యావరణంతోపాటు, ఉత్పత్తిలో పనిచేసే కార్మికులు, వినియోగదారుల భద్రతకు సంబంధించి అంశాలను వీరు తనిఖీ చేస్తారు. శక్తి, ఆహారం, వస్త్ర, పేపర్ రంగాల్లో వీరికి అవకాశాలు ఉంటాయి. తెలుగు రాష్ట్రాల్లో పలు కళాశాలలు ఈ విభాగంలో బీటెక్ అందిస్తున్నాయి. విభిన్న రంగాలపై ఆసక్తి ఉన్నవారు దీన్ని పరిగణనలోకి తీసుకోవచ్చు.

నావల్ ఆర్కిటెక్చర్ అండ్ మెరైన్

నావల్ ఆర్కిటెక్చర్ అండ్ మెరైన్ ఇంజినీరింగ్ బీటెక్ కోర్సుకు ఆదరణ పెరుగుతోంది. ఈ కోర్సు చేసినవారికి ప్రపంచవ్యాప్త డిమాండు ఉంది. నౌకల తయారీ, చమురు సంస్థలు, నౌకల నిర్వహణ సంస్థలు, నౌకా సేవల సంస్థలు, రక్షణ రంగం, పరిశోధన సంస్థలు, నౌకాశ్రయాలు తదితరాల్లో ఉద్యోగావకాశాలున్నాయి. ఆంధ్రవిశ్వవిద్యాలయంలో మెరైన్ ఇంజినీరింగ్ కోర్సులో ప్రతిభ చూపిన విద్యార్థులకు అమెరికాలోని కొన్ని విశ్వవిద్యాలయాలు ఉపకారవేతనాలు ఇచ్చిమరీ ఉన్నతచదువులు చదివించడానికీ, విద్యార్థులను పరిశోధనల దిశగా ప్రోత్సహించడానికీ ముందుకొస్తుండడం విశేషం. ఏటా విదేశీ విద్యార్థులు ఏయూలో మెరైన్ ఇంజినీరింగ్ చేయడం కోసం వస్తుంటారు. నాడు వికాశ పోర్టు అధికారులు నౌకాయానరంగానికి అవసరమైన సాంకేతిక నిపుణుల అవసరాన్ని గుర్తించి వర్సిటీ అధికారులతో మాట్లాడి ప్రపంచ సముద్రయానరంగం అవసరాలకు అనుగుణంగా కోర్సును రూపకల్పన చేయించారు.

మెటలర్జికల్

మెటలర్జికల్ ఇంజినీరింగ్ కోర్సు కూడా దేశవ్యాప్తంగా తక్కువ కళాశాలల్లో మాత్రమే లభ్యమవుతుంది. ఒకప్పుడు దేశ ఉక్కురంగ అవసరాలకు అనుగుణంగా దీన్ని రూపకల్పన చేసినప్పటికీ ప్రస్తుతం పలు రంగాలకు అవసరమైన పదార్థాల రూపకల్పన, ఆవిష్కరణలకు మెటలర్జికల్ ఇంజినీరింగ్ నిపుణులు కీలకంగా మారారు. బయోమెడిరియల్స్, నానో మెటీరియల్స్ తదితర పదార్థాల ఆవిష్కరణ నేపథ్యంలో మెటీరియల్స్ ఇంజినీరింగ్ పేరుతోనూ, ఇతర పేర్లతోనూ వివిధ విశ్వవిద్యాలయాలు కోర్సులు నిర్వహిస్తున్నాయి. ఆంధ్రవిశ్వవిద్యాలయంతో పాటు పలు సంస్థల్లో బీటెక్, ఎంటెక్, పీహెచ్‌డీ కోర్సులను ఐదులో అందిస్తున్నారు. ఈ కోర్సు చేసిన విద్యార్థులకు ఉక్కు కర్మాగారాలు, సెయిల్ తదితర సంస్థల్లో ఉద్యోగాలు లభిస్తాయి. మెటలర్జికల్ నిపుణులకు ప్రపంచవ్యాప్తంగా వివిధ దేశాల్లో డిమాండు ఉంది. తెలంగాణలో హైదరాబాద్ జేఎన్‌టీయూ, ఎంఎంటీ కళాశాలలు, ఏపీలో యూనివర్సిటీ కాలేజీ ఆఫ్ ఇంజినీరింగ్ - ఆంధ్రాయూనివర్సిటీ, జేఎన్‌టీయూ - కాకినాడ మెటలర్జీలో బీటెక్ అందిస్తున్నాయి.

జియోఇన్ఫర్మేటిక్స్

భూములకు సంబంధించిన సమగ్ర వివరాలనూ, వాటి భౌతిక స్థితిగతులనూ విశ్లేషించడం సంక్లిష్టమైన సమస్య. భూముల విలువలు నానాటికీ ఆకాశనంటుతున్న ప్రస్తుత తరుణంలో జియోఇన్ఫర్మేటిక్స్‌లో ఇంజినీరింగ్ చేసినవారికి భారీ డిమాండు ఉంది. జియో ఇన్ఫర్మేటిక్స్ ఇంజినీరింగ్ నిపుణులకు కన్సల్టెన్సీ సంస్థల్లోనే కాక ప్రముఖ సాఫ్ట్‌వేర్ సంస్థల్లో కూడా గిరాకీ ఉంది. భూరికార్డుల కంప్యూటరీకరణ ద్వారా, జియోఇన్ఫర్మేటిక్స్ పరిజ్ఞానాలతో భూసంబంధ అక్రమాలు జరగకుండా కాపాడడంలో కూడా ఈ రంగ నిపుణులు కీలకపాత్ర పోషిస్తుంటారు. దేశంలోని ఓ ప్రముఖ సాఫ్ట్‌వేర్ సంస్థ ఈ రంగ నిపుణుల కోసం ఆంధ్రవిశ్వవిద్యాలయంలో ప్రాంగణ నియామకాలు చేపట్టి నిపుణులకు ఉద్యోగాలిస్తుంటుంది. వారికున్న పరిజ్ఞానాల ఆధారంగా కంప్యూటర్ ఆధారిత సేవలు అందించేలా పలు సాఫ్ట్‌వేర్ ఉత్పత్తుల రూపకల్పనకు, సేవలందించేందుకు అయా ఇంజినీర్లను ఉపయోగించుకుంటుంది.

సిరామిక్ టెక్నాలజీ

తక్కువ ఉష్ణోగ్రత వద్ద నాన్‌మెటాలిక్ వస్తువులను సిరామిక్ టెక్నాలజీతో తయారు చేస్తారు. విమానాలకు సంబంధించిన కొన్ని విడిభాగాలు, ఇంజిన్లను, స్పేస్ షటిల్స్ తదితరాల ఉత్పత్తికి ఈ టెక్నాలజీని వినియోగిస్తారు. సిరామిక్ పదార్థాల వినియోగం విభిన్న రంగాల్లో క్రమంగా విస్తృతమవుతున్న నేపథ్యంలో సిరామిక్ ఇంజినీరింగ్ నిపుణులకు గిరాకీ పెరుగుతోంది. అంతర్జాతీయంగా సిరామిక్ వస్తువులకు పెరుగుతున్న డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకొని ఆయ్యర్థులు ఈ విభాగం గురించి ఆలోచించవచ్చు. ఆంధ్రవిశ్వవిద్యాలయ ఇంజినీరింగ్ కళాశాల ఈ కోర్సు అందిస్తోంది.

ఇన్‌స్ట్రుమెంటేషన్

ఆటోమేషన్ ప్రక్రియలు కొత్తపుంతలు తొక్కుతున్న ప్రస్తుత తరుణంలో ఇన్‌స్ట్రుమెంటేషన్ రంగ నిపుణులకు గిరాకీ ఉపందుకుంది. తయారీ ప్రక్రియలను సులభతరం చేయడానికీ, వ్యయాన్ని తగ్గించుకోవడానికీ, వనరుల్ని సమర్థంగా వినియోగించుకోవడానికీ, విశ్వసనీయతతో ఉత్పత్తుల తయారీకీ ఇన్‌స్ట్రుమెంటేషన్ ఇంజినీరింగ్ కీలకంగా మారింది. ఎలాంటి తయారీరంగ సంస్థలకైనా ఇన్‌స్ట్రుమెంటేషన్ ఇంజినీర్లు కీలకంగా మారారు. ఏయూలో ఈ కోర్సుకు మంచి ఆదరణ లభిస్తోంది. ఆంధ్రవిశ్వవిద్యాలయంతోపాటు తెలుగు రాష్ట్రాల్లోని పలు కళాశాలలు ఈ కోర్సును అందిస్తున్నాయి.

పెట్రోలియం ఇంజినీరింగ్

చమురు, సహజవాయువులకు ప్రపంచవ్యాప్తంగా ఉన్న డిమాండ్ అందరికీ తెలిసిందే. ఈ రంగాల్లో నిపుణులకు మంచి అవకాశాలు ఉన్నాయి. భూమిలోని చమురు, సహజ వాయువు నిల్వలను వెలికితీయడం, కొత్త కొత్త పద్ధతుల ద్వారా ఎక్స్‌ప్లొరేషన్ నిర్వహించడం వీరి ప్రధాన విధులు. కోర్సును పూర్తిచేసిన వారు చమురురంగ తయారీ, దాని అనుబంధ సంస్థల్లో మంచి వేతనాలతో ఉద్యోగాలు పొందుతున్నారు. గల్ఫ్ దేశాల్లో వీరికి గిరాకీ ఎక్కువ. ఓఎన్‌జీసీ లాంటి ప్రసిద్ధ సంస్థలతో ఒప్పందాలు కుదుర్చుకుని శిక్షణ ఇప్పిస్తున్నారు. ఏపీలో జేఎన్‌టీయూ -కాకినాడ, పెద్దాపురంలోని రెండు కాలేజీల్లో ఈ కోర్సు అందుబాటులో ఉంది.

- బి.ఎస్. రామకృష్ణ, ఈనాడు, విశాఖపట్నం

నోటీస్ బోర్డు

ప్రభుత్వ ఉద్యోగాలు

నిట్, కర్ణాటక

నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఎన్ఐటీ) కర్ణాటక ... నాన్ టీచింగ్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

● నాన్ టీచింగ్ పోస్టులు

మొత్తం ఖాళీలు: 137 **పోస్టులు:** టెక్నికల్ అసిస్టెంట్/ జూనియర్ ఇంజినీర్/ లైబ్రరీ అండ్ ఇన్ఫర్మేషన్ అసిస్టెంట్/ ఎస్ఏఎస్ అసిస్టెంట్, సూపరింటెండెంట్, సీనియర్ టెక్నీషియన్, టెక్నీషియన్, సీనియర్ అసిస్టెంట్, జూనియర్ అసిస్టెంట్, ఆఫీస్ అటెండెంట్/ ల్యాబ్ అటెండెంట్. **ఎంపిక:** రాతపరీక్ష, స్కిల్ టెస్ట్, ఇంటర్వ్యూ ఆధారంగా. **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్/ ఆఫ్‌లైన్ **ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరితేది:** జులై 17 **హార్డు కాపీలను పంపడానికి చివరితేది:** జులై 19 **వెబ్‌సైట్:** https://www.nitk.ac.in/

ఎస్ఈసీఐ, న్యూఢిల్లీ

న్యూఢిల్లీలోని సోలార్ ఎనర్జీ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (ఎస్ఈసీఐ) ఒప్పంద ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

మొత్తం ఖాళీలు: 21 **పోస్టులు:** ఇంజినీర్ (సివిల్, ఎలక్ట్రికల్, విండ్ పవర్, సోలార్ పవర్, ఓ అండ్ ఎం), ఆఫీసర్, అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్, అకౌంట్స్ ఆఫీసర్, సూపర్‌వైజర్ (సివిల్, ఎలక్ట్రికల్), అకౌంట్స్ అసిస్టెంట్.

దరఖాస్తు విధానం: ఆన్‌లైన్. **దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం:** జులై 1 నుంచి 31 వరకు. **వెబ్‌సైట్:** http://seci.co.in/

ఐఐఎస్‌సీ బెంగళూరులో ఇన్‌స్ట్రక్టర్లు

ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ (ఐఐఎస్‌సీ), బెంగళూరు... కాంట్రాక్టు ప్రాతిపదికన ఇన్‌స్ట్రక్టర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

పోస్టు: ఇన్‌స్ట్రక్టర్ **ఖాళీలు:** 08 **విభాగాలు:** బయాలజీ, కెమిస్ట్రీ, ఎన్విరాన్‌మెంటల్ సైన్సెస్, ఎలక్ట్రానిక్స్/ కంప్యూటర్ సైన్స్, హ్యుమానిటీస్, మెటీరియల్స్, పిజిక్స్ **అర్హత:** సంబంధిత సబ్జెక్టుల్లో పీహెచ్‌డీ ఉత్తీర్ణత.

వయసు: 35 ఏళ్లు మించకూడదు. **ఎంపిక:** షార్ట్‌లిస్టింగ్, ఇంటర్వ్యూ ఆధారంగా. **దరఖాస్తు:** ఈమెయిల్ **చివరితేది:** జులై 8 **వెబ్‌సైట్:** https://iisc.ac.in/

ఐసర్, భోపాల్

ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ఎడ్యుకేషన్ అండ్ రిసెర్చ్ (ఐసర్) భోపాల్ ... నాన్ టీచింగ్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

● నాన్ టీచింగ్ పోస్టులు

మొత్తం ఖాళీలు: 26

పోస్టులు: డిప్యూటీ రిజిస్ట్రార్, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ (సివిల్), అసిస్టెంట్ రిజిస్ట్రార్, సైంటిఫిక్ ఆఫీసర్ (సేఫ్టీ), టెక్నికల్ ఆఫీసర్ (ఈఆర్‌పీ), అసిస్టెంట్ ఇంజినీర్ (సివిల్/ ఎలక్ట్రికల్), పిజికల్ ఎడ్యుకేషన్ ట్రైనర్/ స్పోర్ట్స్ సూపరింటెండెంట్, జూనియర్ హిందీ ట్రాన్స్‌లేటర్, తదితరాలు.

అర్హత: సంబంధిత సబ్జెక్టుల్లో బ్యాచిలర్ డిగ్రీ, బీటెక్, ఎంఎస్సీ ఉత్తీర్ణత, అనుభవం.

ఎంపిక: రాతపరీక్ష, స్కిల్ టెస్ట్, ఇంటర్వ్యూ ఆధారంగా.

దరఖాస్తు విధానం: ఆన్‌లైన్/ ఆఫ్‌లైన్ **ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరితేది:** జులై 5. **హార్డు కాపీలను పంపడానికి చివరితేది:** జులై 11 **వెబ్‌సైట్:** https://www.iiserb.ac.in/

ప్రవేశాలు

ఎస్‌కేఎల్‌టీఎస్‌హెచ్‌యూ, హైదరాబాద్

రాజేంద్రనగర్ (హైదరాబాద్)లోని శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ స్టేట్ హార్టీకల్చర్ యూనివర్సిటీ (ఎస్‌కేఎల్‌టీఎస్‌హెచ్‌యూ) కింది ప్రోగ్రాముల్లో ప్రవేశాలకు దరఖాస్తులు కోరుతోంది.

- ఎంఎస్సీ (హార్టీకల్చర్), పీహెచ్‌డీ (హార్టీకల్చర్)
- ఎంఎస్సీలో స్పెషలైజేషన్ కోర్సులు: ఫ్రూట్ సైన్స్, వెజిటబుల్ సైన్స్, ఫ్లోరికల్చర్ అండ్ ల్యాండ్ స్కేప్ ఆర్కిటెక్చర్, ప్లాంటేషన్, స్పైసెస్.

అర్హత: సంబంధిత సబ్జెక్టుల్లో బీఎస్సీ ఎంఎస్సీ ఉత్తీర్ణత.

ఎంపిక: అకడమిక్ మెరిట్, ప్రవేశ పరీక్ష ఆధారంగా.

దరఖాస్తు: ఆఫ్‌లైన్. **చివరితేది:** జులై 20.

చిరునామా: శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ స్టేట్ హార్టీకల్చర్ యూనివర్సిటీ, రాజేంద్రనగర్, హైదరాబాద్.

వెబ్‌సైట్: http://sklts hu.ac.in/

మరిన్ని నోటిఫికేషన్ల కోసం www.eenadupratibha.net చూడవచ్చు

బైపీసీతో బయోమెడికల్ ఇంజినీరింగ్

● పదో తరగతి పూర్తవేశాను. బైపీసీ తీసుకుందామనుకుంటున్నా. బయోమెడికల్ ఇంజినీరింగ్ చేయాలనుంది. బైపీసీతో చేయొచ్చా?

- ఎస్. రామ్‌చంద్ర

జ: బయోమెడికల్ ఇంజినీరింగ్ 4 సంవత్సరాల గ్రాడ్యుయేట్ కోర్సు. ఆరోగ్యం, బయోలాజికల్ అంశాలకు సంబంధించి సమస్యలను ఇంజినీరింగ్ నైపుణ్యం ద్వారా పరిష్కరించడానికి ఈ కోర్సును రూపొందించారు. ఎలక్ట్రానిక్స్, కంప్యూటర్, ఇన్‌స్ట్రుమెంటేషన్‌కు సంబంధించిన సబ్జెక్టులు కోర్సులో భాగంగా ఉంటాయి. దీనిలో చేరాలంటే ఇంటర్‌లో కచ్చితంగా మేథమేటిక్స్‌ను ఒక సబ్జెక్టుగా చదివుండాలి. కనీసం 50 % మార్కులతో ఉత్తీర్ణులై ఉండాలి. బయోమెడికల్ ఇంజినీరింగ్ పూర్తిచేసిన విద్యార్థులకు మెడికల్, మెడికల్ ఇన్‌స్ట్రుమెంట్‌లకు సంబంధించిన సంస్థల్లో ఉద్యోగావకాశాలుంటాయి.

e-mail: edc@eenadu.in

పిల్లలకూ కోడింగ్ నైపుణ్యాలు

రాబోయేది ఆటోమేషన్ రంగం.. కోడింగ్ నిపుణులకు భవిష్యత్తులో ఎన్నో అవకాశాలు రానున్నాయి. కోడింగ్ అనగానే ఇంజినీరింగ్ విద్యార్థుల్లే గుర్తొస్తుంటారు. అయితే ఆరేళ్ల వయసు నుంచే దీన్ని నేర్చుకుని పట్టు సాధించవచ్చని అంటున్నారు నిపుణులు. అందుకు తగ్గ శిక్షణా లభిస్తోంది.

ఆటోమేషన్ రంగ విస్తృత అభివృద్ధి దృష్ట్యా కోడింగ్ నిపుణులకు ఆదరణ రానురానూ పెరుగుతోంది. ఎన్నో సంస్థలు వీరిని పెద్ద మొత్తంలో జీతంతో బస్సుటికే ఎంపిక చేసుకుంటున్నాయి. 2020 నాటికి ఏఐ, రోబోటిక్స్ రంగాల్లో ఉద్యోగాల సంఖ్య 800 మిలియన్లకు చేరనుందనీ నిపుణులు అంచనా వేశారు. ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకుని 'వైట్‌హాట్ జూనియర్' అనే అంకుర సంస్థ కోడింగ్‌కు సంబంధించి కొన్ని కోర్సులను రూపొందించింది. వీటికి సంబంధించిన కరిక్యులమ్‌ను ఐఐఎంల పూర్వవిద్యార్థులు రూపొందించారు. వీటిల్లో చేరడానికి 6 నుంచి 14 సంవత్సరాల పిల్లలు మాత్రమే అర్హులు.

ఆన్‌లైన్ బోధన ఉంటుంది. ఇది 1:1 విధానంలో సాగుతుంది. అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు వీరికి బోధిస్తారు. కోర్సుల్లో భాగంగా కోడింగ్ ప్రాథమికాంశాలైన లాజిక్, స్క్రిప్ట్, సీక్వెన్సింగ్, అల్గారిథమిక్ థింకింగ్ వంటి అంశాలను నేర్పిస్తారు. మొత్తంగా యానిమేషన్, ఆప్స్ వంటి సృజనాత్మక ఫలితాలను రాబట్టేలా తయారు చేస్తారు.

పిల్లలకే ఎందుకు?

ఆరేళ్ల వయసులో పిల్లలకు సృజనాత్మకత చాలా ఎక్కువగా ఉంటుందని నాసా అధ్యయనం చెబుతోంది. అందుకని 'వైట్‌హాట్ జూనియర్' వీరిపై దృష్టిసారించింది. కోర్సులో భాగంగా పిల్లలు లాజిక్, సీక్వెన్సింగ్, స్క్రిప్ట్, అల్గారిథమిక్ థింకింగ్, క్రియేటివ్ ఎక్స్‌ప్రెషన్స్ వంటివి నేర్చుకుంటారు. వీటి ఆధారంగా గేమ్స్, ఆప్స్ వంటివి రూపొందిస్తారు.

ఏమేం ఉంటాయి?

ప్రయత్నించి చూడాలనుకునేవారికి ఉచిత ట్రయల్ క్లాసెస్ అందుబాటులో ఉన్నాయి. పిల్లలకు అనుకూలంగా ఉందని భావిస్తే తరువాతి వాటిలోకి చేర్చొచ్చు. మొత్తంగా బిగినర్, ఇంటర్మీడియట్, అడ్వాన్స్‌డ్, ప్రొఫెషనల్ కోర్సులు అందుబాటులో ఉన్నాయి. ఒక్కోదానిలో 48 తరగతులు చొప్పున ఉంటాయి. ప్రతి కోర్సులోనూ తిరిగి బేసిక్, స్టాండర్డ్, ప్రీమియమ్ విభాగాలుంటాయి. వారానికి రెండు క్లాసులు చొప్పున నిర్వహిస్తారు. ప్రతిదానికీ నిర్ణీత రుసుం ఉంటుంది.

ఎలా చేరవచ్చు?

WhiteHat Jr
Live Online Coding for Kids

ఆన్‌లైన్‌లో సంస్థ వెబ్‌సైట్ (www.whitehatjr.com) లో నమోదు చేసుకోవచ్చు. తల్లిదండ్రులు తమ పేరు, ఈ-మెయిల్, ఫోన్ నంబరు, పిల్లల వివరాలతో నమోదు చేయించవచ్చు. ఉపాధ్యాయులూ తమ విద్యార్థులను చేర్పించొచ్చు. సీట్లు పరిమితంగానే ఉంటాయి. వీటిలో చేరాలనుకునేవారి దగ్గర డివైజెస్ (డెస్క్‌టాప్, లాప్‌టాప్, మ్యాక్ వంటివి), కెమెరా (హెచ్‌డీ ఎక్స్‌టర్నల్ కెమెరా/ హెచ్‌డీ ఇంటిగ్రేటెడ్ కెమెరా.. లాప్‌టాప్‌లో ఇది దాదాపుగా ఉంటుంది), మైక్రోఫోన్‌తో కూడిన హెడ్‌సెట్, ఇంటర్నెట్ సౌకర్యం తప్పక ఉండాలి. పూర్తి వివరాలకు వెబ్‌సైట్‌ను సందర్శించవచ్చు.

అందరికీ ఇళ్లతో నవ భారతం: మోదీ

దిల్లీ: 'అందరికీ ఇళ్లు' కార్యక్రమం పట్టణ భారత రూపురేఖలను పూర్తిగా మారుస్తుందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ చెప్పారు. 'అందరికీ ఇళ్లు' కల నెరవేర్చేందుకు ఏ ఒక్క అవకాశాన్నీ వదులుకోబోమని, ఈ ప్రాజెక్టు కోట్లాది మంది ఆశాభావంతో రెక్కలు అందిస్తుందని అన్నారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన, అటల్ మిషన్ ఫర్ రిజువెనేషన్ అండ్ అర్బన్ ట్రాన్స్‌ఫార్మేషన్ (అమృత్), స్మార్ట్ నగరాల పథకాల నాలుగో వార్షికోత్సవం సందర్భంగా ఆయన ఈ విషయాలపై ట్వీట్ చేశారు. నాలుగేళ్ల క్రితం ఇదే రోజున పట్టణ భారత రూపురేఖలు మార్చేందుకు ఈ మూడు కార్యక్రమాలు ప్రారంభించామని, కోట్లాది మంది జీవితాలను మార్చేశాయని అన్నారు.

కాంగ్రెస్ అభ్యర్థన కొట్టివేత

రాజ్యసభ ఉప ఎన్నికలపై జోక్యానికి సుప్రీంకోర్టు నిరాకరణ

దిల్లీ: కాంగ్రెస్ పార్టీకి సుప్రీంకోర్టులో చుక్కెదురైంది! గుజరాత్‌లో రెండు రాజ్యసభ స్థానాలకు 'ప్రత్యేకంగా' ఉప ఎన్నికలు నిర్వహించాలన్న ఎన్నికల సంఘం నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ... ఆ రాష్ట్ర శాసనసభలో విపక్ష నేత, కాంగ్రెస్ ఎమ్మెల్యే పరేశ్‌భాయ్ ధనాని దాఖలుచేసిన పిటిషన్‌ను న్యాయ స్థానం తిరస్కరించింది. ఇప్పటికే ప్రకటన విడుదలైనందున, ఈ విషయంలో తాము జోక్యం చేసుకోలేమని మంగళవారం తేల్చి చెప్పింది. ఎన్నికల అనంతరం సంబంధిత హైకోర్టులో 'ఎన్నికల దావా' వేసుకోవచ్చని సూచించింది. జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ బి.ఆర్.గవాయాల ధర్మాసనం ఈ ఆదేశాలిచ్చింది. ఎన్నికల నిర్వహణకు సంబంధించి సుతంత్ర నిర్ణయాలు తీసుకునే అధికారం తమకు ఉందని తనీ వాదనలు వినిపించింది.

నీరవ్‌ను భారత్‌కు అప్పగిస్తాం: ఆంటిగ్వా

ఆంటిగ్వా/దిల్లీ: పంజాబ్ నేషనల్ బ్యాంక్‌కు రూ.13,400 కోట్ల మేర టోకరా వేసి... ఆంటిగ్వాలో తలదాచుకున్న వజ్రాల వ్యాపారి మెహుల్ ఛోక్సీ పౌరసత్వాన్ని రద్దుచేసి, భారత్‌కు అప్పగించే పిలుంపని ఆ దేశ ప్రధాని గాస్టన్ బ్రౌనె వెల్లడించినట్టు సమాచారం. తమది నేరగాళ్లు తల దాచుకునే దేశం కాదనీ, న్యాయపరమైన ఆరోపణలన్నీ తొలగిన క్షణమే ఛోక్సీని భారత్‌కు వంపుతామని ఆయన పేర్కొన్నట్టు కథనాలు వచ్చాయి. ఛోక్సీతో పాటు ప్రస్తుతం లండన్ జైలులో ఉన్న ఆయన బంధువు నీరవ్ మోదీ కూడా భారత్‌కు రప్పించేందుకు ఈడీ, సీబీఐ ప్రయత్నిస్తున్నాయి.

సరిపడా సమయం ఉంటే నల్లధనంపై అంచనాలు కట్టేవాళ్లం: మొయిలీ

హైదరాబాద్: మరికొంత సమయం ఉంటే ఆర్థికశాస్త్రం ఏర్పాటైన పార్లమెంటరీ స్థాయి సంఘం నల్లధనం పరిమాణంపై అంచనాలు కట్టి ఉండేదని ఆ సంఘం మాజీ అధిపతి వీరప్పమొయిలీ తెలిపారు. అది పెద్ద కష్టమైన లక్ష్యమేమీ కాదన్నారు. ఈ స్థాయి సంఘం సమర్పించిన ఒక నివేదిక సోమవారం పార్లమెంటు ముందుకొచ్చిన సంగతి తెలిసిందే. ప్రతిష్ఠాత్మకమైన మూడు సంస్థలు వేరువేరుగా ఇచ్చిన అంచనాలను ఉదహరించింది. దీనిపై తాజాగా మొయిలీ మాట్లాడుతూ.. స్థాయి సంఘం నివేదిక ప్రాథమికమైనదని చెప్పారు. తమపరి స్థాయి సంఘం ఆ బాధ్యత చేపట్టి, నల్లధనం అంశాన్ని లోతుగా పరిశీలించాలని కోరారు.

రేరాకు ఉమ్మడి ఆన్‌లైన్ వేదిక

దిల్లీ: రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లోని రియల్ ఎస్టేట్ రెగ్యులేటరీ అథారిటీ(రెరా)లకు ఒక ఉమ్మడి ఆన్‌లైన్ వేదికను ఏర్పాటు చేయాలని కేంద్రం భావిస్తోంది. ఈ ఉమ్మడి వేదిక వల్ల రేరా చట్టం మరింత బలోపేతం అవుతుందని కేంద్ర గృహనిర్మాణ, పట్టణ వ్యవహారాల కార్యదర్శి దుర్గా శంకర్ మిశ్ర వెల్లడించారు. భవన నిర్మాణ రంగానికి సంబంధించి ఎదురయ్యే సమస్యలపై ఏదైనా ఒక రాష్ట్ర రేరా అధ్యయనం చేయిస్తే దాని ఫలితాలను మిగిలిన రాష్ట్రాల్లోని రేరాలకు, నిర్మాణదారులకు, కొనుగోలుదారులకు తెలియజేయవచ్చని, అదే సమయంలో వారి నుంచి అభిప్రాయాలూ తెలుసుకోవటానికి ఆన్‌లైన్ వేదిక ఉపయోగపడుతుందని శంకర్ మిశ్ర వివరించారు.

అమర్‌నాథ్ యాత్రికులకోసం 'యాప్'!

శ్రీనగర్: అమర్‌నాథ్ యాత్రికుల సౌకర్యార్థం ఇప్పుడు సరికొత్త యాప్ అందుబాటులోకి వచ్చింది. 'శ్రీ అమర్‌నాథ్‌జీ యాత్ర' పేరుతో ఉండే ఈ యాప్‌ను గూగుల్ ప్లేస్టోర్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వశాఖకు చెందిన నేషనల్ ఈ గవర్నెన్స్ డివిజన్ దీనిని రూపొందించింది. 'శ్రీ అమర్‌నాథ్ జీ ఆలయ బోర్డు' (ఎస్ఏఎస్‌బి) ప్రతినిధి ఒకరు మంగళవారం యాప్ వివరాలను వెల్లడించారు. అమర్‌నాథ్ ఆలయ పరిసరాల్లో ఉన్న వసతులు, వాతావరణ పరిస్థితుల తాజా సమాచారం వివరాలను ఈ యాప్ ద్వారా తెలుసుకోవచ్చునన్నారు. జులై ఒకటోతేదీ నుంచి మొదలయ్యే అమర్‌నాథ్ యాత్ర ఆగస్టు 15వ తేదీన పరిసమాప్తమౌతుంది.

అవయవదాన ప్రోత్సాహానికి జాతీయ కార్యక్రమం

దిల్లీ: అవయవదానాన్ని ప్రోత్సహించేందుకు జాతీయ అవయవ మార్పిడి కార్యక్రమాన్ని రూపొందించినట్టు కేంద్ర ప్రభుత్వం రాజ్యసభకు తెలిపింది. అవసరమైన లోగలుకు అవయవ మార్పిడి అవకాశం కల్పించనున్నట్టు వివరించింది. "ఈ కార్యక్రమం కింద అత్యున్నత స్థాయిలో జాతీయ అవయవ, కణజాల మార్పిడి సంస్థను దిల్లీలో ఏర్పాటు చేశాం. ప్రాంతీయ స్థాయిలో ఇలాంటి సంస్థలను చండీగఢ్, ముంబయి, చెన్నై, కోల్‌కతా, గువహాటిలో ప్రారంభించాం" అని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ సహాయ మంత్రి అశ్వనీ కుమార్ చౌబే తెలిపారు. మధ్యప్రదేశ్, కేరళ, రాజస్థాన్, హరియాణా, గోవా, జమ్మూకశ్మీర్, ఒడిశా, ఉత్తర్‌ప్రదేశ్‌లలో రాష్ట్ర స్థాయి అవయవ మార్పిడి సంస్థల ఏర్పాటుకు నిధులు విడుదల చేసినట్టు చెప్పారు.

ఇద్దరు మహిళలపైకి కారు ఎక్కించి చంపేశాడు!

మీరట్: అసభ్యంగా ప్రవర్తించిన ఓ దుర్మార్గుణ్ణి నిలదీయడమే ఆ ఇద్దరు మహిళలు చేసిన పాపమైపోయింది. కోపంతో ఊగిపోయిన ఆ వ్యక్తి వారిద్దరిపైకి కారు ఎక్కించి హతమార్చాడు. ఉత్తర్‌ప్రదేశ్‌లోని బులంద్‌షహర్‌లో సోమవారం రాత్రి ఈ దారుణం జరిగింది. రెండు కుటుంబాలకు చెందిన కొందరు ఓ పెళ్లికి వెళ్లి తిరిగి రాగా.. చాంద్‌పుర్ రోడ్డులోని తమ ఇంటిగోడపై నకల్ సింగ్ అనే వ్యక్తి మూత్రవిసర్జన చేస్తుండటం గుర్తించారు. ఆ కుటుంబాలకు చెందిన శాంతో దేవి (38), ఊర్మిళ (42)లు అభ్యంతరం చెప్పడంతో అతను ఆ కుటుంబానికి చెందిన మరో మహిళపై అసభ్య వ్యాఖ్యలు చేశాడు. దీంతో ఆ మహిళలు అతన్ని నిలదీశారు. అనంతరం అక్కడి నుంచి వెళ్లిపోయిన నందితుడు కొద్దిసేపటికే తన మిత్రులతో కారులో వచ్చి ఇంటి బయట నిల్చొని ఉన్న ఆ మహిళలపైకి ఎక్కించడంతో వజ్రాల కింద నలిగి పోయిన ఇద్దరూ మృతి చెందినట్టు పోలీసులు తెలిపారు. ఈ ఘటనలో మరో ఇద్దరు యువకులు కూడా గాయపడ్డారు. నలుగురిపై కేసు నమోదు చేసిన పోలీసులు ప్రధాన నందితుడు నకల్ సింగ్‌ను అరెస్టు చేశారు.

ఉత్తరాఖండ్లోని బెరీ పట్టణంలో దాదాపు రూ.200 కోట్ల వ్యయంతో ఇటీవల రెండు పెళ్లిళ్లు జరిగిన ప్రదేశంలో వేరుపడిపోయిన చెత్తలో కొంత బాగుబడి. దక్షిణాఫ్రికాలో స్థిరపడిన అజయ్ గుప్తా, అతుల్ గుప్తా తమ కుమారుల వివాహాలను వైభవంగా జరిపించారు. అక్కడ జారీగా చెత్త వేరుకుపోవడంతో పైకార్డులో ప్రజాప్రయోజన వ్యాజ్యం కూడా దాఖలైంది. వ్యర్థాలన్నింటినీ తొలగించేయమని గుప్తా కుటుంబం ఇప్పటికే రూ.54 వేలు అందజేసిందని.. పూర్తి ఖర్చును భరించేయమని అంగీకరించిందని బెరీ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు తెలిపారు. ఇప్పటివరకు 150 ట్రింటాల్ వ్యర్థాలను తొలగించినట్టు చెప్పారు.

ఎగువసభలోనూ ఎన్డీయే పట్టు!

- సొంత మెజార్టీకి చేరువలో అధికార కూటమి
- రాజ్యసభలో బిల్లుల ఆమోదం ఇక వేగిరం
- స్నేహపూర్వక ప్రతిపక్షాలు సహకరించే అవకాశం
- జులై 8 నుంచి పట్టాలెక్కనున్న అపరిష్కృత బిల్లులు

దిల్లీ, తనూడు: లోక్‌సభలో భారీ ఆధిక్యం ఉన్నా రాజ్యసభలో తగినంత సంఖ్యా బలం లేకపోవటంతో కీలకమైన బిల్లుల విషయంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నవి ప్రధాని మోదీ నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం త్వరలో ఆ సమస్యను అధిగమించనుంది. జులై 5వ తేదీ తర్వాత సాధారణ మెజార్టీకి అవసరమైన సంఖ్యా బలానికి చేరువకానుంది. ఇటీవలి లోక్‌సభ ఎన్నికల అనంతరం రాజ్యసభలో తన సంఖ్యా బలాన్ని భాజపా క్రమంగా పెంచుకొంటోంది. తెదేపా రాజ్యసభ సభ్యులు నలుగురు భాజపాలో చేరికతో ఆ పార్టీ బలం ప్రస్తుతం 74కు చేరింది. జులై 5న ఎన్నికలు జరగనున్న రాజ్యసభ 6 సీట్లలో నాలుగింటిని భాజపా అవలీలగా గెలుచుకోనుంది. దీంతో ఎగువ సభలో ఒక్క భాజపా బలమే 78కి చేరుకోనుంది.

- ఐఎన్ఎల్‌డీ ఏకైక సభ్యుడు రాంకుమార్ కశ్యప్ కూడా భాజపాలో విలీనాన్ని కోరుతూ రాజ్యసభ ఛైర్మన్ వెంకయ్యనాయుడికి లేఖ ఇచ్చారు. కేరళ కాంగ్రెస్(మణి)కి చెందిన ఏకైక రాజ్యసభ సభ్యుడు జోస్ కె.మణి భాజపాతో సన్నిహితంగా ఉంటున్నారు.
- ఎన్డీఏ భాగస్వామ్యపక్షాలూ కలిపితే 109 మంది సభ్యులు అధికారపక్షానికి ఉంటారు.
- స్వతంత్రులు (6), నామినేటెడ్ సభ్యులు (నలుగురు) సాధారణంగానే అధికార పక్షానికి సహకరిస్తుంటారు.

కీలక బిల్లులకు మార్గం సుగమం

మొత్తం 245 మంది సభ్యులుండే రాజ్యసభలో సాధారణ మెజార్టీ అయిన 123కి చేరుకోవటానికి మరో నలుగురు సభ్యులు అవసరం. బీజేడీ, తెరాస, వైకాపా వంటి 'స్నేహపూర్వక ప్రతిపక్షాలూ'(మూడు పార్టీలకు కలిపి 13 మంది సభ్యులున్నారు) అంశాల వారీగా మద్దతిస్తుంటాయి కనుక కేంద్ర ప్రభుత్వం ముఖ్యమైన వని భావించే బిల్లులు ప్రవేశపెట్టడం, ఆమోదం పొందటం సులభమవుతుందని భాజపా వర్గాలు భావిస్తున్నాయి. అయితే, వివాదాస్పదమైన ముమ్మారు తలాక్ బిల్లు ప్రాంత బిస్తున్నమైనది. ఎన్డీఏ భాగస్వామ్య పక్షమైన జేడీయూ దీనిని వ్యతిరేకిస్తోంది. ఆ ఒక్కటి మినహా మిగతా బిల్లుల విషయంలో రాజ్యసభలో తమకు ఇక సమస్య ఉండదని భాజపా వర్గాలు చెబుతున్నాయి. సమాజ్‌వాదీ పార్టీ (ఎస్పీ) నుంచి బహిష్కరణకు గురైన అమర్‌సింగ్ కూడా సభలో భాజపాకే సహకరించవచ్చని సమాచారం.

బీజేడీకి లోక్‌సభ ఉపసభాపతి పదవి?

జులై5న ఎన్నికలు జరిగే రాజ్యసభ ఆరు సీట్లలో మూడు ఒడిశాకు చెందినవే. బీజేడీ ఆ మూడు స్థానాలను సునాయాసంగా గెలుచుకోగలదు. అయినప్పటికీ ఒక స్థానాన్ని విపక్ష భాజపాకి ఇవ్వటానికి బీజేడీ అంగీకరించిందని రాజకీయ వర్గాల్లో చెప్పిస్తోంది. దీనికి ప్రతిగా లోక్‌సభలో తమ పార్టీ సీనియర్ సభ్యుడైన భర్తృహరి మహతాబ్‌కు ఉప సభాపతి పదవిని భాజపా వాగ్దానం చేసిందని చెబుతున్నారు.

నిప్పులు చిమ్ముతూ నింగిలోకి..

అమెరికాలోని జేమ్ కెనవెరాల్‌లోగల కెన్నెడీ అంతరిక్ష కేంద్రం నుంచి నింగిలోకి దూసుకెళ్తున్న ఫాల్కన్ హెవీ రాకెట్. 'స్పేస్ ఎక్స్' ఈ రాకెట్ ద్వారా 24 ఉపగ్రహాలను అంతరిక్షంలోకి పంపించింది. డీప్‌స్పేస్ అటామిక్ క్లాక్, సౌర తెరచాప, హరిత ఇంధనాన్ని పరీక్షించే వ్యవస్థ అందులో ఉన్నాయి. మానవ ఆస్థికలను కూడా ఈ రాకెట్ ద్వారా అంతరిక్షంలోకి పంపారు. సౌరకాంతితో నడిచే వ్యోమనౌకగా ఇందులోని తెరచాప రికార్డులకెక్కనుంది.

రష్యాతో సంబంధాలను విస్మరించలేం

- యథావిధిగా ఎస్-400 క్షిపణుల కొనుగోలు
- భారత్‌పై అమెరికా ఆంక్షల ఎత్తివేతకు అవకాశం!
- దౌత్యవర్గాల వెల్లడి

దిల్లీ: రష్యా నుంచి ఎస్-400 క్షిపణి వ్యవస్థల కొనుగోలు విషయంలో భారత్‌పై అమెరికా ఆంక్షలు తొలగిపోయే అవకాశాలున్నట్టు సమాచారం. భారత్, అమెరికా విదేశీ వ్యవహారాల మంత్రులు జయ్‌శంకర్, మైక్ పాంపియోలు బుధవారం జేడీ కానున్న నేపథ్యంలో మంగళవారం దౌత్యవర్గాలు ఈ అభిప్రాయాన్ని వెల్లడించాయి. రూ.40,000 కోట్ల విలువైన ఎస్-400 త్రేజీ క్షిపణి వ్యవస్థలను కొనుగోలు చేసేందుకు భారత్ గత అక్టోబరులో రష్యాతో ఒప్పందం కుదుర్చుకొంది. వచ్చే ఏడాది అక్టోబరు నుంచి ఈ క్షిపణులు భారత్ చేరుకోనే అవకాశముంది. అయితే ఈ ఒప్పందానికి అమెరికా అభ్యంతరం చెబుతూ వస్తోంది. ఈ క్రమంలో- "రష్యాతో సుదీర్ఘకాలంగా ఉన్న రక్షణ సంబంధాలను భారత్ విస్మరించలేదు. దేశ అవసరాల దృష్ట్యా మాకు ఆ క్షిపణులు అవసరం. భారత్‌పై అమెరికా ఆంక్షల ఎత్తివేతకు అన్ని యోగ్యతలు ఉన్నాయి. ఈ దిశగా నిర్ణయం తీసుకొనే వేసులుబాటు ట్రంప్ సర్కారుకు ఉంది' అని దౌత్యవర్గాలు పేర్కొన్నాయి.

౯౦ సెకన్లలోనే ఖేల్ ఖతం!

- శరవేగంగా బాలాకోట్ దాడిని పూర్తి చేసిన భారత పైలట్లు
- అంతటా గోప్యత
- కుటుంబ సభ్యులకూ చెప్పలేదు

దిల్లీ: పాకిస్థాన్‌లోని బాలాకోట్‌లో జైష్ ఎ మహ్మద్ ఉగ్రవాద శిబిరంపై భారత వైమానిక దళం జరిపిన దాడిపై కొత్త అంశాలు వెలుగులోకి వచ్చాయి. మన పైలెట్లు 90 సెకన్లలోనే పని పూర్తి చేశారట! ఈ ఆపరేషన్ మొత్తాన్నీ అత్యంత గోప్యంగా ఉంచారు. కనీసం కుటుంబ సభ్యుల వద్ద కూడా నోరు మెదపలేదు.

ఫిబ్రవరి 14న జమ్మూకశ్మీర్‌లోని పుల్వామాలో సీఆర్పీఎఫ్ వాహనశ్రేణిపై ఆత్మాహుతి దాడి చేసిన జైష్ ఉగ్రవాదులు 40 మంది జవాన్లను బలితీసుకున్న సంగతి తెలిసిందే. దీనికి ప్రతీకారంగా అదే నెల 26న బాలాకోట్ శిబిరంపై మన యుద్ధవిమానాలు దాడి చేశాయి. 48 ఏళ్ల తర్వాత తొలిసారిగా పాక్ గగనతలంలోకి చొచ్చుకెళ్లాయి. ఈ దాడిలో పాల్గొన్న ఒక పైలట్ తాజాగా మాట్లాడుతూ.. "90 సెకన్లలోనే దాడి పూర్తయింది. ఆయుధాలను జారవిడిచి, వెనుదిరిగాం. నా సన్నిహిత కుటుంబ సభ్యులకూ ఈ విషయం తెలియదు. మరుసటి రోజు ఈ వార్త బయటకురాగానే నా భార్య స్పందించింది. దాడి బృందంలో మీరు కూడా పాల్గొన్నారా అని ప్రశ్నించింది. నేనేమీ మాట్లాడలేదు. నిద్రలోకి జారిపోయా" అని చెప్పారు. దాడి గురించి ఎవరికీ ఉప్పందకుండా చూసేందుకు వైమానిక దళ ఉన్నతాధికారులు కూడా తమ రోజువారీ కార్యకలాపాలను యథావిధిగా కొనసాగించారని తెలిపారు.

దాడికి ముందు తాము అనేకసార్లు నియంత్రణ రేఖ వద్ద యుద్ధవిమానాలతో గస్తీ నిర్వహించామని ఓ పైలట్ చెప్పారు. ఆ విధంగా పాకిస్థాన్ గగనతల రక్షణ వ్యవస్థను జీర్ణం కొట్టించినట్లు తెలిపారు. 'మూకుడుగా గస్తీ తిరగడాన్ని బట్టి ఏదో జరగబోతోం దని మాకు రెండు రోజుల ముందు చూచాయిగా అర్థమైంది. కానీ మిస్సన్లంగా తెలియలేదు. తొలుత చేపట్టిన గస్తీలో యుద్ధవిమానాలకు ఆయుధాలను అమర్చలేదు. ఫిబ్రవరి 25న సాయంత్రం 4 గంటల సమయంలో మిరాజ్-2000 యుద్ధవిమానాలకు స్పైస్-2000 బాంబులను అమర్చాం. ఉగ్రవాద శిక్షణ శిబిరానికి సంబంధించిన నిర్దిష్ట రేఖాంశ, అక్షాంశ వివరాలను వాటిలోకి పొన్పించాం. అర్ధరాత్రి దాటాక 2 గంటల సమయంలో టేకాఫ్ అయ్యాం'' అని తెలిపారు. పాక్ దృష్టిని మళ్లించేందుకు నేరుగా కాకుండా చుట్టుతిరుగుడు పద్ధతిలో పయనించామని చెప్పారు.

మిరాజ్‌లు.. సుఖోయ్‌లు

నాటి దాడిలో వైమానిక దళ దాడిలో మిరాజ్-2000, 2000ఐ యుద్ధ విమానాలను భారత్ ఉపయోగించింది. పాక్ దృష్టిని మళ్లించడానికి సుఖోయ్-30ఎంకేఐ యుద్ధవిమానాలను ప్రయోగించింది. ఒక వేళ మిరాజ్‌లను పాక్ అడ్డుకుంటే వాటిని రక్షించే బాధ్యతనూ సుఖోయ్‌లకు అప్పగించింది. నిమా కోసం ఫాల్కన్ అవాక్స్, ఎంబ్రైయర్ ముందస్తు హెచ్చరిక విమానాలు, గగనతలంలోనే ఇంధనాన్ని నింపడానికి రివ్యూయెలర్ విమానాలు గగనతలంలోకి లేచాయి. దాడి అనంతరం లక్షిత శిబిరాన్ని ఫోటో తీసేందుకు హెరాన్ డ్రోన్లను ఉపయోగించారు.

బెంగాల్‌ను కుదిపేస్తున్న కట్ మనీ

- అక్రమార్కులపై కఠిన చర్యలకు మమత నిర్ణయం!
- రుజువైతే జీవిత ఖైదు?
- అధికార పార్టీ నేతలపై విచారణకు విపక్షాల పట్టు

కోల్‌కతా

మొన్నటి వరకూ అల్లర్లతో అట్టుడికిన పశ్చిమ బెంగాల్‌నుప ఇప్పుడు 'కట్ మనీ' కుదిపేస్తోంది! ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ధి కలిగిస్తామంటూ తీసుకున్న డబ్బులను ఇచ్చేయాలంటోన్న పార్టీ నేతలను ప్రజలు నిలదీస్తున్నారు. ఇదే విషయమై మంగళవారం శాసనసభ దద్దరిల్లింది! అనిశీతి అధికారులు, ప్రజాప్రతినిధులపై కఠిన చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి మమతా బెనర్జీ నిర్ణయించిన నేపథ్యంలో ఈ పరిణామాలు చకచకా చోటుచేసుకోవడం విశేషం!

పశ్చిమ బెంగాల్‌లో ప్రభుత్వ పథకాల లబ్ధిదారులు నుంచి కమీషన్లు తీసుకోనే ప్రజాప్రతినిధులు, అధికారులకు ఇక పెద్ద గండమే! ఇలాంటి వారిని భారత శిక్షాస్మృతి సెక్షన్ 409 కింద విచారించాలని ముఖ్యమంత్రి మమతా బెనర్జీ నిర్ణయించినట్టు అమె కార్యాలయ ఉన్నతాధికారి ఒకరు మంగళవారం వెల్లడించారు. అనిశీతికి పాల్పడినట్టు రుజువైతే, ఈ సెక్షన్ కింద జీవిత ఖైదు లేదా పదేళ్ల వరకూ జైలుశిక్ష జరిమానా విధిస్తారు. ఇటీవలి ఎన్నికల్లో రాష్ట్రంలో భాజపా బలం పుంజుకోవడం, 2021లో శాసనసభ ఎన్నికలున్న నేపథ్యంలో సీఎం మమత ఈ నిర్ణయం తీసుకున్నట్టు సమాచారం. ఈ అలోచనతోనే ఈనెల 18న పార్టీ శ్రేణులతో సమావేశం సందర్భంగా ఆమె గట్టి హెచ్చరిక చేశారు. "నా పార్టీలో దొంగలకు చోటు లేదు. ప్రభుత్వ పథకాలు అందించడానికి కొందరు నేతలు 25% కమీషన్ వసూలు చేస్తున్నట్లు తెలిసింది. లబ్ధిదారుల నుంచి కమీషన్లు తీసుకొని ఉంటే వెనక్కు ఇచ్చేయండి. నేను చర్యలు తీసుకోవడం మొదలుపెడితే మీరు పార్టీ మారక తప్పదు" అని ఆమె వారితో అన్నారు. మరోవైపు- ప్రజాప్రతినిధులను, అధికారుల 'కట్ మనీ' అవినీతిపై వచ్చే ఫిర్యాదులను స్వీకరించి, తక్షణం విచారణ చేపట్టాలని ముఖ్యమంత్రి పోలీసులను ఆదేశించినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి.

'కమీషన్' వెనక్కు ఇచ్చేసిన నేత

తాజా పరిణామాల నేపథ్యంలో రాష్ట్రంలోని పలు చోట్ల తృణమూల్ నేతలకు ప్రజల నుంచి నిరసనలు ఎదురవుతున్నాయి. కమీషన్లూ తీసుకున్న డబ్బుల్ని వెనక్కు ఇచ్చేయాలంటూ స్థానిక ప్రజాప్రతినిధులను, నేతలను ప్రజలు నిలదీస్తున్నారు.

ప్రజల నుంచి తీవ్ర నిరసన వ్యక్తమవడంతో ఓ తృణమూల్ నేత 'కట్ మనీ'గా తీసుకున్న రూ.2.25 లక్షలను వెనక్కు ఇచ్చేశారు! బీర్‌భమ్ జిల్లా సూరీకి చెందిన త్రిలోచన్ ముఖోపాధ్యాయ అధికార పార్టీ బూత్ అధ్యక్షుడు. ఉపాధి హామీ పథకం కింద లబ్ధి చేకూర్చుతానంటూ 141 మంది నుంచి కమీషన్ తీసుకున్నారు. అయితే తమ డబ్బుల్ని వెనక్కు ఇచ్చేయాలని రెండ్రోజుల కిందట వారంతా ఆయన ఇంటికి వచ్చి డిమాండ్ చేశారు. దీంతో ఒక్కొక్కరికి రూ.1,600 చొప్పున వెనక్కు ఇచ్చేసినట్టు త్రిలోచన్ తెలిపాడు.

ఏంటీ 'కట్ మనీ'?

ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో లబ్ధిదారులుగా చేర్చేందుకు ప్రజల నుంచి నేతలు, అధికారులు కమీషన్లూ తీసుకున్న మొత్తాలను పశ్చిమ బెంగాల్‌లో 'కట్ మనీ'గా పిలుస్తున్నారు. లబ్ధిదారులకు అందే మొత్తాల నుంచి కూడా నేతలు 25% వరకూ కమీషన్‌గా తీసుకుంటున్నట్టు వినిపిస్తోంది. 'కట్ మనీ' మొత్తాలను వెనక్కు ఇచ్చేయాలంటూ రాష్ట్ర వ్యాప్తంగా భారీ నిరసనలు చేపట్టేందుకు భాజపా, అనుబంధ శ్రేణులు సిద్ధమవుతున్నాయి.

ఆధ్యాత్మిక గురువు సత్యమిత్రానంద అస్తమయం

దేవ్‌ఘడ్: ఆధ్యాత్మిక గురువు స్వామి సత్యమిత్రానంద గిరి మహారాజ్(87) మంగళవారం కాలధర్మం చెందారు. 'భారత్‌మాత జనహిత్ ట్రస్ట్' సారథిగా ఉన్న ఆయన చాలా కాలం నుంచీ అనారోగ్యంతో బాధపడుతున్నట్లు ట్రస్ట్ ప్రతినిధి తెలిపారు. బుధవారం హరిద్వార్‌లో అంతిమ సంస్కారాలు జరుగుతాయి. నిరుపేదలకు స్వామి సత్యమిత్రానంద చేసిన సేవలను గుర్తు చేసుకుంటూ ప్రధాని నరేంద్ర మోదీ, ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు సంతాపం తెలిపారు.

11 ఏళ్ల చిన్నారికి మోదీ ప్రత్యుత్తరం

దిల్లీ: ఇటీవలి ఎన్నికల్లో మనవిజయం సాధించిన బాజపాను అభినందిస్తూ తనకు లేఖ రాసిన 11 ఏళ్ల చిన్నారి ఆరుషి యాదవ్‌కు ప్రధాని నరేంద్రమోదీ స్వయంగా ప్రత్యుత్తరం రాశారు. హరియాణాలోని గురుగ్రామ్‌లో ఆఠోతరగతి చదువుతున్న ఆమెకు మోదీ అంటే బోలెడంత ప్రేమ. ఆ అభిమానాన్ని అక్షరబద్ధం చేసిందామె. మనవిజయానికి మోదీకి అభినందనలు చెప్పడంతో పాటు, తమతమ పరిసరాలను పరిశుభ్రంగా కాపాడుకునేలా ప్రజలను ప్రోత్సహించాలని ప్రధాని మోదీని ఆరుషి అభ్యర్థించింది. ఆ పాప రాసిన లేఖకు ప్రధాని నరేంద్ర మోదీ అంతే హృద్యమైన ప్రత్యుత్తరమిచ్చారు.

ఎకరా భూమికి రూ.745 కోట్లు

ముంబయి: దేశ స్థిరాస్తి రంగంలో ఇదో సంచలనం. ముంబయిలోని బాంద్రా కుర్లా కాంప్లెక్స్ (బీకేసీ)లో మూడెకరాల భూమిని జపాన్ కంపెనీ సుమితోమో ఏకరూ రూ.2,238 కోట్లతో కొనుగోలు చేసేందుకు బిడ్ దాఖలు చేసింది. అంటే ఎకరం రూ.745 కోట్లు పలికిందన్నమాట. ఎకరా ధర విషయంలో ఇది దేశంలోనే రికార్డు. స్థిరాస్తి చరిత్రలో అత్యంత విలువైన ఒప్పందాల్లో ఒకటని నివుణులు చెబుతున్నారు. విక్రయానికి పెట్టిన ఈ భూమి రిలయన్స్ జియో గార్డెన్స్ పక్కనే ఉందని ముంబయి మహానగర ప్రాంతీయ అభివృద్ధి ప్రాధికార సంస్థ (ఎంఎంఆర్‌డీఏ) అధికారులు తెలిపారు. నిజానికి ఈ భూమిని గతంలోనే అధికారులు విక్రయానికి పెట్టారు. అయితే అప్పుడు, నగదు కొరత వంటి కారణాల వల్ల దేశీయ కొనుగోలుదారులెవరూ అప్పట్లో ఆసక్తి చూపలేదు. తాజాగా మరోసారి అధికారులు ప్రయత్నించారు. ఈసారి సుమితోమో ఒక్కటే బిడ్ దాఖలు చేసింది. ఇప్పుడు అది పరిశీలన దశలో ఉంది. అన్ని అనుమతులు రాగానే భూ కేటాయింపు చేస్తామని ఓ అధికారి చెప్పారు. పెట్టుబడి విషయంలో అచితూచి స్పందించే జపాన్ సంస్థలు రియల్ ఎస్టేట్ రంగంలో భారీగా పెట్టుబడి పెట్టడం స్వాగతించదగ్గ పరిణామమని నిపుణులు చెబుతున్నారు. ఐటీల కాలంలో ముంబయిలో చోటుచేసుకున్న రెండో అతిపెద్ద ఒప్పందం ఇదే. 2010లో నగరంలోని వాదాలాలో ఎకరా రూ.653 కోట్ల చొప్పున 6.2 ఎకరాలకు లోధా గ్రూప్ రూ.4,050 కోట్లతో బిడ్ దాఖలు చేసింది. బాంద్రా కుర్లా కాంప్లెక్స్ ముంబయిలో ప్రముఖ వాణిజ్య హబ్. భూముల విలువ విషయంలో నారిమన్ పాయింట్, కఫ్ పరేడ్ తర్వాత స్థానంలో ఇది ఉంది.

శునకం వచ్చి వైద్యం చేయించుకుంది!

ఇస్తాన్‌బుల్: జంతుప్రేమికురాలైన బానూ సెన్‌గిజ్ యాదాప్రకారం తన పార్కునీలో పనిచేసుకుంటుండగా తలువు దగ్గరకు ఓపిగ్గా నిలుచుని తనవైపే ఆశగా చూస్తున్న ఓ శునకాన్ని గమనించారు. వెంటనే ఆవిడకు విషయం అర్థం కాలేదు... ఒక్క క్షణం యోచించి శునకం దగ్గరకెళ్లి... 'ఏమ్మా! ఏదైనా.. ఇబ్బందా'! అంటూ ప్రేమగా అడిగారు. వెంటనే అది తన పాదాన్ని చూపింది. పాదంపై ఓ చోట గాటుపడి రక్తమోడుతుండటం గమనించిన బానూ వెంటనే గాయాన్ని శుభ్రం చేసి...మందు వేసి కట్టుగట్టారు. చికిత్స జరిగినంత సేపు నిబ్బరంగా కూచున్న ఆ శునకం ఆ తర్వాత బానూకు పక్కనే నేలపై ఒరిగి పడుకుంది. ఆ స్పందన చూస్తే తనకేదో కృతజ్ఞతలు చెప్పినట్టుగా అనిపించింది అంటూ బానూ ఉద్వేగంగా పేర్కొన్నారు

సెన్సెక్స్	నిఫ్టీ	డోజోన్స్	నాస్‌డాక్	రూపాయి (ఒక అమెరికా డాలరుకు)	ముడి చమురు (బ్రెంట్ ధర డాలర్లలో)
39435 ▲ 312	11797 ▲ 97	26624 ▼ 104	7927 ▼ 79	69.36 ▼ 01 పైసా	65.07 ▲

అమెరికా కాలమానం ప్రకారం మంగళవారం మధ్యాహ్నం 1.00కు (భారత కాలమానం ప్రకారం రాత్రి 11:30 గంటలకు).

ఘనం (+)

నిఫ్టీ	25వ	మార్పు%
JSW STEEL	267.05	3.59
BPCL	393.10	3.22
RELIANCE IND	1295.85	2.65
AXIS BANK	781.65	2.46
TATA STEEL	498.00	2.42
HINDALCO	202.50	2.17
NTPC	138.45	2.10

గ్రహణం (-)

నిఫ్టీ	25వ	మార్పు%
YES BANK	110.05	-1.70
BHARTI INFRATEL	269.80	-1.10
ASIAN PAINTS	1363.10	-0.95
INDUSIND BANK	1449.65	-0.81
TECH MAHINDRA	724.35	-0.54
HUL	1756.45	-0.45
L & T	1535.00	-0.39

విదేశీ మారకపు రేట్లు

(భారత్ కుక్) (రూ.లలో)

కరెన్సీ	కొనుగోలు	అమ్మకం
అమెరికా డాలరు	63.31	73.41
పౌండ్ స్టెర్లింగ్	80.70	93.58
యూరో	72.05	83.57
జపనీస్ యెన్/100	58.95	68.36
ఆస్ట్రేలియా డాలరు	44.03	50.94
సింగపూర్ డాలరు	46.75	55.38
థాయ్ బాత్/100	205.55	245.75
ఇథియోపియన్ బిర్‌నా	171.35	196.05
కువైట్ దీనార్	189.42	235.87
ఒమన్ రియాల్	167.67	192.07
కొవైట్ రియాల్	16.84	19.95
యూఏఈ దిర్హమ్	17.23	20.15
మలేషియా రింగిట్	14.96	18.39
బ్రెజిలియన్ రియల్	7.15	11.62



నా కెరీర్‌లో అతిపెద్ద తప్పిదం అదే

ఆండ్రాయిడ్‌ను వదిలేయడంపై మైక్రోసాఫ్ట్ అధినేత బిల్‌గేట్స్

శాన్‌ఫ్రాన్సిస్కో: యాపిల్ ఆపరేటింగ్ సిస్టం ఐఓఎస్‌కు ప్రధాన పోటీగా మొబైల్ ఆపరేటింగ్ సిస్టమ్‌ను అభివృద్ధిచేయలేకపోవడమే మైక్రోసాఫ్ట్ అధిపతిగా తన అతిపెద్ద తప్పిదమని మైక్రోసాఫ్ట్ వ్యవస్థాపకులు బిల్ గేట్స్ అంగీకరించారు. ఇటీవల రెండు ఇంటర్వ్యూల్లో ఆయన ఈ విషయాన్ని ప్రస్తావించారు. ఐఓఎస్‌కు పోటీగా ఆండ్రాయిడ్ ఆపరేటింగ్ సిస్టమ్‌ను గూగుల్‌కు మైక్రోసాఫ్ట్ ఎలా కోల్పోయింది వెల్లడించారు. సాఫ్ట్‌వేర్ ప్రమేయంలో ముఖ్యమైన షాట్‌పాస్ (ఆపరేటింగ్ సిస్టమ్-ఓఎస్)ల వల్లే మార్కెట్లలో విజయమంత అవ్యతం. వ్యక్తిగత కంప్యూటర్లకు విండోస్ ఓఎస్‌తో విజయం సాధించాం. అయితే స్మార్ట్‌ఫోన్ ప్రపంచంలో ఇది సాధ్యం కాలేదు. ఐఓఎస్ కేవలం ఫోన్లకే పరిమితం. అందువల్ల ఇతర ఫోన్లకు వేరే ఓఎస్ అవకాశం కల్పించగా ఉంది. ఆండ్రాయిడ్ అలా స్థిరపడింది. సెలిఫోన్ అత్యంత జనాదరణ పొందుతుందని అంచనా వేసే, మొబైల్ కోసం మైక్రోసాఫ్ట్ సొంత ఆపరేటింగ్ సిస్టమ్ విండోస్ మొబైల్‌ను 2000 సంవత్సరం లోనే ఆవిష్కరించింది. ఆపిల్ తమ ఫోన్‌కను 2007లో ప్రవేశ పెట్టింది. గూగుల్ ఆండ్రాయిడ్ షాట్‌పాస్ 2008లో అందుబాటులోకి వచ్చింది. కానీ ఐఓఎస్, ఆండ్రాయిడ్ కంటే విండోస్ మొబైల్ బాగా వెనుకబడింది. ఇందుకు కారణం.. అప్పట్లో యాంటీట్రస్ట్ వివాదాలను ఎదుర్కొంటున్న సమయంలో, మైక్రోసాఫ్ట్ తమ వద్ద అత్యుత్తమ నిపుణులు ఉన్నా కూడా, మొబైల్ కోసం కేటాయించలేకపోయింది. అందువల్లే మొబైల్‌లో ఏమైతే తప్పనిసరిగా సాధించాలని భావించామో, అది చేయలేక పోయాం. ఆండ్రాయిడ్‌ను అభివృద్ధి చేసిన గూగుల్, బిలియన్ల కొద్దీ డాలర్ల ఆదాయం లభిస్తోంది. 2017లో విండోస్ 10 ఫోన్లకు సహకారం విరమించుకుంటున్నట్లు మైక్రోసాఫ్ట్ ప్రకటించింది. కంప్యూటర్ రంగంలో మాత్రం విండోస్, ఆఫీస్‌తో పటిష్ఠంగా ఉన్నా' అని బిల్‌గేట్స్ పేర్కొన్నారు. ప్రస్తుత సీఈఓ సత్య నాదెళ్ల నేతృత్వంలో మైక్రోసాఫ్ట్ విలువ మరింత పెరుగుతోంది. రూ.70 లక్షల కోట్ల మార్కెట్ విలువతో ప్రపంచంలోనే అత్యంత విలువైన కంపెనీగా ఎదిగింది' అని ప్రశంసించారు.

రిటైల్.. ఇకామర్స్.. రెండు కళ్లు

- ఏడాదిలోగా జాతీయ ఇ కామర్స్ విధానం
- వాణిజ్య మంత్రి పీయూశ్ గోయల్

దిల్లీ: ఇ కామర్స్ రంగ వృద్ధి కోసం జాతీయ ఇ కామర్స్ విధానాన్ని ఏడాదిలోగా రూపొందించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇందుకోసం సంస్థాగత వ్యవస్థను నెలకొల్పుతామని, ఇ కామర్స్ కంపెనీలతో పాటు, ఈ రంగ ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూశ్ గోయల్ ఈ విషయాన్ని వెల్లడించారు. వాల్‌మార్ట్ నేతృత్వంలోని ఫ్లిప్‌కార్ట్, అమెజాన్, స్నాప్‌డీల్, పేటీఎం, ఇబే, మేక్‌మై ట్రిప్, స్విగ్గి సహా ఇతర సంస్థల ఉన్నతాధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. దేటా, ఇ కామర్స్‌కు సంబంధించి అంతర్జాతీయ సమాజంతో కలిసి సాగాలన్నదే ప్రభుత్వ ధ్యేయమని, అయితే ఆయా దేశాలు కూడా ఇదేవిధంగా వ్యవహరించాలన్నది తమ ఆకాంక్షగా తెలిపారు. చిరు వ్యాపారులు, రిటైలర్లు, కిరాణా దుకాణదారులతో పాటు ఇ కామర్స్ కంపెనీల ప్రయోజనాల మధ్య సమతూకం పాటించడమే తమ శాఖ లక్ష్యంగా వివరించారు.

ఇ కామర్స్ ముసాయిదా విధానాన్ని ప్రభుత్వం గత ఫిబ్రవరిలో విడుదల చేసిన సంగతి విదితమే. దేశీయ వినియోగదారుల డేటా విదేశాలకు తరలిపోకుండా సాంకేతిక, చట్టపరమైన నిబంధనలు రూపొందించాలని అందులో ప్రతిపాదించారు. వాణిజ్యసంస్థలు దేశీయంగా సేకరించే, ప్రాసెసింగ్ చేసే సమాచారాన్ని విదేశాల్లో నిల్వ చేయడానికి షరతులు తలపెట్టారు. డేటా నిబంధనలపై పలు ఇ కామర్స్ సంస్థలు అభ్యంతరాలు తెలపాయి. ఇ కామర్స్‌లో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల (ఎఫ్‌డీఐ)కు సంబంధించి ముసాయిదా నిబంధనలపై నెలకొన్న ఆందోళనలకు పారిశ్రామిక ప్రోత్సాహం, అంతర్గత వాణిజ్య



(డీపీఐఐటీ) విభాగం కింద ఏర్పాటయ్యే మంత్రివర్గ సంఘం పరిష్కారం చూపుతుందని తెలిపారు. ప్రస్తుత ఎఫ్‌డీఐ చట్టానికి ఎటువంటి మార్పులు చేయడం లేదని మంత్రి స్పష్టం చేశారు. సమావేశంలో పాల్గొన్న కంపెనీలు కూడా ఈ విషయాన్ని అంగీకరించాయన్నారు. రిటైల్, ఇ కామర్స్ సంస్థలతో మరోసారి సమావేశమై, ఆయా సంస్థలు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించాలని మంత్రి నిర్ణయించారు.

ఇకామర్స్ సంస్థలు ఏమన్నాయంటే..

వస్తు సేవల పన్ను (జీఎస్‌టీ), రాయితీలకు సంబంధించి తమ ఆందోళనలను ఇ కామర్స్ సంస్థలు తెలియ చేశాయి. ఇ కామర్స్‌తో పాటు డిజిటలీకరణను మరింత ప్రోత్సహించేలా ప్రభుత్వ యత్నాలున్నాయని ఫ్లిప్‌కార్ట్ ముఖ్య కార్యనిర్వహణాధికారి కల్యాణ్ కృష్ణమూర్తి ప్రశంసించారు. ఆయా అంశాలపై పారదర్శక సంప్రదింపులకు మంత్రి అవకాశం కల్పిస్తున్నారని వాల్‌మార్ట్ ప్రతినిధి పేర్కొన్నారు. నిరంతర సంప్రదింపులు కొనసాగుతాయని అమెజాన్ ఇండియా తెలిపింది. చిరు వ్యాపారులు, వృత్తిదారులు కూడా ఆన్‌లైన్ వ్యాపార రూపం ఉత్పత్తులు విక్రయించేందుకు వీలు కల్పించడంపై దృష్టి సారించారని అంతర్జాతీయ సంస్థ ఎటిసి బారత ఎండీ హిమాన్షు వర్ధన్ తెలిపారు.

జాతీయ రిటైల్ విధానం ముసాయిదా 10 రోజుల్లో..

జాతీయ రిటైల్ విధానం ముసాయిదాను 10 రోజుల్లో విడుదల చేస్తామని వాణిజ్య శాఖ వెల్లడించింది. దీనిపై వ్యాపార వర్గాలు తమ అభిప్రాయాలు తెలుపవచ్చని డీపీఐఐటీ కార్యదర్శి రమేశ్ అభిషేక్ పేర్కొన్నారు. రిటైల్ వ్యాపారంలో ఉన్న వాస్తవాలు, సాధన బాధకాలు పరిగణనలోకి తీసుకుని, దీన్ని రూపొందించినట్లు తెలిపారు. వ్యాపారాల కంప్యూటరీకరణకు ప్రభుత్వం 50 శాతం రాయితీ ఇవ్వాలని రిటైల్ వ్యాపారుల సమాజ్య కోరింది.

- ✦ రూ. 45.50 లక్షల కోట్లు: దేశంలో రిటైల్ వ్యాపారం (650 బిలియన్ డాలర్లు)
- ✦ 7 కోట్ల వ్యాపారాలు : కంప్యూటరీకరణకు అనువైన వ్యాపార సంస్థలు
- ✦ 35 శాతం : కంప్యూటరీకరణ జరిగిన వ్యాపారాల శాతం

సుధాకర్ పైప్స్ అధిపతి కన్నుమూత

మీలా సత్యనారాయణ

సూర్యాపేట నేరవిభాగం, న్యూస్‌టుడే: సుధాకర్ గ్రూప్ ఆఫ్ ఇండస్ట్రీస్ వ్యవస్థాపక, స్వాతంత్ర్య సమరయోధుడు, కాంగ్రెస్ నాయకుడు మీలా సత్యనారాయణ (88) మంగళవారం కన్నుమూశారు. మీలా సత్యనారాయణకు ముగ్గురు కుమారులు, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. మీలా అంత్యక్రియలు బుధవారం సూర్యాపేట జిల్లాకేంద్రం లోని గాంధీనగర్‌లో గల ఆయన వ్యవసాయ క్షేత్రంలో నిర్వహించేందుకు కుటుంబ సభ్యులు ఏర్పాట్లు చేస్తున్నారు. సాధారణ కుటుంబంలో జన్మించిన సత్యనారాయణ 1970 ఆగస్టు 15న సూర్యాపేటలోని పారిశ్రామిక వాడలో సుధాకర్ పీవీసీ పైపుల కంపెనీకి శంకుస్థాపన చేశారు. ఆ కంపెనీ రిజిడ్ పీవీసీ పైపులు, పాడ్‌డీపీఈ పైపింగ్ పరికరాల రంగంలో అగ్రగామిగా వెలుగొందుతోంది. దక్షిణ భారతదేశంలో పీవీసీ పైపులను మొట్టమొదటగా తయారు చేసిన సంస్థ సుధాకర్ పీవీసీ కంపెనీ. కాలక్రమేణా అంచెలు చెలుగా అభివృద్ధి చెందుతూ సుధాకర్ గ్రూప్ ఆఫ్ ఇండస్ట్రీస్‌గా అవతరించింది. పీవీసీ పైపుల తయారీతో మొదలుపెట్టి బీయస్‌వీయం (డ్రిప్ ఇరిగేషన్) సామగ్రి, తుంపర సేద్యం(స్ప్రింక్లర్) యూనిట్లు, శానిటేషన్ పైపులు, పిట్టింగులు, గార్డెన్ పైపులు, ఓవర్‌హెడ్ ట్యాంకులు మొదలైన వాటిని తయారు చేస్తూ జాతీయ స్థాయిలో గుర్తింపు పొందింది.

జాన్సన్ స్థానంలో పాంథర్

- అమరరాజాలో 24% వాటా బదిలీ

ఈనాడు, హైదరాబాద్: దాదాపు రెండు దశాబ్దాలకు పైగా అమరరాజా బ్యాటరీస్‌లో వాటాదారుగా ఉన్న జాన్సన్ కంట్రోల్స్ తన వాటా విక్రయించింది. న్యూయార్క్ కేంద్రంగా పనిచేస్తున్న పాంథర్ ఏఈబీఎల్ ఎల్ఎలపీ అనే పెట్టుబడి సంస్థకు తన షేర్లు బదిలీ చేసింది. తద్వారా అమరరాజా బ్యాటరీస్‌లో జాన్సన్ కంట్రోల్స్ స్థానంలో, ఈ కొత్త సంస్థ వాటాదారుగా వచ్చినట్లు అవుతోంది. ఈ కంపెనీలో ప్రమోటర్లకు 26 శాతం వాటా ఉండగా, జాన్సన్ కంట్రోల్స్‌కు మరో 26 శాతం వాటా ఉన్న విషయం తెలిసిందే. తన వాటాను విక్రయించడానికి సిద్ధమవుతున్నట్లు జాన్సన్ కంట్రోల్స్ రెండు నెలల క్రితం వెల్లడించింది. అంతేగాక అందులో 2 శాతం వాటాను అమరరాజా బ్యాటరీస్ ప్రమోటర్లకు విక్రయించింది. మిగిలిన 24 శాతం వాటాకు ఎవరు వస్తారనేది....? అప్పటి నుంచి ఆసక్తికరమైన అంశంగా మారింది. తన విద్యుత్తు సేవల వ్యాపారాన్ని అంతకు ముందే బ్లూకోఫీల్డ్ బిజినెస్ పార్టనర్స్ ఎల్‌పీకి 13.2 బిలియన్ డాలర్లకు (1 బిలియన్ డాలర్లు= రూ.7,000 కోట్లు) విక్రయించటానికి అంతకు ముందే జాన్సన్ కంట్రోల్స్ ఒప్పందం కుదుర్చుకుంది. అందువల్ల అమరరాజా బ్యాటరీస్‌లో విక్రయించదలచిన వాటా కూడా అదే సంస్థకు వెళ్తుందా...., లేక మరేదైనా కొత్త సంస్థ తెరమీదకు వస్తుందా? అనేది స్పష్టం కాలేదు. కానీ చివరికి బ్లూకోఫీల్డ్ బిజినెస్ పార్టనర్ ఎల్‌పీకి చెందిన పెట్టుబడి విభాగమైన పాంథర్ ఏఈబీఎల్ ఎల్ఎలపీకి తన 24 శాతం వాటాను విక్రయించింది. 'ఆఫ్ మార్కెట్ లావాదేవీ ద్వారా ఈ షేర్లను ఈ నెల 22న తామ తీసుకున్నట్లు పాంథర్ ఏఈబీఎల్ ఎల్ ఎలపీ., బీఎస్‌ఈ (బాంబే స్టాక్ ఎక్స్ఛేంజి)కి మంగళవారం వెల్లడించింది.

ఈ లావాదేవీ తర్వాత అమరరాజా బ్యాటరీస్‌లో ప్రమోటర్ అయిన గల్లా రామచంద్ర నాయుడు కుటుంబానికి 28 శాతం వాటా ఉండగా, కొత్తగా వచ్చిన పాంథర్ ఏఈబీఎల్‌కు 24 శాతం వాటా ఉన్నట్లు అవుతోంది. సాధారణ వాటాదార్లలో ఐసీఐసీఐ, యూటీఐ, కోటక్ మ్యూచువల్ ఫండ్, విదేశీ మదుపరుల్లో నలందా ఇండియా ఈక్విటీ ఫండ్, నేషనల్ వెస్ట్‌మినిస్టర్ బ్యాంక్ పీఎలసీ., ఉన్నాయి. అమరరాజా బ్యాటరీస్‌లో ఇప్పటి వరకూ జాన్సన్ కంట్రోల్స్ సహ ప్రమోటర్ ఉంది. కొత్తగా వచ్చిన పాంథర్ ఏఈబీఎల్ ఎల్ఎలపీ., ప్రమోటర్ల విభాగంలోకి వస్తుందా లేక సాధారణ వాటాదారుగా ఉండిపోతుందా? అనేది స్పష్టం కాలేదు. ఈ పరిణామంతో అమరరాజా బ్యాటరీస్ షేర్ స్టాక్ ఎక్స్ఛేంజీల్లో స్వల్పంగా లాభపడింది. బీఎస్‌ఈలో క్రితం రోజు ముగింపు ధర రూ.601.20 కాగా, మంగళవారం నాడు 2.17 శాతం (రూ.13.05) లాభపడి రూ.614.25 ముగింపు ధరను నమోదు చేసింది.

మార్కెట్ కబుర్లు

- ✦ దక్షిణాది రాష్ట్రాల్లో విస్తరణ కార్యకలాపాలను చేపట్టే దిశగా **కల్యాణ్ జువెల్స్** ప్రణాళికలు రచిస్తోంది. ఇందులో భాగంగా ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటకలో రెండు చొప్పున, కేరళ, తెలంగాణలో ఒక్కో విక్రయ కేంద్రాన్ని తెరవనుంది. వీటి కోసం ఇప్పటికే రూ.300 కోట్లను కేటాయించింది. మొత్తం మీద వచ్చే ఐదేళ్లలో విక్రయ కేంద్రాల సంఖ్యను 250కి పెంచుకోవాలని భావిస్తోంది. ప్రస్తుతం కల్యాణ్ జువెలర్స్‌కు దేశవ్యాప్తంగా, పశ్చిమాసియాలో కలిపి 137 విక్రయ కేంద్రాలు ఉన్నాయి.
- ✦ **ఫ్లిప్‌కార్ట్‌లో** దాదాపు రూ.530 కోట్ల (7.6 కోట్ల డాలర్లు) విలువైన షేర్లను ఆ సంస్థ సహ వ్యవస్థాపకుడు బిన్నీ బన్సాల్ విక్రయించారు. అమెరికా రిటైల్ దిగ్గజం **వాల్‌మార్ట్** తన షేర్లను కొనుగోలు చేసింది. ప్రతిపాదిత లావాదేవీలో భాగంగా వాల్‌మార్ట్‌కు చెందిన ఎఫ్ఐటీ హోల్డింగ్స్ ఎస్ఏఆర్ఎల్‌కు 5.39 లక్షల షేర్లను బిన్నీ బదిలీ చేశారు. ఈ పరిణామం అనంతరం ఫ్లిప్‌కార్ట్‌లో బిన్నీ వాటా 3.52 శాతానికి తగ్గింది. ఇంతకుముందు 3.85 శాతంగా ఉండేది.
- ✦ **ఇండియామార్ట్ ఇంటర్‌మెష్** తొలి పబ్లిక్ ఆఫర్ (ఐపీఓ)కు రెండో రోజున పూర్తి స్థాయిలో స్పందన లభించింది. ఇష్యూలో భాగంగా 26,92,824 షేర్లను జారీ చేయగా.. 27,94,440 షేర్లకు బిడ్‌లు దాఖలయ్యాయి. అంటే 1.04 రెట్లు స్పందన లభించిందన్నమాట. నేటితో ఇష్యూ పూర్తవుతుంది. ప్రతిపాదిత ఐపీఓ ద్వారా దాదాపు రూ.475 కోట్లు సమీకరించాలని కంపెనీ భావిస్తోంది.
- ✦ ఇన్‌ఫ్లుయెన్జా ఇన్‌ఫెక్షన్ బికిళ్లలో ఉపయోగించే ఇనెల్జామివిర్ ఫాస్ఫేట్ మందులిళ్లకు ఆమెరికా ఆహార ఔషధ, నియంత్రణ సంస్థ (యూఎస్ ఎఫ్‌డీఏ) నుంచి అనుమతులు లభించాయని **అలెంబిక్ ఫార్మా** వెల్లడించింది.
- ✦ మూలధన వ్యయాలకు అవసరమయ్యే నిధుల కోసం దాదాపు రూ.12,900 కోట్ల (1.85 బిలియన్ డాలర్లు) మేర దీర్ఘకాలిక రుణాలు పొందేందుకు అంతర్జాతీయ రుణ సంస్థలతో ఒప్పందం కుదుర్చుకున్నట్లు **రిలయన్స్ ఇండస్ట్రీస్** వెల్లడించింది.
- ✦ ఐటీ సేవల కంపెనీ మైండ్‌ట్రీలో ఎల్‌అండ్‌టీ నియంత్రిత వాటాను సొంతం చేసుకున్నట్లు తెలుస్తోంది. **మైండ్‌ట్రీ**లో వాటాను 51 శాతానికి **ఎల్‌అండ్‌టీ** పెంచుకుందని విశ్వసనీయ వర్గాలను ఉటంకిస్తూ సీఎన్‌బీసీ టీవీ 18 వెల్లడించింది.

లాభాల పవనాలు వీచాయ్!

- ఇంధన, వాహన, బ్యాంకు షేర్లకు కొనుగోళ్ల మద్దతు
- 312 పాయింట్లు పెరిగిన సెన్సెక్స్
- 11,800 పాయింట్ల చేరువలో ముగిసిన నిఫ్టీ

సూచీలు మెరిశాయి. రుతుపవనాల వేగవంతమైన పురోగతితో మదుపర్ల సెంటిమెంట్ మెరుగుపడింది. దేశంలోని సగం ప్రాంతాల్లో వర్షాలు ఇప్పటికే మొదలైనట్లు, మధ్య, పశ్చిమ భారతంలోనూ రానున్న వారం రోజుల్లో మెరుగైన వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందన్న భారత వాతావరణ శాఖ (ఐఎండీ) అంచనాల నడుమ మార్కెట్‌లో కొనుగోళ్లు ఊపందుకున్నాయి. ఇంధన, వాహన, బ్యాంకింగ్ రంగాలు ముందుండి నడిపించాయి. మధ్యాహ్నం తర్వాత లోహ, స్థిరాస్తి రంగల్లోనూ కొనుగోళ్లు జరగడంతో సూచీలు దూసుకెళ్లాయి. సెన్సెక్స్ 312 పాయింట్లు, నిఫ్టీ 97 పాయింట్ల మేర రాణించాయి. అంతర్జాతీయ సూచీలకొస్తే ఆసియా మార్కెట్లు ప్రతికూలంగా ముగిశాయి. ఐరోపా మార్కెట్లు కూడా ఇదే బాటలో కొనసాగాయి. డాలరుతో పోలిస్తే రూపాయి మారకపు విలువ 1 పైసా తగ్గి, 69.36 వద్ద ముగిసింది.

సెన్సెక్స్ ఉదయం 39,131.94 పాయింట్ల వద్ద సానుకూలంగా ప్రారంభమైంది. వెంటనే నష్టాల్లోకి జారుకుంది. ఒక దశలో 38,946.04 పాయింట్ల కనిష్ఠ స్థాయిని నమోదు చేసింది. అయితే తర్వాత వచ్చిన

సమీక్ష

కొనుగోళ్ల మద్దతుతో 39,490.64 పాయింట్ల వద్ద గరిష్ఠాన్ని తాకింది. చివరకు 311.98 పాయింట్ల లాభంతో 39,434.94 పాయింట్ల వద్ద స్థిరపడింది. నిఫ్టీ 50 సైతం 96.80 పాయింట్ల లాభంతో 11,796.45 పాయింట్ల వద్ద ముగిసింది. ఇంట్రాడేలో ఈ సూచీ 11,814.40-11,651.00 పాయింట్ల మధ్య కదలాడింది.

సెన్సెక్స్ 30 షేర్లలో రిలయన్స్ ఇండస్ట్రీస్ అత్యధికంగా 2.63 శాతం లాభపడింది. ఎస్‌టీబీసీ 2.51%, యాక్సిస్ బ్యాంక్ 2.49%, టాటా స్టీల్ 2.36%, పవర్‌గ్రిడ్ 1.31%, హెచ్‌డీఎఫ్‌సీ 1.12%, వేదాంత 1.10%, భారతీ ఎయిర్‌టెల్ 1.06%, బజాజ్ ఫైనాన్స్ 1%, బజాజ్ ఆటో 0.97%, ఐసీఐసీఐ బ్యాంక్ 0.94%, ఎన్‌టీపీసీ 0.92%, ఎంఅండ్‌ఎం 0.92%, మారుతీ సుజుకీ 0.91% కోటక్ బ్యాంక్ 0.89%, టాటా మోటార్స్ 0.78%, ఐటీసీ 0.71%, ఓఎన్‌జీసీ 0.64% మేర రాణించాయి. యెస్ బ్యాంక్ అత్యధికంగా 1.70 శాతం నష్టపోయింది. ఏషియన్ పెయింట్స్ 0.96%, ఇండస్‌ఇండ్ బ్యాంక్ 0.73%, టెక్ మహీంద్రా 0.60% చొప్పున నష్టపోయాయి. రంగాల వారీగా చూస్తే భారీ యంత్ర పరికరాల సూచీ మినహా అన్ని లాభాల్లోనే ముగిశాయి. బీఎస్‌ఈలో 1,249 షేర్లు లాభపడగా, 1,274 షేర్లు ప్రతికూలంగా ముగిశాయి. 165 షేర్లలో ఎలాంటి మార్పు లేదు.

25న ఫారంగేటు అమ్మకం ధరలు (నెక్) (ఇందు రూపాయలలో)

కోడిగుడ్లు			
హైదరాబాద్	415	వరంగల్	418
చిల్లరగా(ఒక గుడ్డు)	4.75	విశాఖపట్నం	430
బెంగళూరు	445	విజయవాడ	470
26వ తేదీకి...		చిత్తూరు	463
విజయవాడ/గోదావరి	420	నమక్కల్	455

ఎన్ఎస్ఈ

మంగళవారం ముగింపు, క్రితం ముగింపు, ట్రేడింగ్ పరిమాణం (వరుసగా)

నిఫ్టీ 50

ADANI PORT &	405.65	(406.00)	2099347
ASIAN PAINTS	1363.10	(1376.15)	1388994
AXIS BANK LT	781.65	(762.85)	10044436
BAJAJ AUTO L	2843.70	(2816.90)	424591
BAJAJ FINANC	3579.85	(3545.35)	827869
BAJAJ FINSER	8346.15	(8354.65)	108873
BHARTI AIRTE	348.60	(345.10)	2796405
BHARTI INFRA	269.80	(272.80)	2009198
BPCL	393.10	(380.85)	6204969
BRITANNIA	2807.70	(2780.50)	304799
CIPLA	550.05	(549.90)	805704
COAL INDIA L	258.35	(256.75)	2590646
DR. REDDYS	2536.05	(2513.40)	437218
EICHER MOTOR	19116.85	(19098.20)	129656
GAIL	309.70	(306.70)	3871816
GRASIM IND	902.15	(886.65)	1020230
HCL TECH	1079.00	(1077.90)	1101967
HDFC	2172.80	(2148.90)	1889368
HDFC BANK	2428.70	(2417.95)	2224950
HERO MOTOCOR	2584.65	(2586.25)	412936
HINDALCO IND	202.50	(198.20)	8418631
HINDUSTAN UN	1756.45	(1764.45)	941132
ICICI BANK	433.65	(429.45)	12964387
INDIABULLS H	621.55	(619.10)	12018606
INDIAN OIL	154.60	(152.05)	5768459
INDUSINDBANK	1449.65	(1461.55)	2445906
INFOSYS LTD	748.10	(745.50)	3677911
ITC	278.50	(276.25)	12379897
JSW STEEL LT	267.05	(257.80)	9616552
KOTAK MAHIND	1483.90	(1470.60)	2052490
LARSEN & TOU	1535.00	(1541.00)	2384122
M&M	641.65	(634.85)	3352119
MARUTI SUZIK	6522.50	(6459.90)	580392
NTPC LTD	138.45	(135.60)	18761799
ONGC	166.20	(165.20)	6697367
POWER GRID C	201.60	(199.05)	5836106
RELIANCE IND	1295.85	(1262.40)	6842363
SBI	356.55	(353.20)	15922634
SUN PHARMA	385.75	(383.45)	4480306
TATA CONSULT	2267.80	(2275.50)	1386077
TATA MOTORS	160.45	(159.30)	13368828
TATA STEEL L	498.00	(486.25)	13649119
TECH MAHINDR	724.35	(728.25)	1451025
TITAN IND	1318.15	(1300.05)	1955640
ULTRATECH	4596.05	(4574.80)	332939
UPL LIMITED	934.95	(936.55)	5140843
VEDANTA LIMI	170.35	(168.45)	11563811
WIPRO	285.30	(283.90)	2809748
YES BANK LTD	110.05	(111.95)	56892279
ZEE ENTERTAI	343.20	(341.35)	16090793

నిఫ్టీ నెక్స్ 50

ABB	1559.05	(1560.90)	27457
ACC	1554.55	(1537.60)	475097
AMBUJA CEMEN	215.15	(215.00)	2274581
ASHOK LEYLAN	85.70	(85.80)	20836957
AUROBIND PHA	599.70	(586.30)	3327382
AVENUE SUPER	1330.65	(1329.20)	137823
BAJAJ HOLDIN	3636.95	(3603.95)	18228
BANDHAN BANK	527.70	(533.90)	203489
BANK OFBAROD	120.00	(118.25)	14107941
BHEL	73.90	(73.70)	8306005
BIOCON LTD	246.30	(249.50)	1754510
BOSCH LTD	18469.30	(16401.40)	4962
CADILA HEALT	230.40	(229.05)	2327066
COLGATE PALM	1137.75	(1135.45)	262664
CONTAINER	554.25	(553.35)	462745
DABUR INDIA	394.30	(392.35)	1284969
DIVIS LAB	1602.40	(1576.30)	457699
DLF LIMITED	176.25	(175.55)	4769918
GENERAL INS	206.90	(205.80)	606703
GODREJ CONSU	675.65	(674.20)	926776
HAVELLS INDI	783.95	(785.40)	847570
HDFC AMC LIM	1952.55	(1933.85)	413009
HDFC STAND L	437.50	(444.10)	1034858
HINDUSTAN ZI	230.60	(227.95)	789640
HPCL	295.50	(288.60)	5365130
ICICI LOMBAR	1102.00	(1175.65)	19066644
IDEA CELLULR	12.10	(12.10)	34910618
INTERGLOBE A	1603.45	(1555.05)	1209094
LTFIN HOLD	113.15	(113.75)	4888397
LUPIN	754.45	(732.80)	2389911
MARICO LIMIT	371.35	(369.40)	1051008
MCDOWELL	560.70	(560.05)	746985
MOTHERSON	119.45	(121.15)	14174668
MRF	55552.90	(54660.70)	13088
NHPC LTD	24.70	(25.05)	5316108
NMDC LTD	110.95	(109.85)	2054509
ORACLE FIN S	3209.05	(3113.80)	38999
P&G HYG&HEAL	10754.50	(10717.95)	1034
PAGE INDUSTR	20713.50	(20630.35)	19392
PETRONET LNG	242.10	(242.00)	1796881
PIDILITE IND	1233.55	(1226.30)	365236
PIRAMAL ENTE	1901.15	(1943.10)	2861279
SAIL	50.35	(49.15)	20007773
SBI LIFE INS	674.35	(710.60)	3513192
SHREE CEMENT	21589.25	(21081.30)	21206
SHRIRAM TRAN	1118.95	(1114.20)	2457561
SIEMENS	1251.35	(1247.85)	303437
THE NEW IND	148.45	(149.05)	37333
UNITED BREWE	1339.60	(1359.95)	266462

బీఎస్ఈలో రాష్ట్ర కంపెనీలు

AISHWARYA TE	2.02	(2.10)	3066
ALPHAGEO	429.40	(430.35)	197
AMAR RAJA BA	614.25	(601.20)	56627
ANDHRA BANK	22.90	(22.70)	33987
ANDHRA CEMEN	4 (4.05)	10851	
ANDHRA P

ఆచార్య కుర్చీలో ఎవరు..?

ఆర్‌బీఐ కొత్త డిప్యూటీ గవర్నరు కోసం అన్వేషణ త్వరలోనే

ముంబయి: విరల్ ఆచార్య వైదొలగడంతో ఆయన స్థానంలో ఆర్‌బీఐ కొత్త డిప్యూటీ గవర్నరును నియమించేందుకు ప్రభుత్వం అన్వేషణ ప్రారంభించింది. పదవీ కాలం ముగియడానికి ఆరు నెలల ముందే ఆచార్య రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. ఆర్‌బీఐలోని మొత్తం నలుగురు డిప్యూటీ గవర్నర్లలో ఒకరికి మాత్రమే పదవీ విధాన కమిటీలో ప్రాతినిధ్యం లభిస్తుంది. ఐదుదిశరకు విరల్ ఆచార్య ఆ హోదాలో ఉండేవారు. ఇప్పుడు ఆయన వైదొలగడంతో ఆయన స్థానంలో నియమితులయ్యే వ్యక్తి పదవీ విధాన కమిటీలో సభ్యుడిగానూ ఉంటారు. అలాగే ఆర్‌బీఐ పరపతి విధాన, పరిశోధన విభాగాలకు కూడా నేతృత్వం వహిస్తారు. సాధారణంగా ఆర్‌బీఐ బయటి వ్యక్తులను, ఆర్థిక వేత్తలుగా వ్యవహరిస్తున్న వారిని ఆర్‌బీఐ డిప్యూటీ గవర్నరుగా నియమిస్తుంటారు. ఆచార్యకు ముందు ఆ స్థానంలో ఉర్జిత్ పటేల్ బాధ్యతలు నిర్వహించేవారు. ఆ తర్వాత ఉర్జిత్‌ను ఆర్‌బీఐ గవర్నరుగా పదోన్నతిని ఇచ్చారు. అయితే ఆయన కూడా తన పదవీకాలం ముగియకముందే రాజీనామా చేసి వెళ్లిపోయారు.

క్రితం సారి 91 దరఖాస్తులు..

క్రితం సారి డిప్యూటీ గవర్నరు నియామకానికి ప్రకటన ఇవ్వగా 91 దరఖాస్తులు వచ్చాయి. ఆర్థిక వేత్తలు, మాజీ ఎమ్‌ఎస్ అధికారులు, సామాజిక కార్యకర్తలు దరఖాస్తు చేసుకున్న వారిలో ఉన్నారని ఇండియన్ ఎక్స్‌ప్రెస్ కథనం ఆధారంగా తెలుస్తోంది. ఇప్పుడు కూడా ఏప్రిల్ దరఖాస్తులు వస్తాయో వాటిని పరిశీలించి తుది జాబితాను ఎంపిక కమిటీ రూపొందిస్తుంది. ఆ తర్వాత ఆర్‌బీఐ గవర్నరుతో సంప్రదింపులు జరిపి ఎవర్ని నియమించాలనే విషయంపై ప్రభుత్వం తుది నిర్ణయం తీసుకుంటుంది.

● సంజీవ్ సన్యాల్

ప్రస్తుతం ఆర్థిక శాఖలో ప్రధాన ఆర్థిక సంహాదారుగా సంజీవ్ సన్యాల్ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. కొత్త డిప్యూటీ గవర్నరు రేసులో తయారు ఉన్నట్లు తెలుస్తోంది. సన్యాల్ 2015 వరకు సింగపూర్‌లోని డాయిస్ బ్యాంక్ ఏజీలో వ్యూహకర్తగా పనిచేశారు. అయితే ఆర్థిక వృద్ధికి ఊతమిచ్చేందుకు తక్కువ వడ్డీ రేట్లు ఉండాలనే నిర్ణయాన్ని గత కొన్ని నెలలుగా ఆయన సమర్థిస్తూ వస్తున్నారు.

● మైఖేల్‌పాత్ర

ఆర్‌బీఐలో ఎగ్జిక్యూటివ్ డైరెక్టరుగా మైఖేల్ పాత్ర విధులు నిర్వహిస్తున్నారు. పరపతి విధాన కమిటీలో సభ్యుడిగానూ ఉన్నారు. ఆర్‌బీఐలోనే తన ఉద్యోగ జీవితాన్ని ప్రారంభించిన మైఖేల్ పాత్ర 2017 లోనూ ఈ పదవి కోసం దరఖాస్తు చేసుకున్నట్లు తెలుస్తోంది. అయితే అప్పుడు విరల్ ఆచార్యను ఆ పదవి వరించింది. ప్రస్తుతం విరల్‌తో మైఖేల్ రిపోర్ట్ చేస్తున్నారు. ఆర్‌బీఐ గవర్నరుగా శక్తికాంత దాస్ బాధ్యతలు చేపట్టిన పుట్టి నుంచి జరిగిన మూడు పరపతి విధాన సమీక్షలోనూ కీలక రేట్లు కోతకే మైఖేల్ ఓటేశారు. పరపతి విధాన ఉద్దేశనలే కాకుండా ఆర్థిక వ్యవస్థకు రుణ సహకారం కూడా అవసరమనే అభిప్రాయాన్ని ఆయన వ్యక్తం చేశారు.

వీరే కాకుండా 2017లో ఈ పదవిని ఆశించిన జేపీ మార్గాన్‌కు చెందిన ముంబ్ర ఆర్థిక వేత్త సజిత్ చినోయ్, ఆదిత్యా బిర్లా (గ్రూపు) ముంబ్ర ఆర్థిక వేత్త అజిత్ రనాడే కూడా కొత్త డిప్యూటీ గవర్నరు పదవి కోసం రేసులో ఉన్నట్లు తెలుస్తోంది. కర్నిస్ ప్రభాకరం ఆర్‌బీఐ ఏర్పాటు చేసిన ఓ కమిటీలో ఈ ఇద్దరు సభ్యులుగా కూడా ఉన్నారు.

1.40 లక్షలు
2018లో నిపుణుల కొరతపై నాస్‌కామ్ అంచనా

2.30 లక్షలు
దేశంలో 2021 నాటికి పెరగనున్న డిజిటల్ నిపుణుల కొరత

వి.రాజన్న
టీసీఎస్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్

ఇంటర్నెట్‌తో అనుసంధానమవుతున్న ఇళ్లు, పరిశ్రమలు మరింత స్మార్ట్‌గా మారిపోతున్నాయి. స్వీయ చోదిత కార్లు అందుబాటులోకి వస్తున్నాయి. ముఖ గుర్తింపు అన్నది ప్రధానావసరంగా మారింది. సరికొత్త డిజిటల్ సాంకేతికతలుగా చెబుతున్న ఇండస్ట్రీ 4.0 వల్ల మన జీవనం, పనితీరే సమూలంగా మారిపోతోంది. ఆధునిక సాంకేతికత వల్ల ఉద్యోగ నైపుణ్య అవసరాలు కూడా మారుతున్నాయి. ఈ డిజిటల్ విప్లవం వల్ల సరికొత్త రంగాల్లో ఉద్యోగావకాశాలు లభిస్తాయి. డిమాండ్ ఏర్పడే 5జీ, కృత్రిమ మేధ (ఏఐ), మెషీన్ లెర్నింగ్/సునిశిత అధ్యయనం (ఎంఎల్/డీఎల్), ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ (ఐఓటీ), ఆగ్మెంటెడ్/వర్చువల్ రియాలిటీ, బ్లాక్‌చెయిన్, సైబర్‌భద్రత వంటి రంగాల్లో ఉద్యోగాలు లభించనున్నాయి. అనలిటిక్స్, కృత్రిమమేధ, రోబోటిక్స్‌కు దేశీయ ఉద్యోగ విపణిలో గిరాకీ లభిస్తోందని భారత పరిశ్రమల సమాఖ్య (సీఐఐ), బీఐక్యూ రూపొందించిన 'భారత నైపుణ్యాల నివేదిక 2019' గుర్తించింది. వ్యాప్తారంగ స్థలు ఈ ఆధునాతన సాంకేతికతలను ఏర్పాటు చేసుకుంటున్నందున, తగిన నిపుణుల లభ్యత సవాలుగా మారుతోంది. ఈ నైపుణ్యాలు నేర్చేందుకు సమయం, అయ్యే వ్యయాలు పరిశ్రమకు ఎదురవుతున్న సవాళ్లే. మారుతున్న పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా, నిపుణులను వేగంగా అందివ్వడం విద్యారంగానికి సాధ్యం కావడం లేదు. 2017లో విద్యారంగ నిపుణులతో బీఐఐ నిర్వహించిన సర్వే ప్రకారం.. పరిశ్రమ, విద్యారంగం మధ్య అవగాహన లేమి ఉందని 54 శాతం మంది, తగిన పాఠ్యాంశాలు రూపొందించడం లేదని 59 శాతం మంది అభిప్రాయ పడటం గమనార్హం.

తొలిరోజు నుంచే పూర్తి బాధ్యత..

సాధారణంగా కార్పొరేట్ సంస్థలు ఎంపికలు ప్రాంగణ ఎంపికలు జరిపాక, దాదాపు ఏడాది పాటు విద్యార్థి కళాశాలలోనే ఉంటారు. ఈ సమయంలోనే విద్యార్థుల్లో నైపుణ్యాలు పెంపొందిస్తే, ఉద్యోగంలో చేరిన తొలిరోజు నుంచే బాధ్యతల్లో ఒదిగిపోయేలా చూడొచ్చు. ఇందుకోసమే పరిశ్రమ-విద్యాసంస్థల భాగస్వామ్యంతో వినూత్న పథకం 'రిమోట్ ఇంటర్న్‌షిప్'ను టీసీఎస్ ప్రవేశపెట్టింది. డిగ్రీ/ఇంజినీరింగ్ విద్యార్థులకు పరిశ్రమకు కావాల్సిన నైపుణ్యాలు' నేర్పడమే ఈ పథక ఉద్దేశం.

పాఠ్యాంశాల (కరికులమ్) రూపకల్పన, ప్రయోగశాలల్లో మెరుగైన అసైన్‌మెంట్లు, అధ్యాపకులు-విద్యార్థులకు వర్క్‌షాప్‌ల-శిక్షణ, పరిశ్రమ అవసరాలకు తగిన ప్రాజెక్ట్ వర్క్‌ల కేటాయింపు, నిరంతరం వారితో అనుసంధానం వహించేలా చూస్తున్నారు. వీటిని విద్యారంగ-పారిశ్రామిక నిపుణులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు. విద్యార్థులకు సమగ్ర శిక్షణ ఇవ్వడమే ఈ పథక లక్ష్యం.

అమలు ఇలా

★ ఎటువంటి పాఠ్యాంశాలు ఎంపిక చేసుకోవాలనే అంశాన్ని బోర్డ్ ఆఫ్ స్టడీస్‌లో ఉండే సీనియర్ లీడర్లు నిర్ణయిస్తారు. వీరికి పరిశ్రమ నిపుణులు సహకరిస్తారు. సర్టిన సబ్జెక్ట్ ఎంపికతో పాటు తగిన విధంగా అభివృద్ధికి శిక్షణ ఇస్తారు. ఉదాహరణకు ఎల క్ట్రానిక్స్, కంప్యూటర్ సైన్స్ విద్యార్థులకు మూడో సంవత్సరంలోనే ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ (ఐఓటీ)ని ఎంపిక చేసుకునే వీలు కల్పించాలని గతంలో సూచించారు. ఇది మంచి ఫలితాన్నిచ్చింది. చివర సంవత్సరం విద్యార్థులకు ప్రాజెక్టులుగా ప్రాబ్లం స్టేట్‌మెంట్‌లను పరిశ్రమ నిపుణులు తయారుచేసి ఇస్తున్నారు.

★ అధ్యాపకులకు శిక్షణ: విద్యార్థులకు మెరుగైన శిక్షణ ఇవ్వాలంటే, అధ్యాపకులకు ఎంతో పరిజ్ఞానం అవసరం. రోజువారీగా విద్యార్థులను ప్రోత్సహించడం, మార్గదర్శకత్వం నెరపడం వీరి బాధ్యత. ఇందుకోసమే అత్యాధునిక సాంకేతికతలపై, రంగాల వారీ కార్యశాలలను పరిశ్రమలోని సీనియర్ నిపుణులు నిర్వహిస్తున్నారు. ఐఓటీ, క్లౌడ్‌కంప్యూటింగ్, కంప్యూటర్ విజన్, వీఎల్ ఎస్ఐ, ఎర్‌టీఈతం అంశాల్లో శిక్షణ ఉంటుంది.

★ ఆసక్తి ఉన్న రంగాల్లో: విద్యార్థులు తమకు ఆసక్తి ఉన్న రంగాల్లో ప్రాజెక్ట్ చేయొచ్చు. ఐఓటీ ఆధారిత స్మార్ట్ నేత్ర సొల్యూషన్, ఏఐ వినియోగించి నెట్‌వర్క్ ఆప్టిమైజేషన్, ఏఐ ఆధారిత డ్రైవర్ ఆసిస్టెన్స్ సిస్టమ్ వంటి ప్రాజెక్టులు ఇస్తున్నందున, ఎంతో ఉత్సుకతతో డిజిటల్ టెక్నాలజీల్లో విద్యార్థులు పనిచేస్తున్నారు. ఇందువల్ల టెక్నాలజీ కాన్సెప్టులు అర్థం కావడంతో పాటు, వాస్తవ ఇబ్బందులు కూడా వారికి తెలుస్తాయి. నిశిత పరిశీలన, సమయ పాలన, సమస్య పరిష్కారం, ఇతరులతో సాదరంగా మాట్లాడటం-సమాచారం ఇవ్వడం వంటివీ విద్యార్థులకు అలవడతాయి.

★ మారుమూల ప్రాంతాల్లోని కళాశాలల విద్యార్థులు, అధ్యాపకులకు శిక్షణ ఇవ్వడం కోసం టెలి-వీడియో కాన్ఫరెన్స్‌లను కూడా విరివిగా వినియోగిస్తున్నారు. దీంతోపాటు విద్యార్థిగా ఉన్నప్పుడే కంపెనీల్లో పనిచేసే ప్రాజెక్ట్ బృంద సభ్యులతో మాట్లాడి, అన్నీ అర్థం చేసుకునేలా చూస్తున్నారు. పరిశ్రమ ప్రయోగశాలల్లోనూ వారికి ప్రవేశం కల్పించి, కార్పొరేట్ వాతావరణాన్ని పరిచయం చేస్తున్నారు. 2018లో ఇలా శిక్షణ పొందిన వారు, వృత్తి, జీవితంలో శరవేగంగా రాణిస్తున్నారని తెలుతోంది.

4 కళాశాలలతో ప్రారంభించి..

తొలుత 4 కళాశాలలతో ప్రారంభించి, సత్ఫలితాలు ఇవ్వడంతో మరో 9 కళాశాలలకు విస్తరించారు. మరింత విస్తృతం చేయాల్సిన్నది ప్రణాళిక. దీనివల్ల సాఫ్ట్‌వేర్ ఉద్యోగాల్లో కొత్తగా చేరిన వారికి ప్రత్యేకంగా శిక్షణ ఇచ్చేందుకు సమయం, వనరులు అవసరం. నేరుగా ప్రాజెక్టులు చేపట్టగలుగుతారు. కంపెనీ నిర్వహణ, పనితీరు కూడా సులభంగా అర్థం చేసుకుని, ముందుకు సాగుతారు.

రూ.100 కోట్లతో విశాకా విస్తరణ

'వీనెక్స్ట్' బోర్డుల తయారీకి తమిళనాడులో కొత్త యూనిట్

ఈనాడు, హైదరాబాద్: విశాకా ఇండస్ట్రీస్ ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచుకోవటంపై దృష్టి సారించింది. ఇందులో భాగంగా 'వీనెక్స్ట్' బోర్డుల తయారీకి తమిళనాడులో కొత్త యూనిట్ నిర్మించనుంది. దీనిపై రూ.100 కోట్ల పెట్టుబడి పెడతారు. పూర్తిగా సొంత నిధులనే దీనికి కేటాయిస్తారు. స్టైవుడ్, జిప్సమ్ ప్లాస్టర్ బోర్డులకు ప్రత్యామ్నాయంగా రూపొందించిన సిమెంటు పార్టికల్ బోర్డును 'వీనెక్స్ట్' బ్రాండుతో విశాకా ఇండస్ట్రీస్ విక్రయిస్తోంది. ప్రస్తుతం ఈ సంస్థకు ఏటా 1.70 టన్నుల పార్టికల్ బోర్డుల తయారీ సామర్థ్యం ఉండగా, కొత్త యూనిట్ ఏర్పాటుతో ఇది 2.20 టన్నులకు పెరుగుతుంది. వచ్చే 15 నెలల వ్యవధిలో కొత్త యూనిట్ నిర్మాణాన్ని పూర్తిచేయాలని సంకల్పించారు. ప్రధానంగా దక్షిణాది రాష్ట్రాల మార్కెట్లో వినియోగదారుల దగ్గర కావాలనే లక్ష్యంతో తమిళనాడులో ఈ కొత్త యూనిట్ ఏర్పాటు చేస్తున్నారు. ప్రస్తుతం తెలంగాణ, మహారాష్ట్ర, హర్యానా రాష్ట్రాల్లో ఈ సంస్థకు తయారీ యూనిట్లు ఉన్నాయి. డిమాండ్ పెరుగుతూ ఉండటాన్ని పరిగణనలోకి తీసుకొని తయారీ సామర్థ్యాన్ని విస్తరించదలచినట్లు విశాకా ఇండస్ట్రీస్ జాయింట్ ఎండీ జి. వంశీ తెలిపారు.

మరీ అంత త్వరగానా..!

● కుదురుకోవాలంటే మరింత సమయం అవసరం
● విద్యుత్ వాహనాలకు మారే ప్రతిపాదనపై హోండా

దిల్లీ: బీఎస్-6 ఉద్గార నిబంధనలకు మారాక కుదురుకోవడానికి సమయం పడుతుందని జపాన్‌కు చెందిన వాహన దిగ్గజం హోండా అభిప్రాయపడింది. అలాంటప్పుడు వెంటనే విద్యుత్ వాహనాలకు మారడమంటే ద్విచక్ర వాహనాల పరిశ్రమకు ఇబ్బందేనని తెలిపింది. అందువల్ల విద్యుత్ వాహనాలకు మారేందుకు మరింత సమయం ఇవ్వాల్సిన అవసరం ఉందని తెలిపింది. 150 సీసీ లోపు సంప్రదాయ ద్విచక్ర వాహనాలను 2025 కల్లా పూర్తిగా నిషేధించాలని నీతి ఆయోగ్ చేసిన ప్రతిపాదనను ఇప్పటికే హీరో మోటోకార్ప్, బజాజ్ ఆటో, టీవీఎస్ మోటార్‌లు వ్యతిరేకించిన సంగతి తెలిసిందే. ఇప్పుడు తాజాగా హోండా కూడా వీటికి జతయ్యింది. నీతిఆయోగ్ ప్రతిపాదనపై నిర్ణయం తీసుకోవడానికి ముందు సంబంధిత వాటాదార్లందరితో సంప్రదించి ఒక ప్రణాళికను రూపొందించాలని హోండా సూచించింది. ప్రస్తుతం హోండా మోటార్ సైకిల్ అండ్ స్కూటర్ ఇండియా (హెచ్‌ఎమ్‌ఎస్ఐ) ద్వారా హోండా భారత్‌లో కార్యకలాపాలు నిర్వహిస్తోంది. విద్యుత్ వాహనాల అభివృద్ధి, ఆమ్మకాలకు సంబంధించి తమకు 25 ఏళ్ల అనుభవం ఉన్నప్పటికీ.. ఆ తరహా వాహన విధానాన్ని అందుపచ్చుకోవడమంటే వివిధ కారణాల రీత్యా సవాలుతో కూడుకున్న పనే అని హోండా పేర్కొంది. 'బీఎస్-6కి మారాక మలిదశ మార్పులో భాగంగా విద్యుత్ వాహన విధానాన్ని అందిపచ్చుకునేందుకు పరిశ్రమకు మరింత సమయం అవసరం. ముఖ్యంగా భారత వినియోగదారుల అవసరాలను, దరల్లో వచ్చే మార్పుచేర్పులను, రోజులో ప్రయాణించే దూరాన్ని పరిగణనలోకి తీసుకుంటే, అంత తక్కువ సమయంలో కుదురుకోవడం కష్టమేనని హెచ్‌ఎంఎస్ఐ ఒక ప్రకటనలో వెల్లడించింది. గాలి కాలుష్యం, సాంకేతిక వ్యయాలు, ముడి సరుకుల లభ్యత, మౌలిక సదుపాయాలు, ఉద్యోగుల ప్రభావం లాంటి అంశాలను దృష్టిలో ఉంచుకొని వాటాదార్లతో సంప్రదించి ఒక ప్రణాళికను ప్రభుత్వం సిద్ధం చేయాలని హోండా కోరింది.

అల్యూమినియమ్ బెవరేజెస్ క్యాన్ అసోసియేషన్ ఏర్పాటు

ఈనాడు, హైదరాబాద్: దేశీయంగా అల్యూమినియం క్యాన్ వినియోగాన్ని పెంచేందుకు హిందాల్కో ఇండస్ట్రీస్, బాల్‌బెవరేజెస్ ప్యాకేజింగ్ (ఇండియా), క్యాన్-పాక్ ఇండియా చేతులు కలిపాయి. ఈ సంస్థలు సంయుక్తంగా అల్యూమినియం బెవరేజెస్ క్యాన్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (ఏబీసీఏఐ)ను ఏర్పాటు చేశాయి. హిందాల్కో ఇండస్ట్రీస్ ఎండీ సతీష్ పాయ్ మాట్లాడుతూ పర్యావరణానికి నష్టం లేకుండా దేశంలో అల్యూమినియం క్యాన్ వినియోగాన్ని ప్రోత్సహించడానికి పనిచేస్తామని చెప్పారు. చిన్న ప్యాక్ తోపాటు తరగని చల్లబడే గుణం, తిరిగి వినియోగం, చెక్కుచెదరని ప్యాకింగ్... దీన్లోని మంచి గుణాలుగా పేర్కొన్నారు. అల్యూమినియంను ఎన్నిసార్లు అయినా రీ-సైకిల్ చేయవచ్చని వివరించారు. ప్రస్తుతం మనదేశంలో అల్యూమినియం క్యాన్ తలసరి వినియోగం ఒక క్యాన్ కాగా, 2030 నాటికి దీన్ని 8 క్యాన్లకు పెంచాలనేది తమ లక్ష్యమని ఆదిత్య బిర్లా గ్రూపు వినియోగదార్ల వ్యవహారాల విభాగం అధినేత ప్రకాష్ నెడుంగడి తెలిపారు. నగరీకరణకు తోడు ప్రజల జీవన విధానాల్లో వస్తున్న మార్పులతో అల్యూమినియం క్యాన్ వినియోగం పెరుగుతున్నట్లు క్యాన్-పాక్ ఇండియా ఎండీ, సీఈఓ హర్షవర్ధన్ జాజూ వివరించారు.

? నేను ఈ ఏడాది ఏప్రిల్‌లో రూ.45 లక్షలతో ఓ ఫ్లాటును కొనుగోలు చేశాను. నా పేరుపైనే రిజిస్ట్రేషన్ అయ్యింది. 12% జీఎస్‌టీ రేటు ప్రకారం రూ.5.40 లక్షలు చెల్లించాను. దీనికి రశీదు ఇవ్వమని నిర్మాణదారును అడిగాను. అయితే అతను 2019 మే నెలకు దాఖలు చేసిన జీఎస్‌టీ రిటర్న్ కాపీని ఇచ్చాడు. అందులో నా పేరు కాని, ఫ్లాటు సంఖ్య కాని లేదు. నేను రూ.5.40 లక్షలు చెల్లించినప్పుడు నా పేరుపైనే రశీదు ఉండాలి కదా? దీనిపై నాకు స్పష్టత ఇవ్వగలరు.

- మల్లేశ్

సతీష్ సరాఫ్,
చార్టర్డ్ అకౌంటెంట్

పన్నుల విధానాలు రెండు రకాలు. ఒకటి ప్రత్యక్ష పన్నులు రెండోది పరోక్ష పన్నులు. ప్రత్యక్ష పన్నుల విధానంలో.. ఎవరైతే పన్ను చెల్లించాల్సి ఉంటుందో ఆతనే పన్ను కట్టాలి. అది కూడా ఆతని పేరుపైనే చెల్లించాలి. పరోక్ష పన్నుల విధానంలో సరఫరాదారు లేదా విక్రయదారు మీ నుంచి పన్నులు వసూలు చేసి.. ఆ మొత్తాన్ని మీ తరఫున ఆయన పేరుపై కడతారు. జీఎస్‌టీ అనేది పరోక్ష పన్నుల విధానం. అందుకే ఐదులో ప్రభుత్వానికి పన్నులు చెల్లించినప్పుడు వాటికి సంబంధించి రిటర్న్‌లు లేదా చలానాలు లేదా రశీదులు సరఫరాదారు పేరుపైనే ఉంటాయి. జీఎస్‌టీలోని పన్ను రశీదు నిబంధనల ప్రకారం.. ప్రతి విక్రయదారు లేదా సరఫరాదారు తాము అమ్మిన లేదా అందించిన వస్తువులు లేదా సేవల విలువ రూ.200 కంటే మించితే కొనుగోలుదారుకు తప్పకుండా రశీదు ఇవ్వాల్సి ఉంటుంది. మీ విషయానికొస్తే నిర్మాణదారు మీరు చెల్లించిన రూ.5.40 లక్షలకు పన్ను రశీదు ఇవ్వాలి. ఈ విషయమై ఆయనను అడగండి.

నిర్మాణదారుకు పీఎంఏవై అనుమతులుంటేనే 8%

? 2017 జులైలో నేను ఒక ఫ్లాటు తీసుకున్నాను. ఇందుకుగాను రూ.41 లక్షలు బ్యాంకు రుణం తీసుకున్నాను. ప్రధానమంత్రి అవాస్ యోజన పథకం (పీఎంఏవై) కింద 2019 జనవరిలో రాయితీ డబ్బులు నా రుణ ఖాతాకు జమ అయ్యాయి. అయితే ఈ పథకం వర్తించే ఫ్లాట్లకు జీఎస్‌టీ 8 శాతం కాగా.. నిర్మాణదారు 12 శాతం అడుగుతున్నారు. ఇది ఎంత వరకు సబబు.

- కోటే సోమన్న

జీఎస్‌టీ చట్టంలోని నిబంధనల ప్రకారం.. పీఎంఏవై కింద నిర్మాణదారుకు అనుమతులు పొంది ఉంటే 8% జీఎస్‌టీ వర్తిస్తుంది. లేదంటే 12% జీఎస్‌టీ రేటు చెల్లించాలి. మరి మీ నిర్మాణదారు పీఎంఏవై కింద అనుమతులు పొందారో లేదో మీరు తెలుసుకోండి. ఒకవేళ అనుమతులు పొంది నట్లయితే 8 శాతం జీఎస్‌టీ కట్టాలి. అయితే బ్యాంకుల నిబంధనల ప్రకారం పీఎంఏవై కింద మీరు పొందిన రుణానికి, జీఎస్‌టీకి సంబంధం లేదు.

? నేను స్థిరాస్తి వ్యాపార ఏజెంటుగా పర్మ్ చేస్తున్నాను. నాకు వచ్చే కమిషన్ ఎంత పరిమితి దాటితే జీఎస్‌టీ కట్టాల్సి ఉంటుంది. కొందరేమో రూ.20 లక్షలు అంటున్నారు. మరికొందరేమో రూ.40 లక్షలని చెబుతున్నారు. వీటిల్లో ఏది నిజమో తెలియజేయగలరు?

- రమేశ్

స్థిరాస్తి వ్యాపార ఏజెంటు కార్యకలాపాలు జీఎస్‌టీ చట్టంలోని సేవల పరిధిలోకి వస్తాయి. సేవల విషయానికొస్తే ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో వార్షిక టర్నోవరు రూ.20 లక్షలు దాటితే జీఎస్‌టీ రిజిస్ట్రేషన్ తీసుకోవాల్సి ఉంటుంది. అదేవిధంగా మీ కమిషన్ రూ.20 లక్షలు మించితే జీఎస్‌టీ రిజిస్ట్రేషన్ తీసుకోవాలి. అప్పుడు వినియోగదారుల నుంచి జీఎస్‌టీ వసూలు చేయొచ్చు. అనంతరం ఆ వసూలు చేసిన జీఎస్‌టీని ప్రభుత్వానికి మీరు తిరిగి చెల్లించాలి. వస్తువుల విషయానికొస్తే ఆంధ్రప్రదేశ్‌లో వార్షిక టర్నోవరు పరిమితి రూ.40 లక్షలు కాగా.. తెలంగాణలో రూ.20 లక్షలు.

? నేను టింబర్ వ్యాపారాన్ని నిర్వహిస్తున్నాను. జీఎస్‌టీ కూడా చెల్లిస్తున్నాను. అయితే నేను నా వ్యాపారాన్ని మూసివేసి.. మిగిలిన నిల్వలను మా ఇంట్లో ఫర్నిచర్ తయారీకి ఉపయోగించాలని అనుకుంటున్నాను. నేను నా సొంత ప్రయోజనాలకు వాడుకున్నా కూడా జీఎస్‌టీ కట్టాల్సి ఉంటుందా?

- కె.ఫణి కుమార్

జీఎస్‌టీ చట్టంలోని నిబంధనల ప్రకారం.. వ్యాపార నిమిత్తం కొనుగోలు చేసిన వస్తువులను తిరిగి వ్యక్తిగత ప్రయోజనాలకు ఉపయోగించినప్పుడు మీరు వాటిపై పొందిన ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్‌ను తిరిగి ఇచ్చేయాలి. అంటే.. ఏదైతే వ్యక్తిగత ప్రయోజనాల కోసం ఉపయోగించిన వస్తువుల విలువకు సంబంధించి ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్‌ను తిరిగి ప్రభుత్వానికి ఇచ్చేయాల్సి ఉంటుంది.

? 2019 ఏప్రిల్ 20 కాంపోజిషన్ పథకం నుంచి జీఎస్‌టీ రెగ్యులర్ విధానానికి మారాను. ఆ నెలకు సంబంధించి 3బీ రిటర్న్‌ను దాఖలు చేయాలని అనుకుంటున్నాను. అయితే అంతకంటే ముందు అప్పటివరకు నా వద్ద ఉన్న నిల్వలను ఐటీసీగా క్లెయిమ్ చేసుకునేందుకు ఐటీసీ-01 పారాన్ని నింపాలని ప్రయత్నించినా. . ఆ వివరాలను జీఎస్‌టీ పోర్టల్ స్వీకరించడం లేదు. ఐటీసీ-01 పారం సమర్పణకు సమయం ముగిసింది అని అది చూపిస్తోంది. ఐటీసీ-01 పారం సమర్పణకు ఎందుకు ఆలస్యమైంది? ఆ వివరాలు వెల్లడిస్తే ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్‌ను క్లెయిమ్ చేసుకునే అవకాశం ఉంటుందా? లేదంటే ఇంకా ఏమైనా మార్గాలు ఉన్నాయా? సలహా ఇవ్వగలరు?

- నాగరాజు

2109 ఏప్రిల్ 1 నుంచి కాంపోజిషన్ నుంచి రెగ్యులర్ డీలర్‌గా మారేందుకు ఏప్రిల్ 20న మీరు దరఖాస్తు పెట్టుకున్నారు. ఎందుకంటే సీజీఎస్‌టీ చట్టంలో మీరు ఆర్థిక సంవత్సరం మధ్యలో మారేందుకు వీలుండదు. సెక్షన్ 18, సీజీఎస్‌టీ నిబంధనల్లోని 40వ నియమం ప్రకారం 2019 ఏప్రిల్ 1 నాటికి ఉన్న సరకు నిల్వలపై ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్‌ను క్లెయిమ్ చేసుకునేందుకు ఆ తేదీ నుంచి 30 రోజుల్లోగా అంటే ఏప్రిల్ 30 లోపు ఐటీసీ-01 పారంను సంప్రదించాలి. అందుకే ఐటీసీ-01 పారం సమర్పణకు సమయం మించిపోయిందని పోర్టల్‌లో చూపిస్తోంది. ఇలాంటి పరిస్థితిలో సీజీఎస్‌టీ నిబంధనల్లోని 40వ నియమం ప్రకారం తేదీ గడువును పొడిగించే అధికారం కమిషనర్ చేతిలో మాత్రమే ఉంది. అందుకే ఆయనను సంప్రదించండి.

? గుంటూరులో స్మూటర్ పార్కింగ్ కోసం రైల్వే కాంట్రాక్టరుకు నెలకు రూ.450 చెల్లిస్తున్నాం. అయితే పార్కింగ్ రశీదులో జీఎస్‌టీ సంఖ్య ముద్రించలేదు. ఈ విషయమై మేం ఎవరికి ఫిర్యాదు చేయాలి. కేంద్ర, రాష్ట్రాల జీఎస్‌టీ అధికారుల కార్యాలయాల చిరునామాలు తెలియజేయగలరు.

- హనుమంతరావు దార్ల

ప్రస్తుతం ఇంటర్నెట్ అందుబాటులోకి వచ్చాక దాదాపు ఏ సమాచారమైనా వెంటనే సులభంగా తెలుసుకునే వీలుంది. అయినప్పటికీ మీరు అడిగినందున మీ సమీపంలోని జీఎస్‌టీ అధికారుల కార్యాలయాల వివరాలు చెబుతాను. గుంటూరులో రాష్ట్ర జీఎస్‌టీ కార్యాలయ సముదాయం జిన్నా టవర్ సెంటర్ సమీపంలో ఉంది. కేంద్ర జీఎస్‌టీ కార్యాలయ సముదాయం కె.వి.తోట వద్ద సెంట్రల్ రెవెన్యూ బిల్డింగ్‌లో ఉంది.

? 2018 అక్టోబరులో హైదరాబాద్‌లో ఓ ఫ్లాటును బుక్ చేసుకున్నాను. ఆ సమయంలో నిర్మాణదారుతో లీగల్ అగ్రిమెంట్ కుదుర్చుకున్నాం. ఆ అగ్రిమెంట్ ప్రకారం.. ఫ్లాటు ధర రూ.35 లక్షలు. 2019 ఫిబ్రవరిలో ఫ్లాటును రిజిస్ట్రేషన్ పూర్తయ్యింది. బ్యాంకు రుణం కింద రూ. 31 లక్షలు తీసుకున్నాను. ఫ్లాటు మొత్తం ధరపై (రూ.35 లక్షలు) 12 శాతం జీఎస్‌టీ చెల్లించమని నిర్మాణదారు అడుగుతున్నారు. ఫ్లాటు ఇంకా నిర్మాణదశలోనే ఉంది. స్వాధీన క్రమీకరణ పత్రం ఇంకా రాలేదు. 2019 సంవత్సరులో రావొచ్చు. ఇప్పుడు నేను జీఎస్‌టీ చెల్లించాల్సి ఉంటుందా? ఒకవేళ చెల్లించాల్సి ఉంటే ఎంత కట్టాలి?

- పి.సి.ఎం.రావు, హైదరాబాద్

మీరు నిర్మాణదారుకు ఫ్లాటు ధరపై 12 శాతం జీఎస్‌టీ చెల్లించాల్సి ఉంటుంది. అగ్రిమెంటులో పొందుపరిచిన షరతులల్లో జీఎస్‌టీ చెల్లింపుపై ఎలాంటి నియమ నిబంధనలు ఉండవు. అందువల్ల ఈ విషయాన్ని మీరు నిర్మాణదారుతో చర్చించి జీఎస్‌టీ చెల్లింపుపై ఓ అవగాహనకు రండి. లేకుంటే సమస్య పరిష్కారానికి న్యాయవాదిని సంప్రదించండి.

మీ సందేహాలు పంపండి
జీఎస్‌టీకి సంబంధించి మీ సందేహాలు మాకు పంపించండి.. మీ సందేహాలు ఎలాంటివైనా సరే అవి కుప్పలుగాను, సరళంగాను ఉండాలి.. మా చిరునామా
eenadubusinessdesk@gmail.com; businessdesk@eenadu.net

Eenadu

venkey

ప్రపంచకప్‌లో ఈనాడు

న్యూజిలాండ్ × పాకిస్థాన్

మధ్యాహ్నం 3 నుంచి స్టార్ స్పోర్ట్స్‌లో

బర్మింగ్‌హామ్: ప్రపంచకప్‌లో మరో ఆసక్తికర పోరు. పాయింట్ల పట్టికలో రెండో స్థానంలో ఉన్న న్యూజిలాండ్‌తో పాకిస్థాన్ అమీతుమీ తేల్చుకోనుంది. ఐదు విజయాలు.. ఒక రద్దుతో 11 పాయింట్లు సాధించిన కివీస్ మరొక్క మ్యాచ్ గెలిస్తే సెమీస్ చేరుతుంది. 2 విజయాలు.. 3 ఓటములు.. ఒక రద్దుతో 5 పాయింట్లకే పరిమితమై ఏడో స్థానంలో ఉన్న పాక్‌ది దాదాపు పరిస్థితి. కివీస్‌తో మ్యాచ్‌లో ఓడితే ఆ జట్టు ప్రపంచకప్ అవకాశాలు సంక్లిష్టమవుతాయి.

8 ప్రపంచకప్‌లో పాక్, కివీస్ తలపడిన మ్యాచ్‌లు. పాక్ ఆరింట్లో నెగ్గగా.. కివీస్ రెండింట్లో గెలిచింది

106 పాకిస్థాన్, న్యూజిలాండ్ ఆడిన వన్డేలు. పాక్ 54 గెలవగా.. కివీస్ 48 నెగ్గింది. ఒక పోరు టై అవగా.. 3 మ్యాచ్‌లు రద్దయ్యాయి

ఆసీస్ ఎలా వెళ్లిందంటే..

ఆస్ట్రేలియా ఈ ప్రపంచకప్‌లో సెమీస్ బెర్తు సొంతం చేసుకున్న తొలి జట్టయింది. దాని పాయింట్లు 12. అయితే ఇంకో నాలుగు జట్లు 12 పాయింట్లు సాధించేందుకు వీలున్నప్పటికీ ఆసీస్‌కు సెమీస్ బెర్తు ఖాయం కావడం ఆశ్చర్యం కలిగించొచ్చు. ప్రస్తుతం టాప్-4లో ఉన్న జట్లు కాకుండా 12 పాయింట్లు సాధించడానికి అవకాశమున్నది శ్రీలంకకే. ఆసీస్ మిగతా రెండు మ్యాచ్‌లూ ఓడి 12 పాయింట్ల వద్దే ఆగినా.. అప్పుడు రెండు జట్లలో ఎక్కువ విజయాలు (6) సాధించిన ఆసీస్‌ను ముందంజ వేస్తుంది. రెండు మ్యాచ్‌ల రద్దుతో లంకకు 2 పాయింట్లు వచ్చాయి కాబట్టి 12 పాయింట్లు సాధించినా ఆ జట్టు వెనుకే ఉంటుంది.

పాయింట్ల పట్టిక

జట్టు	మ్యా	గె	ఓ	టై/ర	పా	నె.రేటి
ఆస్ట్రేలియా	7	6	1	0	12	+0.906
న్యూజిలాండ్	6	5	0	1	11	+1.306
భారత్	5	4	0	1	9	+0.809
ఇంగ్లాండ్	7	4	3	0	8	+1.051
బంగ్లాదేశ్	7	3	3	1	7	−0.133
శ్రీలంక	6	2	2	2	6	−1.119
పాకిస్థాన్	6	2	3	1	5	−1.265
వెస్టిండీస్	6	1	4	1	3	+0.190
దక్షిణాఫ్రికా	7	1	5	1	3	−0.324
అఫ్గానిస్థాన్	7	0	7	0	0	−1.634

మ్యా: మ్యాచ్‌లు, గె: గెలిచినవి, ఓ: పాయింట్లు, నె: నెట్ రన్‌రేట్

ఛాంపియన్

కంగారూలే ముందు

- సెమీఫైనల్లో ఆస్ట్రేలియా
- ఓటమితో చిక్కుల్లో ఇంగ్లాండ్
- మెరిసిన ఫించ్, బెరెన్‌డార్ఫ్, స్టార్క్

ఇంగ్లాండ్ ఫేవరెట్.. ఇంగ్లాండ్ భీకరం..

ఇంగ్లాండ్‌కు తిరుగులేదు, కప్పు రేసులో అదే ముందు!

ప్రపంచకప్ ఆరంభానికి ముందు, ఆరంభం తర్వాత ఆ జట్టుపై ఎన్ని భారీ అంచనాలో! కానీ ఆ అంచనాలు తలకిందులవుతున్నాయి. ఈ నంబర్‌వన్ జట్టు ఇప్పుడు లీగ్ దశలోనే ప్రపంచకప్ నుంచి నిష్క్రమించే ప్రమాదంలో పడింది. ఆల్‌రౌండ్ ఆధిపత్యాన్ని ప్రదర్శించిన ఆస్ట్రేలియా.. 2019 ప్రపంచకప్ సెమీఫైనల్లో అడుగుపెట్టిన తొలి జట్టుగా అవతరించింది.

పేరు గొప్ప బ్యాటింగ్ లైనప్ చతికిలపడడంతో ఇంగ్లాండ్ వరుసగా రెండో పరాజయాన్ని చూసింది. ఫించ్ సూపర్ బ్యాటింగ్‌కు బెరెన్‌డార్ఫ్, స్టార్క్ అద్భుత బౌలింగ్‌లో తోడైన వేళ ఆస్ట్రేలియా.. ఆతిథ్య జట్టును చిత్తుగా ఓడించింది. కంగారూ జట్టు ఆరో విజయంతో తుది నాలుగులో స్థానాన్ని ఖాయం చేసుకోగా.. మూడో పరాజయంతో నాకౌట్ అవకాశాలను ఇంగ్లాండ్ కలికితరం చేసుకుంది.

లండన్

ఊహించినదాని కంటే త్వరగానే ఓ సెమీఫైనలిస్టు ఖరారైంది. ఐదుసార్లు ఛాంపియన్ ఆస్ట్రేలియా ప్రపంచకప్ సెమీస్‌లోకి దూసుకెళ్లింది. మంగళవారం జరిగిన మ్యాచ్‌లో ఆసీస్ 64 పరుగుల తేడాతో ఇంగ్లాండ్‌పై ఘనవిజయం సాధించింది. కెప్టెన్ ఆరోన్ ఫించ్ (100; 116 బంతుల్లో 11×4, 2×6) సెంచరీ కొట్టడంతో మొదట ఆస్ట్రేలియా 7 వికెట్లకు 285 పరుగులు సాధించింది. వార్నర్ (53; 61 బంతుల్లో 6×4) రాణించాడు. లక్ష్యఛేదనలో పేస్ బౌలర్లు బెరెన్‌డార్ఫ్ (5/44), స్టార్క్ (4/43) రాణించి ఇంగ్లాండ్ 44.4 ఓవర్లలో 221 పరుగులకే ఆలౌటైంది. స్టోక్స్ (89; 115 బంతుల్లో 8×4, 2×6) మరోసారి పోరాడినా ఫలితం లేకపోయింది. ఫించ్‌కు 'మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్' లభించింది.

ఇంగ్లాండ్ దాసోహం: పిచ్ బ్యాటింగ్‌కు అంత తేలిగ్గా ఏమీ లేకపోయినా.. బలమైన లైనప్ ఉన్న ఇంగ్లాండ్‌కు 286 మరీ పెద్ద లక్ష్య మేమీ కాదు. కానీ ఎదమచేతి వాటం పేసర్లు బెరెన్‌డార్ఫ్, స్టార్క్‌లు ఆ జట్టును బెంబేలెత్తించారు. వీళ్ల దాటికి ఇంగ్లాండ్ 26 పరుగులకే మూడు వికెట్లు చేజార్చుకుంది. ఆసీస్ బౌలింగ్ దాడిని ఆరంభించిన బెరెన్‌డార్ఫ్.. ఇంగ్లాండ్ పరుగుల ఖాతా తెరవకుండానే, వికెట్ ఖాతా తెరిచాడు. రెండో బంతికే ఓ కళ్లు చెదిరే ఇన్‌స్వింగర్‌తో విన్స్ (0)ను బౌల్డ్ చేశాడు. నాలుగో ఓవర్లో స్టార్క్.. ఇన్‌స్వింగర్‌తో రూట్ (8)ను వికెట్ ముందు దొరకుచ్చుకున్నాడు. తన తర్వాతి ఓవర్లో మోర్గాన్ (4)నూ వెనక్కి పంపాడు. కానీపు నిలిచిన బెయిర్‌స్టో (27)ను 14వ ఓవర్లో బెరెన్‌డార్ఫ్ బౌట్ చేశాడు. 56కే నాలుగు వికెట్లు కోల్పోయిన ఇంగ్లాండ్ పీకలోతు కష్టాల్లో కూరుకుపోయింది. అయితే పోరాటపటిమను ప్రదర్శించిన స్టోక్స్.. బట్లర్ (25)తో కలిసి జట్టు కుప్పకూలకుండా అడ్డుకున్నాడు. అతడితో 71 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పాడు. 28వ ఓవర్లో బట్లర్ బౌటైనా, స్టోక్స్.. వోక్స్ (26)తో మరో విలువైన భాగస్వామ్యాన్ని (53) నెలకొల్పాడు. 37వ ఓవర్లో 177/5తో ఉన్న ఇంగ్లాండ్‌లో ఆశలు రేగాయి. కానీ ఓ కళ్లు చెదిరే యార్కర్‌తో స్టార్క్... స్టోక్స్‌ను బౌల్డ్ చేయడంతో ఆశలకు తెరపడినట్లయింది. ఆ తర్వాత బెరెన్‌డార్ఫ్ విజృంభించడంతో పతనం వేగంగా సాగింది. రషీద్ (25) మెరుపులు మెరిపించినా లాభం లేకపోయింది.

మెరిసిన ఫించ్: ఆస్ట్రేలియా ఇన్నింగ్స్‌లో కెప్టెన్ ఫించ్ ఆటే హైలైట్. సూపర్ ఫామ్‌లో ఉన్న అతడు టోర్నీలో రెండో శతకంతో ఆ జట్టు మెరుగైన స్కోరు సాధించడంలో కీలక పాత్ర పోషించాడు. బ్యాటింగ్‌కు కష్టంగా ఉన్న పిచ్‌పై బలమైన ఆరంభం లభించిన ఆసీస్ ఇంకా ఎక్కువ స్కోరే చేయాల్సింది. కానీ ఆద్యంతంగా పుంజుకున్న ఇంగ్లాండ్ బౌలర్లు ఆ జట్టుకు కళ్లెం వేశారు. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన ఆసీస్‌కు ఫించ్, వార్నర్ బలమైన పునాది వేశారు. 15 పరుగుల వద్ద విన్స్ ఓ క్లిష్టమైన క్యాచ్ పట్టలేకపోవడంతో బతికిపోయిన ఫించ్.. అవకాశాన్ని పూర్తిగా ఉపయోగించుకున్నాడు. 29వ ఓవర్లో వార్నర్ ఔటయ్యేటప్పటికి స్కోరు 123. ఫించ్ ఆ తర్వాత మరో ఉపయుక్తమైన భాగస్వామ్యాన్ని నెలకొల్పాడు. ఖవాజా (23)తో రెండో వికెట్‌కు 50 పరుగులు జోడించిన అతడు.. 115 బంతుల్లో శతకం పూర్తి చేసుకున్నాడు. 36వ ఓవర్లో ఆస్ట్రేలియా 185/2తో బలమైన స్థితిలో నిలిచింది. మూడొందలు దాటేలా కనిపించింది. కానీ ఫించ్ ఔట్ కావడంతో ఇన్నింగ్స్ గతి తప్పింది. సెంచరీ పూర్తవగానే ఫించ్‌ను ఆర్చర్ ఔట్ చేశాడు. ఆ తర్వాత ఇంగ్లాండ్ పట్టుబిగించింది. మరో మెరుగైన భాగస్వామ్యాన్ని నమోదు కానివ్వలేదు. మ్యాక్స్‌వెల్ (12)ను వుడ్ త్వరగా వెనక్కి పంపగా.. స్మిత్‌తో సమన్వయ లోపంతో స్టాయినిస్ (8) రనౌటయ్యాడు. చక్కగా బ్యాటింగ్ చేస్తున్న స్మిత్ (38; 34 బంతుల్లో 5×4)ను వోక్స్ బౌట్ చేశాడు. ఆఖర్లో కేరీ (38 నాటౌట్; 27 బంతుల్లో 5×4) మెరవడంతో ఆసీస్ 285 చేయగలిగింది. ఆఖరి 15 ఓవర్లలో ఐదు వికెట్లు చేజార్చుకుని 98 పరుగులే చేసింది ఆసీస్.

ఆస్ట్రేలియా ఇన్నింగ్స్: ఫించ్ (సి) వోక్స్ (బి) ఆర్చర్ 100; వార్నర్ (సి) రూట్ (బి) మొయిన్ అలీ 53; ఖవాజా (బి) స్టోక్స్ 23; స్మిత్ (సి) ఆర్చర్ (బి) వోక్స్ 38; మాక్స్‌వెల్ (సి) బట్లర్ (బి) వుడ్ 12; స్టాయినిస్ రనౌట్ 8; కేరీ నాటౌట్ 38; కమిన్స్ (సి) బట్లర్ (బి) వోక్స్ 1; స్టార్క్ నాటౌట్ 4; ఎక్స్ (బ్రాలు 8 **మొత్తం:** (50 ఓవర్లలో 7 వికెట్లకు) **285; వికెట్ల పతనం:** 1-123, 2-173, 3-185, 4-213, 5-228, 6-250, 7-259; **బౌలింగ్:** వోక్స్ 10-0-46-2, ఆర్చర్ 9-0-56-1, వుడ్ 9-0-59-1; స్టోక్స్ 6-0-29-1, మొయిన్ అలీ 6-0-42-1, రషీద్ 10-0-49-0

ఇంగ్లాండ్ ఇన్నింగ్స్: విన్స్ (బి) బెరెన్‌డార్ఫ్ 0, బెయిర్‌స్టో (సి) కమిన్స్ (బి) బెరెన్‌డార్ఫ్ 27; రూట్ ఎల్బీ (బి) స్టార్క్ 8; మోర్గాన్ (సి) కమిన్స్ (బి) స్టార్క్ 4; స్టోక్స్ (బి) స్టార్క్ 89; బట్లర్ (సి) ఖవాజా (బి) స్టాయినిస్ 25; వోక్స్ (సి) ఫించ్ (బి) బెరెన్‌డార్ఫ్ 26; మొయిన్ అలీ (సి) కేరీ (బి) బెరెన్‌డార్ఫ్ 6; రషీద్ (సి) స్టాయినిస్ (బి) స్టార్క్ 25; ఆర్చర్ (సి) వార్నర్ (బి) బెరెన్‌డార్ఫ్ 1; వుడ్ నాటౌట్ 1, ఎక్స్‌ట్రాలు 9 **మొత్తం:** (44.4 ఓవర్లలో ఆలౌట్) **221; వికెట్ల పతనం:** 1-0, 2-15, 3-26, 4-53, 5-124, 6-177, 7-189, 8-202, 9-211; **బౌలింగ్:** బెరెన్‌డార్ఫ్ 10-0-44-5; స్టార్క్ 8.4-1-43-4; కమిన్స్ 8-1-41-0, లైయన్ 9-0-43-0; స్టాయినిస్ 7-0-29-1; మ్యాక్స్‌వెల్ 2-0-15-0

996 ఈ ప్రపంచకప్‌లో ఆస్ట్రేలియా ఓపెనర్లు వార్నర్, ఫించ్ కలిపి చేసిన పరుగులు. ఆ జట్టు మొత్తం 1999 పరుగులు సాధిస్తే.. అందులో దాదాపు 50 శాతం వీళ్లిద్దరే చేశారు.

ఏదో అనుకుంటే..

ప్రపంచకప్ మొదలవుతుండగా అత్యధికులు ఫేవరెట్‌గా పేర్కొన్న జట్టు ఇంగ్లాండ్. రెండేళ్లుగా ఆ జట్టు మామూలు ఫామ్‌లో లేదు. అందులోనూ సొంతగడ్డపై ప్రపంచకప్ జరుగుతుండటంతో ఇంగ్లాండ్‌కు తిరుగుండదనే అంతా అనుకున్నారు. కప్పు ఇంగ్లిష్ జట్టుదే అని చాలామంది తీర్మానించారు. ఇక డిఫెండింగ్ ఛాంపియన్ ఆస్ట్రేలియా మీద కొన్ని నెలల ముందు వరకు అసలు అంచనాలే లేవు. గత ఏడాది ఆ జట్టు ఎంత దుర్భర స్థితిలో ఉందో అందరికీ తెలుసు. ఆ జట్టు సెమీస్ చేరడం కూడా కష్టమే అన్నారు. కానీ ఇప్పుడు అంచనాలకు పూర్తి భిన్నమైన పరిస్థితి. ఈ ప్రపంచకప్‌లో సెమీస్ బెర్తు ఖాయం చేసుకున్న తొలి జట్టు అయింది. ఏడు మ్యాచ్‌ల్లో భారత్‌పై మినహా అన్నీ నెగ్గింది. టీమ్‌ఇండియాకూ పోటీ ఇచ్చింది. ఇక ఇంగ్లాండ్ ఇప్పటికైతే అంచనాల్ని అందుకోవడంలో విఫలమైంది. ఆ జట్టు సెమీస్ అవకాశాలే ప్రమాదంలో పడ్డాయి. ఇంగ్లాండ్ లీగ్ దశలోనే నిష్క్రమిస్తే ఆశ్చర్యపోవాల్సిన పని లేదు. 7 మ్యాచ్‌లాడిన ఇంగ్లాండ్ గెలిచింది నాలుగు మ్యాచ్‌లు. తన కంటే బలహీనమైన దక్షిణాఫ్రికా, వెస్టిండీస్, బంగ్లాదేశ్, అఫ్గానిస్థాన్‌ల మీదే ఇంగ్లాండ్ గెలిచింది. ఆస్ట్రేలియా ముందు నిలవలేకపోయింది. పాకిస్థాన్, శ్రీలంకల చేతుల్లో కంగుతింది. ఇప్పటిదాకా టోర్నీలో అపజయమే ఎరుగని భారత్, న్యూజిలాండ్‌లను ఎదుర్కోబోతున్న ఇంగ్లాండ్.. రెండింటినీ నెగ్గితే తప్ప సెమీస్ చేరడం కష్టం. పరిస్థితులు అనుకూలిస్తే శ్రీలంకతో బంగ్లాదేశో ఆ జట్టును వెనక్కి నెట్టి సెమీస్ బెర్తు సొంతం చేసుకున్నా చేసుకోవచ్చు.

ఆరంభం అదిరిపోలా..!

ఈనాడు క్రీడావిభాగం

ప్రస్తుత ప్రపంచకప్‌లో అత్యధిక పరుగులు చేసిన బ్యాట్స్‌మన్ ఒక ఓపెనర్. అత్యధిక వ్యక్తిగత స్కోరు సాధించిన ఆటగాడూ ఓపెనరే! అత్యధిక సెంచరీలు సాధించిన ఆటగాడు సైతం ఓపెనరే! ఈ మెగా టోర్నీలో ఆరంభ వీరుల ఆధిపత్యం ఎలా సాగుతోందో చెప్పడానికి ఇవి కొన్ని ఉదాహరణలు! ఓపెనర్లు సత్తా చాటుతున్న జట్లు వరుస విజయాలతో దూసుకెళ్తున్నాయి. ఓపెనర్లు విఫలమవుతున్న జట్లు రేసులో వెనుకబడుతున్నాయి. అందుకే దీన్ని ఓపెనర్ల ప్రపంచకప్‌గా పేర్కొంటున్నారు విశ్లేషకులు!

మంగళవారం టోర్నీలో ఆరో విజయంతో దాదాపుగా సెమీస్‌లో అడుగుపెట్టింది ఆస్ట్రేలియా. ఆ జట్టు ఏడు మ్యాచ్‌ల్లో ఆరు నెగ్గింది. ఈ విజయాలన్నింట్లో ఓపెనర్ పాత్ర కీలకం. ప్రస్తుతం ప్రపంచకప్ టాప్‌స్కోరర్ల జాబితాలో తొలి రెండు స్థానాలు ఆస్ట్రేలియా ఓపెనర్లవే కావడం విశేషం. వార్నర్ 7 మ్యాచ్‌ల్లో ఏకంగా 500 పరుగులు చేశాడు. ఆతడి సగటు 83.33. వార్నర్ 2 సెంచరీలతో పాటు మూడు అర్ధసెంచరీలు బాదడం విశేషం. ఫించ్ గణాంకాలు కూడా అతడికి దీటుగా ఉన్నాయి. అతను 7 మ్యాచ్‌ల్లో 70.85 సగటుతో 496 పరుగులు చేశాడు. ఫించ్ సైతం 2 శతకాలు, 3 అర్ధశతకాలు సాధించడం విశేషం. వీళ్లిద్దరూ 3 శతక భాగస్వామ్యాలు నమోదు చేశారు. వార్నర్ మరో సెంచరీ భాగస్వామ్యంలోనూ పాలుపంచుకున్నాడు. ఆస్ట్రేలియా జట్టు పరుగుల్లో దాదాపు 50 శాతం ఓపెనర్లే సాధించడం విశేషం.

- ఓపెనర్ల జోరు చూపిస్తున్న మరో జట్టు టీమ్‌ఇండియా. పెద్ద జట్టు దక్షిణాఫ్రికా, ఆస్ట్రేలియా, పాకిస్థాన్‌లపై సులువుగా గెలిచిన టీమ్‌ఇండియా.. పసికూన అఫ్గానిస్థాన్‌పై చెమటోడ్చి నెగ్గింది. ముందు మూడు మ్యాచ్‌ల్లో ఓపెనర్ ఆధిపత్యం సాగింది. దక్షిణాఫ్రికా, పాక్‌లపై రోహిత్ శతకాలు సాధిస్తే.. ఆస్ట్రేలియాపై ధావన్ సెంచరీ చేశాడు. అఫ్గాన్‌పై ఓపెనర్లు విఫలమవడంతో భారత్ పెద్ద స్కోరు సాధించలేకపోయింది. ప్రస్తుత టోర్నీలోనే కాదు.. కొన్నేళ్లుగా టీమ్‌ఇండియాకు ఓపెనర్లే బలంగా నిలుస్తున్నారు. గాయపడ్డ ధావన్ స్థానంలో ఓపెనింగ్‌లో వస్తున్న రాహుల్ కూడా పర్యాలేదనిపిస్తున్నాడు. రోహిత్ 4 ఇన్నింగ్స్‌ల్లో 106.66 సగటుతో 320 పరుగులు సాధించి భారత జట్టులో టాప్‌స్కోరర్‌గా కొనసాగుతున్నాడు. టోర్నీ అత్యధిక పరుగుల జాబితాలో అతడిది ఏడో స్థానం.

- ఇంగ్లాండ్ ఓపెనర్లు జేసన్ రాయ్, బెయిర్ స్టో సైతం టోర్నీ ఆరంభంలో చక్కటి ప్రదర్శనతో జట్టును ముందంజలో నిలిపారు. రాయ్ 4 మ్యాచ్‌ల్లో ఓ సెంచరీ సహా 215 పరుగులు చేశాడు. అతడి భాగస్వామ్యంలో బెయిర్‌స్టో కూడా రాణించాడు. అయితే రాయ్ గాయపడ్డాక ఇంగ్లాండ్ గాడి తప్పింది. బెయిర్‌స్టో గత రెండు మ్యాచ్‌ల్లో విఫలమయ్యాడు. అంతకుముందు వరుసగా మూడు ఇన్నింగ్స్‌ల్లో అతను 51, 45, 90 పరుగులు చేశాడు.

- టాప్-4లో ఉన్న జట్లలో న్యూజిలాండ్ ఓపెనర్లు మాత్రమే అంచనాలకు తగ్గట్టు రాణించలేకపోతున్నారు. గప్‌టిల్, మన్రో ఆశించిన స్థాయిలో ఆడట్లేదు. అయితే కెప్టెన్ విలియమ్సన్ అద్భుత ప్రదర్శనతో ఓపెనింగ్ వైపల్యాన్ని కప్పిపుచ్చుతున్నాడు. దక్షిణాఫ్రికా జట్టులో ఒక ఓపెనర్ డికాక్ (7 మ్యాచ్‌ల్లో 238 పరుగులు) బాగానే ఆడాడు కానీ.. అతడి భాగస్వాములు రాణించలేదు. ఇక అంస్థంగా సెమీస్ రేసులోకి వచ్చిన శ్రీలంక జట్టులో ఓపెనర్ కరుణరత్నె (4 ఇన్నింగ్స్‌లో 60 సగటుతో 180 పరుగులు) టాప్ స్కోరరర్‌గా కొనసాగుతున్నాడు. బంగ్లాదేశ్ జట్టులో తమీమ్ ఇక్బాల్ (6 మ్యాచ్‌ల్లో 205) బాగానే ఆడుతున్నాడు. వెస్టిండీస్, పాకిస్థాన్ జట్టు పట్టికలో దిగువన ఉండటానికి ఓపెనర్ల వైఫల్యం ఒక కారణమే.

18 ఈ ప్రపంచకప్‌లో నమోదైన మొత్తం శతకాలు. అందులో ఓపెనర్లే 8 సాధించారు.

27 ఈ ప్రపంచకప్‌లో నమోదైన శతక భాగస్వామ్యాలు. అందులో 15 ఓపెనర్ భాగస్వామ్యం ఉన్నవి.

166 టోర్నీలో అత్యధిక వ్యక్తిగత స్కోరు. ఆస్ట్రేలియా ఓపెనర్ వార్నర్ బంగ్లాదేశ్‌పై సాధించాడు.

500 వార్నర్ ఈ ప్రపంచకప్‌లో 7 మ్యాచ్‌ల్లో సాధించిన పరుగులు. అతనే టోర్నీ టాప్‌స్కోరర్.

ఛాంపియన్

అందరి కంటే అలస్యంగా ప్రపంచకప్ మొదలుపెట్టిన భారత్‌కు అసలు సవాల్. 18 రోజుల్లో రద్దయిన ఒక పోరుతో పాటు ఐదు మ్యాచ్‌లు ముగించిన కోహ్లీసేన.. 10 రోజుల్లో నాలుగు మ్యాచ్‌లు ఆడనుంది. చివరి 4 మ్యాచ్‌ల కోసం కాలంతో పరుగెత్తనుండటం టీమ్‌ఇండియాకు లాభమా? నష్టమా?

సవాల్ ఇప్పుడే..!

భారత్‌కు 10 రోజుల్లో 4 మ్యాచ్‌లు

ఈనాడు క్రీడావిభాగం

మే 30న ప్రపంచకప్ ప్రారంభమవగా.. ఈనెల 5న టీమ్‌ఇండియా తొలి మ్యాచ్ ఆడింది. అప్పటికే ఇంగ్లాండ్, దక్షిణాఫ్రికా, శ్రీలంక, ఆఫ్గానిస్తాన్ రెండేసి మ్యాచ్‌లాడగా.. భారత్‌తో పోరు దక్షిణాఫ్రికాకు మూడోది. మిగతా జట్లతో పోల్చుకుంటే వారం రోజుల తర్వాత ప్రపంచకప్ పోరాటం ప్రారంభించడం భారత్‌కు కలిసొచ్చిందంటూ స్వయంగా కోహ్లీనే అన్నాడు. ప్రత్యర్థుల బలాబలాలు.. పిచ్‌లు.. పరిస్థితులపై పూర్తి అవగాహనతో బరిలో దిగడం తమ విజయాలకు ఒక కారణమని తెలిపాడు. కావాలిన్నంత విశ్రాంతి తీసుకుని.. కొత్త ఉత్సాహంతో కదనరంగంలోకి దూకిన టీమ్‌ఇండియా వరుసగా దక్షిణాఫ్రికా, ఆస్ట్రేలియా, పాకిస్తాన్, ఆఫ్గానిస్తాన్‌లపై విజయాలు సాధించింది. న్యూజిలాండ్‌తో మ్యాచ్ వర్షార్పణమైంది. ముందు ఆడిన మ్యాచ్‌లు ఆడుకున్న భారత్.. రానున్న 10 రోజులు భారత్‌కు పరీక్షగా నిలవనున్నాయి. ఈనెల 27న మాంచెస్టర్‌లో వెస్టిండీస్‌తో.. 30న బర్మింగ్‌హామ్‌లో ఇంగ్లాండ్‌తో.. జులై 2న బర్మింగ్‌హామ్‌లో బంగ్లాదేశ్‌తో.. 6న లీడ్స్‌లో శ్రీలంకతో టీమ్‌ఇండియా తలపడనుంది. కేవలం రెండ్రోజుల వ్యవధిలో విండీస్, ఇంగ్లాండ్‌లతో మ్యాచ్‌లు ఆడనుంది.

అంతా ఫిట్టేనా..?: చివరి 4 మ్యాచ్‌లు భారత్ ఫిట్‌నెస్, శక్తిసామర్థ్యాలకు పరీక్షగా నిలవనున్నాయి. ఇప్పటికే ఆటగాళ్ల గాయాలు జట్టుకు ఆందోళన కలిగిస్తున్నాయి. ఆస్ట్రేలియాతో మ్యాచ్‌లో గాయపడిన ఓపెనర్ శిఖర్ ధావన్ ఏకంగా టోర్నీ నుంచే నిష్క్రమించాడు. ధావన్ స్థానంలో రాహుల్ ఓపెనర్‌గా వెళ్లడం.. నాలుగో స్థానంలో వచ్చిన విజయ్ శంకర్ అంచనాల్ని అందుకోకోపడం టీమ్‌ఇండియాను కంగారు పెడుతోంది. ప్రపంచకప్‌కు ముందు చర్చనీయాంశమైన 'నెంబర్.4' ఇప్పటికీ సమస్యగానే ఉంది. టోర్నీ ఆరంభం నుంచి శంకర్ ఫిట్‌నెస్ సమస్యలు ఎదుర్కొంటుండటం, అతడి ప్రదర్శన స్థాయికి తగ్గట్లు లేకోవడంపై విమర్శలు చెలరేగుతున్నాయి. బౌలింగ్ లోనూ పనికొస్తాడని భావించిన శంకర్‌కు ఆఫ్గాన్‌తో పోరులో ఒక్క ఓవర్ కూడా ఇవ్వలేదు. తర్వాతి మ్యాచ్‌కు శంకర్ తుది జట్టులో ఉంటాడో లేడో చెప్పలేని పరిస్థితి! అతను వద్దనుకుంటే దినేశ్ కార్తీక్ లేదా రిషభ్ పంత్‌ల్లో ఒకరిని నాలుగో స్థానంలో ఆడించొచ్చు.

ధావన్‌ను రాహుల్‌తో.. భువనేశ్వర్‌ను షమితో భర్తీ చేసిన టీమ్‌ఇండియా మరో ఆటగాడిని తప్పజంచే పరిస్థితిలో లేదు. ప్రధాన ఆటగాళ్లలో ఏ ఒక్కరు గాయపడినా వారి లోటును పూర్తి చేయడం చాలా కష్టం. ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్య బీపీఎల్ నుంచే చెన్ను నొప్పితో బాధపడుతున్నాడు. ప్రత్యేకమైన కసరత్తులు చేస్తూ.. మందులు వాడుతూ ప్రపంచకప్‌లో నెట్టుకొస్తున్నాడు. మ్యాచ్‌ల మధ్య ఖాళీ రోజుల్లో పాండ్య ఎక్కువగా జిమ్‌కే పరిమితమవుతున్నాడు. మిగతా ఆటగాళ్లు నెట్స్‌లో శ్రమిస్తుండగా.. పాండ్య వార్మప్ మాత్రమే చేస్తున్నాడు. వెంటవెంటనే మ్యాచ్‌లు ఆడడిస్తే ఎలాంటి ప్రభావం చూపతాయో ఇప్పుడే చెప్పలేం. ఇక కేదార్ జాదవ్ ఫిట్‌నెస్‌పై ఎప్పుడూ సందేహాలే. అతను తక్కువ రిదమంలో నాలుగు మ్యాచ్‌లు ఆడితే కష్టమే అన్న ఆందోళన ఉంది. ఆఫ్గాన్‌తో పోరు వరకు జాదవ్‌కు పూర్తిస్థాయిలో బ్యాటింగ్ చేసే అవకాశం రాలేదు. ఆ మ్యాచ్‌లో జాదవ్ బాధ్యతాయుతంగా ఆడినా.. విజెట్ మధ్య అతడి పరుగు విమర్శలకు తావిచ్చింది. 2 పరుగులు వచ్చే దగ్గర కూడా జాదవ్ సింగిల్‌కే పరిమితమయ్యాడు. గాయాల బెడద.. నాలుగో నంబర్ సమస్య నేపథ్యంలో తర్వాతి 4 మ్యాచ్‌ల్లో టీమ్‌ఇండియా వ్యూహం ఎలా ఉండబోతోంది? తుది జట్టులో కోహ్లి ఫిట్‌నెస్‌పై ఎలాంటి జాగ్రత్తలు తీసుకుంటోంది? నాకౌట్‌కు ఎలా సన్నద్ధమవుతోంది? అన్నవే ఇప్పుడు ప్రశ్నలు!

భువీనా.. షమీనా?

తొడ కండరాల గాయంతో ఆఫ్గాన్‌తో పోరుకు దూరమైన సేనర్ భువనేశ్వర్ కోలుకున్నాడు. మంగళవారం నెట్స్‌లో సాధన చేశాడు. చాలాసేపు బౌలింగ్ చేశాడు. గురువారం వెస్టిండీస్‌తో మ్యాచ్‌లో భువిని ఆడిస్తారా అన్నది ఆసక్తికరం. పాక్‌తో మ్యాచ్‌లో 2.4 ఓవర్లేసిన భువి గాయం కారణంగా మైదానాన్ని వీడాడు. ఆఫ్గాన్‌తో మ్యాచ్‌కు భువి స్థానంలో షమిని ఎంపిక చేశారు. అద్భుతమైన బౌలింగ్‌తో షమి (4/40) ఆదరగొట్టాడు. ఆఖరి ఓవర్లో హ్యాట్రిక్ తీసి టీమ్‌ఇండియాకు విజయాన్ని అందించాడు. ఐతే తొలి మ్యాచ్ నుంచి బుమ్రాకు జతగా భువినే భారత్ ఆడిస్తుంది. భువి సైతం అంచనాల్ని నిలబెట్టుకున్నాడు. ఆఫ్గాన్‌తో షమి ప్రదర్శన నేపథ్యంలో రెండో పేసర్‌గా ఎవరికి అవకాశం దక్కుతుందో చూడాలి.

ఒక్కరు నిష్క్రమించినా..

కప్పు గెలిస్తే లక్ష ఇచ్చారు

మాంచెస్టర్: 1983 ప్రపంచకప్ గెలిచిన భారత ఆటగాళ్లకు జ్క్రొళ్కరికి లక్ష రూపాయల నగదు బహుమతి అందజేశారని కృష్ణమాచారి శ్రీకాంత్ తెలిపాడు. 1983 జూన్ 25న భారత్ ప్రపంచప్ నెగ్గింది. కప్ గెలిచి 36 ఏళ్ల హర్షధ్వనుల సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ.. "అప్పుడు నాకు 23 ఏళ్లు.. నా భార్యకు 18 ఏళ్లు. ప్రపంచకప్‌కు 2 నెలల ముందే పెళ్లయింది. హనీమూన్‌కు అమెరికా వెళ్లామని అనుకున్నాం. లండన్ నుంచి న్యూయార్క్.. వెళ్లేందుకు విమానం టిక్కెట్లు కూడా బుక్ చేసుకున్నాం. ఉమాంచని విధంగా ప్రపంచకప్ గెలిచాం. 2011లో కప్ గెలిచిన టీమ్‌ఇండియాలో జ్క్రొళ్కరికి టీసీసీఐ రూ.2 కోట్లు అందజేసింది. అప్పట్లో లతా మంగేష్కర్‌తో సంగీత విభావరి నిర్వహించగా వచ్చిన ఆదాయంలో మాకు తలా రూ.1 లక్ష నగదు బహుమతి ఇచ్చారు. అప్పటిదాకా నాకు సొంత ఇల్లు లేదు. కారు కూడా లేదు. మోటార్ బైక్‌పై తిరిగేవాడిని" అని తెలిపాడు. మరోవైపు మంగళవారం లార్డ్స్‌లో ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్ మ్యాచ్‌కు వ్యాఖ్యాతలుగా వ్యవహరించిన దిగ్గజ ఆటగాళ్లు సునీల్ గావస్కర్, సచిన్ ప్రపంచకప్ విజయాన్ని గుర్తుచేసుకున్నారు.

ఆసుపత్రిలో లారా



ముంబయి: వెస్టిండీస్ క్రికెట్ దిగ్గజం బ్రయన్ లారా ఛాతి నొప్పి కారణంగా ముంబయిలోని ఆసుపత్రిలో చేరాడు. అయితే ప్రస్తుతం తాను బాగానే ఉన్నట్లు.. త్వరలోనే డిశ్చార్జి అవుతానని లారా తెలిపాడు. ప్రపంచకప్ విశ్లేషకుడిగా ఓ ప్రసార సంస్థ కోసం భారత్ నుంచి లారా పని చేస్తున్నాడు.

ఆనందం పంచుకునేది వారితోనే

సౌరభ్ గంగూలీ

అభిమానులు లేని ఏ టోర్నీ అయినా అసంపూర్ణమే. వాళ్లు క్రీడల్లో భాగమే కాదు.. మైదానం ఆవల క్రీడాకారులకు ప్రేరణ కూడా. మారడోనా, పీలే, పెదరర్, సచిన్, కోహ్లి.. ఇలా ఎవర్నైనా అత్యుత్తమంగా రాణించినప్పుడు ఆనందాన్ని మొదట పంచుకునేది అభిమానులతోనే. 2011 ఏప్రిల్ 2వ తేదీ రాత్రి నాకిప్పటికీ గుర్తుంది. టీమ్‌ఇండియా 28 ఏళ్ల తర్వాత ప్రపంచకప్ నెగ్గింది. రోజ్లన్నీ జనసంద్రమయ్యాయి. కారు కదలడమే కష్టమైంది. ప్రపంచంలో టీమ్‌ఇండియా ఎళ్లడ ఆడినా అభిమానుల కోలాహలం కనిపిస్తుంది. ఇప్పుడు ఇంగ్లాండ్‌లోనూ అదే పరిస్థితి. మిగతా ఏ జట్టుకు లేని అభిమానం భారత్ సొంతం.

SEAGRAM'S
ROYAL STAG
MEGA MUSIC CDs

హారిస్ బ్యాటింగ్ అదరహో..

గ్రేమ్ స్మిత్

ఈ ప్రపంచకప్‌లో పాకిస్తాన్ సెల్లర్స్ సమస్యలు ఎదుర్కొంది. ఇంగ్లాండ్, బంగ్లాదేశ్ జట్లు మిగతా మ్యాచ్‌ల్లో ఏలా ఆడతాయన్నదానిపై ఆ జట్లు సెమీఫైనల్ ఆవకాశాలు ఆధారపడి ఉన్నాయి. దక్షిణాఫ్రికాపై పాక్ కాస్త నిర్రాణ్యంగా ఆడగలిగింది. దానికి కారణం జట్టు సెల్లర్లే. ఈ మ్యాచ్‌కు పాక్.. హారిస్ సోహైల్‌ను తీసుకుంది. టాప్ ఆర్డర్ బ్యాట్స్‌మెన్ ముగ్గురు బాగానే ఆరంభించిన పెద్ద ఇన్నింగ్స్ ఆడలేకపోయారు. కానీ సోహైల్ ఎలాంటి ఒత్తిడికి గురికాలేదు. అతడి స్ట్రోక్‌ప్లే చాలా బాగుంది. చాలా సాధికారికంగా ఆడాడు. అంతకుముందు మ్యాచ్‌ల్లో పాక్ అతణ్ని ఎందుకు తీసుకోలేదో అర్థం కావట్లేదు. ఇక ఒక్క మ్యాచ్‌లో ఓడినా ఈ ప్రపంచకప్‌లో పాక్ కథ ముగిసినట్లే. మరి ఆ జట్టు న్యూజిలాండ్‌తో పోరులో ఎలా ఆడుతుందో..!

FRANKLIN TEMPLETON
మ్యాచ్ గెలిచేందుకు 500 మంచి స్కోరు
మరియు టెంప్‌ఫ్రంక్స్‌లో SIP కూడా ప్రారంభించండి

వింబుల్డన్ సీడింగ్ సరికాదు



మాడ్రిడ్: ప్రపంచ ర్యాంకింగ్స్‌లను కాదని సొంత విధానంలో వింబుల్డన్ సీడింగ్‌లను నిర్ణయించడంపై టెన్నిస్ అగ్రశ్రేణి క్రీడాకారుడు రఫెల్ నాదల్ అసంతృప్తి వ్యక్తం చేశాడు. వింబుల్డన్ మినహా మిగతా మూడు గ్రాండ్‌స్లామ్‌లలో ప్రపంచ ర్యాంకింగ్స్‌లను బట్టే ఆటగాళ్లకు సీడింగ్ కేటాయిస్తారు. కానీ ఒళ్ళ. వింబుల్డన్‌లోనే ర్యాంకింగ్స్ కాకుండా వచ్చిన కోర్టులపై ఆటగాళ్ల ప్రదర్శన ఆధారంగా సీడింగ్‌లు నిర్ణయిస్తారు. ప్రపంచ ర్యాంకింగ్స్‌లో మూడో స్థానంలో ఫెదరర్ ఉండగా.. నాదల్ రెండో స్థానంలో ఉన్నాడు. ఐతే మరో వారంలో ఆరంభం కానున్న వింబుల్డన్‌లో మాత్రం ఫెదరర్‌కు రెండో సీడ్, నాదల్‌కు మూడో సీడ్ లభించింది. "కేవలం వింబుల్డన్‌లో మాత్రమే ఇలా జరుగుతోంది. మూడు కంటే రెండు మెరుగైందే కదా. ఒకవేళ నేను ర్యాంకింగ్స్‌లో మూడో స్థానంలో ఉంటే మూడో సీడింగ్‌కు ఒప్పుకునేవాణ్ని. నా ఒక్కడి విషయంలోనే కాదు.. ప్రపంచ ర్యాంకింగ్స్‌లో మెరుగైన స్థానంలో నిలిచిన మిగతా ఆటగాళ్లకు ఇలాగే జరుగుతోంది. దానివల్ల కలినమైన డ్రా ఎదుర్కోవాల్సి వస్తుంది" అని నాదల్ పేర్కొన్నాడు.

ఏపీ కేబినెట్‌లో సంపన్నుడు జగన్

- ముఖ్యమంత్రి ఆస్తి రూ.51ం కోట్లు
- తర్వాతి స్థానాల్లో పెద్దిరెడ్డి, గౌతమ్‌రెడ్డి
- 88% మంత్రులు కోటీశ్వరులే: ఏడీఆర్

ఈనాడు, దిల్లీ: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రివర్గంలో అత్యంత సంపన్నుడు ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి అని 'ప్రజాస్వామ్య సంస్కరణల సంఘం' (ఏడీఆర్) వెల్లడించింది. రాష్ట్ర మంత్రివర్గంలోని 26 మంది ఇటీవల ఎన్నికల్లో సమర్పించిన ప్రమాణ పత్రాలను పరిశీలించిన ఆ సంస్థ మంగళవారం ఒక నివేదిక విడుదల చేసింది. దాని ప్రకారం...

- రూ.510 కోట్ల ఆస్తులతో ముఖ్యమంత్రి అందరికంటే ముందుండగా, ఆ తర్వాతి స్థానాల్లో పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి (రూ.130 కోట్లు), మేకపాటి గౌతంరెడ్డి (రూ.61 కోట్లు) ఉన్నారు.
- 26 మంది మంత్రుల్లో 23 మంది (88%) కోటీశ్వరులే. మంత్రుల సగటు ఆస్తి విలువ రూ.35.25 కోట్లు.
- మంత్రివర్గంలో 17మంది (65%)పై క్రిమినల్ కేసులు ఉన్నాయి. అందులో 9 మంది (35%)పై తీవ్రమైన నేరాభియోగాలు ఉన్నాయి.
- అందరికంటే అధికంగా మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి రూ.20 కోట్ల రుణం ఉంది. చెరుకువాడ శ్రీరంగనాథరాజుకు రూ.12 కోట్లు, ముత్తంశెట్టి (అవంతి) శ్రీనివాసరావుకు రూ.5 కోట్ల అప్పులున్నాయి.

ఇదేం పోలీసింగ్?

- ఇసుక దోపిడీని అడ్డుకోగలిగారా?
- రాజధానికి భూములివ్వని రైతులపై తప్పుడు కేసులెలా పెట్టారు?
- ఇప్పుడు కలిసి పనిచేసి మార్పు తెద్దాం
- ఎస్పీలకు ఏపీ సీఎం ఆదేశం

ఈనాడు, అమరావతి: గత ప్రభుత్వహయాంలో మన కళ్లముందే ఇసుక దోపిడీ, అక్రమ మైనింగ్, పేకాట క్లబ్బుల నిర్వహణ, ఎమ్మెల్యేల అక్రమ వసూళ్లు, రాజధానికి భూములివ్వని రైతులపై తప్పుడు కేసులు, వేధింపుల వంటివి అనేకం చోటుచేసుకున్నాయని, అగ్రగామి పోలీసింగ్ అంటే వాటన్నింటినీ చూస్తూ ఊరుకోవడమేనా? అని పోలీసు ఉన్నతాధికారులను ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ప్రశ్నించారు. సుపరిపాలన, ఆత్మగౌరవ ఆవరణ అంటే ఇదేనా? అని వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో శాంతిభద్రతలపై పోలీసు ఉన్నతాధికారులు, ఎస్పీలతో ఉండవల్లిలోని ప్రజావేదికలో మంగళవారం ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారినుద్దేశించి మాట్లాడారు. 'దేశంలో మనదే అగ్రగామి పోలీసింగ్ అంటాం. కానీ గత ప్రభుత్వ హయాంలో ఇసుక మాఫియా యథేచ్ఛగా చెలరేగిపోయింది. అప్పుడు ముఖ్యమంత్రి ఇంటి పక్కనే పొక్లెయిన్లతో ఇసుక తవ్వకాలు జరిగేవి. నిత్యం వందలాది లారీల్లో ఇసుక అక్రమంగా తరలేది. పశ్చిమగోదావరి జిల్లాలో ఇసుక మాఫియాను అడ్డుకునేందుకు ప్రయత్నించిన ఓ మహిళ తహసీల్దారును జుట్టు పట్టుకుని అప్పటి ఎమ్మెల్యే ఈడ్చారు. రాష్ట్రవ్యాప్తంగా ఇసుకను దోచుకున్నారు. గుంటూరు జిల్లాలో అక్రమ మైనింగ్ పెద్ద ఎత్తున సాగింది. పేకాట క్లబ్బుల నిర్వహణలో ఎమ్మెల్యేలు భాగస్వాములయ్యారు. రాజధాని కోసం భూ సమీకరణలో భూములివ్వని రైతులను తప్పుడు కేసులతో తీవ్రంగా వేధించారు. పలితంగా రాజధాని పరిధిలో 11 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. విజయవాడలో కాల్‌మనీ సెక్స్ రాకెట్‌తో మహిళలను వేధించారు. ఇంత తీవ్రమైన నేరంపై ఎన్ని కేసులు నమోదు చేశారు? ఎంత మందిని అరెస్టు చేశారు? ఆత్యుత్తమ పోలీసింగ్ అంటే ఇదేనా?' అని జగన్ ప్రశ్నించారు. బాధ్యతయుతంగా పని చేయండి. ఈ అంశంలో నేను మీతో ఉంటా. మీ కోసం ఏదైనా చేస్తా, అందరం కలిసి పనిచేసే వ్యవస్థలో మార్పు తీసుకొద్దాం' అని సూచించారు.

ప్రజావేదికతోనే అక్రమ నిర్మాణాల కూల్చివేత ప్రారంభం

కృష్ణా నది కరకట్ట లోపల భాగంలో నిర్మించిన ప్రజావేదిక భవనంతోనే అక్రమ నిర్మాణాల కూల్చివేతను మొదలు పెడతామని, ఆ తర్వాత ఉండవల్లి కరకట్ట రోడ్డును ఆనుకుని ఉన్న అక్రమ నిర్మాణాలనూ తొలగిస్తామని ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఎస్పీల సమావేశంలో ప్రకటించారు. 'ముఖ్యమంత్రి, కలెక్టర్, ఎస్పీలూ అని చెప్పి అక్రమ నిర్మాణాలు చేపట్టడం సరైన దేనా? బాధ్యతయుతమైన స్థానాల్లో ఉన్నవారే తప్పు చేసినప్పుడు ఇతరులను ప్రశ్నించే నైతికత ఎక్కడ నుంచి వస్తుంది? అందుకే ప్రజావేదిక భవనంతోనే అక్రమ నిర్మాణాల కూల్చివేత ప్రారంభిస్తాం' అని అన్నారు.

ప్రజావేదిక కూల్చివేత ప్రారంభం

ఉండవల్లిలోని ప్రజావేదిక భవనం కూల్చివేతను అధికారులు మంగళవారం సాయంత్రం చేపట్టారు. అర్ధరాత్రి సమయానికి భవనం చుట్టూ నిర్మించిన ప్రహరీ గోడను కొంత మేర కూల్చివేశారు. ప్రధాన భవనం పక్కనే నిర్మించిన స్కాంట్రీ, చిన్న డైనింగ్ హాల్, మరుగుదొడ్డను దాదాపుగా తొలగించారు. ప్రధాన భవనం కూల్చివేత పనులను ప్రారంభించారు. భవన ప్రవేశ ద్వారంవద్ద ఎలివేషన్‌ను తొలగించారు. మంగళవారం రాత్రి 12 గంటల సమయానికి ప్రజావేదిక కూల్చివేత పనులు యుద్ధప్రాతిపదికన జరుగుతున్నాయి. బుధవారం నాటికి భవనం కూల్చివేత పనులు చాలావరకు పూర్తయ్యే అవకాశముంది.

– ఈనాడు, అమరావతి

ఏపీలో బాక్సైట్ తవ్వకాల జీవో రద్దు!

ఈనాడు, అమరావతి: విశాఖపట్నం మన్యంలో బాక్సైట్ తవ్వకాలకు సంబంధించిన జీవోను రద్దు చేస్తామని ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ప్రకటించారు. గిరిజనులు వద్దన్నప్పుడు తవ్వకాలు చేపట్టడంలో అర్థం లేదని, మైనింగ్ జరగకపోతే రాష్ట్రానికి వచ్చిన నష్టమేమీ లేదన్నారు. మంగళవారం జరిగిన ఎస్పీల సమావేశంలో అధికారులను ఆయన ఆదేశించారు.

హోదాకే పెద్దపీట: గల్లా జయదేవ్

ఈనాడు, దిల్లీ: 'ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదానే అత్యంత ప్రాధాన్య అంశం. రాష్ట్రంలో భాజపాకు ఒక్క శాతం కన్నా తక్కువ ఓట్లు వచ్చాయి. హోదా ఇవ్వనందుకే ఈ పరిస్థితి' అని తెదేపా పార్లమెంటరీ పార్టీ నేత గల్లా జయదేవ్ అన్నారు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే చర్చలో మంగళవారం ఆయన ప్రసంగించారు. 'ప్రత్యేక హోదా అడుగుతూనే ఉంటామని ప్రధాని, హోంమంత్రితో సమావేశం అనంతరం జగన్ అన్నారు. దీన్నుబట్టి హోదా లేదంటూ ప్రధాని సూచించినట్లు స్పష్టమైంది. ఆర్థిక మంత్రి రాజ్యసభలో ఇచ్చిన లిఖితపూర్వక సమాధానం లోనూ ఏ రాష్ట్రానికీ హోదా ఇవ్వబోమన్నారు. ఏపీ ప్రజలు వైకాపాకు 22 మంది ఎంపీలను ఇచ్చారు. మేం సాధించలేనిది వారైనా సాధిస్తారని ఇప్పుడంతా వారి వైపే చూస్తున్నారు.

వైఎస్ హయాంలోనే అక్రమ నిర్మాణాలు

- ప్రజావేదికను కూల్చడం అవివేకం
- ఏపీ ప్రభుత్వంపై తెదేపా ధ్వజం

ఈనాడు డిజిటల్, అమరావతి: ప్రజుత్వంలోనే ప్రజాధనంతో ఉండవల్లిలో నిర్మించిన ప్రజావేదిక భవనాన్ని కూలగొట్టడం అవివేకమైన చర్యగా తెదేపా నేతలు అభిప్రాయపడ్డారు. ప్రజల నుంచి వినతుల స్వీకరణకు, సమావేశాల నిర్వహణ కోసం కట్టుకున్న భవనాన్ని కూల్చడం మంచి నిర్ణయం కాదన్నారు. రాజధాని ప్రాంతంలోని కరకట్ట లోపల భాగంలో నిర్మించిన చాలా భవనాలు వైఎస్ రాజశేఖర్‌రెడ్డి సీఎంగా, మల్లాది విష్ణు ఉడా వైస్ఛైర్మన్ ఉన్నప్పుడు నిర్మించినవే అని స్పష్టం చేశారు. ఉండవల్లిలోని చంద్రబాబు నివాసంలో తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు కళా వెంకట్రావు తదితరులు మంగళవారం పేలీ ఆయ్యారు. .

ప్రభుత్వ భూమిని ఆక్రమించి ఇల్లు కట్టిన రాజశేఖర్‌రెడ్డి: రాష్ట్రంలో దివంగత రాజశేఖర్‌రెడ్డి విగ్రహాలన్నీ అనుమతులు లేకుండా నిబంధనలు ఉల్లంఘించి ఏర్పాటు చేశారని తెదేపా నేతలు మండిపడ్డారు. హైదరాబాద్‌లోని బంజారాహిల్స్‌లోని తన నివాస భవనం ప్రభుత్వ భూమిని ఆక్రమించి నిర్మించినందున క్రమబద్ధీకరించాలంటూ అప్పట్లో వైఎస్ స్వయంగా లేఖ రాసిన విషయాన్ని గుర్తు చేశారు.

మంగళగిరిలో తెదేపా నాయకుడి దారుణహత్య

ఉమాయాదవ్

మంగళగిరి, సూన్‌టుడే: గుంటూరు జిల్లా మంగళగిరిలో హత్య జరిగింది. తెదేపా నాయకుడు తాడిబోయిన ఉమాయాదవ్(42) మంగళవారం రాత్రి దారుణహత్యకు గురయ్యారు. తన ఇంటికి సమీపంలోనే గుర్తు తెలియని వ్యక్తులు కత్తులు, గొడ్డళ్లతో విచక్షణారహితంగా నరికి హతమార్చారు. దీంతో ఉమాయాదవ్ వర్గీయులు సమీపంలోని వైకాపా నాయకుడు తోట శ్రీను ఇంటిపై దాడికి ప్రయత్నించారు. ఇంటి అద్దాలు పగులకొట్టి ఇంటిలోపలికి ప్రవేశించే ప్రయత్నం చేశారు. దీన్ని పోలీసులు అడ్డుకున్నారు. ఇందిరా నగర్‌లో ఉంటున్న తోట శ్రీను, ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డితో కూడిన ఫ్లెక్సీలు ఎవరో మసి పూశారని, ఇది ఉమాయాదవ్ పనేనని పేర్కొంటూ పట్టణ పోలీసులకు గతంలో ఫిర్యాదు అందింది. పోలీసులు ఇరువర్గాల మధ్య రాజీ కుదిర్చారు. ఈ నేపథ్యంలో హత్య జరగటంపై సర్వత్రా అందోళన వ్యక్తంచేస్తున్నారు. వైకాపాకి చెందిన తోట శ్రీను, సాంబయ్య, పానకాలరావు మరి కొందరు హత్యకు పాల్పడి ఉండవచ్చని ఉమాయాదవ్ వర్గీయులు ఆరోపిస్తున్నారు.

దాడి చేసి... వివస్త్రను చేసి

- నడివీధిలో భర్త కళ్లెదుటే భార్యపై ప్రత్యర్థుల దాష్టీకం
- అవమానం భరించలేక ఉరేసుకున్న మహిళ
- కుటుంబ వివాదాలకు రాజకీయ కక్షలు తోడు
- ప్రకాశం జిల్లాలో కలకలం

ఈనాడు డిజిటల్, ఒంగోలు, చినగంజాం, సూన్‌టుడే: కుటుంబ వివాదాలకు రాజకీయ కక్షలు తోడయ్యాయి. సాటి మహిళ అని కూడా చూడకుండా దాడి చేసి పది మంది కలిసి నడివీధిలో వివస్త్రను చేశారు. అడ్డుకోబోయిన భర్త, ఆమె ఇద్దరు పిల్లలను పక్కకు తచ్చేశారు. అవమానం భరించలేక గృహిణి పద్మ(28) ఉరేసుకుంది. తెదేపాలో చురుగ్గా పనిచేసే మహిళ వైకాపాలో కీలకంగా పనిచేసే మహిళ, మరికొందరు కలిసి ఈ దాడికి పాల్పడటంతో రాజకీయంగానూ ఈ ఘటన సంచలనం రేపింది. ప్రకాశం జిల్లా చినగంజాం మండలం మోటుపల్లి పంచాయతీ రుద్రమాంబపురంలో మంగళవారం ఉదయం ఈ ఘటన చోటు చేసుకుంది. గ్రామంలోని మత్స్యకార కుటుంబానికి చెందిన బసంగారి బ్రహ్మయ్య, ఆయన భార్య పద్మ తెదేపాలో పనిచేస్తుంటారు. బ్రహ్మయ్య అన్నదమ్ములు ముగ్గురు వైకాపా నాయకులు. వీరి మధ్య మొదటినుంచి కుటుంబ వివాదాలు ఉన్నాయి. రాజకీయంగానూ అవి పెరిగాయి. ఈ క్రమంలోనే ఇటీవల బ్రహ్మయ్య దంపతులు దిగువక్రమాహనంపై వెళ్తున్నప్పుడు పద్మ కాలు తొడికేసులు పాపమ్మకు తగిలింది. ఉద్దేశపూర్వకంగానే అలా చేసిందని భావించి పాపమ్మ కక్ష పెంచుకుంది. మంగళవారం ఉదయం మరో పది మందితో కలిసి పద్మ ఇంటికి వచ్చింది. చేతులు, కాళ్లతో తీవ్రంగా కొడుతూ పద్మను వారంతా వీధిలోకి ఈడ్చుకువచ్చారు. నడి వీధిలో తీవ్రంగా కొట్టారు. వస్త్రాలను చింపేశారు.

బసంగారి పద్మ (సాత చిత్రం)

అడ్డుకోబోయిన ఆమె భర్తను కొట్టి పక్కకు తోసేశారు. నిస్సహాయుడిగా ఉన్న భర్త పక్కన పడి ఉండగా.. పద్మ తప్పించుకునే వీల్లేకుండా అందరూ మూకుమ్మడిగా దాడి చేసి అక్కడినుంచి వెళ్లిపోయారు. ఆ వెంటనే అవమానాన్ని భరించలేక పద్మ ఇంట్లోకి వెళ్లి తలుపులు మూసుకుని ఫ్యాన్‌కు ఉరేసుకుంది. గమనించిన భర్త తలుపులు విరగ్గొట్టి లోపలికి వెళ్లే సరికి కొనఊపిరితో ఉంది. స్థానిక వైద్యుడి వద్దకు తరలించగా అప్పటికే ఆమె మృతి చెందిందని తేల్చారు. ఘటనపై ఆమె భర్త బ్రహ్మయ్య పోలీసులకు ఫిర్యాదు చేశారు.

తెదేపా నేతల పరామర్శ

గ్రామంలో కుటుంబ, రాజకీయ కక్షలు దీర్ఘకాలంగా ఉన్నాయి. ఇటీవలి ఎన్నికల సమయం లోనూ పోలీసులు గట్టి బందోబస్తు పెట్టారు. వారం కిందటే బందోబస్తును తొలగించారు. ఇంతలోనే ఈ దురాగతం చోటుచేసుకుంది. మీటనప్పే అరా తీసిన చీరాల ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి, మాజీ మంత్రులు కొల్లు రవీంద్ర, డొక్కా మాణిక్యవరప్రసాద్ తదితరులు బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. తెదేపా వర్గీయులను ఓదార్చారు, బాధితులకు అండగా ఉంటామని భరోసానిచ్చారు.

Eenadu epaper

నేత్రానంద (ఒడిశా)ను కుటుంబసభ్యులకు అప్పగిస్తున్న హైదరాబాద్ ఆశ్రమ నిర్వాహకుడు గిరి(దుద్యుత్ శక్తి)

'ఈటీవీ భారత్' సహకారంతో

కుటుంబసభ్యుల చెంతకు ఒడిశా యువకుడు

ఎల్‌బీనగర్ డీసీపీ సమక్షంలో అప్పగింత

బాలాపూర్, సూస్టుడే: ఆతడి పేరు: నేత్రానంద (25). ఊరు: ఒడిశాలోని కంధామాల్ ప్రాంతం మధుర. నిరుపేద కుటుంబానికి చెందిన ఆ యువకుడు ఉపాధి కోసం ఏపీలోని విశాఖకు చేరి, పరిస్థితుల ప్రాబల్యంతో హైదరాబాద్‌లో ఆశ్రయం పొందాడు. ఇక్కడి ఆశ్రమ నిర్వాహకులతో పాటు 'ఈటీవీ భారత్' ప్రతినిధుల సహాయ సహకారాలతో తిరిగి తన స్వస్థలానికి మంగళవారం పయనమయ్యాడు. తండ్రి చనిపోవడంతో నేత్రానంద తన తల్లి, అక్కతో కలిసి ఒడిశాలో నివాసం ఉండేవాడు. డబ్బు సంపాదన కోసం మూడేళ్ల క్రితం విశాఖపట్టణానికి చేరుకున్నాడు. అక్కడ ఓ మిల్లులో పనిచేస్తుండగా, యజమాని కొట్టడంతో మానసిక పరిస్థితి దెబ్బతింది. దాదాపు 11 నెలల క్రితం రైల్లో హైదరాబాద్ బంజారాహిల్స్ ప్రాంతానికి వచ్చాడు. కొందరు స్థానికుల ద్వారా అతడి సమాచారం తెలుసుకున్న చౌటుప్పల్ 'అమ్మ, నాన్న అనాథ ఆశ్రమం' ప్రతినిధి గిరి..నాదర్‌గుల్‌లో ఉన్న మాతృదేవోభవ అనాథ ఆశ్రమానికి చేర్పాడు. నిరంతర వైద్యసేవలు అందుతుండటంతో, యువకుడి స్థితిగతుల్లో నెలరోజుల్లో మార్పు వచ్చింది. ఆశ్రమ నిర్వాహకులు అతడి చిరునామా కోసం ప్రయత్నించి, ఎత్తిపోతల 15 రోజుల క్రితం తెలుసుకొని, ఒడిశా స్థానిక పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించారు. విషయాన్ని అతడి బంధువులకూ తెలపడంతో, వారు ఈటీవీ భారత్ ప్రతినిధులను సంప్రదించారు. చివరికి నాదర్‌గుల్ ఆశ్రమానికి చేరుకోవడంతో, చూసిన నేత్రానంద ఎంతో భావోద్వేగానికి లోనయ్యాడు. బంధువుల సంతోషానికి అవధి లేదు.

అతడిని ఎల్‌బీనగర్ డీసీపీ సన్‌ప్రీత్‌సింగ్ సమక్షంలో.. బంధువులు సుబాష్ చంద్రహాస్, కరూర్‌లకు అప్పగించారు. మతిస్థిమితం కోల్పోయిన వ్యక్తిని ఆదుకొని, ఆరోగ్యాన్ని బాగుపరిచి, కుటుంబసభ్యులకు అప్పగించడంపై ప్రదానంగా ఆశ్రమ నిర్వాహకుడు గిరిని ఆయన అభినందించారు.

ఆహారం వికటించి..అస్వస్థత

కరీంనగర్ జిల్లా కేశవపట్నంలో..

కరీంనగర్ ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతున్న బాలికలు

శంకరపట్నం (గ్రామీణం, సూస్టుడే: కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలంలోని కేశవపట్నం ఆదర్శ పాఠశాల బాలికల వసతిగృహంలో ఆహారం వికటించి..పలువురు అస్వస్థతకు గురయ్యారు. కొందరి పరిస్థితి ఆందోళనకరంగా మారడంతో, మంగళవారం అధికారులు కరీంనగర్, హుజూరాబాద్ ఆస్పత్రులకు తరలించారు. హాస్టల్‌లోని 84మంది విద్యార్థినులు సోమవారం రాత్రి భోజనం చేశారు. ఆ తర్వాత కొన్నిగంటలకే అనారోగ్యంపాలైన 48 మందిని స్థానిక ప్రభుత్వ వైద్యశాలకు చేర్చారు. మెరుగైన చికిత్స కోసం వారిలో కొంతమందిని ఇతర చోట్లకు తీసుకెళ్లారు. సమాచారం తెలియగానే జిల్లా వైద్యాధికారి రాం మనోహర్‌రావు, ఉప వైద్యాధికారి రాజమౌళి, డీఎమ్ అండ్ హెరియా, ఆర్డీవో చెన్నయ్య వసతిగృహానికి వెళ్లి వివరాలు తెలుసుకున్నారు. ఆహారం, తాగునీటి నమూనాలను పరీక్షల కోసం పంపించారు. ఎవరికీ ఎటువంటి ప్రాణాపాయం లేదని వైద్యాధికారి అన్నారు. సంమటనపై పూర్తి స్థాయి విచారణ చేపడతామని హుజూరాబాద్ ఆర్డీవో చెన్నయ్య తెలిపారు.

ఆ చిన్నారుల పరిస్థితిపై నివేదికివ్వండి

యాదగిరిగుట్ట వ్యభిచార వ్యవహారంపై ప్రజ్వల సంస్థకు హైకోర్టు ఆదేశం

ఈనాడు, హైదరాబాద్: వ్యభిచార కూపం నుంచి విముక్తులై రక్షిత గృహంలో ఉంటున్న 26 మంది బాలికల జీవన పరిస్థితులపై నివేదిక ఇవ్వాలంటూ ప్రజ్వల స్వచ్ఛంద సంస్థను హైకోర్టు ఆదేశించింది. వారికి అందిస్తున్న ఆహారం, విద్య, వైద్యం తదితర అన్ని సౌకర్యాలపై జులై 9లోగా అఫిడవిట్ దాఖలు చేయాలని మంగళవారం సూచించింది. యాదగిరిగుట్టలో వ్యభిచార కూపంలో మగ్గుతున్న బాలికల గురించి పత్రికల్లో వచ్చిన కథనాలపై సుమోటో ప్రజాప్రయోజన వ్యాజ్యంగా హైకోర్టు విచారణ చేపట్టిన విషయం తెలిసిందే. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఆర్.ఎస్.చౌహాన్, జస్టిస్ షమీమ్ అక్తర్‌లతో కూడిన ధర్మాసనం మరోసారి విచారణ చేపట్టింది. బాలికలను కే స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఉంచామని ప్రభుత్వ ప్రత్యేక న్యాయవాది ఎస్.శరత్‌కుమార్ తెలిపారు. అయితే తల్లిదండ్రులమంటూ, సంరక్షకులమంటూ పిల్లలను కలవడానికి తరచూ వస్తున్నారని, అందువల్ల బయట ఉన్న పాఠశాలలకు పంపలేకపోతున్నామని వివరించారు. ఈ కారణంగా రక్షిత గృహంలోనే విద్యా సౌకర్యం కల్పించామని తెలిపారు. ధర్మాసనం స్పందిస్తూ.. అక్కడ ఎంతమంది ఉంటారని ప్రశ్నించగా మహిళలు, ఇతరులు అంతా 100-150 మంది దాకా ఉంటారన్నారు. గతేడాది జులై 18న బాలికలను రక్షితగృహంలో ఉంచామని, అవసరమైతే అధికారులతో కమిటీ ఏర్పాటు చేసి పిల్లల పరిస్థితులపై నివేదిక కావ్సిస్తామని తెలిపారు. దీనిపై ధర్మాసనం జోక్యం చేసుకుంటూ రక్షితగృహం నిర్వహిస్తున్న ప్రజ్వల సంస్థే నివేదిక సమర్పించాలని ఆదేశిస్తూ విచారణను జులై 9కి వాయిదా వేసింది.

అత్యాచార నిందితుడికి ఉరే సరి

ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటుకు వరంగల్ జడ్జీ తీర్మానం

ఈనాడు, వరంగల్: హన్మకొండలో తొమ్మిది నెలల చిన్నారిపై అత్యాచారానికి ఒడిగట్టి, హత్య చేసిన మానవ మృగానికి ఉరి శిక్ష వేసేలా ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు చేయాలంటూ వరంగల్ జిల్లా పరిషత్తు తీర్మానించింది. మంగళవారం ఉమ్మడి వరంగల్ జిల్లా పరిషత్తు సర్వసభ్య చివరి సమావేశం నిర్వహించారు. ఐందులో ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ.. చిన్నారిపై దారుణానికి ఒడిగట్టిన నిందితుడు ప్రవీణ్‌కు ఉరి శిక్ష వేయాలని, అందుకోసం హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి కొరవ చూపి ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు చేయాలని కోరుతూ తీర్మానాన్ని ప్రతిపాదించారు. మంత్రి ఎర్రబెల్లితోపాటు జడ్పీటీసీ సభ్యులు ఆమోదం తెలపడంతో తీర్మానం ఆమోదం పొందింది. అనంతరం చిన్నారి మృతికి సంతాపం నిమిషం పాటు సభ్యులంతా మౌనం పాటించారు. సమావేశంలో జడ్పీ వైస్‌ఛైర్మన్ పద్మతోపాటు మాజీ ఉపముఖ్యమంత్రి కడియం శ్రీహరి, ఎంపీ దయాకర్, ప్రభుత్వ విప్ బోడకుంటి వెంకటేశ్వర్లు, ఎమ్మెల్యేలు, జడ్పీటీసీ సభ్యులు, ఎంపీపీలు పాల్గొన్నారు.

విత్తన భాండాగారంగా రాష్ట్రం

- నేటి నుంచి హైటెక్స్‌లో అంతర్జాతీయ విత్తన సదస్సు
- వ్యవసాయశాఖ మంత్రి నిరంజన్‌రెడ్డి

శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతున్న మంత్రి నిరంజన్‌రెడ్డి

ఈనాడు, హైదరాబాద్: తెలంగాణ విత్తన రంగానికి మహర్దశ పట్టనుందని.. ప్రపంచ విత్తన భాండాగారంగా రాష్ట్రం అభివృద్ధి చెందుతోందని వ్యవసాయశాఖ మంత్రి నిరంజన్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం నుంచి హైటెక్స్‌లో ప్రారంభమవుతున్న అంతర్జాతీయ విత్తన సదస్సుకు పలు దేశాల నుంచి నిపుణులు హాజరవుతున్నట్లు ఆయన ప్రకటించారు. అంతర్జాతీయ విత్తన పరీక్షల సంఘం(ఇస్టా), రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో జరిగే ఈ సదస్సు వల్ల తెలంగాణ ప్రతిభ ప్రపంచానికి తెలుస్తుందని తెలిపారు. మంగళవారం హైదరాబాద్‌లో మంత్రి విలేకరులతో మాట్లాడారు. ప్రపంచ విత్తన మార్కెట్‌లోకి రాష్ట్ర విత్తనాలు సులభంగా ఎగుమతులు చేయడానికి ఈ సదస్సు దోహదపడుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. మూడేళ్లకోసారి నిర్వహించే ఈ సదస్సు ఆసియా దేశాల్లో జరగడం ఇదే తొలిసారని, అదీ మన దగ్గర జరుగుతుండటం విశేషమన్నారు. ఇస్టా ఆమోద ముద్ర పొందిన విత్తనాలు ప్రపంచ మార్కెట్‌లో సులభంగా అమ్ముకోవచ్చని చెప్పారు. వాతావరణ మార్పుల వల్ల మేలైన విత్తనాల ఉత్పత్తిలో అనుసరించాల్సిన పద్ధతులు, సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకోవాల్సిన తీరుపై ఇందులో రైతులకు అవగాహన కల్పిస్తారని వెల్లడించారు. మొత్తం 80 దేశాల నుంచి 400 మంది విత్తన రంగ నిపుణులు హాజరవుతున్నారన్నారు. ఇందులో పాల్గొనాల్సిందిగా ఎమ్మెల్యేలు, ఎంపీలు, ముఖ్య ప్రజాప్రతినిధులందరికీ ఆహ్వానాలు పంపినట్లు మంత్రి చెప్పారు.

బంగారు తెలంగాణ నిర్మాణంలో ఉద్యోగులు కీలకం

రాష్ట్రాన్ని బంగారు తెలంగాణగా మార్చడంలో ప్రభుత్వ ఉద్యోగుల పాత్ర కీలకమని పౌరసరఫరాల శాఖ మంత్రి నిరంజన్‌రెడ్డి అన్నారు. కొత్తగా నియమితులైన గ్రూప్ మన్ సర్వీస్ అధికారుల రెండో విడత శిక్షణ కార్యక్రమాన్ని మంత్రి చెన్నారెడ్డి మానవవనరుల అభివృద్ధి సంస్థ (ఎంసీఆర్‌హెచ్‌ఆర్‌డీ)లో మంగళవారం మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కొత్తగా సర్వీసులో చేరిన అధికారులు విధి నిర్వహణలో మంచి పనితీరు కనబరచాలంటే ఉన్నత విద్య సరిపోదని ప్రజల భావోద్వేగాలను అర్థం చేసుకుంటూ ముందుకు సాగాలన్నారు. అనంతరం సమాచారహక్కు చట్టంపై ఎంసీఆర్‌హెచ్‌ఆర్‌డీ రూపొందించిన పుస్తకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంసీఆర్‌హెచ్‌ఆర్‌డీ డైరెక్టర్ జనరల్ బి.పి.ఆచార్య తదితరులు పాల్గొన్నారు.

విశాఖ శారదా పీఠాధిపతులకు హైదరాబాద్‌లో నేడు పుష్పాభిషేకం

కేసీఆర్ ఆధ్వర్యంలో నిర్వహణ

ఈనాడు, హైదరాబాద్: విశాఖ పీఠాధిపతులకు హైదరాబాద్ నెక్లెస్‌రోడ్డులోని జలవిహార్‌లో బుధవారం సాయంత్రం ముఖ్యమంత్రి కేసీఆర్ చేతులమీదుగా పుష్పాభిషేకం జరగనుంది. శారదాపీఠ శంకరాచార్య స్వరూపానందేంద్ర సరస్వతి, స్వాత్మానందేంద్ర సరస్వతి మహాస్వాములు కోసం ఆయన స్వయంగా ఈ మహోత్సవాన్ని నిర్వహిస్తున్నారు. కేసీఆర్ జలవిహార వాడకు వెళ్లినప్పుడు, ఆ స్వాములకు పుష్పాభిషేకం నిర్వహిస్తామని ప్రకటించారు. దీనికి అనుగుణంగా కార్యక్రమానికి వేదికంతేటలను, ఇతర ప్రముఖులను ఆహ్వానించారు. దీన్ని జయప్రదం చేయాలని బ్రాహ్మణ సేవా సమితి రాష్ట్ర గౌరవాధ్యక్షుడు గంగు ఉపేంద్రశర్మ, గ్రేటర్ హైదరాబాద్ నూతన అధ్యక్షుడు శేషం రమణి రణాచారయ్య మంగళవారం ప్రకటనలో కోరారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో.. కేసీఆర్, జగన్‌లు ముఖ్య మంత్రులుగా అధికారం చేపట్టేలా రాజశ్యామల యాగం నిర్వహించిన స్వరూపానందేంద్ర, విశాఖ పీఠ ఉత్తరాధికారిగా జలవిలో నియమితులైన స్వాత్మానందేంద్రలకు పుష్పాభిషేకం జరుగుతుందని వారు తెలిపారు.

రైతులకు సాయంపై హాజరై వివరణివ్వండి

రాష్ట్ర వ్యవసాయశాఖ ముఖ్యకార్యదర్శికి హైకోర్టు ఆదేశం

ఈనాడు, హైదరాబాద్: ఆదిలాబాద్ జిల్లాలో గత ఏడాది ఆగస్టులో కురిసిన అకాల వర్షాలతో నష్టపోయిన 28 వేల మంది రైతులకు సాయం అందించడంలో ఎందుకు మౌనంగా ఉంటున్నారని రాష్ట్ర వ్యవసాయశాఖ ముఖ్యకార్యదర్శిని హైకోర్టు ప్రశ్నించింది. రైతులకు సాయం అందించడానికి సంబంధించి తీసుకుంటున్న చర్యలను జులై 1న వ్యక్తిగతంగా హాజరై వివరిస్తూ అఫిడవిట్ దాఖలు చేయాలని ఆదేశించింది. ఆదిలాబాద్ జిల్లాలో అకాల వర్షాలకు నష్టపోయిన రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ అందకపోవడాన్ని సవాలు చేస్తూ ఆ జిల్లాకు చెందిన ఓ రైతు ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలు చేశారు. దీన్ని మంగళవారం ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఆర్.ఎస్.చౌహాన్, జస్టిస్ షమీమ్ అక్తర్‌లతో కూడిన ధర్మాసనం విచారణ చేపట్టింది. ప్రభుత్వ ప్రత్యేక న్యాయవాది శరత్‌కుమార్ వాదనలు వినిపిస్తూ.. సాయం ఎక్కువ మొత్తంలో చెల్లించాల్సి ఉంటుని, ప్రభుత్వంపై భారం పడుతుందన్నారు. అయినా ఈ ప్రక్రియ కొనసాగుతోందని, దస్తం ముఖ్య మంత్రి వద్ద ఉందన్నారు. పూర్తి వివరాలతో కొంటరు దాఖలు చేయడానికి రెండు నెలల గడువు కావాలని కోరారు. ఈ దశలో ధర్మాసనం జోక్యం చేసుకుంటూ ఎంత మొత్తం చెల్లించాలో తెలియకుండా ఎక్కువ మొత్తం అని ఎలా చెబుతారని ప్రశ్నించింది. పిటిషనర్ తరఫు న్యాయవాది జోక్యం చేసుకుంటూ అకాల వర్షాలకు పత్తి, మొక్కజొన్న, సోయా వంటి పంటలు 16,690 హెక్టార్లలో దెబ్బతిన్నాయని, సుమారు 28,133 మంది రైతులు నష్టపోయారన్నారు. జాతీయ విపత్తు రిలీఫ్ ఫండ్, రాష్ట్ర విపత్తు రిలీఫ్ ఫండ్ కింద ఇన్‌పుట్ సబ్సిడీ అందించాల్సి ఉందన్నారు. ఈ పథకం కింద రైతులకు రూ.12.13 కోట్ల మొత్తాన్ని చెల్లించాలంటూ ఆదిలాబాద్ కలెక్టర్ వ్యవసాయాశాఖ కమిషనర్‌కు నివేదిక పంపారని చెప్పారు. ఆగస్టులో వర్షాలు రాగా నవంబరులో నివేదిక పంపారని, 5 నెలలు గడిచినా ఇప్పటివరకు సాయం అందలేదన్నారు. తొలకరి మొదలైందని, రైతులకు వ్యవసాయ పనుల నిమిత్తం అవసరాలున్నాయన్నారు.

వ్యవసాయం.. పోషక అవసరాలు తీర్చాలి

- ఆహార లోపంతో ఆరోగ్య సమస్యలు రావొద్దు
- 'ఏఎన్‌హెచ్ అకాడమీ వీక్'లో శాస్త్రవేత్తలు

ఈనాడు డిజిటల్, హైదరాబాద్: వేగంగా అభివృద్ధి చెందుతున్న వ్యవసాయ ఆహార వ్యవస్థలు, ప్రతి ఒక్కరి పోషక అవసరాలను తీర్చాల్సిన అవసరం ఉందని శాస్త్రవేత్తలు అభిప్రాయపడ్డారు. భవిష్యత్తులో ఆహార లోపంతో ఆరోగ్య సమస్యలు రావొద్దని, అందుకోసం పంట పండించే సమయంలోనే పోషకాలు ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. 'వ్యవసాయం, పోషణ, ఆరోగ్యం(ఎఏన్‌హెచ్) అకాడమీ వీక్' 4వ సదస్సును హైదరాబాద్‌లో నిర్వహిస్తున్నారు. ఇంటర్‌నేషనల్ ఫుడ్ పాలసీ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ (ఐఫ్‌పీఆర్‌ఐ), లండన్ స్కూల్ ఆఫ్ హైజీన్ అండ్ ట్రాపికల్ మెడిసిన్ (ఎల్ఎస్‌హెచ్‌టీఎం), జాతీయ పోషకాహార సంస్థ(ఎన్ ఐఎన్) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంగళవారం ఏఎన్‌హెచ్ అకాడమీ డైరెక్టర్ జాన్ మెక్‌డెర్మట్ మాట్లాడారు. ప్రపంచవ్యాప్తంగా వ్యవసాయ, పోషకాహార, ఆరోగ్య సవాలుకు మెరుగు పరచడమే లక్ష్యంగా ఏఎన్‌హెచ్ పని చేస్తోందన్నారు. వ్యవసాయం దాని అనుబంధ రంగాలను పోషకాహారం, ఆరోగ్యానికి ఎలా అనుసంధానించాలనే అంశాలపై ప్రతి ఏడాది ఆసియా, ఆఫ్రికా దేశాల్లో ఇలాంటి సదస్సులు నిర్వహిస్తున్నామన్నారు. తక్కువ ధరలో శాస్త్రవేత్తలను ఒక దగ్గరికి తీసుకొచ్చి, ఒకరి ఆలోచనలను ఒకరితో పంచుకోవడంతో పాటు, యువ శాస్త్రవేత్తలను ఇందులో భాగస్వాములను చేసి వ్యవసాయ, పోషకాహార సమస్యలు పరిష్కరించడమే లక్ష్యమని వివరించారు. పోషకాహార లోపం, వయసుకు తగ్గఎత్తు పెరగకపోవడం, రక్తహీనతలకు సమతుల్య ఆహారం తీసుకోకపోవడమే కారణమని ఎన్ఎఐ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ భారతీ కులకర్ణి పేర్కొన్నారు. గ్రామీణ భారతంలో 80 శాతం మంది మహిళలు కూలిపనులు చేస్తున్నారని, అలాంటి వారికి మరింత పోషకాలు అందించాల్సిన బాధ్యత వ్యవసాయ అనుబంధ రంగాలపై ఉందన్నారు. కేవలం వ్యవసాయం, పోషణ, ఆరోగ్యం మీదే కాకుండా లింగ అసమానత్వం, ప్రాంతీయ బేధాలు, ఆహార భద్రత మొదలైన అన్ని అంశాలపైనా సదస్సులో చర్చించనున్నట్లు ఎల్ఎస్‌హెచ్‌టీఎం అసోసియేటివ్ ప్రొఫెసర్ సునితా కడియాల తెలిపారు.

నేడు సదస్సు ప్రారంభం..

ప్రతిష్ఠాత్మకమైన ఏఎన్‌హెచ్ సదస్సును హైదరాబాద్‌లోని వెస్టిన్ మైండ్‌స్పేస్ హోటల్‌లో బుధవారం వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి ఈటల రాజేందర్, మహిళా, శిశుసంక్షేమ శాఖ మంత్రి మల్లారెడ్డి ప్రారంభించనున్నారు. 35 దేశాలకు చెందిన 350 మందికి పైగా శాస్త్రవేత్తలు ఇందులో పాల్గొంటారని జాతీయ పోషకాహార సంస్థ సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ సుబ్బారావు తెలిపారు.

అమ్మానాన్నల కడుపు కోత

- విద్యుదాఘాతంతో కుమారుడి మృతి
- పడేళ్లలో సంతానం ముగ్గురూ మరణించడంతో కుప్పకూలిన దంపతులు

పిడ్డ మృతదేహం వద్ద విషణ్ణ వదనంతో తల్లి (అంతర చిత్రంలో) పల్లి శ్రీరెడ్డి

సూస్టుడే, కోహెడ: విధి విచిత్రమైంది. కొందరికి ఎటు చూసినా విషాదాన్నే మిగులుస్తుంది. ముగ్గురు సంతానం కలిగినా..పడేళ్ల వ్యవధిలో వారంతా వేర్వేరు ప్రమాదాల్లో మృత్యువాత పడటాన్ని అంతకన్నా ఎలా మాడగలం. ఆ తల్లిదండ్రుల కడుపుకోత, ఆవేదనను చల్లార్చడం ఎవరి తరం. ఈ విషాదం సిద్ధిపేట జిల్లా కోహెడ మండలం నాగసముద్రాల గ్రామానికి చెందిన దంపతులది. నాగసముద్రాలకు చెందిన చింతలపల్లి రదీందర్‌రెడ్డి, లక్ష్మి దంపతులు తమ మూడో సంతానం హర్షిత్‌రెడ్డి (7)తో కలిసి మంగళవారం అదే గ్రామంలోని బంధువు అంత్యక్రియలకు హాజరయ్యారు. అంతిమయాత్ర అనంతరం స్నానం చేసేందుకని తల్లి సమీపంలోని వ్యవసాయ బావి వద్దకు వెళ్లగా కుమారుడు ఆమెను అనుసరించాడు. అక్కడి స్తంభానికి బిగించి ఉన్న విద్యుత్తు తీగ తగిలి విద్యుదాఘాతానికి గురై అపస్మారక స్థితికి చేరాడు. హుస్నాబాద్ ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. పడేళ్ల క్రితం వారి కుమారుడు రాంబాబాపాలరెడ్డి (16) ఇంట్లో కేబుల్ టీవీ తీగను సరి చేస్తూ విద్యుదాఘాతంతో మృతి చెందాడు. కొన్నాళ్ల తర్వాత కుమార్తె లావణ్య (12) బీమ్ దేవరపల్లి మండలం తుర్కపల్లిలో బస్సు కమ్ము ఫూల కోసం వెళ్లి బావిలో పడి మరణించింది. ఇప్పుడు మూడో కుమారుడు కూడా మృత్యువాత పడటంతో ఆ దంపతులు కుప్పకూలారు.

పట్టణ, స్థానిక సంస్థల బలోపేతానికి కృషి

- తెలంగాణ ఆర్థిక సంఘం ఛైర్మన్

సదస్సులో మాట్లాడుతున్న రాష్ట్ర ఆర్థిక కమిషన్ ఛైర్మన్ రాజేశంగౌడ్

భైరతాబాద్, సూస్టుడే: గ్రామీణ, పట్టణ స్థానిక సంస్థలను బలోపేతం చేసేందుకు తెలంగాణ ఆర్థిక సంఘం కసరత్తు ప్రారంభించింది. స్థానిక సంస్థలకు కావాల్సిన నిధులు, వాటిని రాబట్టడంలో వెనుకంజకు కారణాలను తెలుసుకొనేందుకు కమిషన్ రెండు సంస్థలకు బాధ్యతలను అప్పగించింది. పట్టణ ఆర్థిక వనరులను మెరుగుపర్చేందుకు అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా (ఆస్కి)ని సంప్రదించగా.. గ్రామీణ సంస్థలకు సంబంధించి సెస్‌కు అప్పగించారు. ఈ సంస్థలు మధ్యంతర నివేదికను సిద్ధం చేశాయి. ఆస్కి చేసిన అధ్యయనంపై మంగళవారం ఇక్కడ జరిగిన సదస్సులో నిపుణులతో చర్చించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్థిక సంఘం ఛైర్మన్ రాజేశంగౌడ్‌తో పాటు కమిషన్ సభ్యులు ఎ.చెన్నయ్య, సభ్య కార్యదర్శి, ఏఎఎస్ అధికారి సుదీప్ చందా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాజేశంగౌడ్ మాట్లాడుతూ.. దేశం మొత్తంలో 30 శాతం జనాభా పట్టణాల్లో ఉందగా.. తెలంగాణలోని పట్టణాల్లో మాత్రం 40 శాతం మంది ఉన్నారని, ప్రధానంగా 50 శాతం హైదరాబాద్‌లోనే నివసిస్తున్నారని వివరించారు. పట్టణాల్లో పెరుగుతున్న జనాభా అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులు చేయాల్సి ఉందని పేర్కొన్నారు. జీహెచ్ఎంసీతో పాటు రాష్ట్రంలోని 73 పట్టణ, స్థానిక సంస్థలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు రచ్చే బడ్జెట్‌లో రూ.40,720 కోట్లు అవసరమని ఆస్కి అంచనా వేసింది. పట్టణాల్లో నీటి సరఫరా, మున వ్యర్థాల నిర్వహణ, మురుగు వ్యవస్థ ఆధునికీకరణ అవసరమని సూచించింది. హైదరాబాద్‌లో పెరుగుతున్న జనాభా అవసరాలకు అనుగుణంగా రహదారులు, డ్రైనేజీ వ్యవస్థకు గణనీయంగా నిధులు వెచ్చించాల్సిన అవసరం ఉందని పేర్కొంది.

పరువునష్టం దావా కేసులో.. మాజీ డీజీపీకి వారెంట్

ఈనాడు, హైదరాబాద్: పరువునష్టం దావా కేసులో మాజీ డీజీపీ పేర్వారం రాములపై హైదరాబాద్ సిటీ సివిల్ కోర్టు మంగళవారం వారెంట్ జారీచేసింది. హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్‌గా పేర్వారం విధులు నిర్వహించినప్పుడు..భూకబ్జా చేశారంటూ తనపై అక్షమంగా మీడీ చట్టం ప్రయోగించారంటూ 2004లో ఐఏస్సెక్షర్ మాధవరెడ్డి రూ.కోటి మేరకు కోర్టులో పరువునష్టం పిటిషన్ దాఖలుచేశారు. మాధవరెడ్డిని అన్యాయంగా జైల్లో ఉంచారని గుర్తించిన న్యాయస్థానం పేర్వారం రూ.75లక్షలు చెల్లించాలని 2017 అక్టోబరులో ఆదేశించింది. చెల్లించని పక్షంలో ప్రభుత్వమే మాధవరెడ్డికి చెల్లించి, పేర్వారం నుంచి రికవరీ చేయాలని ఉత్తర్వులు జారీచేసింది. ఆ ఉత్తర్వులు అమలుకాలేదని మాధవరెడ్డి తిరిగి సిటీ సివిల్ కోర్టును ఆశ్రయించారు. న్యాయస్థానం.. పేర్వారం హాజరుకావాలంటూ వారెంట్ జారీచేసింది.

16న శ్రీవారి ఆలయం మూసివేత

తిరుమల, సూస్టుడే: చంద్రగ్రహణం కారణంగా జులై 16వ తేదీ రాత్రి 7 నుంచి 17వ తేదీ వేకువజామున 5 గంటల వరకు తిరుమల శ్రీవారి ఆలయం మూసివేయనున్నట్లు తితిదే తెలిపింది. 17వ తేదీ తెల్లవారుజామున 1.31 గంటల నుంచి 4.29 గంటల వరకు చంద్రగ్రహణం పడుతుంది. గ్రహణ సమయానికి 6 గంటలు ముందుగా ఆలయ తలుపులు మూసివేయడం ఆనవాయితీ. గ్రహణానంతరం ఉదయం 5 గంటలకు ఆలయ తలుపులు తెరిచి శుద్ధి, పుణ్యాహవచనం తర్వాత శ్రీనివాసుడిని సుప్రభాత సేవతో మేల్కొలుబుతారు. తోమాల, కొలువు, పంచాంగ శ్రవణం, అర్చన సేవలను పూర్తిచేయనున్నారు. ఆణివార ఆస్థానంలో భాగంగా ఉదయం 11 తర్వాత మాత్రమే శ్రీవారి దర్శనం ప్రారంభమవుతుంది.

సర్కారు దవాఖానాల్లో మౌలిక సదుపాయాలు

ఈనాడు, హైదరాబాద్: రాష్ట్రంలోని అన్ని స్థాయిల్లోని ప్రభుత్వ దవాఖానాల్లో కనీస మౌలిక సదుపాయాలను కల్పించాలని ప్రభుత్వం నిర్ణయించింది. విద్యుత్ సరఫరా, లీగల్ ఊడిపోవడం, స్విచ్‌లు పాడైపోవడం, ఫ్యాన్‌లు తిరగకపోవడం, టిటికీలు దెబ్బతినడం, నీటి సరఫరాకు ఆటంకం, మరుగుదొడ్లలో పారిశుద్ధ్య లోపం, భవన గోడలకు రంగులు వెలిసిపోవడం తదితర సమస్యలను సత్వరమే చక్కదిద్దాలని వైద్యఆరోగ్యశాఖ మంత్రి ఈటల రాజేందర్ ఉన్నతాధికారులను ఆదేశించారు. మంగళవారం దీనిపై మంత్రి సమీక్ష జరిపారు. సదుపాయాల కల్పనకు సుమారు రూ.60-70 కోట్లు ఖర్చవుతుందని వైద్యఉన్నతాధికారులు అంచనా వేశాయి. ఈ నిధులకు సంబంధించిన పరిపాలనపరమైన అనుమతులు లభించగానే మరమ్మతుల పనులు ప్రారంభిస్తారు.

హీరా గోల్డ్ సంచాలకులపై వల

- నౌహీరా షేక్ అరెస్టుతో పరారైన ఐదుగురు నిందితులు
- తిరుపతి, బెంగళూరు, ఉత్తర్‌ప్రదేశ్‌లలో ఉన్నట్లు అచూకీ
- అక్కడికి ప్రత్యేక పోలీసు బృందాలు

అప్రోఫ్ అహ్మద్ ★ ఇస్మాయిల్ షేక్ ★ షేక్ అబూ బకర్ ★ అబ్దుల్ ఖయ్యూం ★ యాసీన్ బేగ్

ఈనాడు, హైదరాబాద్: సులభ వాయిదాల్లో బంగారు, వజ్రాభరణాలు అస్తామంటూ గొలుసుకట్టు పథకం తరహాలో మదుపదులు నుంచి రూ.5వేల కోట్లు స్వాహా చేసిన హీరాగోల్డ్ సంస్థల అక్రమాలపై హైదరాబాద్ సెంట్రల్ క్రైమ్ పోలీసులు దృష్టి సారించారు. హీరాగోల్డ్ అధినేత నౌహీరాషేక్ అరెస్టయిన వెంటనే పారిపోయిన ఈ సంస్థ సంచాలకులు (డైరెక్టర్లు) అప్రోఫ్ అహ్మద్, ఇస్మాయిల్ షేక్, షేక్ అబూ బకర్, అబ్దుల్ ఖయ్యూం, యాసీన్‌బేగ్‌లను పట్టుకునేందుకు రంగంలోకి దిగారు. వీళ్లెనత త్వరగా వారిని అరెస్టు చేసి అనుబంధ అభియోగ పత్రాలను కోర్టుకు సమర్పించాలని నిర్ణయించారు. వీరి అచూకీ కోసం ప్రయత్నిస్తుండగా.. తిరుపతి, బెంగళూరు, ఉత్తర్‌ప్రదేశ్‌లలో ఉన్నట్లు సీసీఎస్ పోలీసులకు విశ్వసనీయ సమాచారం అందింది. దీంతో నిందితులను అరెస్టు చేసేందుకు రెండు మూడు రోజుల్లో ప్రత్యేక పోలీస్ బృందాలను ఆయా ప్రాంతాలకు పంపనున్నారు. వీరిని విచారిస్తే నౌహీరా షేక్ అక్రమాలు మరిన్ని తెలుసుకోవడంతో పాటు రూ.వందల కోట్లు ఎక్కడున్నాయో తెలుసుకునే